

బాబూ.. బడి బాగుందా!

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనందబాబు తాడేపల్లిగూడెం మండలం ఆరుగొలను గురుకుల పాఠశాలను శనివారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు.. ఒక తరగతిలోకి వెళ్లి ముందు వరుసలో కూర్చుని ఒక విద్యార్థిని పాఠశాలలో వసతులపై అడిగి తెలుసుకున్నారు. మౌలిక వసతుల కల్పనకు నిధులిస్తానని హామీ ఇచ్చారు. ■15లో

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



పశ్చిమగోదావరి

16

ఆదివారం 7 జనవరి 2018

సంక్రాంతి రంగులు



భీమవరంలో ముగ్గుల పోటీల దృశ్యం



ప్రథమ బహుమతి విజేత సావిత్రికి బహుమతి అందిస్తున్న మెంటే రామ్మోహన్,జి.శ్రీనివాస్ , ప్రిన్సిపాల్ దుర్గా ప్రసాద్, 'ఆంధ్రజ్యోతి' బీఎం హరిబాబు, ఎడిషన్ ఇన్‌చార్జి రామకృష్ణ

భీమవరంలో ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ముత్యాల ముగ్గుల పోటీకి విశేష స్పందన

ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు

నేడు ఏలూరులో ముగ్గుల పోటీ

సంక్రాంతి ముందే వచ్చేసింది.. రంగు రంగుల ముగ్గులతో అలరించింది.. "ఏబీఎన్ - ఆంధ్రజ్యోతి" ఆధ్వర్యంలో భీమవరం కేజీఆర్‌ఎల్ కళాశాల వేదికగా నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీ అలరించింది.. ఎక్కడెక్కడి నుంచో మహిళలు హాజరై అందంగా సంక్రాంతి ముగ్గులు వేశారు.. 'ఆంధ్రజ్యోతి' బహుమతులు తీసుకెళ్లారు. ■8,13లో



జా..గోమాత!

రేపటి నుంచి తాడేపల్లిగూడెంలో ఎద్దుల పోటీలు ■9లో

వరి నాటారు

జిల్లాలో ఫలించిన ముందస్తు

84 శాతం వరినాట్లు పూర్తి ■13లో

ఆఖరి అవకాశం

- బీపీఎస్‌లో మార్చి 31వరకు గడువు
- దరఖాస్తుల పరిష్కారంలో తుది దశ
- తణుకు, తాడేపల్లిగూడెం మునిసిపాలిటీల్లోనే అధికంగా పెండింగ్



(తాడేపల్లిగూడెం-ఆంధ్రజ్యోతి)

పట్టణాల్లో భవనాల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం ఆఖరి అవకాశాన్ని ఇచ్చింది. బీపీఎస్ స్కీమ్‌లో దరఖాస్తులను పరిష్కరించేందుకు మార్చి 31 వరకు గడువు పెంచింది. జిల్లాలోని పురపాలక సంఘాల్లో సైతం ఆ దిశగా కసరత్తు ముమ్మరం చేశారు. ఇప్పటికే అత్యధిక మునిసిపాలిటీలు బీపీఎస్ దరఖాస్తులు పరిష్కరించడంలో తుదిదశకు చేరుకున్నాయి. తాడేపల్లిగూడెం, తణుకు పురపాలక సంఘాల్లోను దరఖాస్తులు అధికంగా పెండింగ్‌లో ఉన్నాయి. బీపీఎస్‌లో భవనాలను క్రమబద్ధీకరించడం ద్వారా పురపాలక సంఘాలకు ఆదాయం అధికంగా

■ మిగతా 15వ పేజీలో..



■3లో

రేపు సీఎం రాక

సీఎం చంద్రబాబు సోమవారం జిల్లాలో పర్యటించనున్నారు.. తాళ్ళపూడిలో సోమవారం నిర్వహించనున్న జన్మభూమి మా ఊరు సభలో పాల్గొంటారు. ఈ మేరకు ఏర్పాట్లను శనివారం కలెక్టర్, మంత్రి పరిశీలించారు.



నెల్లూరులో బహుమతి అందుకుంటున్న వీరసత్య

పెదనిండ్రకొలను విద్యార్థిని ప్రతిభ

నిడమర్రు, జనవరి 6: కొల్లేటి గ్రామీణ ప్రాంతంలో పుట్టి తన ప్రతిభాపాటవాలతో రాష్ట్ర స్థాయిలో మూడు ప్రథమ బహుమతులు గెలుచుకున్న బండారు కాళీసత్య జిల్లాకే గర్వకారణంగా నిలిచింది. తల్లిదండ్రులు వ్యవసాయ కూలీలు అయినా ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో ఆమె ఈ విజయం సాధించింది. ఇటీవల నెల్లూరులో జరిగిన రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో పెదనిండ్రకొలను ఉన్నత పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థిని బండారు కాళీ వీరసత్య వక్తృత్వ, పెయింటింగ్, క్విజ్ పోటీల్లో మూడు విభాగాల్లో ప్రథమ బహుమతి సాధించింది. క్విజ్‌పోటీల్లో అదే పాఠశాలకు చెందిన భవానీశంకర్‌తో కలిసి ఈమె ప్రథమ బహుమతిని గెలుచుకుంది. ఈమెను సర్పంచ్, ఎంఈవోతోపాటు ఉపాధ్యాయులు అభినందించారు.

భారతీయ సంస్కృతిని కాపాడాలి

తణుకు, జనవరి 6 : భారతీయ సంస్కృతిని కాపాడాలంటే వేదా న్ని సంరక్షిం చుకోవాలని హైకోర్టు జడ్జి జి.శివశంకరరావు అన్నారు. శనివారం తణుకు మండలం దువ్వ నాగేశ్వర స్వామి ఆలయంలో జరిగిన వేద శాస్త్ర సభకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. వేదం ద్వారానే సమస్త శాస్త్రాలు ఆవిర్భవించాయని, నేడు మనం చూస్తున్న విజ్ఞాన శాస్త్రమంతా ఆనాడే వేదాల్లో రాశారన్నారు. వేదాలు అభ్యసించిన వారికి మనస్సు ఎంతో ప్రశాంతంగా ఉంటుందన్నారు. నేటి కాలంలో న్యాయ వ్యవస్థ తిరోగమనంలో పయనిస్తుందన్నారు. ప్రతీ వేదపండితుడు ఇద్దరు వేద పండితులను తయారు చేయాలన్నారు. ముందుగా ఆలయ అధికారులు, అర్చకులు జడ్జికి పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చి వేద పండితులు వేద పఠనం చేశారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు.

▸▸ వేదాన్ని సంరక్షించుకోవాలి : హైకోర్టు జడ్జి శివశంకరరావు



సమావేశంలో మాట్లాడుతున్న హైకోర్టు జడ్జి జి. శివశంకరరావు

సుబ్రహ్మణ్యేశ్వరుడికి పూజలు..

అత్తిలి, జనవరి 6 : అత్తిలి శ్రీ వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని హైకోర్టు జడ్జి శివశంకరరావు శనివారం దర్శించుకున్నారు. ఆయనను ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ విశిష్టతను అర్చకుడు అయిలూరి శ్రీరామం జడ్జికి వివరించారు. ఎస్‌ఐ వీఎస్ వీరభద్రరావు, జడ్జిలు పాల్గొన్నారు.

పోలవరం పూర్తికే

మహా పాదయాత్ర

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రుద్రరాజు

కొవ్వూరు, జనవరి 6: కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చి బహుళార్థ సాధక ప్రాజెక్టు పోలవరంను త్వరితగతిన పూర్తి చేసేందుకు కాంగ్రెస్ పార్టీ ఈ నెల ఆదివారం నుంచి మహా పాదయాత్రను ప్రారంభించిందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ గిడుగు రుద్రరాజు అన్నారు. శనివారం స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన మహా పాదయాత్ర పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. జిల్లా కాంగ్రెస్‌కమిటీ అధ్యక్షుడు ఎండీ రఫీయుల్లాబేగ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రుద్రరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రుద్రరాజు మాట్లాడుతూ ఆదివారం తూర్పు గోదావరి జిల్లా ధవళేశ్వరం నుంచి ఈ పాదయాత్రను ప్రారంభమవుతుందన్నారు.

ట్రాఫిక్‌కు అంతరాయం రానీయొద్దు

▸▸ కలెక్టర్ భాస్కర్ ▸▸ తాళ్ళపూడిలో సీఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలన

తాళ్ళపూడి, డిసెంబరు 6 : ట్రాఫిక్‌కు ఎటువంటి అంతరాయం ఏర్పడకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని డీఎస్పీ వెంకటేశ్వరరావును జిల్లా కలెక్టరు కాటంనేని భాస్కర్ ఆదేశించారు. ఏటిగట్టు సింగిల్ రోడ్డు కావడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తే అవకాశం ఉన్నందున ముందస్తుగా చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ఈనెల 8న తాళ్ళపూడిలో జరగనున్న సీఎం జన్మభూమి గ్రామసభకు తరలివచ్చే వాహనాలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పార్కింగ్ స్థలాలను ఏర్పాటుచేయాలన్నారు. పోలీసులు రూపొందించిన రూట్‌మ్యాప్‌ను ఆయన పరిశీలించారు. పోలవరం పర్యటన అనంతరం సీఎం అనుకోని విధంగా రోడ్డుమార్గం మీదుగా తాళ్ళపూడి చేరుకున్నా ఆయన కాన్వాయ్‌కు అంతరాయం కలగకుండా బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలన్నారు. గోపాలపురం, పోలవరం నుంచి వచ్చే బస్సులను ప్రక్కిలంక ఇసుక ర్యాంపు వద్ద, ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్ ప్రాంగణంలో నిలిపివేస్తామని, కొవ్వూరు నుంచి వచ్చే వాహనాలను వేగేశ్వరపురం ఇటుక బట్టీల వద్ద, కాలేజ్ ఆవరణలో నిలిపివేస్తామని డీఎస్పీ కలెక్టరుకు వివరించారు. అయితే బస్సులలో తరలివచ్చే ప్రజలకు కాలినడక ఎక్కువ దూరం ఉండకుండా పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. వీఐపీ వాహనాలను మాత్రమే బహిరంగ సభ ప్రాంతానికి అనుమతించాలన్నారు. కార్లు, ఆటోలను పంచాయతీ కార్యాలయం వద్ద నిలిపివేసి నడకదారిన తరలించాలన్నారు. అనంతరం అక్కడ ఏర్పాటు ఏస్తున్న బారికేడ్లు, బహిరంగ సభ వేదికను, హెలీప్యాడ్ ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. రహదారికిరువైపులా మొక్కలు ఏర్పాటు చేయాలన్నారు. హెలీప్యాడ్ వద్ద ముఖ్యమంత్రికి స్వాగతం పలకడానికి కేవలం వీఐపీలను మాత్రమే అనుమతించాలన్నారు. అనంతరం ఆయన నేరుగా వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శిస్తారన్నారు. అనంతరం అదనపు జాయింట్ కలెక్టరు షరీఫ్‌తో మాట్లాడారు. ఎక్కడా ఎటువంటి లోపాలు లేకుండా ఏర్పాట్లన్నీ దగ్గరుండి చూసుకోవాలన్నారు. సీఎం రాకముందుగానే ప్రజలకు భోజనాలు అందించాలన్నారు. విద్యుత్‌కు సరఫరాకు ఏర్పాటు చేసిన రెండు 100 కేవీ ట్రాన్స్‌ఫారాలు సరిపోతాయా అని డీఈ తిలక్‌కుమార్‌ను అడిగారు. ఐదు ఎల్‌సీడీలను సభాప్రాంగణంలో ఏర్పాటు చేయాలన్నారు. అలాగే మంత్రి జవహర్, ఎంపీ మురళీమోహన్ కూడా తాళ్ళపూడిలో సీఎం సభను ఏర్పాట్లను పరిశీలించారు.



సీఎం సభ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టరు భాస్కర్

సీపీఎస్ రద్దు కోసం పోరాడతాం

▸▸ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ సాబ్జీ

ద్వారకాతిరుమల, డిసెంబరు 6 : పెన్షన్ సాధన సమితి సంఘం ద్వారా సీపీఎస్ రద్దు కోసం ధర్నా కార్యక్రమాలు చేపడతామని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ సాబ్జీ అన్నారు. స్థానిక యూటీఎఫ్ కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు సాబ్జీ మాట్లాడుతూ సీపీఎస్ రద్దు కోసం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు పెన్షన్ సాధనసమితి సంఘంగా ఏర్పడి పోరాటాలు చేస్తామన్నారు. సీపీఎస్‌ను రద్దు చేయాలని ఈనెల9న అన్ని పాత తాలూకా కేంద్రాల్లో ధర్నాలు, ఫిబ్రవరి 10న జిల్లా కేంద్రాల్లో ధర్నా చేపడతామని తెలిపారు. వచ్చే నెలలో జరిగే బడ్జెట్ సమావేశాల్లో ఛలో అసెంబ్లీ కార్యక్రమం చేపడతామని తెలిపారు. రాష్ట్రప్రభుత్వం సీపీఎస్ రద్దు కోసం శాసనసభలో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించి కేంద్రప్రభుత్వానికి పంపాలని, పీఎఫ్ఆర్‌డీఐ నుంచి బయటకు రావాలని డిమాండ్ చేశారు. 10వ పీఆర్సీ బకాయిలను వెంటనే చెల్లించాలని, 11వ పీఆర్సీ కమిటీని వేయాలన్నారు. స్పెషల్ టీచర్స్ సర్వీస్ నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, 2013లో రిటైర్డు అయిన ఉపాధ్యాయులకు అర్ధజీతం నగదుగా మార్చుకునే సౌకర్యం కల్పించాలన్నారు. ఉపాధ్యాయుల సర్వీసు స్టేటస్‌కోను ఎత్తివేయాలని, ఉపాధ్యాయులకు ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. వీటినిమిత్తం జనవరి 29న ధర్నా చేపడతామని తెలిపారు. జిల్లా యూటీఎఫ్ ఉపాధ్యక్షుడు సీహెచ్ జగన్మోహన్‌రావు, గౌరవ అధ్యక్షుడు రంగరాజు, మండల యూటీఎఫ్ అధ్యక్షుడు దేవానందరావు, రంగాచారి, తదితరులు పాల్గొన్నారు.

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు.

పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

\- మేనేజర్

గ్రాండ్ ఆర్యలో చేనేత చీరల ప్రదర్శన

ఏలూరు రూరల్, జనవరి 6 : నగరంలోని హోటల్ గ్రాండ్ ఆర్యలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని చేనేత చీరల ప్రదర్శన నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు కె.సూర్యాకుమారి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ప్రదర్శన ఆదివారం వరకు మాత్రమే ఉంటుందన్నారు. ప్రదర్శనలో లెనిన్, ఖాధీ కాటన్, కొయంబత్తూర్ కాటన్, బైలు కాటన్, కోటా కాటన్, బెనారస్ పట్టు, బెనారస్ జార్జిట్ చీరలు అమ్మకాలు సాగిస్తున్నామన్నారు.

మారకుంటే ఎలా ?

పది నాణాలు వద్దంటున్న ప్రజలు
అనధికారికంగా కొనసాగుతోన్న నిషేధం
విస్తృత ప్రచారం కల్పించాలని పలువురి అభిప్రాయం

ఏలూరు రూరల్, జనవరి 3 :
దినదినాభివృద్ధి చెందుతోన్న నగరంతో పాటు గ్రామాల్లో పది రూపాయల నాణాలపై ఇప్పటికి అనధికార నిషేధం కొనసాగుతూనే ఉంది. బ్యాంకు అధికారులు, పత్రికలు, ఇతర ప్రసార మాధ్యమాల ద్వారా పది రూపాయల నాణాల చలామణిపై అవగాహన కల్పించిన ప్రజల తీరు మారడం లేదు. వ్యాపారులు సైతం నాణాలు తీసుకోవడం లేదని వినియోగదారులు అంటుంటే తమ వద్ద నుంచి వినియోగదారులు నాణెం తీసుకోనప్పుడు తాము ఎలా తీసుకుంటామని వ్యాపారులు అంటున్నారు. ఈ విధంగా గత ఏడాదిగా పది రూపాయలు నాణాలపై అనధికార నిషేధం అమలవుతోంది. నాణాల చలామణి విషయంలో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. నాణాలు చెల్లుబాటు కావని విస్తృతంగా ప్రచారం కావడంతో అనధికార నిషేధం అమలవుతుంది. నగరంతోపాటు చుట్టుపక్కల పరిసర ప్రాంతాల్లో ప్రజల వద్ద అధిక సంఖ్యలోనే పది నాణాలు ఉన్నాయి. నాణాల చెల్లుబాటు విషయంలో ఆర్‌బీఐ నుంచి ఎటువంటి స్పష్టమైన ఆదేశాలు లేకపోయినా ప్రజలు అసత్య ప్రచారానికే ప్రాధాన్యం ఇస్తున్నారు. విద్యావంతులు, యువత కూడా ఈ విషయంలో ఏమీ మాట్లాడలేని పరిస్థితి నెలకొంది. రూ. 10 నాణాల విషయంలో ఇదే పరిస్థితి కొనసాగితే ప్రజలు మున్ముందు మరిన్ని ఇబ్బందులు పడక తప్పదు. నాణాల చలామణి విషయంలో ప్రజల్లో చైతన్యం రావాలి. ఈ విషయంలో బ్యాంకు అధికారులు చొరవ తీసుకోవాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. విస్తృత ప్రచారం కల్పిస్తేగాని సమస్యకు పరిష్కారం లభించదు.

పది నాణాలు ఎవరూ తీసుకోవడం లేదు..



పది రూపాయల నాణాలు ఎవరూ తీసుకోవడం లేదు. వీటిని రద్దు చేసినట్టు ప్రభుత్వంగాని, ఆర్‌బీఐ గాని ప్రకటించలేదు. ఏ షాపునకు వెళ్లినా పది నాణాన్ని వద్దంటున్నారు. అసలు వీటిని ఎందుకు తీసుకోవడంలేదో అర్థం కావడం లేదు.

- సీహెచ్.రాజ్యలక్ష్మి, ఏలూరు

నాణాలు చెల్లుబాటు కావంటున్నారు..



పది రూపాయల నాణాలు చెల్లుబాటు కావంటున్నారు. వ్యాపారులు ఈ నాణాలు స్వీకరించడంలేదు. అసత్య ప్రచారం వల్లే నాణాలు చెల్లుబాటు కావడం లేదు. ఈ విషయంలో ప్రజలను చైతన్యవంతం చేయాలి. పది నాణాలు చెల్లే విధంగా చర్యలు తీసుకోవాలి.


- నున్నబట్ట సునీత, ఏలూరు

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

ఏలూరు కల్చరల్, జనవరి 6 : స్థానిక రామచంద్రరావు పేట వేంకటేశ్వరస్వామి వారి దివ్యక్షేత్రంలో శ్రీవారి త్రిసప్తాహ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తజనులను ఆకట్టుకున్నాయి. ఉదయం స్వామివారికి విశేషపూజలు, ప్రత్యేక అర్చనలు, ధనుర్మాస ఉత్సవం, నిత్యార్చన, విష్ణు సహస్రనామ పారాయణ, శ్రీవారి కల్యాణమహోత్సవం వైభవంగా నిర్వహించారు. సాయంత్రం హరి శ్రీనివాసశాస్త్రి శ్రీమద్భాగవతములోని కుచేలోపాఖ్యానము ప్రవచనం చేశారు. అనంతరం కేవీఎల్ వీ నరసింహం దత్త సాయి సంకీర్తనావలి ఆకట్టుకుంది. తదుపరి ఏలూరుకు చెందిన కుసుమ సాయి కూచిపూడి నృత్యప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది.



నాట్యం చేస్తున్న కుసుమసాయి



శ్రీకృష్ణ అలంకరణలో జనార్దనస్వామి



బలరామకృష్ణ అలంకరణలో స్వామివారు



విశేష అలంకరణలో గోదాదేవి

వైష్ణవ ఆలయాల్లో విశేష పూజలు

ఏలూరుకల్చరల్, జనవరి 6 : నగరంలో ధనుర్మాస ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. వైష్ణవ ఆలయాల్లో స్వామి, అమ్మవార్ల విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి తెల్లవారుజాము నుంచి విశేష పూజలు, అర్చనలు నిర్వహిస్తున్నారు. శనివారం భక్తులు స్వామి, అమ్మవార్లను, గోదాదేవిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశేషంగా అలంకరించి కన్నుల పండువగా ఉత్సవాలు చేస్తున్నారు. స్థానిక అగ్రహారంలోని జనార్దన స్వామి ఆలయంలో స్వామి వారిని కృష్ణావతారంలో అలంకరించారు. పవరుపేటలోని వాసు దేవాలయంలో స్వామివారిని బలరామకృష్ణుడిగా అలంకరించారు. గోదాదేవికి విశేష పూజలు చేసి ప్రత్యేక అలంకరణ చేశారు. మండలంలోని శనివారపుపేట, చెన్నకేశవ స్వామి ఆలయంలో అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. ధనుర్మాసం సందర్భంగా ప్రతీరోజూ మహిళలు విష్ణు సహస్రనామాలు, లలితా సహస్రనామాలు, గోవింద నామం పారాయణం చేశారు.

'బాలికలే నయం'

ఏలూరు ఎడ్యుకేషన్, జనవరి 6 : అన్ని రంగాల్లోనూ బాలురకంటే బాలికలే నయమని సీఆర్ఆర్ విద్యాసంస్థల అధ్యక్ష, కార్యదర్శులు కొమ్మారెడ్డి రాంబాబు, ఎన్‌వీకే దుర్గారావు అన్నారు. శనివారం సర్ సీఆర్ రెడ్డి మహిళా కళాశాలలో ఇటీవల నిర్వహించిన గేమ్స్, లెటరరీ, కల్చరల్ వారోత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వంటల పోటీల్లో కళాశాల విద్యార్థినులు చక్కని రుచులతో నోరూరించారన్నారు. ఇంటర్మీడియట్ విభాగంలో ఓవరాల్ చాంపియన్‌షిప్‌ను ఎస్. దివ్యభారతి, డిగ్రీ విభాగంలో ఎస్.సాయిభవాని నిలబెట్టుకున్నారు. జాతీయ స్థాయి కబడ్డీ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన సీహెచ్ శ్రావణికి కూడా బహుమతులు అందజేశారు. కళాశాల కరస్పాండెంట్ చలసాని విశ్వనాథరావు, ప్రిన్సిపాల్ పి.శైలజ, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వి.రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.



ఇంటర్ విభాగంలో ఖోఖో ప్రథమ విజేత జట్టు

'అపూర్వ' సమ్మేళనం

ఏలూరురూరల్, జనవరి 6 : ఎక్కడెక్కడో చదువుకున్నారు, ఎక్కడెకక్కడో స్థిరపడ్డారు.. అందరూ కలుసుకోవాలని నిర్ణయించుకున్నారు. అనుకున్నదే తడువుగా స్నేహితులు అడ్రస్‌లను సేకరించారు. ఒక వేదిక ఏర్పాటు చేసి అందరూ సరదాగా శనివారం కలుసుకుని కల నెరవేర్చుకున్నారు. 1969-70 ఎస్ఎస్ఎల్‌సీ మున్సిపల్ హైస్కూలు గాంధీనగర్ విద్యార్థుల అపూర్వ కలయికకు ఏలూరులోని స్థానిక రామకృష్ణాపురంలోని సాహిత్యమండలి వేదికైంది. అందరూ కలుసుకుని ఆప్యాయతతో పలకరించుకున్నారు. ఆనాటి మధుర జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. అందరూ కలిసి సంతోషంగా గడిపారు. కార్యక్రమంలో పుల్లాభొట్ల పురుషోత్తమరావు, 50 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



1969–70వ సంవత్సరంలో టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థులు

నేడు 5 కే రన్

ఏలూరు ఫైర్‌స్టేషన్, జనవరి 6 : జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా ఆదివారం 5కె రన్‌ను నిర్వహించనున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ ఎ.మోహనరావు తెలిపారు. ఆదివారం ఉదయం 6.30 గంటలకు నగరపాలక సంస్థ కార్యాలయం నుంచి 5కె రన్ ప్రారంభించి పంపుల చెరువు, గొల్లాయిగూడెం బ్రిడ్జి, మినీ బైపాస్ మీదుగా జూట్‌మిల్లు, వసంతమహల్, కన్యకపరమేశ్వరి మీదుగా తిరిగి నగరపాలక సంస్థ వద్దకు చేరుకుంటామన్నారు. కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నగర ప్రజలను కోరారు.



సెయింట్ థెరిసా ఇంటర్ కళాశాల విద్యార్థినులతో మాట్లాడుతున్న శారద

జన్మభూమి ఆటల పోటీలు

ఏలూరు ఎడ్యుకేషన్, జనవరి 6 : జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా శనివారం నగరంలో పలు విద్యాసంస్థల విద్యార్థులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. అశోక్‌నగర్ ఎస్‌పీడీబీటీ జూనియర్ కళాశాల విద్యార్థులకు టెన్నీకాయిట్, ఖోఖో, కబడ్డీ, త్రోబాల్ నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ ఎం.కనకరావు, కళాశాల ప్రిన్సిపాల్ జి.సూర్యనారాయణ, జన్మభూమి కోఆర్డినేటర్ కె.రాజు, తదితరులు పాల్గొన్నారు. సెయింట్‌థెరిస్సా మహిళా కళాశాల ఇంటర్ విద్యార్థినులు గ్రామాల్లో మౌలిక సదుపాయాల ప్రాముఖ్యత వివరించారు. మరుగుదొడ్లు, రక్షిత నీరు, విద్యుత్, రవాణా సౌకర్యాలు, మార్కెట్ సదుపాయాలు కల్పిస్తే గ్రామాలు అభివృద్ధి పథంలో ఉంటాయని తెలుగు అధ్యాపకురాలు బి.శారద వివరించారు. సెయింట్ గ్జేవియర్ హైస్కూలులో కార్పొరేటర్ గూడవల్లి వాసు ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు.

'సంప్రదాయ జూదాన్ని' అడ్డుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న భాస్కరరావు

ఏలూరు ఫైర్‌స్టేషన్, జనవరి 6 : సంక్రాంతి సంస్కృతి, సాంప్రదాయాల పేరుతో జూదాలు, కోడిపందాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్వామివివేకానంద పరిరక్షణ సమితి అధ్యక్షుడు కోలా భాస్కరరావు అన్నారు. కమిటీ కార్యాలయంలో శనివారం సమావేశం నిర్వహించారు. కోడిపందాల్లో ప్రజాప్రతినిధులు పాల్గొంటున్నారని, అలాంటివారిపై కూడా చర్యలు తీసుకోవాలన్నారు. కోకన్వీనర్ పేరాబత్తిని రామాంజనేయులు మాట్లాడుతూ కోడిపందాల పేరుతో కోట్లాది రూపాయలు చేతులు మారుతున్నాయని, ఎంతోమంది అన్నీ పోగొట్టుకుని నిరాశ్రయులవుతున్నారన్నారు. ఉపాధ్యక్షుడు నండూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా సంప్రదాయబద్ధంగా పండుగ జరుపుకోవాలన్నారు. ఆచంట వెంకటేశ్వరరావు, యల్లపు మురళీ, పి.సాయి, వనమాడి కృష్ణ, చిట్టూరి భాస్కరరావు, శెట్టి వెంకన్న, బి.ప్రసాద్‌లు పాల్గొన్నారు.

కోర్టు నిర్ణయాన్ని అమలు చేయాలి

కోడిపందాలు వేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హైకోర్టు తీర్పును ప్రభుత్వం అమలు చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జి.శివకుమార్ డిమాండ్ చేశారు. హైకోర్టు తీర్పును అమలు చేయాల్సిన ప్రజాప్రతినిధులే కోర్టులను గౌరవించకుండా కోడిపందాలు, జూదాలను ఆడడం సిగ్గుచేటన్నారు. కోర్టు తీర్పుకు భిన్నంగా వ్యవహరిస్తే పోలీసులు, ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కోడిపందాలు, జూదం వంటి విష సంస్కృతి నుంచి యువత బయటకు రావాలన్నారు. ప్రభుత్వమే గ్రామస్థాయి నుంచి సంక్రాంతి క్రీడా సంబరాలను నిర్వహించాలన్నారు.

మోడరన్ కంప్యూటర్ ల్యాబ్

ఏలూరు ఎడ్యుకేషన్, జనవరి 6 : కంప్యూటర్ ఆధారిత పరీక్షలపై విద్యార్థులకు అవగాహన కోసం నారాయణ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో శనివారం మోడ్రన్ కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించారు. నారాయణ విద్యాసంస్థల డీజీఎం, ఎంవీఎస్ బ్రహ్మజీ మాట్లాడుతూ 60 కంప్యూటర్లతో ఐఐటి, మెయిన్స్, ఎంసెట్, నీట్, తదితర ఆన్‌లైన్ పరీక్షలకు మాక్ టెస్టులపై విద్యార్థులకు అవగాహన నిమిత్తం నిర్వహిస్తామన్నారు. జిల్లావ్యాప్తంగా అన్ని కళాశాలల విద్యార్థులు కూడా ఇక్కడకు వచ్చి ఆన్‌లైన్ పరీక్షలు మాక్ టెస్టులపై అవగాహన పొందేందుకు అవకాశం కల్పిస్తున్నామన్నారు.



కంప్యూటర్ ల్యాబ్‌లో విద్యార్థినులు

హెటెరో డ్రగ్స్‌లో నియామకాలు

ఏలూరు ఎడ్యుకేషన్, జనవరి 6 : హెటెరో డ్రగ్స్ ప్రైవేటు లిమిటెడ్ (హైదరాబాద్)లో ఉద్యోగ నియామకాలకు నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో సీఆర్ఆర్ అటామనస్ కళాశాలకు చెందిన 35 మంది విద్యార్థులు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ ఎస్‌వీఎస్ ప్రసాద్ తెలిపారు. ప్రాంగణ ఎంపికల రాత పరీక్షలకు 120 మంది హాజరుకాగా వీరిలో 35 మంది హెటిరో డ్రగ్స్ ఉత్పాదక, క్వాలిటీ కంట్రోల్, క్వాలిటీఎనలిస్టు విభాగాల్లో ఉద్యోగాలు పొందారని వివరించారు. ఈ మేరకు సంస్థ అసిస్టెంట్ మేనేజర్ (హెచ్ఆర్) ఐ.మాధురి తమకు సమాచారం పంపారని వివరించారు. ఎంపికైనవారికి 45 రోజుల పాటు శిక్షణ ఇస్తారని, శిక్షణకాలంలో నెలకు రూ.7500 స్టైఫండ్‌తోపాటు వసతి సౌకర్యాలు కల్పిస్తారని, శిక్షణ అనంతరం హైదరాబాద్, విశాఖపట్నంలలో పనిచేయాల్సి ఉంటుందన్నారు. ప్రాంగణ ఎంపికల్లో ఉద్యోగాలు పొందిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ యుఎస్ రామ్‌ప్రసాద్, కెమిస్ట్రి హెచ్‌వోడీ రాంబాబు, ప్లేస్‌మెంట్ సెల్ విభాగం సభ్యులు పణికుమార్, రాజారావు, రత్నాకర్, ఎలిషారాజు, కిషోర్ అభినందించారు.

'ఎస్సీ వర్గీకరణకు కృషి చేస్తాం'

ఏలూరు టూటౌన్, జనవరి 6 : షెడ్యూల్ కులాల రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేందుకు తమవంతు కృషి చేస్తామని అఖిలపక్ష నాయకులు హామీ ఇచ్చారు. ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో శనివారం అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు పలివెల చంటి మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో వెంటనే ప్రవేశపెట్టాలని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. బీజేపీ నగర అధ్యక్షుడు నాగం శివ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బీజేపీ అనుకూలంగా పనిచేసిందన్నారు. అన్ని ఉపకులాలకు సమాన రిజర్వేషన్లు అవసరమని బీజేపీ గుర్తించిందన్నారు. ఎస్సీవర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెడితే తమ పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందన్నారు. సీఐటీయూ నాయకులు సోమయ్య మాట్లాడుతూ మంద కృష్ణను తెలంగాణ ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. వర్గీకరణకు తమ పూర్తి మద్దతు ఉంటుందని అన్నారు. బీజేపీ ప్రభుత్వం వెంటనే ఎస్సీ వర్గీకరణకు చొరవచూపాలని కోరారు. కార్యక్రమంలో పి.కిషోర్, గాది రాంబాబు, ఎం.శ్రీనివాసరావు, భీమవరపు సుబ్రహ్మణ్యం, ఉలవల సాయి, అర్జి సురేష్, యర్రా నాగమల్లేశ్వరరావు, చింతాటి రాజేంద్ర, ఇనపనూరి జగదీష్ బాబు పాల్గొన్నారు.

వృద్ధులు, అనాథలను ఆదుకుకోవాలి

ఏలూరు టూటౌన్, జనవరి 6 : వృద్ధులు, అనాథలను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని మదర్‌థెరిస్సా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు రాయి మంగరాజు అన్నారు. ఆసరా వృద్ధుల ఆశ్రమంలో సాయిసన్నిధి షిర్డీసాయి సత్సంగ్ సంస్థ ఆధ్వర్యంలో వృద్ధులకు శనివారం వస్త్రాలు పంపిణీ చేశారు. మహిళలకు చీరలు, టవళ్ళు, దుప్పట్లు, పురుషులకు లుంగీలు, టవళ్ళు పంచిపెట్టారు. తమను కన్నవారు బంధువులు ఆదరించకపోవడంతో దిక్కులేకుండా ఉన్న పరిస్థితుల్లో ఆసరా పట్టెడన్నం పెట్టిందన్నారు. దాతలు కూడా బట్టలు, భోజనం ఇవ్వడంపై సంతోషం వ్యక్తం చేశారు. నిర్వాహకులు మంగరాజు మాట్లాడుతూ దిక్కులేనివారి చేరదీసి స్వచ్ఛందంగా వారి బాగోగులు చూసుకుంటున్నామని అన్నారు. దాతలు సహకరిస్తే మరింత మెరుగైన సేవలు వీరికి అందిస్తామని అన్నారు. ఎమ్మెల్యే బడేటి బుజ్జి, మేయర్ షేక్ నూర్జహాన్, పెదబాబుల సహకారంతో వృద్ధుల ఆశ్రమాన్ని ఏలోటు లేకుండా నడుపుతున్నామన్నారు.

మార్కెట్ ధరలు



రైతు బజారులో శనివారం నాటి కూరగాయల ధరలు

కిలోల్లో..	రూ.
టమోటా	12-00
వంగ	12-00
బెండ	24-00
మిర్చి	24-00
కాకర	24-00
బీర	34-00
క్యాబేజీ	16-00
క్యారెట్	44-00
దొండ	24-00
బంగాళదుంపలు	14-00
ఉల్లిపాయలు	42-00
గోరుచిక్కుడు	20-00
దోస	14-00
ఆనప	10-00
పొట్లకాయ	10-00
అరటి	5-00
చిక్కుడు	24-00
చామదుంపలు	34-00
మునగ	5-00
ఆకుకూరలు (కట్ట)	3-00
కంద	30-00
బీట్‌రూట్	28-00
కీరదోస	28-00
ఫ్రెంచ్ బీన్స్	52-00
రైస్	32-00
కందిపప్పు	64-00
మినపప్పు	62-00
పెసరపప్పు	75-00
చింతపండు	155-00
ఆయిల్	67-00

ప్రాంగణ ఎంపికలు

ఏలూరు టూటౌన్, జనవరి 6 : ఏలూరు ఇంజనీరింగ్ కళాశాలలో సాఫ్ట్‌వేర్, వెబ్ డవలప్‌మెంట్, డిజిటల్ మార్కెటింగ్ సంస్థ క్లౌడ్ మెల్లో టెక్నాలజీస్ శనివారం ప్రాంగణ ఎంపికలు నిర్వహించింది. కళాశాలలో ఆఖరి సంవత్సరం చదువుతున్న 150 మంది ఇంజనీరింగ్, ఎంబీఏ విద్యార్థులకు రాతపరీక్ష, బృంద చర్చ, మౌఖిక ఇంటర్వ్యూలు నిర్వహించారు. మెరిట్ వచ్చిన పద్మిని, హేమంత్, వికాస్‌ను ఉద్యోగాల కోసం ఎంపిక చేశారు. వారికి శిక్షణ అనంతరం 1.8 లక్షల వార్షిక వేతనం ఇస్తారని కళాశాల ప్రిన్సిపాల్ బాలకృష్ణప్రసాద్ తెలిపారు.

సినిమాలు

ఏలూరు:

విజయలక్ష్మి (బి-మాక్స్-1)	హలో
విజయలక్ష్మి (బి-మాక్స్2)	మళ్లీ రావా
అంబికా స్క్రీన్ 1	రాజా ది గ్రేట్
అంబికా స్క్రీన్ 2	మజుందార్
అంబికా స్క్రీన్ 3	సప్తగిరి
మినీ సత్యనారాయణ	ఒక్క క్షణం
సత్యనారాయణ	ఎంసిఎ
సాయి బాలాజీ	----
బాలాజీ	2 కంట్రీస్
క్రాంతి	ఒక్క క్షణం

అన్నే ఆదర్శనీయులు

ఏలూరు టూటౌన్, జనవరి 6 : స్వాతంత్ర్య సమరయోధుడు, రైతు, వ్యవసాయ కార్మిక జిల్లా ఉద్యమ నిర్మాత అన్నే వెంకటేశ్వరరావు జీవితం నేటి తరాలకు ఆదర్శనీయమని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు చింతకాయల బాబూరావు అన్నారు. కౌలు రైతుసంఘం జిల్లా కార్యాలయంలో అన్నే వర్ధంతి సభ శనివారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి మంగళా నివాళులర్పించారు. ప్రజా ఉద్యమాల్లో 13 సంవత్సరాలకు పైగా జైలు జీవితం గడిపిన ధన్యజీవి అన్నారు. అన్నే స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు మరింతగా ముందుకు తీసుకువెళ్ళాలని పిలుపునిచ్చారు. గుత్తికొండ వెంకటకృష్ణారావు, జక్కంశెట్టి సత్యనారాయణ, కె.శ్రీనివాస్, బి.సోమయ్య, పి.కిషోర్, కల్పన, హరీషదుర్గ, కె.విజయలక్ష్మి పాల్గొన్నారు.



అన్నే వెంకటేశ్వరరావు చిత్రపటం వద్ద నివాళులు

సమాచారం..



ద్వారకా తిరుమల గదుల సమాచారం (ఖాళీలు)

టీటీడీసదనం	10
రాణి చిన్నయమ్మారావు సదనం	24
మావులేటి సదనం	5
ఆళ్వార్ సదనం	16
బాలాజీ సదనం	3
ఆండాళ్ సదనం	2
పద్మావతి సదనం	3
ధర్మ అప్పరాయ సదనం	104
కాటేజీలు	15

రాత్రి 8 గంటల వరకు అందిన సమాచారం

ఫోన్ నెంబర్ : 08829 271427

ఉష్ణోగ్రతలు :	గరిష్ఠం	కనిష్ఠం
ఏలూరు	27	16
భీమవరం	28	16
తణుకు	28	17
తాడేపల్లిగూడెం	28	17
నరసాపురం	28	17
పాలకొల్లు	28	17
నిడదవోలు	28	17
కొవ్వూరు	28	17
జంగారెడ్డిగూడెం	28	17

బంగారం, వెండి ధరలు (నరసాపురం)

24 క్యారెట్ల బంగారం (10 గ్రాములు)	: 30,400
22 క్యారెట్ల బంగారం (10 గ్రాములు)	: 28,600
వెండి (కేజీ)	: 39,800

ఆకివీడు చేపల మార్కెట్

	ధరలు (కేజీ)
శీలావతి	105.00
పండుగప్ప	350.00
గడ్డిచేప	95.00
రూప్‌చంద్	88.00
బంగారుతీగ	95.00
వాలుగ	140.00
కొరమెన్	330.00
పంగసు	61.00

చికెన్ ధరలు

ఫారం ధర	84.00
లైవ్ రిటైల్	106.00
విత్ స్కిన్	154.00
స్కిన్ లెస్	175.00

గుడ్డు ధర ఒక్కింటికి రూ. 3.96

అపరాల ధరలు (తాడేపల్లిగూడెం)

	కిలో ధర
కందిపప్పు (నెంబర్ వన్)	రూ. 72
మినపప్పు	రూ. 65
శనగపప్పు	రూ. 63
వేపుడు శనగపప్పు	రూ. 75
పెసర పప్పు	రూ. 67

11న మెగా గ్రౌండింగ్ మేళా

» రూ.11.09 కోట్లతో 1,382 యూనిట్లు పంపిణీ » ఐటీడీఏ పీవో హరేంద్రప్రసాద్ వెల్లడి

బుట్టాయగూడెం, జనవరి 6 : కోటరామచంద్రపురం సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో ఉన్న గిరిజనుల కోసం ఈనెల 11న మెగా గ్రౌండింగ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఐటీడీఏ పీవో ఎంఎన్ హరేంద్రప్రసాద్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించే ఈ మేళాల్లో ఐటీడీఏ పరిధిలోని పలు శాఖల ద్వారా విడుదలైన నిధులు రూ.11 కోట్ల 9 లక్షల 30 వేల 412లు వ్యయం కాగల 1,382 యూనిట్లను లబ్ధిదారులకు అందజేయనున్నట్లు చెప్పారు. శనివారం ఆయన ఐటీడీఏలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వీటిలో జిల్లా వ్యాప్తంగా రూ.8 కోట్ల 37 లక్షల 25 వేల రూపాయల ఖర్చుతో 702 యూనిట్లను మంజూరు చేస్తుండగా కేవలం ఏజెన్సీ ఐదు గిరిజన మండలాల్లోని ఎస్టీలు 680 మందికి రూ.2 కోట్ల 72 లక్షల 5 వేల 412 రూపాయల వ్యయం కాగల యూనిట్లను పంపిణీ చేస్తున్నామన్నారు. మొత్తం సొమ్ములో సబ్సిడీ రూ.4 కోట్ల 96 లక్షల 52 వేల 300లు కాగా బ్యాంక్ లింకేజి రూ.3 కోట్ల 40 లక్షల 72 వేల 700లని చెప్పారు. ఏసీఎ, టీఎస్పీ, సీసీడీపీ, స్పెషల్ ప్రాజెక్టు, ఈఎంఎఫ్, ఓబీఎంఎంఎస్ పథకాల ద్వారా యూనిట్లను మంజూరు చేస్తున్నామన్నారు. ఐటీడీఏ వద్ద జరిగే మేళాలో 113 యూనిట్లకు సంబంధించిన పత్రాలను లబ్ధిదారులకు అందజేస్తామన్నారు. వ్యవసాయానికి ప్రాధాన్యం ఇస్తూ డ్రిప్ ఇరిగేషన్, 10 మందికి మినీ ట్రాక్టర్లు మంజూరు చేశామన్నారు. యూనిట్ ఖరీదు రూ.2.45 లక్షల కాగా సబ్సిడీ రూ.1.05లక్షలు, లబ్ధిదారుడు రూ.1.30 లక్షలు కట్టాలని, ఐటీడీఏ రూ. 56 వేలు ఇస్తుందన్నారు. స్ప్రేయర్లు, ఆయిల్ ఇంజన్లు, స్పింకర్లు, కూరగాయల సాగుకు 30 పందిళ్లకు నిధులు, 102 కుట్టుమిషన్లు, స్పెషల్ ప్రాజెక్టు నిధులతో గొర్రెలు, మేకల యూనిట్లు 77, ఇన్నోవా, బొలెరో వాహనాలు 12, అవసరం కొద్ది పెద్ద ట్రాక్టర్లను పంపిణీ చేస్తామని పీవో చెప్పారు.



మాట్లాడుతున్న ఐటీడీఏ పీవో ఎంఎన్ హరేంద్రప్రసాద్

రాష్ట్రస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం

భీమవరం ఎడ్యుకేషన్, జనవరి6 : క్రీడల్లో గెలుపోటములను సహజంగా తీసుకుని రాణించడమే నిజమైన క్రీడాకారుడి లక్షణమని ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ విశ్రాంత చీఫ్ ఇంజనీర్ పి.హరిబాబు అన్నారు. డీఎన్ఆర్ కళాశాల క్రీడామైదానంలో 45వ రాష్ట్ర స్థాయి కళాశాలల అధ్యాపకుల షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు శనివారం ప్రారంభమయ్యాయి. క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుందని హరిబాబు సూచించారు. కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు గోకరాజు వెంకటనరసింహరాజు, గాదిరాజు సత్యనారాయణరాజు మాట్లాడుతూ తమ కళాశాలలో ఇలాంటి టోర్నమెంట్‌ను నిర్వహించడానికి అవకాశం ఇచ్చిన టీచర్స్ బ్యాడ్మింటన్ అసోసియేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మరో ముఖ్య అతిథిగా వచ్చిన రాష్ట్ర అనుబంధ కళాశాలల అసోసియేషన్ కార్యదర్శి బి.వి.రమేష్ మాట్లాడుతూ క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీ అనుబంధ కళాశాలల నుంచి వచ్చిన షటిల్ బ్యాడ్మింటన్ 60టీమ్‌లు ఈ పోటీల్లో పాల్గొనగా 170మందికి పైగా క్రీడాకారులు టోర్నమెంట్‌లో ఆడనున్నారు. కార్యక్రమంలో కళాశాల టీచర్స్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు వీరభద్రరావు, ప్రిన్సిపాల్ రామకృష్ణంరాజు, సిహెచ్ శ్రీనివాసరాజు, సూర్యనారాయణరాజు, బంగార్రాజు, పొత్తూరి ఆంజనేయరాజు పాల్గొన్నారు.



ప్రారంభిస్తున్న డీఎన్ఆర్ కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు వెంకటనరసింహరాజు, గాదిరాజు బాబు

కోల్డ్ లైవ్ సిస్టం ద్వారా వ్యాక్సిన్లు

ఆకివీడు, జనవరి 6 : జిల్లాలోని 135 ఏరియా, జిల్లా, సీహెచ్‌సీ, పీహెచ్‌సీ సెంటర్లలో కోల్డ్ లైవ్ సిస్టం ద్వారా పిల్లలకు వ్యాక్సిన్లు అందిస్తున్నామని వ్యాధి నిరోధక టీకాల జిల్లా అధికారి డి.మోహన్ కృష్ణ అన్నారు. శనివారం ఆకివీడు సీహెచ్‌సీలో డెలివరీ అయిన బేబీలు, వ్యాక్సిన్లను పరిశీలించారు. గర్భిణులు, బాలింతలు వైద్యుల సూచనల మేరకు మందులు వాడాలన్నారు. గ్రామాల నుంచి వలసలు వెళ్ళే ప్రజలకు ప్రతీ నెలా 8, 11, 12తేదీల్లో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి ఏఎన్ఎం, అంగన్‌వాడీ, ఆశా వర్కర్లతో వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. పుట్టిన బిడ్డకు ఇరవై నాలుగు గంటలలోపు పోలియో, పచ్చకామెర్లు, బీసీజీ వ్యాక్షన్లతోపాటు పలు వ్యాధి నిరోధక టీకాలను అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో పని దినాల్లో చేస్తామన్నారు. ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రంలోని వ్యాక్స్ సెంటర్‌లో నిరంతరం చేస్తారన్నారు. జననీ సురక్ష యోజన పథకం ద్వారా డెలివరీ అయిన వారికి రూ.1000 బ్యాంకు ఖాతాలో వేస్తున్నామన్నారు. కార్యక్రమంలో వైద్యుడు రంగారావు, ఏఎన్ఎం విజయలక్ష్మి ఉన్నారు.



విమానం రాకపోకల సమాచారం

గన్నవరం నుంచి బయల్దేరే సర్వీసులు

ఎయిర్ పోర్టు ఫోన్ నెంబర్ : 0866 - 2846729

- **హైదరాబాద్ :** ఉదయం 9.35, సాయంత్రం 5.20, 5:35, రాత్రి 9:55 (ప్రతి రోజు), మధ్యాహ్నం 1:20 (బుధవారం మినహా)
- **విశాఖపట్నం :** ఉదయం 10:55 (బుధవారం మినహా), మధ్యాహ్నం 3:35 (బుధవారం మాత్రమే)
- **బెంగళూరు :** ఉదయం 7:45, రాత్రి 8:00 (ప్రతి రోజు), మధ్యాహ్నం 2:00 (మంగళవారం మినహా)
- **ఢిల్లీ :** ఉదయం 9:05, సాయంత్రం 5:20 (హైదరాబాద్ మీదుగా), రాత్రి 8:40 (ప్రతిరోజు)
- **చెన్నై :** ఉదయం 7:55 సాయంత్రం 5:20 (ప్రతి రోజు)
- **తిరుపతి :** ఉతయం 7:55 (బుధవారం మినహా)

మధురపూడి నుంచి..

- **జెట్ ఎయిర్‌వేస్ సర్వీస్**

మొదటిది: మధురపూడి నుంచి హైదరాబాద్‌కు ఉదయం 11.20గంటలకు బయల్దేరుతుంది. **రెండోది:** మధురపూడి నుంచి హైదరాబాద్‌కు మధ్యాహ్నం 2.40 గంటలకు బయల్దేరుతుంది. - **విచారణ కౌంటర్‌నెం:** 0883-2487009

- **స్పైస్‌జెట్ సర్వీస్**

మొదటిది: మధురపూడి నుంచి హైదరాబాద్‌కు 11.35గంటలకు బయల్దేరుతుంది. **రెండోది:** మధురపూడి నుంచి 3 గంటలకు చెన్నై బయల్దేరుతుంది.

విచారణ కౌంటర్‌నెం: 0883-2004002

-కోరుకొండ

దినఫలాలు



అదృష్టసంఖ్యలు : 1, 7



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): కృషి రంగంలో లక్ష్యాలు సాధిస్తారు. విందు వినోదాల్లో పాల్గొంటారు. పెద్దల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి అనుకూలం. వృత్తి, వ్యాపారాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతముల అంశాలపై దృష్టి పెడతారు. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. పొదుపు పథకాలకు సంబంధించిన సమాచారం అందుకుంటారు. పెట్టుబడుల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది.



మిథునరాశి: (మే21-జూన్21): రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఆర్థిక లావాదేవీలు కొలిక్కి వస్తాయి. ఇంటికి సంబంధించి విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. మరమ్మతులకు, సమీక్షలకు అనుకూలం.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సంభాషణలు, మెయిల్స్ ఉల్లాసం కలిగిస్తాయి. సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు, సమావేశాల్లో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. ప్రియతములకు సంబంధించి ముఖ్య సమాచారం అందుకుంటారు.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): శ్రమకు తగిన ఫలితం అందుకుంటారు. వినోదాల కోసం ఖర్చు చేస్తారు. ఆర్థిక అంశాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వస్తువుల కొనుగోలులో నాణ్యత గమనించాలి.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. సంతానం విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ఖర్చులు అంచనాలు మించుతాయి. స్పెక్యులేషన్లు, పెట్టుబడుల్లో నిదానం అవసరం.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వేడుకల్లో పాల్గొంటారు. సినీరాజకీయ రంగాల వారు పట్టుదలతో పనులు పూర్తి చేస్తారు. కుటుంబ వ్యవహారాలపై దృష్టి పెడతారు. దూరంలో ఉన్న కుటుంబ సభ్యులు ఇల్లు చేరతారు. మనసు ఉల్లాసంగా ఉంటుంది.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): స్నేహానుబంధాలు బలపడతాయి. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సమావేశాలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం అందుకుంటారు. పెట్టబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): అదనపు ఆదాయం అందుకుంటారు. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. పెద్దలు, పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. కొత్త పనుల ప్రారంభం విషయంలో ఆచితూచి ముందడుగు వేయాలి.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): విరామ కాలక్షేలపాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సమావేశాల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు. రుణాలు మంజూరవుతాయి. చందాలు, విరాళాలకు ఖర్చు చేస్తారు.



మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): స్నేహానుబంధాలు బలపడతాయి. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. స్పెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో నిదానం అవసరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ఖర్చులు అంచనాలు మించుతాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ



మంటలను అర్పుతున్న అగ్ని మాపక సిబ్బంది

అలంపురంలో ఇల్లు దగ్ధం

» రూ.లక్ష ఆస్తి నష్టం

పెంటపాడు, జనవరి 6 : అలంపురంలో శనివారం అగ్నిప్రమాదం కారణంగా తాటాకిల్లు అగ్నికి ఆహుత య్యింది. అగ్నిమాపక సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం గ్రామం లోని ఇందిరమ్మకాలనీలో బత్తుల కుమార స్వామి తన తల్లి, పిల్లలతో నివాసం ఉంటు న్నారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరే గాయి. స్థానికులు అగ్నిమాపక దళానికి సమాచారం అందించారు. అగ్నిమాపక అధి కారి సుబ్బారావు ఆధ్వర్యంలో, సిబ్బంది, స్థాని కులు మంటలను ఆర్పారు. ప్రమాదంలో సుమారు రూ.లక్ష వరకు ఆస్తినష్టం జరిగి నట్టు అగ్నిమాపక అధికారి తెలిపారు. స్థానిక రెవెన్యూ సిబ్బంది వివరాలను నమోదు చేసుకున్నారు. బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు గంజి హరికృష్ణ బాధితు లను పరామర్శించారు.

వరకట్న వేధింపుల కేసులో ఇద్దరికి రిమాండ్

చింతలపూడి, డిసెంబరు 6 : వరకట్న వేధింపుల కేసులో బాణావతు కైలాష్, అతని తల్లి బాణావతు లలితలను అరెస్టుచేసి చింతలపూడి కోర్టులో శనివారం హాజరుపరచగా జడ్జి 14 రోజులపాటు రిమాండ్ విధించారని చింతలపూడి ఎస్ఐ సీహెచ్ వెంకటేశ్వరరావు తెలిపారు. కైలాస్ భార్య వర్ష వరకట్న వేధింపులు తాళలేక ఈ నెల ఒకటో తేదీన ఉరి వేసుకుని చని పోయింది. కేసును జంగారెడ్డిగూడెం డీఎస్పీ సీహెచ్ మురళీకృష్ణ దర్యాప్తు చేశారు. వీరు తెలంగాణ రాష్ట్రం కామిరెడ్డిజిల్లా బాన్సువాడ తండాలోని ఘనాపూర్‌కు చెందిన వాస్తవ్యులని, ఉద్యోగరీత్యా చింతలపూడిలో ఉంటున్నారని ఎస్ఐ వెంకటేశ్వరరావు తెలిపారు.

కోడి పందాల నిర్వాహకులకు నోటీసులు జారీ

లింగపాలెం,జనవరి 6 : ములగలంపాడు గ్రామంలో కోడిపందాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం అందడంతో తహసీల్దార్ బి. సోమశేఖర్, చింతలపూడి సీఐ రాజేష్, ధర్మాజీగూడెం ఎస్ఐ వి.క్రాంతికుమార్ హుటాహుటిన చేరుకుని పరిశీలించారు. అనంతరం నిర్వాహకులకు కోడిపందాలు చట్టవిరుద్ధమని, నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నోటీసులు జారీచేశారు.

కోడిపందాలపై దాడి: ముగ్గురి అరెస్టు

ఉంగుటూరు, జనవరి 6: ఉంగుటూరు మండలం నారాయణపురం ఎన్టీఆర్ కాల నీలో శనివారం కోడిపందాలపై చేబ్రోలు పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని రెండు కోళ్ళను స్వాధీనం చేసుకున్నారు. వారి నుంచి రూ.9630 నగదు స్వాధీనం చేసుకు న్నట్లు చేబ్రోలు ఎస్ఐ తాడి నాగవెంకట రాజు తెలిపారు.

ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య

» మృతిపై అనుమానాలు వ్యక్తం చేస్తున్న బంధువులు

తాడిమళ్ళ (నిడదవోలు రూరల్) జనవరి 6 : ఉరి వేసుకుని కత్తవ చంద్రయ్య (31) అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘ టన మండలంలో శనివారం వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నిడద వోలు మండలం తాడిమళ్ళకు చెందిన కత్తవ చంద్రయ్య (31) స్థానికంగా ఉన్న రైతు నిజాంపూడి వెంకటేశ్వరరావు వద్ద కమతం పనులు చేస్తున్నాడు. శుక్రవారం ఉదయం పనికి వెళ్లిన చంద్రయ్య సాయంత్రం ఇంటికి రాలేదు. శనివారం ఉదయం పొలంలోని షెడ్డుకు ఉరివేసుకున్న కత్తవ చంద్రయ్య మృత దేహాన్ని చూసిన రైతు వెంకటేశ్వరరావు అతడి బంధువులకు సమాచారం అందించాడు. బం ధువుల ఫిర్యాదు మేరకు పోలీసులు చంద్రయ్య మృతదేహాన్ని నిడదవోలు ప్రభుత్వ ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. సమిశ్రగూడెం పోలీ సులు కేసు నమోదు చేయగా ఎస్ఐ డి.రవి కుమార్ దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు చంద్ర య్యకు భార్య వీరలక్ష్మి, ఆరు సంవత్సరాల పాప ఉంది.



మృతిడి జేబులో దొరికిన సూసైడ్ నోట్

మృతిపై బంధువుల అనుమానాలు

చంద్రయ్య మృతిపై బంధువులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పొలంలో జరిగిన కొబ్బరికాయల దొంగతనం విషయమై రెండు రోజులుగా గ్రామంలోని పెద్దల వద్ద పంచాయతీ జరుగుతోందని, మద్యం మత్తులో ఉన్న చంద్రయ్యను కొందరు పంచాయతీకి రావాలని చెప్పి నడవలేని స్థితిలో ఉన్నా భుజా లపై ఎత్తుకుని తీసుకునివెళ్లారని తెలిపారు. చంద్రయ్యతో పాటు మరో ఇద్దరిపై నేరాన్ని మోపడంతోపాటు అంగీకరించాలని ఒత్తిడి చేసి దాడి చేశారని బంధువులు ఆరోపిస్తున్నారు. పంచాయతీలో బాగంగా ఇంటి సమీపంలో ఉన్న పుల్లా వల్లభరాయుడు, పుల్లా సురేష్ తాను పెంచుకున్న పందెంకోళ్లను కూడా దొంగతనం చేశారని పెద్దల సమక్షంలో ఆరోపిం చాడని తెలిపారు. శుక్రవారం ఇంటి నుంచి చంద్రయ్య కమతం పనికి వెళ్లాడని, మధ్యాహ్న సమయంలో పోలీసులు వచ్చి ఆరోపణలు ఎదుర్కొంటున్న ముగ్గురిని స్టేష నుకు రావాలని పిలిచారని తెలిపారు. చంద్రయ్య పని నుంచి నేరుగా పోలీసుస్టేషనుకు వెళ్లి పెద్దల సమక్షంలో జరిగిన ఒప్పందం మేరకు మిగతా ముగ్గురితో కలిసి రూ.30వేలు కట్టే విధంగా రాజీ పడి ఇంటికి బయలుదేరాడని తెలిపారు. శుక్రవారం రాత్రి ఇంటికి రాని చంద్రయ్య శని వారం కమతం పని చేసే పొలం వద్దే దూలా నికి వేలాడుతూ శవమై దర్శనమిచ్చాడు. మృ తుని జేబులో రైతుల పేర్లతోపాటు కోడి పుం జుల దొంగతనంతో తనకు ప్రమేయం లేదని, కావాలని ఇరికించారని రాసిన లెటరు, మద్యం సీసా లభ్యమైంది. అయితే అక్షరం లూరని మృతుడు చంద్రయ్య వేలిముద్రే వేస్తాడని మృ తుని జేబులో మృతుడు రాసినట్లుగా సంత కంతో కూడిన లెటరు దొరకడంతో చంద్రయ్య మృతి పట్ల బంధువులు అనుమానం వ్యక్త పరుస్తున్నారు.

జన్మభూమి గ్రామసభ రసాభాస

టి.నరసాపురం, జనవరి 6 : మండలంలోని బొర్రంపాలెం, వల్లంపట్ల పంచాయతీల్లో శనివారం నిర్వహించిన జన్మభూమి - మాఊరు కార్యక్రమం రసాభాస గా సాగింది. వైసీపీకి చెందిన కర్రి జక్రయ్య బొర్రంపాలెం ప్రభుత్వాసుపత్రి నిర్మాణానికి మంజూరైన నిధులు ఏమయ్యాయని, సీసీ రోడ్లు ఎక్కడ వేశారని నిలదీశారు. టీడీపీ నాయకులు అడ్డుకోవడంతో ఇరువర్గాల మధ్య వాగ్వివాదం జరిగి అరుపులు కేకలతో సభ ప్రాంగణంలో కొద్దిసేపు అలజడి నెలకొంది. పోలీసుల జోక్యంతో ఇరువర్గాలు శాంతించారు.

మల్లుకుంటలో ఎమ్మెల్యే కారు అడ్డగింత

మల్లుకుంటలో చింతలపూడి ఎత్తిపోతల పథకం నిర్వాసితుల పోరాట సమితి అధ్యక్షుడు అలవాల ఖాదర్‌బాబురెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మొడియం శ్రీనివాసరావు కారును అడ్డుకుని భూములు కోల్పోతున్న తమకు న్యాయం చేయాలని సుమారు 70 మంది రైతులు నినాదాలు చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ సమస్యల పరిష్కార వేదిక జన్మభూమి కార్యక్రమం అన్నారు. బొర్రంపాలెంలో రోడ్డును విస్తరించిన ఘనత తమదేనన్నారు. బొర్రంపాలెం నుంచి అడ్డరోడ్డు వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.2కోట్లు నిధులు మంజూరైనట్లు తెలిపారు. డ్వాక్రా సంఘాల సృష్టికర్త చంద్రబాబు అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా చంద్రన్న బీమా పథకం అమలు చేస్తున్నామన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జయవరపు శ్రీరామమూర్తి, ఎంపీపీ శీలం వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ సభ్యుడు నల్లూరి వెంకట చలపతిరావు, మండల ప్రత్యేకాధికారి బీఎం కుమార్, సర్పంచ్‌లు రాజేంద్రప్రసాద్‌రెడ్డి, పొటేలు అచ్చమ్మ, తహసీల్దార్ ఎన్.నాగరాజు, ఎంపీడీవో ఎస్.వేణుగోపాలరెడ్డి పాల్గొన్నారు.



మల్లుకుంటలో ఆందోళన చేస్తున్న రైతులు



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా ఎస్పీ రవిప్రకాష్



భూమిపూజ నిర్వహిస్తున్న జిల్లా ఎస్పీ రవిప్రకాష్

రిటైర్డు ఉద్యోగుల సేవలు భేష్

ఏలూరు క్రైం, జనవరి 6 : పోలీసుశా ఖలో 30 నుంచి 35 ఏళ్లపాటు అహర్నిశలు సేవలందించి పదవీ విరమణ పొందిన తర్వాత కూడా ప్రజలకు సేవా కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీయమని ఎస్పీ ఎం.రవిప్రకాశ్ కొనియాడారు. రిటైర్డు పోలీసు అధికారుల సంక్షేమ సంఘం జిల్లా కార్యా లయ భవన నిర్మాణానికి శనివారం శంకుస్థా పన చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్పీ ఎం.రవిప్రకాశ్ మాట్లాడుతూ పోలీసుశాఖలో ఒత్తిళ్ల లెక్కచేయకుండా విధులు నిర్వర్తించి ఏ రిమార్క్ లేకుండా పదవీ విరమణ పొంది నవారు ధన్యులన్నారు. తర్వాత కూడా ఆరో గ్యాన్ని కాపాడుకుంటూ సేవా కార్యక్రమాల్లో నిమగ్నమవ్వడం ఎంతో ప్రశంసనీయమ న్నారు. విశ్రాంత ఉద్యోగుల సంక్షేమానికి తన వంతు కృషిచేస్తానన్నారు. గత నెలలో మర ణించిన విశాఖపట్నంకు చెందిన రిటైర్డు డీఐజీ కె.రాజారత్నంనాయుడు, పెన్షనర్స్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొట్టుముక్కల ఆనంద రావు, తణుకుకు చెందిన రిటైర్డ్ హెడ్‌కానిస్టే బుల్ ఎల్.సత్యనారాయణ, తాడేపల్లిగూడెంకు చెందిన కానిస్టేబుల్ నరసింహారావుకు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పిం చారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు డీవీ ఎస్‌కే భగవాన్‌రాజు, కార్యదర్శి ఎస్.దాశరథి, ఏఆర్ ఏఎస్పీ ఎం.మహేష్‌కుమార్, డీఎస్పీ వాసన్, డీఎస్పీ కె.ఈశ్వరరావు, రిటైర్డు డీఎ స్పీలు జేఎస్.రామారావు, ఎంవి నాగేశ్వర రావు, సభ్యులు హాజరయ్యారు.

సంక్షిప్తంగా...

బాకీ తీర్చలేదని వ్యక్తిపై కత్తితో దాడి

పెండ్యాల (నిడదవోలు రూరల్) జనవరి 6 : తీసుకున్న బాకీ తీర్చలేదని వ్యక్తిపై కత్తితో దాడిచేసి గాయపరిచిన సంఘటన మండలంలో శనివారం జరిగింది. బాధితుని బంధువులు తెలిపిన వివరాల ప్రకారం నిడదవోలు మండలం పెండ్యాలకు చెందిన అరిగెల సుందర ప్రకాశ్ స్థానికంగా ఉన్న కోమలి ముసల య్య వద్ద రూ.10వేలను అప్పుగా తీసుకు న్నాడు. బాకీ తీర్చని సుందర ప్రకాశ్‌ను పని ఉందని ముసలయ్య ఇంటిలోకి పిలిచి కూర్చున్న వ్యక్తిపై కత్తితో తలపై గాయపరిచాడు. రక్తపు మడుగులో ఉన్న సుందర ప్రకాశ్‌ను గమనించి స్థానికులు మోటారు వాహనంపై నిడదవోలు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. గాయానికి పది కుట్లు వేసి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపినట్టు బంధువులు తెలిపారు. సంఘట నపై ఎటువంటి ఫిర్యాదు అందలేదని ఎస్సై రవికుమార్ తెలిపారు.

డ్రంకెన్ డ్రైవ్ కేసులో ఇద్దరికి జైలు

చింతలపూడి, డిసెంబరు 6 : డ్రంకెన్‌డ్రైవ్ కేసులో ఇద్దరికి వారం రోజులు జైలుశిక్ష విధించారని ఎస్ఐ వెంకటేశ్వర రావు తెలిపారు. ఈ నెల31న డ్రంకెన్ డ్రైవ్ నిర్వహణలో వజ్రపు శ్రీనివాసరావు, జూదిగం సురేష్‌లు పట్టుపడ్డారని, చింతల పూడి కోర్టుకు హాజరుపరచగా జడ్జి వారం రోజులు జైలుశిక్ష విధించారని ఎస్ఐ తెలిపారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

లింగపాలెం. జనవరి 6 : పేకాట స్థావరంపై దాడి చేసి నలుగురు వ్యక్తులను అరెస్టు చేశామని ధర్మాజీగూడెం పోలీసులు తెలిపారు. మఠంగూడెంలోని పేకాట స్థావరంపై ఎస్.ఐ క్రాంతికుమార్ తన సిబ్బందితో దాడి చేసి నలుగురు వ్యక్తులను, రూ. 5,400 నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.

కోడి పందాలు ఆడుతున్నవారికి జైలు

కామవరపుకోట, జనవరి 6 : తడి కలపూడి పోలీస్‌స్టేషన్ పరిధిలో కోడి పందాలు ఆడుతున్న ఆరుగురిని శని వారం చింతలపూడి కోర్టుకు తడికల పూడి పోలీసులు హాజరుపరిచారు. వారిలో జలపావారిగూడెంలో కోడి పందాలు ఆడుతూ పట్టుబడిన బొడ్డు జేమ్స్, గుండేపల్లి లక్ష్మ ణల నుంచి రెండు కోళ్ళు, 550 రూపాయల నగదును స్వాధీనం చేసుకుని, కోర్టులో హాజరుపరచగా వారికి వారంరోజులు జైలు, 50 రూపాయలు జరిమానా మెజిస్ట్రేట్ విధించారు. అలాగే రామన్నపాలెంలో కోడి పందాలు ఆడుతున్న మారంపూడి గంగ రాజు, కె.రామ్మోహన్, వీరిశెట్టి గూడెం లో పందాలు ఆడుతూ పట్టుబడిన పితాని తిరుపతిరావు, పి.సూర్య చంద్ర రావులను శనివారం చింతలపూడి కోర్టులో హాజరు పరచగా వారికి మూడు రోజులు జైలుశిక్ష విధించినట్లు తడికలపూడి ఏఎస్ఐ ఎన్వి సత్యనారాయణ తెలిపారు.



ద్వితీయ బహుమతి

విజేత కుమారికి బహుమతి అందిస్తున్న గన్నాబత్తుల శ్రీనివాస్, రామ్మోహన్

ప్రథమ బహుమతి

ప్రథమ బహుమతి సాధించిన ముగ్గు వేస్తున్న సావిత్రి

తృతీయ బహుమతి

విజేత కనకదుర్గకు బహుమతి అందిస్తున్న 'ఆంధ్రజ్యోతి' బీఎం హరిబాబు

ద్వితీయ బహుమతి సాధించిన ముగ్గు

భోగి వచ్చేసింది...

తృతీయ బహుమతి సాధించిన ముగ్గు

మేమూ వేస్తాం...

ముగ్గులను పరిశీలిస్తున్న 'ఆంధ్రజ్యోతి' సిబ్బంది

కేజీఆర్ఎల్ కళాశాలలో ముత్యాల ముగ్గులు వేస్తున్న మహిళలు

చుక్కల సంక్రాంతి

భీమవరంలో పండుగను తలపించిన "ఆంధ్రజ్యోతి" ముత్యాల ముగ్గుల పోటీలు

సంక్రాంతి అంటేనే ముగ్గుల పండుగ.. ధనుర్మాసం ఆరంభం నుంచి ఏ వీధి చూసినా ముగ్గులతో నిండిపోతోంది.. అటువంటి వీధిని 'ఆంధ్రజ్యోతి' ఇచ్చింది.. ముత్యాల ముగ్గుల పోటీలో భాగంగా చుక్కల ముగ్గులతో సంక్రాంతులు తెచ్చింది.. భోగి మంటలతో సంక్రాంతి ఆనందం పంచింది.. ఈ ఆనందాలకు భీమవరం కేజీఆర్ఎల్ కళాశాల శనివారం వేదికగా నిలిచింది. విద్యార్థినీ.. విద్యార్థులు ప్రత్యేక వస్త్రధారణలో హాజరై ఈ పోటీలకు మరింత శోభను తెచ్చారు.. సంప్రదాయ కట్టుబాటుతో కన్నుల పండువ చేశారు.. అందరినీ ఆనందంలో ముంచారు.

యువతుల సంప్రదాయ కట్టుబాటు



ఆకట్టుకున్న సంప్రదాయ వస్త్రధారణ

ఆకట్టుకున్న చిత్రం

ముగ్గుల పోటీలకు భారీగా హాజరైన మహిళలు

పండుగ పాలు పొంగాయ్...

ధాన్యపురాశులు

సరదా.. సరదాగా...

ప్రజల మధ్యన ఉంటే నాయకుల ఆనందమే వేరు... ఏం చేయాలంటే అది చేస్తారు.. ఎలా కావాలంటే అలా ఉంటారు.. ప్రజలతో మమేకమై ఆనందంగా గడుపుతారు. ఈ చిత్రాలే చూడండి.. కొవ్వూరు మండల వేములూరులో శనివారం జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా ఒక యువకుడికి ఎక్సయిజ్ శాఖ మంత్రి జవహర్ ఆటో అందజేశారు. కొత్త ఆటో కావడంతో చూసిన వెంటనే నడపాలనిపించిందో ఏమో మంత్రి స్టార్ట్ చేసి ఎంపీ మురళీమోహన్, సుబ్బరాయ చౌదరిని ఎక్కించుకుని కాసేపు నడిపి సరదా తీర్చుకున్నారు. అదే విధంగా దేవాదాయ శాఖ మంత్రి మాణిక్యాలరావు తాడేపల్లిగూడెం మండలం ఆరుగొలనులో కబడ్డీ పోటీలను ప్రారంభించారు.. ఆయనకు చూసిన వెంటనే కబడ్డీ ఆడాలనిపించినట్టు వెంటనే ఇదిగో ఇలా ఆడేశారు.. ఇలా ఇద్దరు మంత్రులు కాసేపు సందడి చేశారు.

- కొవ్వూరు/ తాడేపల్లిగూడెం రూరల్



పట్టుకో చూస్తా : మంత్రి మాణిక్యాలరావు

ఆటో..ఇటే : మంత్రి జవహర్

మళ్లీ తీద్దాం.. మన సైకిల్!

సైకిల్... ఒకనాడు మధ్యతరగతి వాడి బైక్.. ఎక్కడికైనా.. ఎంత దూరమైనా అదే ఆధారం.. అయినా కాళ్ళ నొప్పులు ఉండేవి కావు.. పొట్ట రావడానికి చోటుండేది కాదు.. ఆరోగ్యంగా ఉండేందుకు ఆస్కారం ఉండేది.. మరి రాను రాను ఏం చేశాం.. కాలంతో పాటు ద్విచక్రవాహనాలు.. కార్లపై పరుగెడుతున్నాం.. ఆర కిలోమీటరు దూరమైనా బైక్‌పై వెళ్లాల్సిందే..

ఇరవై కిలోమీటర్లు దాటితే కారు తీయాల్సిందే... కాలికి పని చెప్పే ఆలోచనే లేదు.. ఆ అవసరమూ రావడంలేదు.. పొట్టలు పెంచుకుని దర్జాగా బతికేస్తున్నారు.. అది తగ్గించుకోవడానికి ఉదయమే వాకింగ్‌లు చేసేస్తున్నారు.. ఇదంతా ఎందుకు మళ్లీ మన సైకిల్ తీస్తే సరి అన్ని సరైపోతాయి.. అంటూ జిల్లాలో ఒక స్కూల్ ఉపాధ్యాయులు ఇలా విద్యార్థులకు సైకిల్ చిత్రంలో కూర్చొపెట్టి అవగాహన కల్పించారు.. అనంతరం సైకిళ్లపై ఊరంతా ర్యాలీ చేశారు.



స్వామి సేవకు వేళాయె!

పాలకొల్లు అర్బన్, జనవరి 6 : అష్టభుజ లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో ధనుర్మాస పూజలు ఘనంగా చేశారు. ఈ సందర్భంగా శనివారం స్వామిని, అండాళ్లమ్మను ప్రత్యేకంగా అలంకరించి తిరుమంజనోత్సవం, ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధానార్చకుడు కెవి శ్రీనివాసాచార్యులు పర్యవేక్షణలో అర్చకులు పూలపల్లి కృష్ణమాచార్యులు 22వ పాశుర విన్నపాన్ని వినిపించారు. తిరుప్పావై ప్రవచనాన్ని టీటీడీ ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు అనుమతి పొందిన మాజేటి సూర్యభవాని వినిపించారు. ఉదయం 7 నుంచి 7.30 గంటల వరకూ వీణా విద్వాంసురాలు రేపాక సుధారాణి వీణా వాయిజ్యాన్ని వినిపించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ పాలక మండలి చైర్మన్ ఎం.శేష కిరణ్‌గుప్త, ట్రస్టీలు, ఈవో జి.రామపెద్దింట్లరావు, ఉత్సవ కమిటీ సభ్యులు మాజేటి రాంబాబు, మామిడి బాబు, ఎన్‌వి కోటేశ్వరరావు, మద్దుల లక్ష్మీకుమారి, అనంతర పల్లి పద్మ, యతేంద్ర, రేపాక ప్రవీణ్‌భాను, మామిడి చిన వెంకట శివయ్య, డాక్టర్ అత్యం గీతారాణి, వి రామమోహన్ రావు, జి శ్రీనివాస్, టివి కోటేశ్వరరావు, బి నాగమాధురి, గిరి స్వామి, భక్తులు పాల్గొన్నారు.



ఆళ్వార్లు



జా..గోమాత!



రేపటి నుంచి ఎద్దుల బలప్రదర్శన

ఆవుల అందాల పోటీలు

తాడేపల్లిగూడెం భవన్స్‌లో సర్వం సిద్ధం

తాడేపల్లిగూడెం భవన్స్‌లో సిద్ధమైన బరి

(తాడేపల్లిగూడెం-ఆంధ్రజ్యోతి)

ఎద్దుల బలప్రదర్శన, ఆవుల అందాల పోటీలకు తాడేపల్లిగూడెం భారతీయ విద్యాభవన్స్‌లో దేశీయ గోజాతి సంవర్థక అసోసియేషన్ ఆధ్వర్యంలో రంగం సిద్ధమైంది. సోమవారం నుంచి పోటీలు ప్రారంభం కానున్నాయి. అందుకు తగ్గట్టుగా భవన్స్‌లో ఏర్పాట్లు ముమ్మరం చేస్తున్నారు. పోటీల్లో పాల్గొనేందుకు ఇతర జిల్లాల నుంచి గిత్తలు, ఆవులు, ముర్రాజాతి గేదెలు తరలివస్తున్నాయి. మూడు కేటగిరిల్లో నిర్వహించే ఎద్దుల బలప్రదర్శనకు ప్రత్యేకంగా మైదానాన్ని సిద్ధం చేశారు.మహిళలు వీక్షించేందుకు వీలుగా ప్రత్యేక వేదికను ఏర్పాటు చేశారు. ఆవులు, పెయ్యలు, గిత్తలు అందాల పోటీలకు వీలుగా మరో వేదికను ఏర్పాటు చేశారు. పాల ఉత్పత్తిపైన పోటీలు నిర్వహిస్తున్నారు.

ప్రత్యేక ఆకర్షణగా బలప్రదర్శన..

పోటీల్లో వృషభ రాజాల బలప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. మూడు కేటగిరిల్లో పోటీలు నిర్వహిస్తున్నారు. సుమారు 70 జతల ఎద్దులు తమ బలాన్ని నిరూపించుకోనున్నాయి. బలప్రదర్శనకు వీలుగా బండ్లను సిద్ధం చేశారు. సీనియర్స్ విభాగంలో 2.480 టన్నుల బండను లాగాల్సి ఉంటుంది. అదే సబ్ జూనియర్స్ విభాగంలో ఎద్దులకు 2.140 టన్నుల బరువు ఉండే బండను బలప్రదర్శనకు సిద్ధం చేశారు. వ్యవసాయ విభాగంలో 1.8 టన్నులు బండను ఏర్పాటుచేశారు. ఉదయం 8గంటల నుంచి రాత్రి 8గంటల వరకు మూడురోజుల పాటు బలప్రదర్శన పోటీలు ఉంటాయి. సీనియర్ విభాగంలో ప్రథమ బహుమతిని రూ.లక్షగా నిర్ణయించారు. ద్వితీయ బహుమతి రూ.75 వేలు, తృతీయ బహుమతి రూ.60 వేలుగా ప్రకటించారు. ఇలా బలప్రదర్శన, పాలపోటీలు, అందాల పోటీలకు నగదు బహుమతుల కోసం రూ.70 లక్షలు వెచ్చిస్తున్నారు.

పాలపోటీల్లో మూడు జాతులు..

పాలపోటీల్లో ఒంగోలు, గిర్ ఆవులతో పాటు ముర్రా జాతి గేదెలు పాల్గొనేందుకు అవకాశం కల్పిస్తున్నారు. 9,10 తేదీల్లో పాలుతీసి అత్యధికంగా పాలు ఇచ్చేవాటిని ఎంపిక చేస్తారు. అందాల పోటీలకు వచ్చేసరికి ఒంగోలు, పుంగనూరు,గిర్, కాంగ్రీస్, సాహివాలా, తార్పార్కర్ తదితర జాతుల్లోను ఎంపికచేయనున్నారు. పోటీల్లో పాల్గొనేందుకు వచ్చిన గోవులకు, ఎద్దులకు దాణాను సమకూరుస్తున్నారు. వాటి యజమానులు, రైతులకు కూడా భోజన వసతులు కల్పిస్తున్నట్టు దేశీయ గోజాతి సంవర్థక అసోసియేషన్ అధ్యక్షుడు రంగరాజు తెలిపారు.



బలప్రదర్శనకు సిద్ధం చేస్తున్న బండలు

ఎస్‌జిటి సోషల్ మెథడ్స్

విషయాధారిత వాదాన్ని ప్రతిపాదించినవారు?

నమూనా ప్రశ్నలు

1. ఉపాధ్యాయుడు తరగతి గదిలో ఉపయోగించాల్సిన పద్ధతులు, సాధనాలు, విషయ పరిజ్ఞానాన్ని తెలియజేస్తూ అది విద్యార్థుల్లో ఎలా నిర్దిష్ట లక్ష్యాలను సాధించేందుకు ఉపయోగపడతాయో సూచించే పథకమే పాఠ్యపథకం...అని నిర్వచించింది?

1) ఎల్.బి.స్టాండ్ 2) బోసింగ్
3) బైనింగ్ అండ్ బైనింగ్ 4) స్టీవెన్‌సన్

సమాధానం: 2

వివరణ: ఒక పీరియడ్‌లో బోధించాలని నిర్ణయించిన దాన్ని పీరియడ్ పథకం లేదా పాఠ్య పథకమని అంటారు. ఇది ఉపాధ్యాయుడు తరగతి గదిలో బోధించాల్సిన విధానాన్ని తెలిపే ప్రక్రియ. ఇది ఉపాధ్యాయుని కార్యక్రమాలు, పాఠ్యాంశంపై ఉన్న అవగాహన తదితర అంశాలను తెలియజేస్తుంది. ఆవశ్యకత, లక్షణాలు తదితరాల ఆధారంగా పీరియడ్ పథకం లేదా పాఠ్యపథకానికి విద్యారంగ నిపుణులు వివిధ రకాలుగా నిర్వచించారు.

2. 'భారతదేశం-నదీ వ్యవస్థ'కు సంబంధించి బోధనలో భాగంగా ఉపాధ్యాయుడు... విద్యార్థులతో భారతదేశ మ్యాప్‌లో నదులను గుర్తించడాన్ని అభ్యసింపజేస్తున్నాడు. ఇది పీరియడ్ ప్రణాళికలోని ఎన్నో బోధన సోపానం?

1) 1 2) 2 3) 3 4) 4

సమాధానం: 4

వివరణ: సాంఘికశాస్త్ర బోధనకు సంబంధించి పీరియడ్ ప్రణాళికలో నాలుగు బోధన సోపానాలున్నాయి. అవి...1.ఉపోద్ఘాతం(పలకరింపు, మైండ్ మ్యాపింగ్/పునశ్చరణ ప్రశ్నలు;పాఠ్యాంశ ప్రకటన); 2.పాఠ్యాంశాన్ని చదివి తెలియని పదాలు, భావనలను గుర్తించడం(గుర్తించడం, అవగాహన కలిగించడం, భావనల అవగాహన-చర్చ); 3.భావనల అవగాహన-చర్చ(మాట్లాడించడం, ప్రశ్నించడం, భావనలపై అవగాహన ప్రశ్నలు); 4.నైపుణ్యాల అభ్యసన(సమాచార నైపుణ్యాలు, పట నైపుణ్యాలు). దీనివల్ల పిల్లల్లో సమాచార నైపుణ్యాలపై సేకరణ, నమోదు, విశ్లేషణ, నిర్ధారణకు రావడం తదితర లక్షణాలు పెంపొందుతాయి.

3. మానవులను సామాజిక సమూహాలుగా ఐక్యపరిచే పవిత్ర విశ్వాసాలు, ఆచారాల వ్యవస్థే మతం...అని అన్నది?

1) డర్క్‌హోమ్ 2) జోసెఫ్ డి.నోవక్
3) పటేల్ కమిటీ 4) జాన్‌డ్యూయీ

సమాధానం: 1

వివరణ: శారీరక లక్షణాలు, తెలివితేటలు, వారసత్వ ప్రభావాలు తదితర అంశాలను భౌతికాంశాలుగా; మతం, కులం, సంస్కృతి, ఆర్థిక పరిస్థితులు, రాజకీయ పరిస్థితులు, సామాజిక వర్గాలు తదితర అంశాలను సాంఘిక అంశాలుగా చెప్పొచ్చు. ప్రస్తుతం సమాజ వికాసంలో సాంఘికాంశాలు కీలకపాత్ర పోషిస్తున్నాయి. ఈ క్రమంలో పాఠ్యప్రణాళిక, విద్యా లక్ష్యాలు, బోధన పద్ధతులు తదితరాలను సాంఘికాంశాలు శాసిస్తున్నాయి. ప్రస్తుతం సాంఘికశాస్త్ర అవగాహనకు వివిధ అంశాలు తోడ్పడుతున్నాయి. అవి...మతం, కులం, సామాజిక వర్గం, విజ్ఞానశాస్త్రం, రాజకీయ పరిస్థితులు, ఆర్థిక పరిస్థితులు. వీటిలో మతానికి డర్క్‌హోమ్ ఆలోచనాత్మక నిర్వచనం ఇచ్చాడు.

4. 'పిల్లలకు నిజాయితీని అలవరచడం విద్యాభ్యాసంలో తొలిమెట్టు' అని చెప్పినవారు?

1) జాన్ వి.హైఖేలిన్ 2) సెకండరీ విద్యా కమిషన్
3) జాన్‌రస్కిన్ 4) జేమ్స్ హెమ్మింగ్స్

సమాధానం: 3

వివరణ: సమాజంలో ఒక సభ్యుడిగా మనిషి సముపార్జించుకున్న విజ్ఞానం, విశ్వాసం, కళ, నీతి సూత్రాలు, న్యాయం, ఆచారాలు, ఇతర సామర్థ్యాలు, అలవాట్లను మొత్తంగా కలిపి సంస్కృతిగా చెప్పొచ్చు. సాంఘికశాస్త్ర అవగాహనలో వివిధ సాంస్కృతిక అంశాలు, పాత్ర పోషిస్తాయి. ఈ క్రమంలోనే పిల్లలకు నిజాయితీని అలవరచడం విద్యాభ్యాసంలో తొలిమెట్టు అని ప్రముఖ బ్రిటిష్ సామాజికవేత్త జాన్ రస్కిన్(1819-1900) పేర్కొన్నాడు.

5. సామూహిక కృత్యమైన 'క్విజ్' ద్వారా సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు విద్యార్థుల్లో పెంపొందించే అంశాలు?

1) విషయ పరిపుష్టి 2) పఠనాసక్తి
3) నైపుణ్యాభివృద్ధి 4) పైవన్నీ

సమాధానం: 4

వివరణ: సాంఘికశాస్త్రాలకు సమాజమే ఒక ప్రయోగశాల కాబట్టి పిల్లలు సమాజంలోని కుటుంబం, సామాజిక సంస్థలు, పాఠశాల ఉపాధ్యాయుడు, సమ వయస్కు బృందాలు, సహ విద్యార్థులు తదితరాల నుంచి ఎన్నో విషయాలు నేర్చుకుంటారు. అయితే ఆ విధంగా నేర్చుకునేందుకు ఉపాధ్యాయుడు అనువైన వాతావరణాన్ని ఏర్పరచాలి. క్విజ్; ఆల్బమ్/స్క్రాప్‌బుక్ తయారీ; స్టాంపులు, నాణేల సేకరణ; సాంఘికశాస్త్ర మేళాల నిర్వహణ; సామాజిక సేవా కార్యక్రమాలు; సాంఘికశాస్త్ర క్లబ్బులు తదితరాలను నిర్వహించాలి. ఈ కార్యక్రమాల నిర్వహణలో ఉపాధ్యాయుడు బోధకుడి పాత్ర నుంచి సహకారి, సహ అభ్యాసకుడి పాత్రను పోషించాల్సి ఉంటుంది. సామూహిక కృత్యాల్లో క్విజ్ కీలకమైనది. దీనివల్ల విద్యార్థుల్లో విషయ పరిపుష్టి, పఠనాసక్తి, నైపుణ్యాభివృద్ధితో పాటు బృందాల మధ్య పోటీతత్వం పెంపొందించవచ్చు. విద్యార్థుల్లో దాగియున్న అంతర్గత శక్తి సామర్థ్యాలను వెలికితీయొచ్చు. అదే విధంగా అభ్యసనలో యాంత్రికతను దూరం చేయొచ్చు.

6. సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు ఇటీవల ఆంధ్రజ్యోతి పత్రికలో సింగరేణి బొగ్గు గనులకు సంబంధించి ప్రచురితమైన ఓ చిత్రాన్ని విద్యార్థులకు చూపిస్తూ...దానిపై ప్రశ్నలు అడిగాడు. విషయాధారిత ఉపగమంలో ఈ ప్రశ్నలు ఏ రకానికి సంబంధించినవి?

1) అనుమతి ప్రశ్నలు 2) వ్యాఖ్యాన ప్రశ్నలు
3) బదిలీ ప్రశ్నలు 4) పరికల్పన గురించి ప్రశ్నలు

సమాధానం: 1

వివరణ: విచారణాధారిత ఉపగమంలో ఉపాధ్యాయుడు కేవలం సౌకర్యకర్తగా ఉంటూ, విద్యార్థిలో రేకెత్తిన భావ సంచయనాన్ని, క్రమబద్ధ క్షేత్ర నియమాలతో అనుసంధానం తదితరాల ద్వారా సక్రమ అభ్యసన జరిగేందుకు కృషిచేస్తాడు. ప్రశ్నలు సొంత పరిశోధనకు గుండెకాయలాంటివి. ప్రశ్నలు సంప్రదాయ తరగతిలో ఒక భాగం. ప్రశ్నాపద్ధతులు విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపుదలకు ఉపయోగకరంగా ఉండాలి. విషయాధారిత ఉపగమంలో నాలుగు రకాల ప్రశ్నలను పేర్కొన్నారు. అవి... 1. అనుమతి ప్రశ్నలు; 2. వ్యాఖ్యాన ప్రశ్నలు; 3. బదిలీ ప్రశ్నలు; 4. పరికల్పన గురించి ప్రశ్నలు. అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా అనుమతి ప్రశ్నలుంటాయి. ఈ రకం ప్రశ్నల ద్వారా విద్యార్థులు తక్షణమే జ్ఞానార్జన చేస్తారు.

7. ఎరిక్సన్ మనోవైజ్ఞానిక భావాలపై ఆధారపడిన సాంఘిక జట్టుపనిలోని విధానం?

1) నివారణ పద్ధతి(Remidial Model)
2. అన్యోన్య లేదా మధ్యవర్తిత్వ పద్ధతి(Reciprocal or Mediatory Model)
3. అభివృద్ధి పద్ధతి(Development Model)
4. సాంఘిక లక్ష్య పద్ధతి(Social Goal Model)

సమాధానం: 3

వివరణ: వ్యక్తి సొంతంగా నిర్వహించిన సామాజిక పనికంటే సామూహికంగా లేదా జట్టుగా చేసిన పని ఫలితం ఎక్కువగా ఉంటుంది. జట్టుపని వల్ల నైపుణ్యాలు ఎక్కువగా అభివృద్ధి చెందుతాయి. సాంఘిక జట్టుపనిలో నాలుగు విధానాలున్నాయి. అవి.. 1) నివారణ పద్ధతి 2) అన్యోన్య లేదా మధ్యవర్తిత్వ పద్ధతి 3) అభివృద్ధి పద్ధతి 4) సాంఘిక లక్ష్య పద్ధతి. ఎరిక్సన్ మనోవైజ్ఞానిక భావాలపై అభివృద్ధి పద్ధతి ఆధారపడి ఉంటుంది. ఇది బృంద వైశిష్ట్యాలు, సంఘర్షణ సూత్రంపై నిర్దిష్టత కలిగి ఉంటుంది. బృందాలు పూర్తి స్వేచ్ఛ కలిగి, ఏకచ్ఛత్రాధిపత్యం కలిగి ఉంటాయి. బృందాల్లోనివారు ఆయా సంఘాల్లోని భావాలకు అనుగుణంగా ప్రవర్తిస్తారు. లక్ష్యాల సాధనకు అభివృద్ధి పథంలో పయనిస్తారు.

8. భారతదేశ జీవ నదులు అనే పాఠ్యాంశ బోధనలో భాగంగా ఉపాధ్యాయుడు ఓ వీడియో ఆధారంగా బోధిస్తున్నాడు. ఇది సాంఘిక శాస్త్ర బోధనావనరుల్లో ఏ రకమైన వనరు?

1) భౌతిక వనరు 2) లిఖిత/అలిఖిత వనరు
3) ద్వితీయ వనరు 4) ఏదీకాదు

సమాధానం: 2

వివరణ: సాంఘికశాస్త్ర బోధన వనరులను ప్రధానంగా రెండు రకాలు విభజించొచ్చు. అవి... 1. ప్రాథమిక వనరులు(Primary Sources), 2. ద్వితీయ వనరులు(Secondary Sources). ప్రాథమిక వనరుల్లో భౌతిక వనరులు, లిఖిత/అలిఖిత వనరులు ఉంటాయి. కట్టడాలు, దేవాలయాలు, మ్యూజియాలు, కళాకృతులు, పాత్రలు తదితరాలు భౌతిక వనరుల కిందకు వస్తాయి. డైరీలు, ఉపన్యాసాలు, మౌఖిక చరిత్రలు, ఆడియో, వీడియో రికార్డింగ్, జనాభా రికార్డులు, చాయాచిత్రాలు, పోస్టరులు తదితరాలను లిఖిత/అలిఖిత వనరులుగా చెప్పొచ్చు.

9. భారతదేశాన్ని సందర్శించిన మొదటి విదేశీ యాత్రికుడు మెగస్తనీస్ కాగా, మనదేశాన్ని సందర్శించిన తొలి చైనా యాత్రికుడు ఎవరు?

1) ఫాహియాన్ 2) హుయాత్సాంగ్
3) అల్‌బరూని 4) మార్కోపోలో

సమాధానం: 1

వివరణ: బౌద్ధమత గ్రంథాల్లో నిక్షిప్తమైయున్న భారతీయ సంప్రదాయాల గురించి తెలుసుకునేందుకు, వాస్తవ నిరూపణల కోసం ఫాహియాన్ క్రీ.శ.399లో గుప్తుల కాలంలో దేశంలో పర్యటించాడు. భారత్‌లోని తన అనుభవాలను, భారతీయ తత్వశాస్త్ర గొప్పతనాన్ని తన 'ప్రయాణ దర్శిని'లో రాశాడు. రెండో చంద్రగుప్త మౌర్యుని కాలంలో న్యాయం, ప్రజలపై రాజుల బాధ్యతలు తదితర అంశాలను క్షుణ్నంగా వివరించాడు. ఫాహియాన్ 'ప్రయాణ దర్శిని'ని బౌద్ధమత ఇతిహాసంగా కూడా చెప్పొచ్చు.

10. రాష్ట్రంలో 2012-17 మధ్యకాలంలో పప్పు ధాన్యాల ఉత్పత్తి గురించి బోధించేందుకు ఉపాధ్యాయుడికి అనువుగా ఉండే గ్రాఫ్‌లు?

1) లైన్ గ్రాఫ్‌లు 2) బార్ గ్రాఫ్‌లు
3) సర్కిల్ గ్రాఫ్‌లు 4) చిత్రాల గ్రాఫ్‌లు

సమాధానం: 2

వివరణ: గణాంక పట్టికల వివరాలను విద్యార్థులకు వివరించడానికి గీతలు లేదా చుక్కల ద్వారా చూపే రేఖాచిత్రాలను గ్రాపులంటారు. గ్రాపుల్లో లైన్ గ్రాఫ్‌లు, బార్ గ్రాఫ్‌లు, సర్కిల్ గ్రాఫ్‌లు, చిత్రాల గ్రాఫ్‌లు, ప్లానల్ గ్రాఫ్‌లు ఉంటాయి. నిలువుగా లేదా అడ్డంగా పొడవైన స్తంభంలాంటి గీతల ద్వారా ఒక అంశంలో క్రమానుగత అభివృద్ధి లేదా మార్పులను బార్‌గ్రాఫ్‌ల ద్వారా చూపించవచ్చు.

11. విషయాధారిత వాదాన్ని ప్రతిపాదించినవారు?

1) రోజర్ శాంక్, అతని శిష్యబృందం
2) జాన్‌డ్యూయీ, అగస్టన్
3) యశ్‌పాల్ కమిటీ
4) సెకండరీ విద్యా కమిషన్

సమాధానం: 1

వివరణ: గత సమస్యల సాధన అనుభవం ద్వారా కొత్త సమస్యలను సాధించడం విషయాధారిత వాదం. ఇది కేవలం కంప్యూటర్ ఆధారిత సమస్యల సాధనకే కాకుండా, నిత్యజీవితంలో మనిషికి ఎదురయ్యే అన్ని రకాల సాధనకు ఉపయోగపడుతుంది. వ్యక్తిగతంగా గతంలో పొందిన అనుభవాల ఆధారంగా విషయాధారిత వాదం కొత్త సమస్యలను పరిష్కరిస్తుంది. ఈ వాదాన్ని 1980లో రోజర్‌శాంక్, ఆయన శిష్యబృందం ప్రతిపాదించారు.

- అశోకరాణి వడ్లమూరి, ప్రభుత్వ ఉపాధ్యాయిని.

స్వయం ఉపాధి

అలోవేరా డ్రింక్



సామాజిక, ఆర్థిక అభివృద్ధితో ప్రజల అలవాట్లు, ప్రాధాన్యాలు మారడం సహజం. ఆరోగ్యంపై శ్రద్ధ ఫలితంగా శుచికరమైన ఆహారం, పానీయాలకు ప్రాధాన్యం పెరుగుతోంది. అందువల్లనే మనందరం కలబందగా పిలిచే 'అలోవేరా' ఆరోగ్య, సౌందర్య పరిరక్షణ, ఇతర ఉత్పత్తులకు డిమాండ్ క్రమేణా పెరుగుతోంది. నాణ్యమైన, ఆరోగ్యకరమైన ఉత్పత్తులు అందుబాటులో ఉంటే అవసరమైతే అధిక ధరలు చెల్లించి అయినా ఉపయోగించడానికి నేటి వినియోగదారులు వెనుకాడటం లేదు.

కలబంద ప్రయోజనాలు

శరీరంలోని విష పదార్థాలను బయటకు పంపుతుంది, రోగనిరోధకశక్తిని వృద్ధి పరుస్తుంది. ఆల్కనైజింగ్ ప్రభావం వల్ల జీర్ణవ్యవస్థ వృద్ధి చెందుతుంది. అజీర్తి సమస్యను నివారిస్తుంది. మధుమేహాన్ని నియంత్రిస్తుంది. వడదెబ్బ, కాలిన గాయాలు పొడిచర్మం వల్ల సమస్యలను నివారిస్తుంది. నోటి సంబంధ వ్యాధులను నివారిస్తుంది. చర్మాన్ని ప్రకాశవంతం చేస్తుంది. పోషక విలువలను పెంచుతుంది. యాంటీ ఇన్‌ఫ్లమేటరీగా పనిచేస్తుంది. శరీర వృద్ధికి తోడ్పడుతుంది. అవసరమైన విటమిన్లను శరీరానికి అందిస్తుంది. క్యాన్సర్ రాకుండా నిరోధిస్తుంది. కాలేయాన్ని సమర్థంగా పనిచేయిస్తుంది.

అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉండటంతో అలోవేరా డ్రింక్‌ను ప్రతిరోజూ తీసుకుని ఆరోగ్యాన్ని వృద్ధి చేసుకోవచ్చు.

రెడీ టు డ్రింక్ / సర్వ్ జ్యూస్

సింథటిక్ శీతల పానీయాల్లో అధికశాతం పెస్టిసైడ్స్ ఉంటున్నాయని, అవి ఆరోగ్యానికి హానికరంగా మారుతున్నాయని అనేక స్వచ్ఛంధ సేవా సంస్థలు ఆధారాలతో సహా నిరూపిస్తున్నాయి. దాంతో ప్రజల్లోనూ వాటిపై వ్యతిరేకత వస్తున్నది. అందువల్ల నాణ్యమైన ముడి పదార్థాలతో రుచికరమైన రెడీ టు డ్రింక్ / సర్వ్ కలబంద పానీయం మంచి ప్రత్యామ్నాయ శీతల పానీయం అవుతోంది.

తయారీ విధానం

నాణ్యమైన అలోవేరా జ్యూస్‌ను సేకరించాలి. ప్రత్యేక సాంకేతిక పరిజ్ఞానం అనుసరించి దానిని రెడీ టు సర్వ్ అలోవేరా జ్యూస్‌గా తయారు చేయవచ్చు. ప్యూర్ కలబంద జ్యూస్‌తోపాటు మామిడి, స్ట్రాబెర్రీ, లిచీ, దానిమ్మ, ఇతర పండ్ల ఫ్లేవర్స్‌ను కూడా చేర్చవచ్చు. సహజ ఆహార రంగులు, ప్రిజర్వేటివ్స్‌లతో రుచికరమైన, ఆరోగ్యకరమైన అలోవేరా జ్యూస్ తయారుచేయవచ్చు. ఒకసారి తాగడానికి వీలుగా 250 మి.లీ. పరిమాణంలో బాటిలింగ్ చేయడంతోపాటు, ఇంట్లో ఫ్రిజ్‌లో ఉంచుకొని తాగడానికి వీలుగా ఒక లీటరు బాటిల్స్ కూడా ప్యాకింగ్ చేసి మార్కెట్‌కు పంపవచ్చు.

అవసరమైన యంత్రపరికరాలు

సుగర్ సిరప్ తయారీ యంత్రం, మిక్సింగ్ ట్యాంక్, పాశ్చరైజర్, బాటిలింగ్ యంత్రం, వర్కింగ్ టేబుల్స్, ఎస్ఎస్ పాత్రలు మొదలైనవి.

ముడి పదార్థాలు

ఫుడ్ గ్రేడ్, ఆర్గానిక్ అలోవేరా జ్యూస్ (ఫైబర్ లేకుండా, పల్స్‌పైబర్ కూడిన), నేచురల్ ఫ్రూట్ ఫ్లేవర్స్, కలర్స్, ప్రిజర్వేటివ్స్, బాటిల్స్, లేబుల్స్, కార్టూన్ బాక్సులు మొదలైనవి.

మార్కెట్ అవకాశాలు

నాణ్యమైన పద్ధతిలో తయారుచేసిన కలబంద జ్యూస్‌కు వినియోగదారుల ఆదరణ ఉంటుంది. పాన్‌షాపులు, కిరణా, సూపర్ మార్కెట్స్ ద్వారా వినియోగదారులకు అందుబాటులో ఉంచడం అవసరం. ఆన్‌లైన్ విధానంలో కూడా మార్కెటింగ్ చేసుకోవాల్సి ఉంటుంది. నాణ్యమైన నూతన ఆహార ఉత్పత్తుల తయారీ పరిశ్రమ పై ఆసక్తి ఉన్న యువతకు రెడీ టు డ్రింక్ / సర్వ్ అలోవేరా జ్యూస్ పరిశ్రమ మంచి స్వయంఉపాధి అవుతుంది.



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

పరిశ్రమ వ్యయం

ఉత్పత్తి సామర్థ్యం: వెయ్యి లీటర్లు / రోజుకు
పరిశ్రమ వ్యయం: రూ.35 లక్షలు

Why was the speaker happy?

UNIT -2 : WIT AND HUMOUR

Reading Comprehension

Read the following passages and answer the questions

1) I am wondering if they'll come at all.
   a) Who is the speaker of these lines ?
   Ans: Mr. Henry slater
   b) Whom does 'they' denote?
   Ans: Elizabeth and Ben Jordan
   c) Why did the speaker doubt about their arrival ?
   Ans: Because Mrs. Slater fought with Elizabeth earlier
2) They'll Stretch, won't they?
   a) Who is the speaker ?
   Ans: Mrs.Slater
   b) Who are these words addressed ?
   Ans: Mr. Slater
   c) What does 'they' denote ?
   Ans: Abel's slippers
3) What are they coming for? They have not been here for ages.
   a) What does 'for ages' mean?
   Ans: for so long
   b) 'They refer to ? '
   Ans: Mr and Mrs Jordan
4) Are you planning to pinch it ?
   a) Who is the speaker ?
   Ans: Victoria
   b)It refers to ________?
   Ans: Abel's bureau
5) I told him to put them on to stretch them; they were that new and hard
   a) Which phrase gives the meaning to wear ?
   Ans: put on
   b) Who is the speaker ?
   Ans: Amelia Slater
   c) Who had to put them on?
   Ans: Mr. Slater
6) Oh, grandpa, I'm so glad your are not dead!
   a) Who said this ?
   Ans: Victoria
   b) Why was the speaker happy?
   Ans: Because her grandpa was not dead
   c) Why was it assumed that grandpa was dead?
   Ans: Because grandpa was not moving
7) It didn't take you long to start dividing my things between you. I'll tell you what I am going to do. Since your mother died, I have lived part of time with you, Amelia, and part with you, Lizzie.
   a) Who shared the things between them?
   Ans: Amelia ad Elizabeth
   b) Why did they share things?
   Ans: Because they thought that their father died
   c) Whose mother died ?
   Ans: The mother of Amelia and Elizabeth
8) 'When I catch him, I'll tie him up under the tree all night.' He muttered to himself.
   a) Who is the speaker ?
   Ans: The potter
   b) Whom did he want to catch ?
   Ans: The donkey
   c) What did he want to do with him?
   Ans: He wanted to tie him up under the tree all night
9) 'Oh, how tall he is !' sighed the potter. 'I shall never be able to climb on his back.'
   a) Who is tall ?
   Ans: The horse
   b) Why did the potter sigh ?
   Ans: Because he found that the horse was tall and he couldn't climb it.
10) "Look how humble he is !" they said to each other
   a) Who does 'they' refer to ?
   Ans: People
   b) Who is humble ?
   Ans: The Potter
   c) Why did they think that he is humble?
   Ans: Because he was coming to the king on foot

SYNONYMS

Vigorous	-	Healthy, Strong, energetic
Plump	-	round, chubby
Vulgar	-	mean, paltry, rude
Precocious	-	Talented, premature
Amazed	-	surprised, wondered
Droop	-	sink, bend
Suppose	-	think
Briskly	-	quickly
Stretch	-	pull, magnify
Startled`	-	surprised, amazed
Stupefied	-	shocked, surprised
Daft	-	crazy, foolish
Shabby	-	poor, miserable

10th English



Pinch	-	steal, remove
Fetch	-	bring
Appeal	-	request, plea
Stout	-	thick, strong
Complacent	-	insensible, apathetic
Solemnly	-	seriously, sincerely
Merry	-	happy, pleasant
Annoy	-	make angry, irritate
Swindling	-	fleecing, cheating
Certain	-	sure
Reluctantly	-	unwillingly
Transfixed	-	shocked, surprised
Chuckling	-	laughing, giggling
Obviously	-	clearly
Gingerly	-	carefully, cautiously
Retreats	-	goes back, backward
Sneaked	-	enter quickly, approach stealthily
Tom foolery	-	silly behavior
Fancy	-	desire
Realize	-	understand
Pause	-	silence, stop

ANTONYMS

Upstairs	x	downstairs
Heavy	x	light
Open	x	close
Reveal	x	conceal
Gay	x	sad, unpleasant
Malicious	x	loving, unmalicious
Vigorous	x	dull, lethargic
Suddenly	x	gradually
Clings	x	separate, unsticking
Dead	x	alive
Crazy	x	realistic, practical
Like	x	dislike
Timidly	x	bravely
Certain	x	uncertain
Valuable	x	cheap inexpensive
Purpose	x	casual
Annoy	x	soothe, comfort
Pick	x	drop
Rises	x	falls
Last	x	first
Silly	x	serious
Reluctantly	x	unwillingly
Handsome	x	ugly
Always	x	never
Complete	x	incomplete
Jolly	x	serious
Worth	x	demerit
Merry	x	unhappy
Thoughtful	x	thoughtless
Honourable	x	dishonourable
Particular	x	general
Well	x	unwell
Appears	x	disappears
Fasten	x	open, detach
Front	x	back
Delicate	x	strong, sturdy
Welcome	x	farewell
Daft	x	balanced
Precocious	x	late, dull

PHRASAL VERBS

1) Call into : invite a person to come to a place. Ex: He called me into the room and beat me
2) Be off : go away. Ex: Be off immediately! Don't show your face
3) Talk over : speak about something Ex: He often talks over his business
4) Break down: stop functioning Ex: The truck broke down in the middle of the road
5) Arrange with : plan to include something Ex: I arranged with the company for better salary
6) Get rid of : to stop / avoid Ex: you should get rid of your bad habits
7) Get off : take off Ex: He got off his shirt and jumped in to the wall
8) Take off : remove Ex: He took off clothes before going to bed
9) Run up : move fast to a place Ex: she ran up to school as it was late
10) Stagger in : walk unsteadily Ex; The drunken man staggered in and fell down
11) Put up with : to tolerate Ex: I can't put up with his rude behavior.
12) Turn over: keep someone under the control of
   Ex: The president asked the clerk to turn over all the records.
13) Pick up : collect, gather Ex: He picked up the pebbles along the river.



O.Srinivasa Reddy
Sr.faculty
seenu2013@gmail.com

IDIOMS & PHRASES

1) The dear departed : The dead person
   I donated new clothes in memory of 'the dear departed ' in my family.
2) Get one's own way : To convince other people to do what one wants.
   He is so clever that he gets his own way in everything.
3) For ages: for a long time
   She hasn't come her for ages
4) Set foot : Enter
   He urged her to set foot in the business
5) Drive a hard bargain : Work hard to negotiate a deal
   She is such a practical minded person that she drives a hard bargain
6) Get one's eye : Look at
   They get their eye on money
7) Give away : Give without expecting anything in return
   He often gives away old clothes to orphans
8) On purpose : Intentionally / Deliberately
   He didn't come to the party on purpose
9) Nothing short of : Equal to
   Her might is nothing short of a lion's
10) For certain : Surely
   For certain, this book is very useful.

ఫెలోషిప్స్

ఖొరానా ప్రోగ్రాం ఫర్ స్కాలర్స్-2018

భారత ప్రభుత్వ బయోటెక్నాలజీ విభాగం ఇండో - యుఎస్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫోరం(ఐయుఎస్ఎస్‌టి ఎఫ్), ఫార్వర్డ్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఖొరానా ప్రోగ్రాంలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు.
ఫెలోషిప్: ఎంపికైన అభ్యర్థులకు అమెరికాలోని ప్రముఖ విశ్వవిద్యాలయాల్లో సమ్మర్ ప్రోగ్రాంలో భాగంగా పరిశోధన అవకాశం కల్పిస్తారు. స్టయిపెండ్‌తో పాటు విమాన చార్జీలు చెల్లిస్తారు.
ప్రోగ్రాం కాలవ్యవధి:
2018 సమ్మర్ ప్రోగ్రాంలో భాగంగా 10 - 12 వారాలు.
అర్హత: బయోటెక్నాలజీ ఒక సబ్జెక్టుగా చదువుతున్న బిటెక్/ఎమ్మెస్సీ/ఎంబిబిఎస్/బిఫార్మసీ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు అర్హులు.
ఎంపిక: ఐయుఎస్ఎస్‌టిఎఫ్ నిబంధనల ప్రకారం
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 జనవరి 31
వెబ్‌సైట్: http://iusstf.org/

నేషనల్ కౌన్సెల్ ఆఫ్ రూరల్ ఇన్‌స్టిట్యూట్స్

హైదరాబాద్‌లోని నేషనల్ కౌన్సెల్ ఆఫ్ రూరల్ ఇన్‌స్టిట్యూట్స్ (ఎన్‌సిఆర్ఐ) రూరల్ స్టడీస్‌లో పరిశోధన చేసే అభ్యర్థుల నుంచి ఫెలోషిప్ కోసం దరఖాస్తులు కోరుతోంది.
డాక్టొరల్ ఫెలోషిప్స్ ఇన్ రూరల్ స్టడీస్
కాల వ్యవధి: మూడు సంవత్సరాలు
ఫెలోషిప్: నెలకు రూ.15,000తో పాటు కంటింజెన్సీ గ్రాంటు కింద సంవత్సరానికి రూ.15,000 చెల్లిస్తారు.
విభాగాలు: రూరల్ మేనేజ్‌మెంట్, రూరల్ కమ్యూనికేషన్, రూరల్ టూరిజం, రూరల్ ఎంట్రప్రెన్యూర్‌షిప్, రూరల్ సోషల్‌వర్క్/సోషియాలజీ, రూరల్ ఎడ్యుకేషన్, ఇతర విభాగాలు.
అర్హత: సంబంధిత విభాగాల్లో ఏదైనా సంస్థలో పిహెచ్‌డి చేసేందుకు దరఖాస్తు చేసుకొన్న అభ్యర్థులు అర్హులు. పీజీ/నెట్/స్లెట్/ఎంఫిల్ ఉత్తీర్ణులై ఉండాలి.
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్. ఒక కాపీని ఇమెయిల్ చేయాలి.
చివరి తేదీ: 2018 జనవరి 25
చిరునామా: Member Secretary, NCRI, #5-10-174, Shakar Bhavan, Ground Floor, Basheerbagh, Hyderabad -500004.
ఇమెయిల్: fellowship.ncri@gmail.com
వెబ్‌సైట్: http://www.ncri.in/

ఏలూరు
నియోజకవర్గం
ఏలూరు రూరల్ - కల్చరల్ - స్పోర్ట్స్ - కలెక్టరేట్ - సెంట్రల్

125 మంది గర్భిణులకు సీమంతం : మేయర్

ఏలూరు రూరల్, జనవరి 6 : నగరంలో 125 మంది గర్భిణులకు సామూహిక సీమంతం కార్యక్రమాన్ని జన్మభూమి కార్యక్రమంలో చేస్తున్నామని మేయర్ షేక్ నూర్జహాన్ చెప్పారు. 3వ డివిజన్ బావిశెట్టివారిపేటలో ఐదుగురికి శనివారం మేయరు సామూహిక సీమంతం నిర్వహించారు. సంప్రదాయబద్ధంగా గాజులు, పువ్వులు, పండ్లు, పోషక విలువలతో కూడిన ఆహారపదార్థాల కిట్‌ను అందిస్తున్నామని నూర్జహాన్ చెప్పారు. ఇప్పటి వరకు నగరంలో 36 మందికి సీమంతం నిర్వహించి గౌరవించడం జరిగిందని ఆమె చెప్పారు.

సంక్షిప్తంగా



నగరంలో డ్రంకెన్ డ్రైవ్

ఏలూరు క్రైం, జనవరి 6 : నగరంలో రోడ్డు ప్రమాదాలు నివారించడానికి జిల్లా ఎస్పీ ఎం.రవిప్రకాష్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ట్రాఫిక్ డీఎస్పీ పి.భాస్కర్‌రావు స్వయంగా తన సిబ్బందితో నగరంలోని ప్రధాన కూడళ్లలో డ్రంక్‌అండ్‌డ్రైవ్ నిర్వహించారు. వాహనాలు నడిపేవారిని బ్రీత్ ఎనలైజర్‌లతో డీఎస్పీ భాస్కర్ తనిఖీ చేశారు. ఏలూరు అజంతా సెంటర్‌లో తనిఖీల్లో ఏడుగురు మద్యం తాగి వాహనాలు నడిపినట్టుగా నిర్ధారణ కావడంతో వారిని అరెస్టుచేసి వాహనాలను సీజ్ చేశారు. నగరంలో ఆకస్మికంగా తనిఖీ నిర్వహిస్తామని డీఎస్పీ భాస్కరరావు వెల్లడించారు.

పేకాడుతున్న ముగ్గురి అరెస్టు

పేకాటాడుతున్న ముగ్గురిని ఏలూరు టూటౌన్ సీఐ జి.మధుబాబు ఆధ్వర్యంలో ఎస్ఐ కె.రామారావు అరెస్టు చేశారు. ఏలూరుటూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రాణినగర్‌లో శనివారం పేకాటాడుతున్నట్లు సమాచారం అందడంతో సిఐ జి.మధుబాబు ఆధ్వర్యంలో ఎస్ఐ కె.రామారావు తన సిబ్బందితో వెళ్ళి దాడిచేశారు. అక్కడ పేకాటాడుతున్న తంగెళ్ళమూడికి చెందిన గంటా శ్రీనివాసరావు, రాణినగర్‌కు చెందిన కోరాడ నాగరాజు, ఇజ్రాయేల్ పేటకు చెందిన నల్లా స్వామిలను అరెస్టుచేసి వారి నుంచి 8 వేల రూపాయల నగదును సీజ్ చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతాల్లో మీరు చూస్తున్న సమస్యలను మా దృష్టికి తీసుకు రండి. వాటిని ప్రచురించి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం.
ఏలూరు సిటీ : 9985401668
ఏలూరు క్రైం : 9848238482
ఏలూరు అర్బన్ : 9848220735
ఏలూరు రూరల్ : 9441556656
ఏలూరు టూటౌన్ : 9247855290

పత్రిక కోసం..

ఆంధ్రజ్యోతి చందాదారులుగా చేరాలన్నా.. పత్రిక సరఫరాలో ఇబ్బందులున్నా మాకు కాల్ చేయండి : 99854 11557

ప్రకటనల కోసం..

స్వదేశాగమనం, విదేశీయానం, శ్రద్ధాంజలి, నోటీసులు, వార్షికోత్సవ ప్రకటనల కోసం కాల్ చేయండి : 99854 22203

'అందరి సంక్షేమమే లక్ష్యం'

ఏలూరు రూరల్, జనవరి 6 : సంక్షేమ పథకాల అమలులో మిగిలిన రాష్ట్రం ముందంజలో ఉందని ఎమ్మెల్యే బడేటి బుజ్జి అన్నారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా శనివారం 3, 4, 5, 6, 7, 8, 9 డివిజన్లలో సభలు నిర్వహించారు. ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. 4వ డివిజన్‌లో కార్పొరేటర్ జాలా సుమతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతీ సమస్యను పరిష్కరిస్తామని, ప్రతీ ఒక్కరి సహకారం కావాలని కోరారు. మేయర్ నూర్జహాన్ మాట్లాడుతూ సమాజంలో ప్రజలను చైతన్యపరిచి పరిసరాల పరిశుభ్రతపై పూర్తిస్థాయి అవగాహన కల్పిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా గర్భిణులకు సీమంతం నిర్వహించారు.

సమస్యల పరిష్కారానికి జన్మభూమి చక్కని వేదిక అని ఎమ్మెల్యే బడేటి బుజ్జి పేర్కొన్నారు. 6వ డివిజన్‌లో జరిగిన జన్మభూమి సభలో ఆయన పాల్గొన్నారు. కార్పొరేటర్ కోమర్తి వేణుగోపాల్ ఆధ్వర్యంలో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సుపరిపాలన సిఎం చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. మేయర్ నూర్జహాన్ మాట్లాడుతూ ప్రతీ పేదవాడికి సంక్షేమ పథకాలు చేరువచేసేందుకు జన్మభూమి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. ఎమ్మెల్సీ రాము సూర్యారావు,



6వ డివిజన్‌లో జన్మభూమి సభలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే బడేటి బుజ్జి

డిప్యూటీ మేయర్ నాయుడు పోతురాజు, విప్ గూడవల్లి వాసు, ఏఎంసీ ఛైర్మన్ పూజారి నిరంజన్, వైస్ ఛైర్మన్ లింగిశెట్టి శశికుమార్, దాసరి ఆంజనేయులు, గాడి నాగమణి, గాడి బాలాజీ, బాలిశెట్టి మోహన్, జాలా బాలాజీ, అంబేద్కర్ జెఏసి నాయకులు జి.రమేష్, అర్జా రవి, కె.రవి, మత్తే బాబి, చలపతి రమణ, సిరిపల్లి నారాయణ, ఎ.మురళీ పాల్గొన్నారు.



సాయం అందిస్తున్న ఎమ్మెల్సీ ఆళ్ళ నాని



జనసేన నాయకుల సాయం

ఫిరంగులదిబ్బ అగ్ని ప్రమాద బాధితులకు సాయం

ఏలూరు రూరల్ జనవరి 6 : అగ్నిబాధితులకు సాయం అందిస్తామని వైసీపీ ఏలూరు పార్లమెంటు నియోజకవర్గ కన్వీనర్, ఎమ్మెల్సీ ఆళ్ళ నాని అన్నారు. 24వ డివిజన్ ఫిరంగులదిబ్బలో రెండు ఇళ్లు పూర్తిగా దహనమై ఆ కుటుంబాలు సర్వం కోల్పోయారు. శనివారం ఎమ్మెల్సీ ఆళ్ల నాని ఘటనాస్థలానినికి వెళ్ళి బాధితులను పరామర్శించారు. నగదు, బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్నిబాధితులకు అండగా ఉండి సాయం అందిస్తామన్నారు. ప్రభుత్వ సాయం సత్వరం అందించాలని కోరారు. బాధితులకు ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు బొద్దాని శ్రీనివాస్, సిరిపల్లి ప్రసాద్, నెర్సు చిరంజీవి, కిలాడి దుర్గారావు, మంచెం మైబాబు, గుడిదేశి శ్రీనివాసరావు, ఎన్.సుధీర్‌బాబు, బోడా కిరణ్, పసుపులేటి శేషు, కె.సాంబ, బాలిన ధనలక్ష్మి పాల్గొన్నారు.

జనసేన సాయం

అగ్నిప్రమాదం సంభవించి సర్వసం కోల్పోయిన బాధితులకు జనసేన నాయకులు శనివారం నిత్యావసరాలను పంపిణీ చేశారు. స్థానిక 24వ డివిజన్ పిరంగుల దిబ్బలో అగ్నిప్రమాదంలో రెండు ఇళ్ళు పూర్తిగా దహనమై కుటుంబ సభ్యులు నిరాశ్రయులయ్యారు. దీంతో జనసేన నాయకులు సాగర్ బాబు, జల్లా హరికృష్ణ, తదితర నాయకులు బాధితులను పరామర్శించి 1000 రూపాయలు విలువచేసే నిత్యావసరాలు, బట్టలు, దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మత్తే బాబి, త్రినాథ్, సాయి, దాకారపు యోగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

అమ్మకాల్లో దీపక్ నెక్స్‌జెన్ ముందంజ

ఏలూరు రూరల్, జనవరి 6 : దీపక్ నెక్స్‌జెన్ ఫుడ్స్, ఫీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఉత్పాదన వనామి రొయ్యల మేత ఐ ఫీడ్ ప్రారంభించిన ఏడాదిలోనే ఏలూరు పరిసర ప్రాంతాల్లో అత్యధికంగా నెలకు 527 టన్నులు అమ్మకాలు సాగించింది. ఏలూరు కెనాల్ రోడ్డులోని సంస్థ కార్యాలయంలో సక్సెస్ మీట్ నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఎండీ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ అత్యధిక రొయ్యల మేత అమ్మకాలకు కృషి చేసిన ఐ ఫీడ్ డీలర్లు, ఆక్వా రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలోపెట్టుకుని తాము మేలు రకమైన, లాభ నష్టాలతో సంబంధం లేకుండా వనామి రొయ్యల మేతను అందిస్తున్నామన్నారు. ఇప్పటికే దేశంలో మూడో స్థానంలో తమ సంస్థ ఉందన్నారు. త్వరలో ప్రోసెసింగ్ యూనిట్‌ను కూడా నెలకొల్పుతామన్నారు.



కేక్ కట్ చేస్తున్న ఎండి సుబ్రహ్మణ్యం

ఇదే స్ఫూర్తితో రాబోయే మార్చి నాటికి వెయ్యి టన్నులు అమ్మకాలు సాగిస్తామని డిప్యూటీ మేనేజర్ ఎంవీడీ.మల్లేశ్వరరావు చెప్పారు. కార్యక్రమంలో మార్కెటింగ్ సిబ్బంది, సాంకేతిక నిపుణులు, సిబ్బంది, డైరెక్టర్లను ఎండి అభినందించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు కె.అప్పారావు, రాజశేఖర్, ఎ.శేషు, సిబ్బంది పాల్గొన్నారు.

కోడిపందాలు వేస్తే జైలుకే..

ఏలూరుక్రైం, జనవరి 6 : కోడిపందాలు నిర్వహించొద్దంటూ హైకోర్టు కూడా ఉత్తర్వులు ఇచ్చింది. ఉత్తర్వులను ఉల్లంఘించినవారిపై కఠినంగా వ్యవహరిస్తామని త్రీటౌన్ సీఐ పి.శ్రీనివాసరావు స్పష్టం చేశారు. త్రీటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో పోలీసు హెచ్చరిక ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. కోడిపందాలు, పేకాట, గుండాట, జూదాలు నిషేధించడమైనదని, ఎవరైనా ఆడడానికి ప్రయత్నించినా, చట్టానికి వ్యతిరేకంగా ప్రవర్తించినా చట్టప్రకారం కేసులు నమోదుచేసి, అరెస్టు చేస్తామని సిఐ పి.శ్రీనివాసరావు వెల్లడించారు.



పోలీసులు ఏర్పాటుచేసిన ఫ్లెక్సీ



క్రీడాకారులను అభినందిస్తున్న వైస్ ఎంపీపీ మాణిక్యాలరావు

ఉత్సాహంగా క్రీడా పోటీలు

ఏలూరు స్పోర్ట్స్ , జనవరి 6 : క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడా స్ఫూర్తితో క్రీడల్లో పాల్గొనాలని వైస్ ఎంపిపి లంకపల్లి మాణిక్యాలరావు అన్నారు. జన్మభూమి మావూరు సందర్భంగా మండల స్థాయి ఆటలపోటీల్లో భాగంగా శనివారపుపేట జిల్లాపరిషత్ హైస్కూలులో శనివారం క్రీడాపోటీలు నిర్వహించారు. వైస్ ఎంపిపి లంకపల్లి మాణిక్యాలరావు, ఇన్‌ఛార్జి సర్పంచ్ సూరత్‌నారాయణ ప్రారంభించారు. విద్యార్థులు క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడలతో పాటు విద్యలో ముందంజలో ఉండాలన్నారు. కబడ్డీ పోటీల్లో వెంకటాపురం పంచాయతీ ప్రథమ, శనివారపుపేట పంచాయతీ ద్వితీయ, పురుషుల విభాగంలో పోణంగి పంచాయతీ ప్రథమ, శనివారపుపేట ద్వితీయస్థానంలో నిలిచారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు.

జిజ్జువరపు ట్రస్టు ఆధ్వర్యంలో

జిజ్జువరపు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో 9వ డివిజన్‌లో శనివారం రంగవల్లుల పోటీలు నిర్వహించారు. రకరకాల ముగ్గులు వేసి విశేషంగా ఆకట్టుకున్నారు. పోటీలను కార్పొరేటర్ జిజ్జువరపు ప్రతాప్ ప్రారంభించారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని మహిళలకు సృజనాత్మకతను పెంచడానికి పోటీలు ఎంతగానో దోహదపడతాయన్నారు విజేతలకు ప్రథమ బహుమతి కుట్టుమిషను, ద్వితీయ బహుమతి గ్రైండర్, తృతీయ బహుమతి వాటర్‌ఫిల్టర్‌ను, ప్రతిభకనబరిచినవారికి ముక్కుపుడుక, కన్సొలేషన్ బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ జిజ్జువరపు జయరాజు, కార్పొరేటర్ పాలడుగు దీప్తి, యల్లపు అచ్చారావు, కృష్ణ, మెతిక రాఘవ, ఎ.సీత, సౌభాగ్యం, పాలడుగు మురళీశ్యామ్, పెద్దసంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

ముత్యాల ముగ్గులు

- సంప్రదాయాలను కాపాడుతున్న ఏబీఎన్ ఆంధ్రజ్యోతికి ప్రశంసలు
- ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు



ముగ్గులను పరిశీలిస్తున్న న్యాయ నిర్ణేతలు

భీమవరం టౌన్, జనవరి 6 : కనుమరుగవుతున్న సంప్రదాయాలను నేటి తరానికి తెలియజేసేవిధంగా ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ప్రతీ ఏటా ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. 'ఆంధ్రజ్యోతి-ఏబీఎన్' నిర్వహిస్తున్న టాటా జెమిని టీ ముత్యాల ముగ్గుల పోటీలు.. టేస్ట్ పార్టనర్ గోల్డ్ డ్రాప్, ఫ్యాషన్ పార్టనర్ డిగ్‌సెల్, హెల్త్ పార్టనర్ అమృత బిందు ఆధ్వర్యంలో కేజీఆర్ఎల్ విద్యాసంస్థల ఆవరణలో శనివారం నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీలో బహుమతి ప్రదానోత్సవ సభలో కళాశాల పాలకవర్గ కార్యదర్శి మెంటే రామ మనోహర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పోటీలను ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించారని అభినందించారు. తమ కళాశాల తరపున పూర్తి సహకారాన్ని ఎప్పుడూ అందిస్తూ ఉంటామన్నారు. అధ్యక్షత వహించిన కళాశా ల ప్రిన్సిపాల్ ఎస్.సాయిదుర్గాప్రసాద్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ ఇప్పుడే వచ్చేసిం దా అన్నవిధంగా పోటీలు జరగడం సంతృప్తి కలిగిస్తోందన్నారు. ఆంధ్రజ్యోతి బ్రాంచి మేనేజర్ బి.హరిబాబు మాట్లాడుతూ ఆంధ్రజ్యోతి ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలకు మహిళల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. జిల్లా ఎడిషన్ ఇన్‌ఛార్జి రామకృష్ణ మాట్లాడుతూ పది సంవత్సరాలుగా ఆంధ్రజ్యోతి ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహిస్తోందన్నారు. ఆరేటి రాణి, చెరుకువాడ రంగసాయి తదితరులు మాట్లాడారు. వేదికపై కళాశాల పాలకవర్గ కోశాధికారి గన్నాబత్తుల శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ మెంటే సాయిమాణిక్యాలరావు తదితరులు ఉన్నారు. విజేతలను ఎంపిక చేయడంలో ఆరేటి రాణి, శ్రీదేవి, జయశ్రీ, జయానంద్, అమ్మాజీ, విజయలక్ష్మి, మణి, ఉదయరత్నం న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

బహుమతుల ప్రదానం

ముగ్గుల పోటీ విజేతలకు కేజీఆర్ఎల్ విద్యాసంస్థల తరుపున ప్రథమ, ద్వితీయ, తృతీయ, కన్సొలేషన్ బహుమతులు అందజే శారు. మొదటి బహుమతిని భీమవరానికి చెందిన వి.సావిత్రి దక్కించుకున్నారు. ఆమెకు కళాశాల పాలకవర్గ కార్యదర్శి మెంటే రామ్మోనోహర్ రూ.5వేలు నగదు బహుమతి, ఆంధ్రజ్యోతి గిఫ్ట్‌హ్యాంపర్‌ను అందజేశారు. ద్వితీయ బహుమతిని తాడేపల్లిగూడెంకు చెందిన ఎస్ఎస్ కుమారి దక్కించుకోగా, పాలకవర్గ కోశాధికారి గన్నాబత్తుల శ్రీనివాస్ రూ.3వేలు నగదు, గిఫ్ట్‌హ్యాంపర్ అందజేశారు. తృతీయ బహుమతిని తణుకు చెందిన ఎస్ కనకదుర్గ దక్కించుకోగా రూ.2వేలు నగదు బహుమతిని, గిఫ్ట్‌హ్యాంపర్‌ను ఆంధ్రజ్యోతి బ్రాంచి మేనేజర్ బి.హరిబాబు అందజేశారు. భీమవరం డాట్ కామ్ తరుపున అందజేసిన ఐదు నాన్‌స్టిక్ కుక్వేర్‌లను సంస్థ ప్రతినిధి నడింపల్లి రఘునాధవర్మ అందజేశారు. శ్రీనిధి గ్రాండ్ తరుపున మూడు చీరలు విజేతలకు అందజేశారు. పోటీల్లో పాల్గొన్న మహిళలందరికీ ఆంధ్రజ్యోతి తరపున బహుమతులు అందజేశారు. నానాజీ ఎంటర్‌ప్రైజెస్ అందజేసిన పర్సు, క్యాలెండర్, మీనా బిస్కెట్ యాజమాన్యం ప్యాకెట్ అందజేశారు.

విజేతలు వీరే..

ప్రథమ బహుమతి వి.సావిత్రి (భీమవరం), ద్వితీయ బహుమతి ఎస్ఎస్ కుమారి (తాడేపల్లిగూడెం), తృతీయ బహుమతి ఎ.కనకదుర్గ (తణుకు).

ప్రత్యేక బహుమతుల విజేతలు

ఎ.మీనాక్షి (తణుకు), ఎ.జ్యోతి(భీమవరం), కె.ప్రవీణ(భీమవరం), కె.రాజ్యలక్ష్మి(తణుకు), ఎం.సిరి(పాలకొల్లు), కె.వేణుభార్గవి (భీమవరం), వి.ప్రేమసఖి (భీమవరం), సీహెచ్ భ్రమరాంబ(భీమవరం), జి.అ మ్మాజి (నరసాపురం), టి.ప్రసన్న(తణుకు), వి.సంధ్య (భీమవరం), కె.నాగలక్ష్మి(కొవ్వూరు).



చాలా ఆనందంగా వుంది

ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కేజీఆర్ఎల్ విద్యాసంస్థలు నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీలు ప్రథమబహుమతి రావడం చాలా సంతోషం కలిగించింది. మహిళలను ప్రోత్సహించే విధంగా పోటీలు నిర్వహిస్తున్న ఆంధ్రజ్యోతికి ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నా. ప్రతీ సంవత్సరం పోటీల్లో పాల్గొంటున్నా.

వి.సావిత్రి, భీమవరం



ఇదే మొదటి బహుమతి

ముత్యాల ముగ్గుల పోటీల్లో బహుమతి రావడమే ఇది మొదటిసారి. ద్వితీయ బహుమతి అందుకోవడం సంతోషంగా ఉంది. ఐదేళ్ల నుంచి పోటీల్లో పాల్గొంటున్నా. ఆంధ్రజ్యోతి జిల్లాలో ఏ ప్రాంతంలో నిర్వహించినా పోటీల్లో పాల్గొంటూనే వచ్చాను. భీమవరంలో జరిగిన పోటీల్లో బహుమతి గెలుచుకున్నా.

ఎస్ఎస్.కుమారి, తాడేపల్లిగూడెం



చాలా బహుమతులు అందుకున్నా

ఏబీఎన్ ఆంధ్రజ్యోతి నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గతంలో బహుమతులు అందుకున్నా. ఈసారి కూడా తృతీయ బహుమతి రావడం చెప్పలేని ఆనందంగా ఉంది. ఆంధ్రజ్యోతి ఇటువంటి పోటీలు నిర్వహించడం ఆనందం కలిగిస్తోంది. పదిహేనేళ్ళుగా ముగ్గుల పోటీల్లో పాల్గొని బహుమతులను గెలుచుకుంటున్నా.

ఎ.కనకదుర్గ, తణుకు

నేడు ఏలూరులో ఆంధ్రజ్యోతి ముత్యాల ముగ్గుల పోటీలు

ఏలూరు సిటీ, జనవరి 6 : ఏబీఎన్ ఆంధ్రజ్యోతి నిర్వహిస్తున్న టాటా జెమిని ముత్యాల ముగ్గుల పోటీలు.. టేస్ట్ పార్టనర్ గోల్డ్‌డ్రాప్, ఫ్యాషన్ పార్టనర్ డిగ్‌సెల్, హెల్త్ పార్టనర్ అమృతబిందు ఆధ్వర్యంలో ఆదివారం అశోక్‌నగర్‌లోని కేపీడీటీ హైస్కూలు ఆవరణలో నిర్వహిస్తారు. ఆసక్తి కలిగిన మహిళలు పోటీల్లో పాల్గొనాలి. విజేతలకు ప్రథమ బహుమతి రూ.5 వేలు, ద్వితీయ రూ.3 వేలు, తృతీయ బహుమతి రూ.2 వేలతోపాటు కన్సొలేషన్ బహుమతులు ఉంటాయి. నిబంధనల ప్రకారం మహిళలు మాత్రమే పోటీల్లో పాల్గొనాల్సి ఉంది. చుక్కల ముగ్గులు మాత్రమే వేయాలి. ముగ్గు, రంగులు ఎవరికివారే తెచ్చుకోవాలి. ముగ్గు వేయడానికి గరిష్ఠ సమయం రెండు గంటలు. వివరాలకు 9985401668 నెంబర్‌లో సంప్రదించవచ్చు.

84 శాతం వరి నాట్లు పూర్తి

ఏలూరు సిటీ, జనవరి 6 : జిల్లాలో వరి నాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. రబీ సీజన్‌కు లక్షా62వేల హెక్టార్లలో సాగు చేయాలని లక్ష్యం కాగా ఇప్పటివరకు 84శాతం వరినాట్లు పూర్తయ్యాయి. దాదాపు లక్షా40వేల హెక్టార్లలో వరినాట్లు పూర్తయ్యాయని వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు చెబుతున్నారు. మిగిలిన 16 శాతం పంట పొలాల్లో వరి నాట్లు పడాల్సి ఉందని వారు చెబుతున్నారు. డెల్టాలో నర్సాపురం, పాలకొల్లు, భీమవరం ప్రాంతాల్లోను, ఎత్తిపోతల పథకాల్లో భాగంగా తాళ్ళపూడి, మెట్ట ప్రాంతంలో పలు చోట్ల బోర్లకింద సాగులో నాట్లు ఇంకా పడాల్సిఉందని వ్యవసాయశాఖ నివేదికలు చెబుతున్నాయి. పశ్చిమ డెల్టాలో వంతుల వారీ విధానాన్ని అమలు చేస్తుండడంతో నాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ నెల 9 నాటికి నాట్లు పూర్తి చేయాలని వ్యవసాయ శాఖ లక్ష్యంగా నిర్ణయించుకుంది.

జిల్లాలో ఎంటీయూ 1010, 1126, 1153, 1156 వరి రకాలను సాగు చేస్తున్నారు. దిగుబడులు లక్ష్యంతో రైతులు మెళుకువలు పాటిస్తున్నారు. సేంద్రియ వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారు. రబీలో వరిదిగుబడులు ఆశించిన విధంగానే ఉంటాయని వ్యవసాయ శాఖ అంచనా. గతంలో మాదిరిగా ఈసారి కూడా మెట్ట ప్రాంతంలో ముందుగానే రబీ సాగు ప్రారంభమైంది. డెల్టా ప్రాంతంలో కూడా వరినాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి.

లక్ష్యానికి మించి సార్వా దిగుబడులు

సార్వా వరిసాగులో లక్ష్యానికి మించి దిగుబడులు వచ్చాయని వ్యవసాయశాఖ నివేదికలు చెబుతున్నాయి. కొన్ని ఒడిదుడుకులు ఎదురైనా మెరుగైన దిగుబడులు వచ్చాయి. జిల్లావ్యాప్తంగా సార్వాలో 44 నుంచి 46 బస్తాల ధాన్యం దిగుబడులు లభించాయి. జిల్లా లో 15లక్షల టన్నుల వరకు ధాన్యం దిగుబడులు లభించాయిని చెబుతున్నారు. సార్వాలో మంచి దిగుబడులతో రైతులకు కూడా గిట్టుబాటు ధర లభించిందని చెబుతున్నారు. సార్వాసాగులో సాధించిన విధంగా రబీ సాగులో కూడా లక్ష్యాలను సాధించాలని జిల్లా వ్యవసాయశాఖ ముందుకు అడుగులు వేస్తోంది.

వరినాట్లు ముమ్మరం

గౌషియాబేగం, జేడీ, వ్యవసాయ శాఖ

జిల్లాలో రబీ వరిసాగులో వరినాట్లు కార్యక్రమం ముమ్మరంగా సాగుతోంది. అనుకున్న లక్ష్యాలను సాధించడానికి వీలుగా రైతులకు తమ శాఖ అధికారులు అవగాహన కల్పించారు. జిల్లాలో ఇప్పటివరకు అందిన సమాచారం ప్రకారం 84శాతం పంటపొలాల్లో రబీ వరినాట్లు పూర్తయ్యాయి. మిగిలిన 16 శాతం పంట పొలాల్లో వరినాట్లు పూర్తికావాల్సి ఉంది. ఈసారి రబీలో వరిసాగు కార్యక్రమం త్వరిత గతిన పూర్తి చేయటానికి ఏర్పాట్లు చేస్తున్నాం. లక్ష్యానికి మించే దిగుబడులు వస్తాయిని భావిస్తున్నాం.

సంక్షిప్తంగా

నేడు పాఠశాలలకు సెలవు లేదు

- 'జన్మభూమి' గ్రామాల్లో మాత్రమే
- 5 కే రన్ తప్పనిసరి

ఏలూరు ఎడ్యుకేషన్, జనవరి 6 : జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు నిర్వహిస్తున్న గ్రామాల్లో పాఠశాలలకు ఆదివారం లేదు. యధావిధిగా పనిచేయాల్సి ఉంటుంది. ఆదివారం జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు జరిగే పాఠశాలలు మాత్రమే పనిచేస్తాయని, ఆ రోజున విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని నిర్వహించాలని డీఈవో సీవీ. రేణుక హెచ్ఎంలను ఆదేశించారు. మిగతా పాఠశాలలు పనిచేయనవసరం లేదన్నారు. అన్ని గ్రామాలు, మండల కేంద్రాల్లో 5కె పరుగు తప్పనిసరిగా షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని సూచించారు. జన్మభూమి చర్చల్లో టీచర్లు చురుగ్గా పాల్గొనాలని కోరారు.

స్కూల్ కాంప్లెక్స్‌లు వాయిదా

జన్మభూమి కార్యక్రమాల దృష్ట్యా స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను వాయిదా వేశారు. ఈ మేరకు డీఈవో, ఎస్ఎస్ఏ పీవోలకు ఉత్తర్వులు అందాయి. షెడ్యూల్ ప్రకారం నిర్వహించాల్సిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు ఈ నెల చివరివారం వరకు వాయిదా వేస్తూ ఎస్ఎస్ఏ రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

రాంగ్‌రూట్‌లో వచ్చాడు.. అరెస్టు అయ్యాడు

ఏలూరు క్రైం, జనవరి 6 : జాతీయ రహదారిపై ప్రమాదాలు నివారించడానికి పోలీసులు ఆకస్మికంగా తనిఖీ చేపడుతున్నారు. శనివారం సాయంత్రం త్రీటౌన్ సీఐ పి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎస్ఐ ఎ.పైడిబాబు, సిబ్బందితో దుగ్గిరాల బైపాస్ వద్ద తనిఖీ నిర్వహించారు. బాపులపాడు మండలం వీరవల్లి గ్రామానికి చెందిన పారేళ్ళ రత్నగిరి (35) ఆటోతో రాంగ్‌రూట్‌లో వెళుతున్నాడు. ఎస్ఐ పైడిబాబు అతడిని అరెస్టు చేసి ఆటోను సీజ్ చేశారు. జాతీయ రహదారిపై రాంగ్‌రూట్‌లో ఎవరైనా వాహనాలతో వెళ్తే చట్టప్రకారం కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

కోడి పందాలు నిర్వహిస్తాడని.. ఒకరి బైండోవర్

ఏలూరుక్రైం, జనవరి 6 : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కోడిపందాలు నిర్వహిస్తాడనే ముందస్తు సమాచారం ఉండడంతో ఒకరిని త్రీ టౌన్ సీఐ పి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎస్ఐ ఎ.పైడిబాబు తన సిబ్బందితో వెళ్ళి అరెస్టు చేశారు. శాంతినగర్ 13వ రోడ్డునకు చెందిన షేక్ కలాముద్దీన్ గతంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కోడిపందాలు నిర్వహించేవాడు. దీంతో పోలీసులు అతడిపై కేసు నమోదుచేసి, అరెస్టు చేశారు. ప్రస్తుతం సంక్రాంతి పండుగ రానున్న దృష్ట్యా మళ్ళీ కోడిపందాలు నిర్వహిస్తాడనే ముందస్తు సమాచారం ఉండడంతో శనివారం అతడిని అరెస్టు చేశారు. అతడిపై బైండోవర్ కేసులు నమోదు చేశారు.



మోటార్ సైకిల్ సూపర్‌మెన్!

సర్కస్ ఫీట్లను నేల మీద చేసే వారిని చూస్తున్నా.. అమ్మో అనిపి స్తుంది! అవే సర్కస్ ఫీట్లను 20 నుంచి 40 అడుగుల ఎత్తులో ఆకాశంలో బైక్‌తో చేస్తే! ఏమాత్రం అదుపు తప్పినా ప్రాణాలు ఆకాశంలో కలిసిపోతాయి.

బోల్డ్‌డాగ్స్ ఎఫ్ఎంఎక్స్. బ్రిటిష్ ఫ్రీస్టైల్ మోటో క్రాస్ స్టంట్ టీమ్ ఇది. వీరంతా ఎన్నో సంవత్సరాల నుంచి బైక్‌లతో రకరకాల సాహసాలు చేస్తూ ప్రేక్షకులకు వినోదం పంచుతున్నారు.. ఒక దాని తరువాత మరొకటిగా ప్రపంచ రికార్డులను బద్దలు కొడుతున్నారు.

ఇటీవల బ్రిటన్‌లోని సీబీబీసీ ఛానెల్లో అఫీషియల్లీ అమేజింగ్ అనే టీవీ షో ప్రసారమైంది. ఆ షో కోసం నిర్వహించిన ఫ్రీస్టైల్ బైక్ రైడర్ పోటీల్లో బ్రిటన్ నుంచి అనేక జట్లు పాల్గొన్నాయి. బోల్డ్‌డాగ్స్ టీమ్ కూడా పాల్గొని విజేతగా నిలిచింది. బైక్‌లతో ఆ జట్టు గాల్లో ఎగురుతూ చేసిన విన్యాసాలతో ప్రేక్షకుల రోమాలు నిక్కబొడుచుకున్నాయి. బైక్‌తో కలిసి గాల్లో బంతిలా గింగిరాలు కొడుతున్న స్టంట్‌మాన్‌లను చూసి ప్రేక్షకులు విస్తుపోయారు. కొన్ని క్షణాలపాటు బైక్‌హ్యాండిల్‌ను వదలి రెండుచేతులతో సీటును పట్టుకోని గాల్లో వేలాడటం, మళ్లీ హ్యాండిల్‌ను పట్టుకోవటం, 40 అడుగుల ఎత్తులో ఆకాశంలో దూసుకెళుతున్న బైక్‌మీద పాదాలతో నిలబడటం, బైక్‌ను పూర్తిగా వదిలి గాల్లో ఎగిరి మళ్లీ పట్టుకోవటం, బైక్‌తో సహా గాల్లో సున్నా ఆకారంలో గుండ్రంగా తిరగటం, జట్టు మొత్తం వరుసగా ఒకరి తరువాత మరొకరు గాల్లోకి ఎగురుతూ విన్యాసాలు చేయటం లాంటి రకరకాల సాహసాలకు కొదవే లేదు.



అయితే ఈ సాహసాలు చేయటంలో అంతులేని రిస్క్ దాగి ఉంది. అయినా అవేవి పట్టనట్టు బ్రిటన్‌కు చెందిన బోల్డ్‌డాగ్స్ ఎఫ్ఎంఎక్స్ టీమ్ సభ్యులు అలా అలా...గాల్లో తేలిపోయారు. ఏమాత్రం అదుపు తప్పినా ప్రాణాలు గాల్లో దీపాలే. అయితే వీరంతా సుశిక్షితులు. ఈ కళలో బాగా తర్ఫీదు పొందారు. కాబట్టి ఎలాంటి ఇబ్బంది లేకుండా సాహసాలు చేస్తుంటారు. అయినా కొన్నిసార్లు చేతులు, కాళ్ల విరిగాయి. అయినా వారు దీన్ని మానలేదు. సాహసమే జీవితం అంటు న్నారు.



పజిల్ పూరించండి

			9			
		7		2		
	5		7		6	
4		6		?		8

జనరల్ నాలెడ్జ్

అద్వైత సిద్ధాంత కర్త ఎవరు?

పద్యం

విద్యలేనివాడు విద్యాధికుల చెంత
నుండినంత పండితుండు కాడు
కొలని హంసలకడం గొక్కెర యున్నట్లు
విశ్వదాభిరామ వినురవేమ.

భావం: కొలనులో హంసల నడుమ కొంగ ఉన్నా, దాని జాతి భేదం గుర్తింపబడినట్లే, విద్యావంతుల మధ్య అవివేకి ఉన్నా వానికి వివేకం కలుగదు.

పొడుపు కథ



అడవిలో పుట్టింది
అడవిలో పెరిగింది
వంటినిండా గాయాలు
కడుపునిండా రాగాలు

పదాలు కనుక్కోండి

sun
boat
heart
snail
puppy
carrot

l	c	b	s	u	n
h	a	o	m	l	y
e	r	a	u	i	p
a	r	t	i	a	p
r	o	l	j	n	u
t	t	i	t	s	p

జవాబులు

జనరల్ నాలెడ్జ్ : శంకరాచార్యులు
పొడుపు కథ : పిల్లనగ్రోవి
పజిల్ పూరించండి : 0
(టాప్ నుంచి 9 x 8 =72, 72 x 8 = 576, 576 x 8 = 4608)

జంబ్లింగ్ వర్డ్స్
1. STATUS
2. STORIES
3. ACTIVE
4. SHORTLY
5. REPORT

తేట తెలుగు

దోషము = పొరపాటు
మాసము = నెల
భంగము = ఆటంకం




నోరు తిరుగుతోందా?



FUZZY WUZZY WAS A BEAR
FUZZY WUZZY HAD NO HAIR
SO, FUZZY WUZZY
WASN'T REALLY FUZZY,
WAS HE?

బొమ్మ గీయండి




జంబ్లింగ్ వర్డ్స్

1. TASTSU ....
2. TSOIERS ....
3. TIACVE ....
4. SOHTLRY ....
5. PORRET ....

ఆణిముత్యం

ఇవ్వడం నేర్చుకో, తీసుకోవడం కాదు. సేవ అలవరచుకో, పెత్తనం కాదు.

దారి కనుక్కోండి



'నన్నయ' డైరీని ఆవిష్కరించిన మంత్రి గంటా

దివాన్‌చెరువు, జనవరి 6: ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయ డైరీని రాష్ట్ర మానవ వనరుల శాఖామంత్రి గంటా శ్రీనివాసరావు శనివారం ఆవిష్కరించారు. విశ్వ విద్యాలయ ఉపకులపతి ఆచార్య ముర్రు ముత్యాలనాయుడు విశాఖలోని మంత్రి గంటా నివాసంలో ఆయనను కలిశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సరం డైరీని మంత్రి శ్రీనివాసరావు ఆవిష్కరించారని నన్నయ విశ్వ విద్యాలయం శనివారంవిడుదల చేసిన పత్రికా ప్రకటనలో పేర్కొంది. అభివృద్ధి కార్యక్రమాలు, అతిథుల చిత్రాలతో రూపొందించిన ఈ డైరీలో విశ్వవిద్యాలయానికి సంబంధించిన పూర్తి సమాచారం ఉందని వీసీ ముర్రు ముత్యాలనాయుడు మంత్రికి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ఏడాది నన్నయ విశ్వ విద్యాలయం అనేక విజయాలను సాధించిందన్నారు. అతి తక్కువ సమయంలోనే 12 బి గుర్తింపును నన్నయ విశ్వ విద్యాలయం సంపాదించుకుందని తెలిపారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు గత ఏడాది నాంది పలికిన నన్నయ విశ్వ విద్యాలయం, ఈ ఏడాది కూడా మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

మౌళిక వసతుల కల్పనకు పెద్దపీట

» సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనందబాబు

తాడేపల్లిగూడెం రూరల్, జనవరి 6 : విద్యార్థుల మౌళిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనందబాబు తెలిపారు. ఆరుగొలనులోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో శనివారం రాత్రి ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల వసతులు, భోజన సదుపాయం, పరిసరాల పరిశుభ్రత అంశాలపై తనిఖీ చేశారు. డైనింగ్ హాలు,తరగతి గదులు, డార్మెటరీ సరిగ్గా లేకపోవడంతో వాటి ఏర్పాటుకు నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులు ప్రభుత్వం అందించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యావంతులు కావాలని ఆకాంక్షించారు. ఆయనతో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఇజ్రాయిల్, హాస్టల్ సిబ్బంది ఉన్నారు.



గాత్రకచేరీ నిర్వహిస్తున్న రంజిని శివకుమార్

భారతీయ సంప్రదాయాలకు
ప్రపంచవ్యాప్తంగా ఆదరణ

» మూడవ రోజు త్యాగరాజ ఆరాధనోత్సవాల్లో భీమవరం యూత్ కల్చరల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సూర్యనారాయణరాజు

భీమవరంఅర్బన్, జనవరి 6 : భారతీయ సంప్రదాయాలకు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ఆదరణ ఉందని భీమవరం యూత్ కల్చరల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సూర్యనారాయణరాజు అన్నారు. త్యాగరాజ మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో 99వ త్యాగరాజ ఆరాధానోత్సవాల్లో భాగంగా శనివారం చెన్నైకి చెందిన ప్రముఖ సంగీత విద్వాంసురాలు రంజినిశివకుమార్‌చే గాత్రకచేరి నిర్వహించారు. ముందుగా సూర్యనారాయణరాజు జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ త్యాగరాజ స్వామి అన్నమయ్య సంగీతం కోసమే భూమిపై ఉద్భవించారన్నారు. భీమవరంలో త్యాగరాజ ఆరాధానోత్సవాలు నిర్వహిస్తున్న నిర్వహణ కమిటీ ఇటువంటి వేడుకలు నిర్వహించడం అత్యంత అద్భుతమన్నారు. త్యాగరాజస్వామివారి కీర్తనలు, పంచరత్న కీర్తనలో జగదానంద తారక నాథ రాగంతో కచేరి ప్రారంభించారు. ఈ కచేరీ ఆహుతులను అలరించింది. కార్యక్రమంలో చెరుకువాడ రంగసాయి సోదరులు, ప్రేక్షకులు పాల్గొన్నారు.

దౌర్జన్యం చేశారంటూ మహిళ ఫిర్యాదు

భీమవరంక్రైం, జనవరి6 : తనపై ఇద్దరు వ్యక్తులు దౌర్జన్యం చేసి తమ కారును లాక్కునే ప్రయత్నం చేస్తున్నారంటూ భీమవరం మండలం రాయలం గ్రామానికి చెందిన అనుపోజు చంద్రావతి టూటౌన్ పోలీసులకు శనివారం ఫిర్యాదు చేశారు. చంద్రావతికి గ్యాస్ ఏజెన్సీ ఇప్పిస్తానని వానపల్లి కాశీ అన్నపూర్ణ, ఆమె తమ్ముడు శేషపు పరమేశ్ నమ్మబలికారు. దీనితో ఆమె రూ.2లక్షలను వారికి ఇచ్చింది. నగదు తీసుకున్న అనంతరం ఏజెన్సీ ఇప్పించకపోవడంతో వారిని నిలదీసింది. దీనితో వారిద్దరూ నగదు బదులు ఒక కారును ఇచ్చారు. ఇప్పుడు మళ్లీ కారు తీసుకుంటామంటూ బెదిరిస్తున్నారంటూ చంద్రావతి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ జె.వీరవెంకటేశ్వరరావు తెలిపారు.

పాఠశాలలో కంప్యూటర్ చోరీ

పెంటపాడు, డిసెంబరు 6 : మండల కేంద్రమైన పెంటపాడులోని పోస్టుబేసిక్ పాఠశాలలో ఈనెల 4వ తేదీ రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి కంప్యూటర్ గది తాళాలు బద్దలుకొట్టి కంప్యూటర్‌ను, కీబోర్డు, సీపీయూను ఎత్తుకెళ్లారు. దీనిపై పాఠశాల హెచ్‌ఎం రాజేష్ ఫిర్యాదు మేరకు ఎస్ఐ సుబ్రహ్మణ్యం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆఖరి అవకాశం

(1వ పేజీ తరువాయి)

సమకూరుతుంది. జిల్లాలో దాదాపు రూ.35కోట్ల మేర ఆదాయం లభిస్తోంది. పట్టణాల అభివృద్ధి కోసమే ఆ నిధులను ఉపయోగించనున్నారు. అందుకు ఫలితంగా అవకాశం ఉన్న ప్రతీ దరఖాస్తుని పరిష్కరించాలని ప్రభుత్వం దిశానిర్దేశం చేసింది. ఆమేరకు విడతల వారీగా గడువును పెంచుతూ వస్తుంది. వాస్తవానికి రెండున్నర ఏళ్ళ క్రితమే ప్రభుత్వం బీపీఎస్ పథకాన్ని అమలుచేసింది. దరఖాస్తులు చేసుకోవడానికి ఆరునెలల గడువు ఇచ్చింది. అయితే ఆన్‌లైన్‌లోనే దరఖాస్తులు చేసుకోవాలని సూచించడంతో భవన యజమానుల్లో కాస్త సందిగ్ధత ఏర్పడింది. దాంతో దరఖాస్తులు చేసుకునే గడువు పెంచుతూ వచ్చింది. చివరకు దరఖాస్తులను పరిష్కరించడానికి కూడా ఆన్‌లైన్ విధానాన్ని అమలుచేసారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది పరిశీలించి క్రమబద్ధీకరించేందుకు అనుకూలంగా ఉన్న భవనాలను పరిశీలించి ఆన్‌లైన్‌లో పొందుపరిచారు. నిర్ణీత రుసుము వసూలుచేసి పరిష్కార పత్రాన్ని మంజూరు చేశారు. అయితే కొన్ని పురపాలక సంఘాలే ఈ విషయంలో ముందంజలో ఉన్నాయి. తణుకు, తాడేపల్లిగూడెం పురపాలకసంఘాలు కాస్త వెనుకపడ్డాయి. మాస్టర్ ప్లాన్ ఇబ్బందులు, నాన్‌లేఅవుట్‌లు వంటి సమస్యలతో జాప్యం చేస్తూ వచ్చారు. భీమవరం, నరసాపురం వంటి పురపాలక సంఘాల్లో మాత్రం దరఖాస్తుల పరిష్కారం జోరుగానే ఉంది. ప్రభుత్వం నుంచి మునిసిపాలిటీలకు నిధులు పెద్దగా లేకపోవడంతో బీపీఎస్, ఎల్ఆర్ఎస్ వంటి పథకాలే ప్రయోజనం కలిగిస్తున్నాయి. అధిక ఆదాయం సమకూరుస్తున్నాయి. దీనిని దృష్టిలో పెట్టుకుని అందిన దరఖాస్తులన్నీ పరిష్కరించాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. ఆ దిశగా మూడునెలలకు ఒకసారి గడువు పెంచుతూ వస్తోంది. అయితే ఈసారి మార్చి 31 వరకు పెంచారు. ఇదే తుది అవకాశంగా నిర్ణయించారు. ఆలోగా నిర్ణీత రుసుము చెల్లించి భవన యజమానులు తమ దరఖాస్తులు పరిష్కరించుకోవాల్సి ఉంటుంది.

పట్టణాల వారీగా బీపీఎస్ పరిస్థితి ఇది

	అందినవి	పరిష్కారం	తిరస్కారం
ఏలూరు	695	583	28
భీమవరం	1155	1041	16
తాడేపల్లిగూడెం	547	410	17
తణుకు	1087	701	06
పాలకొల్లు	567	551	01
కొవ్వూరు	242	179	01
నిడదవోలు	122	91	10
నరసాపురం	142	139	0
జంగారెడ్డిగూడెం	78	47	07

తెలుగుతనం ముడిపడిన కబడ్డీ

» మంత్రి మాణిక్యాలరావు

తాడేపల్లిగూడెం అర్బన్, జనవరి 6 : తెలుగుతనానికి ముడిపడిన జాతీయక్రీడ కబడ్డీ అని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు అన్నారు. అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెం జిల్లాపరిషత్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన రెండురోజుల పాటు నిర్వహించే కబడ్డీ టోర్నమెంట్‌ను మంత్రి శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ విజయం సాధించే దిశగా విద్యార్థులు కృషి చేయాలని మంత్రి ఆకాంక్షించారు. ఏబీవీపీ అధ్యక్షుడు కృష్ణమూర్తి మాట్లాడుతూ జూనియర్, సీనియర్ విభాగాల్లో కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. 8వ తేదీ మధ్యాహ్నం గీతామందిరం నుంచి గమిని ఫంక్షన్‌హాలు వరకు ర్యాలీ నిర్వహిస్తామన్నారు. మంత్రి మాణిక్యాలరావు ఆధ్వర్యంలో తొలి మూడు స్థానాలు గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ నరిసే సోమేశ్వరరావు, ఏబీవీపీ ఉపాధ్యక్షుడు పృథ్వీ, జీకే ఆనంద్, గోపాల్, నాగేంద్ర, బాబూజీ, టి.భోగేశ్వరరావు పాల్గొన్నారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న మంత్రి మాణిక్యాలరావు



విజేతలైన వారికి బహుమతులు అందిస్తున్న ఏఆర్ అదనపు ఎస్పీ మహేష్‌కుమార్

సంక్రాంతి సంబరాలు జరుపుకోవాలి

ఏలూరుక్రైం, జనవరి 6 : సంక్రాంతి అంటే కోడిపందాలు, పేకాటలు కాదని, కుటుంబ సభ్యులందరూ ఆనందంగా కలిసి సంబరాల్లో పాల్గొనాలని జిల్లా ఆర్మ్‌డ్ రిజర్వు ఏఎస్పీ ఎం.మహేష్‌కుమార్ అన్నారు. పోలీసుల ఆధ్వర్యంలో కస్తూరిబా నగరపాలక బాలికోన్నతపాఠశాలలో విద్యార్థులకు వివిధ క్రీడాపోటీలను నిర్వహించారు. విజేతలకు మహేష్‌కుమార్ శనివారం బహుమతులను అందజేశారు. సంక్రాంతి సాంప్రదాయాలను విద్యార్థులు తెలుసుకుని భవిష్యత్‌కాలంలో వాటిని ఆచరించాలని సూచించారు. పండుగనాడు జంతువులను హింసలకు గురిచేసి ఆనందించడం తగదని, కోడిపందాలు, పేకాటల వల్ల ఎన్నో కుటుంబాలు ఆర్థికంగా దెబ్బతింటాయన్నారు. సాంప్రదాయ క్రీడలు వల్ల విద్యార్థుల్లో ఉత్తేజాన్ని పెంచుతాయని, ఆత్మస్థైర్యాన్ని పెంచుతాయన్నారు. గెలుపోటములు సహజమని, మరింత నైపుణ్యంతో ఆటలు ఆడడానికి ఆత్మస్థైర్యం పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు వన్‌టౌన్ సిఐ అడపా నాగమురళీ, వన్‌టౌన్ ఎస్ఐ వి.రామకోటేశ్వరరావు, హెచ్‌ఎం జి.సునీత, పిఇటిలు మాధవీలత, ప్రసన్నలు పాల్గొన్నారు. విజేతలైన విద్యార్థినీ, విద్యార్థులకు అదనపు ఎస్పీ షీల్డ్‌లను, మెమోంటోలను బహూకరించి అభినందించారు.



ముగింపు సభలో మాట్లాడుతున్న ఏఆర్ అదనపు ఎస్పీ మహేష్‌కుమార్

'రఘువీరా పాదయాత్రకు తరలి రావాలి'

ఏలూరు రూరల్ జనవరి 6 : పోలవరం ప్రాజెక్టుకు తక్షణమే నిధులు మంజూరుచేసి పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ ఏపీ పీసీసీ అధ్యక్షుడు ఎన్.రఘువీరారెడ్డి మహా పాదయాత్రకు పార్టీ శ్రేణులు తరలిరావాలని కాంగ్రెస్ పార్టీ నేతలు పిలుపునిచ్చారు. డీసీసీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నగర అధ్యక్షుడు రాజనాల రామ్మోహనరావు, మాజీ మేయర్ కారే బాబూరావు, బిసి సెల్ నగర అధ్యక్షుడు కాట్రు దుర్గాప్రసాద్, తదితరులు మాట్లాడారు. ఆదివారం ఉదయం 9 గంటలకు ధవళేశ్వరం కాటన్ విగ్రహం వద్ద పుదుచ్చేరి సిఎం నారాయణస్వామి పాదయాత్రను ప్రారంభిస్తారన్నారు. పోలవరం కావాలనుకున్న ప్రతీ ఒక్కరూ ఈ పాదయాత్రలో పాల్గొనాలని కోరారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసేవరకు పోరాడతామన్నారు. ఈ ప్రాజెక్టు విషయంలో కేంద్ర, రాష్ట్రాలకు చిత్తశుద్ధి లేదన్నారు. కేంద్రబడ్జెట్‌లో అరకొర నిధులు కేటాయిస్తూ నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందన్నారు. 10న పోలవరం వద్ద నిర్వహించే నిరసన కార్యక్రమాన్ని కూడా తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో కె.దుర్గాప్రసాద్, సేవాదళ్ సుబ్బారావు, ఈదుల వెంకటేశ్వరరావు, మాణిక్యాలరావు, ఆర్.రంగారావు, మైనార్టీ సెల్ నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా ఏపీ చరిత్ర కాంగ్రెస్ సమావేశాలు ప్రారంభం

- తొలి రోజు సమావేశానికి 200 మంది ప్రతినిధులు హాజరు
- రాష్ట్ర చరిత్రకు సంబంధించిన అంశాలపై చర్చ
- సమావేశాలను ప్రారంభించిన రాష్ట్ర పురావస్తు శాఖ కమిషనర్ వాణీమోహన్

నరసాపురం, జనవరి 5 : పట్టణంలోని వైఎన్ కళాశాలలో శనివారం 42వ ఏపీ చరిత్ర కాంగ్రెస్ సమావేశాలు ఆట్టహాసంగా ప్రారంభమయ్యాయి. రాష్ట్ర పురావస్తు, మ్యూజియం శాఖ కమిషనర్ వాణీమోహన్ సమావేశాలను ప్రారంభించారు. దేశ నలుమూలల నుంచి సుమారు 200 మంది ప్రతినిధులు సమావేశానికి హాజరయ్యారు. దీంతో కళాశాల ప్రాంగణంలో సందడి నెలకొంది. సమావేశాల్లో జరిగే చర్చను వినేందుకు పలు రాష్ట్రాలు, జిల్లాల నుంచి ఆనేక మంది అధ్యాపకులు, ప్రొఫెసర్లు విచ్చేశారు. తొలి రోజు సమావేశంలో ప్రస్తుత రాష్ట్ర భౌగోళిక, చరిత్రకు సంబంధించిన అంశాలపై చర్చ జరిగింది. ఇప్పటి వరకు రాష్ట్రంలో ఉమ్మడి ఉండడం వల్ల తెలుగురాష్ట్రాల్లో చరిత్రకు ఎంతో ప్రాధాన్యం ఉండేది. ప్రస్తుతం విభజన తరువాత 13 జిల్లాల్లో ప్రాచీన చరిత్ర, ప్రస్తుత చరిత్రపై చర్చ కొనసాగుతోంది.

సంస్కృతి, సంప్రదాయాలను తెలిపేదే చరిత్రే : కమిషనర్ వాణీమోహన్

ఒక ప్రాంత చరిత్ర, సంప్రదాయాలను తెలియపర్చేదే చరిత్ర అని పురావాస్తు శాఖ రాష్ట్ర కమిషనర్ వాణీమోహన్ అన్నారు. సమావేశంలో ఆమె మాట్లాడుతూ పలు ప్రాంతాల నాగరికత, సంస్కృతి, జీవన విధానం ఆ ప్రాంత చరిత్రపైనే ఆధారపడి ఉంటుందన్నారు. కృష్ణదేవరాయుడు, రుద్రమదేవి, గుప్తులు, చోళులు, మొగలాయులు, రెడ్డి రాజులు పాలించిన ఘనత తెలుగు రాష్ట్రాలకు ఉందన్నారు. చరిత్ర ఆధారాలను పథిలం చేసుకునేందుకు డిజిటలైజేషన్ చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అనంతరం సమావేశాలకు సంబంధించిన బ్రోచర్లను అతిథులు విడుదల చేశారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ చినిమిల్లి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు జీవీకే రామారావు, కోశాధికారి వై.గోపాలకృష్ణమూర్తి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఏఆర్ఎస్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ కె.వెంకటేశ్వర్లు, ఏపీ చరిత్ర కాంగ్రెస్ లోకల్ కార్యదర్శి ఎస్.సోమశేఖర్, వి రామకృష్ణరావు తదితరులు పాల్గొన్నారు.



బ్రోచర్‌ను విడుదల చేస్తున్న అతిథులు

పలు రాష్ట్రాల నుంచి మేథావులు హాజరు

రాష్ట్ర విభజన తరువాత ఏపీలో జరుగుతున్న తొలి సమావేశాలు కావడంతో చాలా ప్రాధాన్యం ఏర్పడింది. దీనికి సంఘం అధ్యక్షుడు యల్లా ప్రగడ సుదర్శన్‌రావు ఢిల్లీ నుంచి విచ్చేశారు. ఆయనతో పాటు జమ్ము కశ్మీర్, యూపీ, తెలంగాణ, ఒడిస్సా, తమిళనాడు, ఆంధ్ర, పాండిచ్చేరి రాష్ట్రాల నుంచి పలు యూనివర్సిటీలకు చెందిన చరిత్ర ప్రొఫెసర్లు, మేథావులు, ఆధ్యాపకులు విచ్చేశారు.


స్వామివారి సన్నిధిలో సీపీఎఫ్ అధికారి మూర్తి పూజలు

చిన వెంకన్న సన్నిధిలో సీపీఎఫ్ అధికారి మూర్తి పూజలు

ద్వారకాతిరుమల, జనవరి 6 : వేంకటేశ్వర స్వామి వారిని సీపీఎఫ్ (చీఫ్ కన్జర్వేటర్ ఫారెస్టు) రాజమండ్రి సర్కిల్ అధికారి జేఎస్ఎన్ మూర్తి శనివారం స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ మర్యాదలతో అధికారులు స్వాగతం పలికారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రసాదాలను అందజేశారు. స్వామివారి చిత్రపటాన్ని దేవస్థానం అధికారి అందజేశారు. కార్యక్రమంలో డీఎఫ్‌వో నాగేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఆకివీడులో మండలస్థాయి 5కే రన్

ఆకివీడు, జనవరి 6 : జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండలస్థాయి 5కే రన్ నిర్వహిస్తున్నట్టు ఆకివీడు పంచాయతీ కార్యదర్శి ఠాగూర్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఆకివీడు గ్రామ పంచాయతీ పరిధిలో స్థానిక బాలుర ఉన్నత పాఠశాల వద్ద ఉదయం 7 గంటలకు 5కే రన్ ప్రారంభమవుతుందన్నారు. కొత్త బస్టాండ్ వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు పొల్గొని 5కె రన్‌ను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

హలో..హలో..

ఆకివీడు మండల అధికారుల ఫోన్ నెంబర్లు

తహసీల్దార్ వి.నాగార్జునరెడ్డి -9491041467
ఎంపీడీవో శ్రీనాథ్ -9493742406
ఎస్‌ఐ ఎ.సుధాకర్‌రెడ్డి -9440796647
వ్యవసాయాధికారి
నిమ్మల శ్రీనివాసు -8886612981
ఆర్‌డబ్ల్యూఎస్ రమేష్‌రాజు -9100121250
పంచాయతీరాజ్ ఏఈ
శ్రీనివాసరావు -9848474222
గ్రామ పంచాయతీ కార్యదర్శి
ఎన్.ఠాగూర్ -9391640887
ఎక్సైజ్ సీఐ జయరామ సతీష్-9440902440
విద్యుత్ ఏఈ పి.శ్రీనివాసరావు -9440812782
డ్రెయినేజీ ఏఈ పాషా -8143383252
ఇరిగేషన్ ఏఈ అవధానులు-9700055336
గృహ నిర్మాణ శాఖ ఏఈ
గోపాలరాజు -7093930652
పశు సంవర్ధక శాఖ ఏడీ
కెవీవీ.సత్యనారాయణ -9989798754
ఎంఈవో ఎ.రవీంద్ర -9515159401
వైద్యాధికారిణి
మాధవీకళ్యాణి -9989877475
ఆర్అండ్‌బీ ఏఈ వర్మ -9440818718
మత్స్య శాఖాధికారి
మంగారావు -8328485480
ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారిణి
డి.లక్ష్మీసరస్వతి -9440814588
వెలుగు ఏపీఎం శ్రీనివాస్-9959442247
బీసీ బాలుర హాస్టల్ వార్డెన్ సురేష్
-9581611049
సబ్ రిజిస్ట్రార్
మోహనప్రసాద్ -9642088920
అగ్నిమాపక శాఖ -08816 252099
108 వాహనం -7420074836
పోస్టాఫీసు -08816 252822
రైల్వే ఎస్ఎస్ నందన్ -9701373622

ఆర్టీసీ సమాచారం..

ఆకివీడు నుంచి..
భీమవరంనకు ఉదయం 6గంటల నుంచి రాత్రి 9గంటల వరకూ ప్రతీ 20 నిమిషాలకు ఎక్స్‌ప్రెస్-పల్లె వెలుగు బస్సులు కలవు.
ఏలూరుకు ఉదయం 5.45నుంచి రాత్రి 10 గంటల వరకూ ప్రతీ 30 నిమిషాలకు పల్లె వెలుగు-ఎక్స్‌ప్రెస్ బస్సులు కలవు.
బీహెచ్‌ఈఎల్ (హైదరాబాద్) సూపర్ లగ్జరీ ప్రతీ రోజు రాత్రి 9.00, 10.00 గంటలకు..
భద్రాచలం ఎక్స్‌ప్రెస్ - ప్రతీ రోజు ఉదయం 7.45, మధ్యాహ్నం 1.45కు..
విశాఖపట్నం సూపర్‌లగ్జరీ ప్రతీ రోజూ రాత్రి 8.40, 9.40నిలకు..
గుడివాడ - రామవరం పల్లెవెలుగు ఉదయం 11.15, సాయంత్రం 5.15కు
మచిలీపట్నం పల్లెవెలుగు ఉదయం 5.40, మధ్యాహ్నం 1.10ని.లకు
నాగాయలంక ఎక్స్‌ప్రెస్ మధ్యాహ్నం 2.40కు
తిరుపతి (ఇంద్ర) ఎక్స్‌ప్రెస్ రాత్రి 8.00కు
రాజమహేంద్రవరం (వయా పెదకాపవరం-గణపవరం-తాడేపల్లిగూడెం) 5.30, 7.30, మధ్యాహ్నం 4.00కు
భీమవరం బస్టాండ్ నెం.08816-239100
రిజర్వేషన్ ఎంక్వయిరీ నెం.9666089036

పార్టీరహితంగా సంక్షేమ పథకాలు

» 20 లక్షల ఇళ్లు కట్టిస్తాం
» 'జన్మభూమి'లో మంత్రి పితాని

సిద్ధాపురం(ఆకివీడు రూరల్), జనవరి 6 : కుల మత వర్గ పార్టీ రహితంగా ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నదని కార్మిక శాఖ మంత్రి పితాని సత్యనారాయణ అన్నారు. సిద్ధాపురంలో జరిగిన జన్మభూమి సభలో ఎమ్మెల్యే శివతో కలిసి పాల్గొన్నారు. జన్మభూమి పరిష్కార వేదిక అని, జవాబుదారీతనమని అన్నారు. ఎన్నికల సమయంలో రాజకీయాలు చేయాలి మిగిలిన సమయాల్లో అభివృద్ధికి పాటుపడాలని ఆయన అన్నారు. ప్రజలకు కోపమొస్తే తగిన బుద్ధి చెబుతారన్నారు. 20లక్షలు ఇళ్ళు నిర్మించి లబ్దిదారులకు అప్పగించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. డెల్టాలో ఉన్న రహదారులు అధ్వానంగా ఉన్నాయని మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్ళామని మంత్రి తెలిపారు. సాగునీరు వంతుల వారీ విధానాన్ని తాను వ్యతిరేకిస్తున్నానని అన్నారు. ప్రస్తుతం నాట్లు ఇంకా పూర్తికానందున నీరు పూర్తిస్థాయిలో అందివ్వాలన్నారు. కాంటూరు కుదింపు విషయమై ప్రభుత్వం పట్టుదలతో ఉందన్నారు. అటవీ శాఖాధికారులతో మాట్లాడి రైతులకు ఇబ్బందులు లేకుండా చేస్తానన్నారు. ఏఎంసీ నిధులు లింకు రోడ్ల నిర్మాణానికి మంజూరయ్యేలా కృషి చేస్తానని అన్నారు. ఎమ్మెల్యే శివ పనిమంతుడు, నెమ్మదస్తుడని మంత్రి అన్నారు. గ్రంథాలయంపై అంతస్థు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

పోస్ట్‌మెన్ ఉద్యోగం.. తాము ప్రభుత్వానికి ప్రజలకు మధ్య పోస్ట్‌మెన్ ఉద్యోగం చేస్తున్నామని డీసీసీబీ చైర్మన్ ముత్యాల రత్నం అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ చేయడమే తమ పనిగా పని చేస్తున్నామని తెలిపారు. సాగు, తాగునీటికి ఇబ్బందులకు రాకుండా ఎమ్మెల్యే శివ ఎప్పటికప్పుడు అధికారులను ప్రజా ప్రతినిధులను అప్రమత్తం చేస్తున్నారని ఏఎంసీ చైర్మన్ మోటుపల్లి రామవరప్రసాద్ అన్నారు. గ్రామంలో కలుషిత నీటి సమస్యను సర్పంచ్ తోట శివాజీ సభ దృష్టికి తీసుకువచ్చారు. కమిటీ సభ్యుడు భూపతిరాజు తిమ్మరాజు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కమిటీ చైర్మన్ పాలి ప్రసాద్, మండల ప్రత్యేకాధికారి ఉయ్యాల ఆదిశేషు, జడ్పీటీసీ మన్నె లలితాదేవి, ఎంపీపీ రామారావు, ఎంపీటీసీ గురువెల్లి వెంకటలక్ష్మీ, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వడ్డీ రాజ్యలక్ష్మీ, అజ్జమూరు సర్పంచ్ బచ్చు సరళ, తదితరులు పాల్గొన్నారు.


మంత్రి పితాని సత్యనారాయణను సన్మానిస్తున్న ఎమ్మెల్యే శివ, డీసీసీబీ చైర్మన్ రత్నం

రాజకీయం ఎన్నికల సమయంలో చూసుకుందాం..

రానున్న ఎన్నికల సమయంలో రాజకీయం చూసుకుందామని, మీ తాటాకు చప్పుళ్ళకు బెదిరేది లేదని ఎమ్మెల్యే శివ అన్నారు. సభలో వైసీపీకి చెందిన వారినుద్దేశించి అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందకపోతే తెలియజేయండి అందేలా కృషి చేస్తాం, కాని రాజకీయం చెయ్యాలనుకుంటే సహించేది లేదని అన్నారు. నిధుల కొరత ఉండడంతో సిద్ధాపురం ఆర్అండ్‌బీ రహదారి నిర్మాణం ఆలస్యమైందని, మంత్రి పితాని సహకారంతో నూతన రహదారిని నిర్మిస్తానని ఆయన తెలిపారు.

కోడి పందాలు జరిగితే సమాచారమివ్వండి

ఆకివీడు, జనవరి 6 : గ్రామాల్లో ఎక్కడైనా కోడిపందాలు జరుగుతున్నట్టయితే సంబంధిత పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని తహసీల్దార్ వి.నాగార్జునరెడ్డి అన్నారు. శనివారం తహసీల్దార్ కార్యాలయంలో ఎస్‌ఐ సుధాకర్‌రెడ్డితో కలిసి ఆయన పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలతో సమీక్షా సమావేశం నిర్వహించారు.కోడి పందాల నిర్వహణపై ఉన్నత న్యాయస్థానం ఆదేశాలను దృష్టిలో ఉంచుకుని ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు. గ్రామాల్లో అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్‌ఐ సుధాకర్ రెడ్డి హెచ్చరించారు. అనంతరం తహసీల్దార్‌తో కలిసి ఆయన కోడిపందాల బరులను పరిశీలించి మాట్లాడారు. ఆకివీడులోని పలు ప్రాంతాల్లో గతంలో నిర్వహించిన కోడి పందాల బరులను పరిశీలించి నిర్వాహకులను హెచ్చరించారు. వీరి వెంట కానిస్టేబుల్ రఘు, వీఆర్వో సత్యనారాయణ, రత్నరాజ్ తదితరులు ఉన్నారు.

ఆకివీడు రూరల్‌లో.. కోడి పందేలు నిర్వహించవద్దని హైకోర్ట ఆదేశాల మేరకు ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్య పరుస్తున్నామని ఎస్‌ఐ సుధాకర్ రెడ్డి తెలిపారు. మండలంలోని అయిభీమవరం, దుంపగడప, చెరుకుమిల్లి, సిద్ధాపురం, కుప్పనపూడి, అప్పారావుపేట గ్రామాల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. మండలస్థాయిలో తహసీల్దారు, వీఆర్వోలతో ఒక కమిటీని ఏర్పాటు చేసి ప్రజలను చైతన్య పరిచి కోడిపందాలు, పేకాటలు నిర్వహించకుండా చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు.


సమీక్ష నిర్వహిస్తున్న తహసీల్దార్, ఎస్‌ఐ (ఇన్‌సెట్‌లో) హెచ్చరిక ఫ్లెక్సీ ఏర్పాటు


సంక్రాంతి సంబరాల్లో ప్రముఖులకు సత్కారం

వీవీ.గిరి కళాశాలలో
సంక్రాంతి సంబరాలు

దుంపగడప (ఆకివీడు రూరల్), జనవరి 6 : వివి.గిరి కళాశాలలో సంక్రాంతి సంబరాలు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి. టీటీడీ వేద పాఠశాల ఘనాపాఠీ ముష్టి రామకృష్ణ సంక్రాంతి పండుగ విశిష్టతను వివరించారు. విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఆడ పిల్లలకు ముగ్గుల పోటీలు, జడల పోటీలు, పిండి వంటల తయారీ, మెహిందీ, మగ పిల్లలకు వాలీబాల్, కబడ్డీ, పరుగు పందెం వంటి సంప్రదాయ పోటీలు నిర్వహించారు. వీరికి ఈనెల 10వ తేదీన బహుమతిని ప్రదానం చేస్తామని తెలిపారు. ఆదర్శ లయన్స్ క్లబ్ రీజినల్ చైర్‌పర్సన్ పల్లి అప్పిరెడ్డి, జీ.కృష్ణమూర్తి, యూ.శ్రీనివాసరాజు, తదితరులు పాల్గొన్నారు.



విద్యతోపాటు క్రీడల్లో రాణించాలి

ఆకివీడు, జనవరి 6 : విద్యతో పాటు క్రీడల్లో విద్యార్థులు రాణించి గ్రామాలకు ఆదర్శంగా నిలవాలని జడ్పీటీసీ మన్నే లలితాదేవి అన్నారు. శనివారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో మండలస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించారు. పోటీల్లో ఆకివీడు బాలుర జట్టుతోపాటు బాలికల జట్టు ప్రథమ స్థానంలో నిలిచారు. అయి-భీమవరం బాలురు, చినకాపవరం బాలికలు రన్నర్స్‌గా నిలిచారని ఎంఈవో రవీంద్ర తెలిపారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఠాగూర్, హెచ్‌ఎం కాకర్ల రాజరాజేశ్వరీ, పోతురాజు ఉన్నారు.

విష క్రీడలకు స్వస్తి పలకాలి

ఆకివీడు, జనవరి 6 : గ్రామీణ క్రీడలను ప్రతీ ఒక్కరూ ప్రోత్సహించాలని ఎంపీటీసీ అంబటి రమేష్ అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో డీవైఎఫ్ఐ 35వ సంక్రాంతి యువజనోత్సవాలు గోడ పత్రిక విడుదల చేశారు. రమేష్, నిర్వాహక కమిటీ కన్వీనర్ ఎం.లెనిన్ బాబు, డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి బి.రాంబాబు మాట్లాడుతూ హైకోర్టు కోడిపందాలు నిర్వహించరాదని చెబుతున్నా కొంతమంది ప్రజా ప్రతినిధులు సంప్రదాయమంటూ ఆ ముసుగులో కోడిపుంజులకు కత్తులు కట్టి పందాలు నిర్వహించడం, జూదం, పేకాట నిర్వహించడం దురదృష్టకరమన్నారు. ఇటువంటి విష క్రీడల వల్ల యువత పక్కదారి పడుతుందని, ఈ ఏడాది నుంచేనా వీటికి స్వస్తి పలకాలన్నారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మండలాధ్యక్షుడు డోకల రవితేజ, జి.ధనుష్, సుందరయ్య, గేదెల అప్పారావు, రాంబాబు, శివ తదితరులు ఉన్నారు.

తెలుగు భాష అభ్యున్నతికి దోహదపడాలి

ఆకివీడు, జనవరి 6 : అనేక ప్రక్రియల్లో రచనల ద్వారా సమాజాన్ని ప్రభావితం చేసి అభ్యుదయ పథంలో నడిపిన నలభై మంది కవులు, రచయితలతో కూడిన క్యాలెండర్ సందేశాత్మకంగా ఉందని బాలురు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కాకర్ల రాజరాజేశ్వరీ అన్నారు. శనివారం స్థానికి బాలుర ఉన్నత పాఠశాలల్లో 2018 క్యాలెండర్‌ను ఆమె ఆవిష్కరించారు. రాజరాజేశ్వరి, వర్ధమాన కవి పెంకి విజయకుమార్ మాట్లాడుతూ వర్తమానకాలంలో ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే విధంగా, తెలుగు భాష అభ్యున్నతికి దోహదపడే రీతిలో నేటితరం కవులు, రచయితలు సాహిత్య కృషికి నడుం బిగించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగబాబు, పెద్దిరాజు, సత్యరమేష్, మేరీ, సుజాత, సింహాద్రి, రవివర్మ, శ్రీనివాస్, కృష్ణంరాజు, ప్రసాద్, గోపి, తదితర ఉపాధ్యాయులు ఉన్నారు.

సమష్టిగా పని చేద్దాం

ఆకివీడు, జనవరి 6 : గ్రామాల్లో మౌళిక వసతులు అమర్చుకోవాలని జడ్పీటీసీ మన్నే లలితాదేవి అన్నారు. జన్మభూమి, మాఊరులో భాగంగా స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో మౌళిక వసతులపై సమావేశం జరిగింది. లలితాదేవి మాట్లాడుతూ గ్రామాలభివృద్ధికి ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు సమష్టి కృషితో పని చేయాలన్నారు. గ్రామాల్లో ఉన్న వనరులను కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణాధ్యక్షుడు బొల్లా వెంకట్రావు, ఈవోపీఆర్డీ నరసింహరాజు, పంచాయతీ కార్యదర్శి ఠాగూర్, అల్లు సాంబ, కిమిడినాగరాజు, పడాల శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

ఎనిమిదేళ్లుగా పాల్గొంటున్నా..

భీమవరం అర్బన్ జనవరి 6 : 'ఆంధ్రజ్యోతి' ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహిస్తున్న ముగ్గుల పోటీల్లో ఎనిమిది ఏళ్లుగా పాల్గొంటున్నట్టు బహుమతి గెలుచుకున్న కె.వేణు భార్గవి తెలిపారు. ఈమె భీమవరంలో రోడ్లు, భవనాల శాఖ సూపరింటెండెంట్ కె.ఆనందకుమార్ సతీమణి.. ఈ ఏడాది చంటి పిల్లాడితో సైతం ముగ్గుల పోటీలకు రావడం విశేషం.





పండుగలు వస్తున్నాయంటే వ్యాపారులు క్యాష్ చేసుకునేందుకు నానాపాట్లు పడుతుంటారు. టీవీలు, పేపర్లు ఇలా అన్ని సామాజిక మాధ్యమాల్లోనూ తెలియని దుకాణదారులు కూడా ప్రకటనలు గుప్పిస్తూ కొనుగోలుదారులను ఆకర్షిస్తుంటారు. వస్త్రదుకాణాలు, ఎలక్ట్రానిక్స్ వస్తువుల వ్యాపారులు మరీ ఎక్కువగా ప్రకటనలతో ఊదరగొడుతుంటారు.. పండుగ సీజన్‌లో నాలుగు రూపాయలు వెనకేసుకునేందుకు చేయని ప్రయత్నమంటూ ఉండదు.. అదే బాటలోకి ఇప్పుడు బంగారు దుకాణాలు కూడా వస్తున్నాయి.. ఆఫర్లతో వినియోగదారులను కట్టిపడేస్తున్నారు. వస్తువుల తరుగులో 10శాతం మించి 50శాతం వరకు తగ్గింపు ఇస్తున్నట్టు ప్రకటనలు చేస్తున్నారు.. దానితో పాటు వందల సంఖ్యలో మోడల్స్ కలిగిన డైమండ్స్, బంగారు ఆభరణాలను ప్రదర్శనగా ఏర్పాటు చేస్తున్నారు. ఆ కోణంలోనే ఈ మధ్యన పట్టణంలోని మలబార్ గోల్డ్ షోరూమ్‌లో ఎథినిక్స్ హ్యాండ్‌క్రాఫ్ డిజైన్ జ్యూయలరీ, హెరిటేజ్ జ్యూయలరీ, బాహుబలి సినిమాలోని వాడిన ఆభరణాలు, స్టోన్స్ జ్యూయలరీ, అన్‌కడ్ డిజైన్, ఫైన్ డైమండ్స్ ఇలా 4 వేల రకాల ఆభరణాలను ప్రదర్శనగా ఏర్పాటు చేశారు. వాటిలో వస్తువుల తయారీ తరుగులో కూడా ఆఫర్‌ను పెట్టారు. ఇలా పట్టణంలోని చాలా షాపుల్లో బంగారు వస్తువులపై ఆఫర్ల పండుగ తెచ్చారు.

- భీమవరం ఎడ్యుకేషన్

ఆఫర్ల పండుగ

» వస్త్ర దుకాణాలు, ఎలక్ట్రానిక్స్ వస్తువుల మాదిరిగానే ఆఫర్ల ప్రకటన - ఆసక్తి చూపుతున్న వినియోగదారులు







అలనాటి క్రీడాకారులు తరలిరానున్నారు..

» 11,12 తేదీల్లో డీఎన్ఆర్ క్రీడామైదానంలో క్రికెట్ పోటీలు

» ఆడనున్న 1980 -90 నాటి క్రీడాకారులు

(భీమవరం)

అలనాటి క్రికెట్ థ్రిల్స్‌ను అందించడానికి రీయూనియన్ ఆఫ్ ఎయిటీస్ పేరుతో 1980-90మధ్య క్రికెట్ ఆడిన క్రీడాకారులు సమాయత్తమవుతున్నారు.. భీమవరం డీఎన్ఆర్ గ్రౌండ్స్‌లో ఆనాటి క్రికెట్‌లో ఫ్లైవర్‌ను క్రీడాభిమానులకు అందించడానికి నడుం బిగిస్తున్నారు. దేశవిదేశాల్లో ఎక్కడెక్కడో వివిధ హోదాల్లో స్థిరపడిపోయిన ఆనాటి క్రీడాకారులు డీఎన్ఆర్ క్రీడామైదానంలో ఆడేందుకు సిద్ధమవుతున్నారు...

జిల్లా వ్యాప్తంగా భీమవరంలో జరిగే క్రికెట్ పోటీలకు అప్పట్లో విశేష ఆదరణ ఉండేది..చిన్న టోర్నమెంట్ జరిగినా పెద్దఎత్తున ప్రేక్షకులు హాజరయ్యేవారు. లూథరన్ గ్రౌండ్స్, కేజీఆర్ఎల్ కళాశాల, డీఎన్ఆర్ కళాశాల క్రీడా మైదానంలో 1980-90 మధ్య జరిగే మ్యాచ్‌లకు విపరీతమైన క్రేజ్ ఉండేది. భీమవరంలో అప్పట్లో సుమారు పది,పదిహేను టీమ్‌లు వరకు ఉండేవి. వాటిలో అత్యంత ఆదరణ పొందిన టీమ్‌ల్లో తొలినాళ్లలో బ్లూస్, గ్రీన్స్ ఉండేవి. ఈ జట్లు జిల్లాలో ఎక్కడ మ్యాచ్ జరిగినా దాదాపు అన్ని టోర్నమెంట్‌ల్లో విజయఢంకా మోగించేది.. ఆ జట్టులో స్థానం సంపాదించాలంటే ఎంతో ప్రతిభ ఉండాలి.. భీమవరానికి చెందిన క్రీడాకారులు ఎంతో క్రమశిక్షణతో పోరాటపటిమతో మ్యాచ్‌లు ఆడేవారు. ఈ మ్యాచ్‌ను వీక్షించేందుకు ప్రేక్షకులకు కూడా అంతే ఉత్సాహం చూపేవారు..అప్పట్లో గూడూరి రవి, కెవి సత్యనారాయణ, మావేళి, డీఎస్ వంటి క్రీడాకారులు మ్యాచ్‌లకు నాయకత్వం వహించేవారు..అప్పటి క్రీడాపరిమళాన్ని మరోసారి రుచి చూపించడానికి ఆ క్రీడాకారులంతా కలిసి ఈ నెల 11,12 తేదీల్లో భీమవరం డీఎన్ఆర్ కళాశాల క్రీడామైదానంలో ఆడడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.ఆ క్రీడాకారులంతా ఇప్పుడు దేశ, విదేశాల్లో వివిధ హోదాల్లో స్థిరపడిపోయారు. దేశవిదేశాల్లో స్థిరపడిన డీఎస్ రాజు, సతీష్, త్రిమూర్తులు, మావేళి, చల్లారావు, రాజశేఖర్, నూకల శ్రీను వంటి ఎంతోమంది క్రీడాకారులు ఈ టోర్నీలో పాల్గొనడానికి విచ్చేస్తున్నారు.

ఒకేఒక్కడు..

సామాన్య కుటుంబం నుంచి వచ్చి అంచెలంచెలుగా రంజీ స్థాయికి ఎదిగిన క్రీడాకారుడు బృందవనం మంగేష్.. భీమవరం లాంటి ప్రాంతం నుంచి ఎవరి సిపార్సు లేకుండా కేవలం ప్రతిభతో రంజీ స్థాయికి ఎదిగారు. ఆ తరువాత ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్‌ల్లో వివిధ పదవుల్లో పని చేశారు.. స్పోర్ట్స్ కోటాలో ప్రస్తుతం చెన్నై పోర్ట్‌లో పని చేస్తున్నారు. ఆయన కూడా ఈ టోర్నీకి రానున్నారు.

ఇప్పుడు మాకు భలే అనుభూతి

పులగం శేషారావు, హైదరాబాద్



ప్రత్యర్థి జట్టును ఓడించాలి. ప్రత్యేక వ్యూహంతో, ఎదుటి క్రీడాకారుడిని అంచనా వేసి మ్యాచ్ గెలవడం భలే ఆనందంగా ఉంటుంది. మ్యాచ్ గెలుపు ఓటములు కాదు.. ఆడటమే ప్రధానం. చాలా ఏళ్ల తరువాత గ్రౌండ్‌లో దిగి పాతమిత్రులతో పలకరింపులు, ఆనందోత్సాహాల మధ్య, క్రీడాభిమానుల కేరింతలు, కోలాహలం మధ్య జరిగే మ్యాచ్‌లో ఆడడం గొప్ప అనుభూతి. మంచి క్రీడను, క్రికెట్‌కు భీమవరంలో మంచి ఆదరణ ఎప్పుడూ ఉంటుంది. అందులోను భీమవరం డీఎన్ఆర్‌లో జరిగే మ్యాచ్‌కు ఒక ప్రత్యేకత ఉంది. క్రీడాకారుల్లో ఎలాంటి తారతమ్యం లేకుండా అన్ని ఒత్తిడులను మరిచిపోయి క్రికెట్‌ను ఆస్వాదించడానికి సన్నద్ధం అవుతున్నాం.



రోజంతా గ్రౌండ్‌లోనే గడిపేవాళ్లం : ఎస్.త్రిమూర్తులు, వ్యాపారవేత్త, హైదరాబాద్

ఒకప్పుడు రోజంతా గ్రౌండ్‌లోనే గడిచిపోయేది. ఇప్పుడు బిజీ లైఫ్‌లో టీవీల్లో చూడడం తప్ప గేమ్ ఆడే ఆసక్తి తగ్గిపోయింది. సుమారు 25ఏళ్ల తరువాత గ్రౌండ్‌లో ఆడటం ఒక థ్రిల్... ఈ మ్యాచ్‌లు జీవితంలో ఒక మధురానుభూతిగా మిగులుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

క్రికెట్ పేరు చెబితేనే ఒక పులకింత.. : కోకా సతీష్, వ్యాపారవేత్త

క్రికెట్ పేరు చెబితే మనసులో ఓ పులకింత.. సరదాగా సాగిపోయేది... సమయం ఎలా గడిచేదో తెలిసేది కాదు. డీఎన్ఆర్‌లో బ్యాటింగ్ చేస్తుంటే పెద్దపెద్ద చెట్ల కింద క్రీడాభిమానుల కేరింతలు, చప్పట్ల మధ్య ఆడుతుంటే అదో గొప్ప థ్రిల్‌గా ఉండేది. మళ్లీ ఆ రోజులు తిరిగిరాలేనివి..





ముగ్గుల పోటీల్లో పాల్గొన్న చిన్నారులు

పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

భీమవరం ఎడ్యుకేషన్, జనవరి6 : 28వ వార్డులోని మునిసిపల్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.మావుళ్ల ఆధ్వర్యంలో శనివారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులకు ఆమె వివరించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.రామభద్రరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సినిమాలు

అన్నపూర్ణ :	2 కంట్రీస్
విజయలక్ష్మి సినీ కాంప్లెక్స్ :	ఆక్సిజన్, మాంజి
పద్మాలయా కాంప్లెక్స్ :	ఏఎంసీ, హలో
కిషోర్ సినీ హబ్ :	ఒక్క క్షణం, టైగర్ జిందా హై (హిందీ)



మావుళ్లమ్మను దర్శించుకున్న హైకోర్టు జడ్జి

భీమవరం టౌన్, జనవరి 6 : మావుళ్లమ్మను హైకోర్టు జడ్జి చల్లా రవిశంకర్ దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు దేవస్థానం అధికారులు స్వాగతం పలికారు. అశ్వత్థ గణపతికి పూజల అనంతరం మావుళ్లమ్మను దర్శించుకోగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. దేవస్థానం తరఫున సహాయ కమిషనర్ నల్లం సూర్యచక్రధరరావు శేషవస్త్రాన్ని, ప్రసాదం అందజేశారు

సంక్షిప్తంగా



వైభవంగా పుష్పోత్సవం

భీమవరం టౌన్, జనవరి 6 : ధనుర్మాసం సందర్భంగా జువ్వలపాలెం రోడ్డులోని పద్మావతి వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం రాత్రి స్వామివారికి పుష్పోత్సవం నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ ప్రధానార్చకుడు వాడపల్లి ఆదినారాయణాచార్యులు ఆధ్వర్యంలో అభిషేకాలు చేశారు. తిరుప్పావై పఠనం చేశారు. బాలభోగం నివేదన గావించారు. సాయంత్రం స్వామివారి ఉత్సవ విగ్రహాలకు పట్టణానికి చెందిన కునుకు త్రిమూర్తులు దంపతులు పుష్పోత్సవాన్ని నిర్వహించారు. స్వామివార్లకు షోడశోపచార పూజలు నిర్వహించిన అనంతరం సహస్రనామాలతో పుష్పోత్సవం వైభవంగా జరిగింది. సత్రం వంశపారంపర్య ధర్మకర్త మంతెన రామ్‌కుమార్‌రాజు, ఈవో ఆర్.గంగాశ్రీదేవి పాల్గొన్నారు.



దివ్యాంగురాలికి ఆర్థికసాయం అందజేత

భీమవరం అర్బన్ జనవరి 6 : స్వామి వివేకానంద 156వ జయంతిని పురస్కరించుకుని శ్రీవిజ్ఞాన వేదిక కన్వీనర్ రంగసాయి ఆధ్వర్యంలో దివ్యాంగురాలు సూర్యకుమారికి ఆర్థికసాయం అందించారు. సూర్యకుమారి చదువుకు దాతల సహకారంతో పదివేల రూపాయలు జేపీ రోడ్డులోని శ్రీ రామకృష్ణ సేవా సమితి కార్యాలయంలో అందజేశారు. రంగసాయి మాట్లాడుతూ సూర్యకుమారి డీఎన్ఆర్ కళాశాలలో ఎంఏ బీఎడ్ పూర్తి చేసి.. ఐఎఎస్ కోచింగ్‌కు వెళ్తనందున పెన్మత్స రామబ్రహ్మరాజు, వెంకటపద్మావతి దంపతుల సహకారంతో ఈ ఆర్థికసాయం అందించామన్నారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర నాయకులు ఉద్దరాజు వేణుగోపాలరాజు, మైలాబత్తుల ఐజక్ బాబు, చెల్లబోయిన గోవిందు, పతివాడ హరిబాబులు పాల్గొన్నారు.



భీమవరం కేజీఆర్ఎల్ కళాశాలలో ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు



రంగులతో తీర్చిదిద్దిన సంక్రాంతి ముగ్గు

మురిసిన 'ఏబీఎన్ ఆంధ్రజ్యోతి' ముత్యాల ముగ్గు

భీమవరం అర్బన్ జనవరి 6 : ఏబీఎన్ ఆంధ్రజ్యోతి, టాటా జెమిని టీ సంయుక్త ఆధ్వర్యంలో భీమవరం పట్టణంలో నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీలకు మహిళలు జిల్లా నలుమూలల నుంచి వందలాదిగా తరలివచ్చారు. విభిన్నమైన ముగ్గులతో సంక్రాంతి పండుగ వాతావరణాన్ని తీసుకువచ్చారు. ఏబీఎన్ ఆంధ్రజ్యోతి, టాటా జెమిని టీ, కేజీఆర్ఎల్ విద్యాసంస్థలు, గోల్డ్‌డ్రాప్ సన్‌ఫ్లవర్ ఆయిల్, డిగ్ సెల్, అమృతబిందు సంయుక్త ఆధ్వర్యంలో కేజీఆర్ఎల్ కళాశాల ఆవరణలో ఈ పోటీలు జరిగాయి. ముగ్గుల పోటీల్లో పాల్గొనడానికి ఉదయం నుంచే మహిళలు కళాశాల ఆవరణకు తరలివచ్చి తమ వెంట తెచ్చుకున్న రంగవల్లులతో న్యాయనిర్ణేతలకే పరీక్ష పెట్టేలా ముగ్గులను తీర్చిదిద్దారు. ఆంధ్రజ్యోతి నిర్వహించే ముగ్గుల పోటీలకు ప్రతి ఏటా వస్తున్నట్టు ఎక్కువ మంది మహిళలు చెప్పారు. తొలుత వారికి కేటాయించిన ప్రదేశాల్లో వివిధ రకాల రంగులు, గొబ్బెమ్మలు, చెరకుముక్కలు, నవధాన్యాలు, కోడిపుంజులు, గంగిరెద్దులు, సంక్రాంతి రోజున జరిగే కార్యక్రమాలన్నింటినీ ముగ్గుల ద్వారానే కళ్లకు కట్టినట్టు చూపించారు. మూడు గంటల పాటు సాగిన పోటీల్లో ఏ నిమిషాన్ని వృథా చేసుకోకుండా ముగ్గులు వేయడంలో మహిళలు నిమగ్నమయ్యారు. పోటీల్లో పాల్గొనడానికి వచ్చిన ప్రతి మహిళకు బహుమతిని అందజేయడంతో వారు ఆనందం వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం ఇదే రీతిగా ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ముగ్గుల పోటీలు నిర్వహించాలని మహిళలు అభిప్రాయం వ్యక్తం చేశారు. పోటీలో పాల్గొన్న మహిళలకు ఆంధ్రజ్యోతి తరఫున గిఫ్ట్ హ్యాంపర్ అందజేశారు. నానాజీ టైల్స్ అందించిన పర్సు, కేలండర్‌తో పాటు మీనా బిస్కెట్స్ యాజమాన్యం అందించిన బిస్కెట్ ప్యాకెట్లను అందజేశారు. పోటీలకు కేజీఆర్ఎల్ కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పూర్తి సహకారం అందించారు. తాడేపల్లిగూడెం ఆంధ్రజ్యోతి కార్యాలయం నుంచి విచ్చేసిన బ్రాంచ్ మేనేజర్ హరిబాబు, ఎడిషన్ ఇన్‌చార్జి రామకృష్ణ, యాడ్స్ మేనేజర్ రాజు విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో సంఘసేవకులు చెరుకువాడ రంగసాయి వ్యాఖ్యాతగా వ్యవహరించి అందరినీ ఉత్సాహపరిచారు. భట్టిప్రోలు శ్రీనివాసరావు, భీమవరం డాట్‌కామ్ యాజమాన్యం, శ్రీనిధి గ్రాండ్స్, మీనా బిస్కెట్స్ యాజమాన్యాలు, భీమవరం ఆంధ్రజ్యోతి సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి 'జన్మభూమి' వేదిక

» ఎంపీ తోట సీతారామలక్ష్మి



గ్రామసభలో మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి

భీమవరం టౌన్, జనవరి 6 : పేదల సమస్యల పరిష్కారానికి జన్మభూమి వేదికగా మారిందని రాజ్యసభ సభ్యురాలు, టీడీపీ జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి అన్నారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా స్థానిక 17,18,19 వార్డుల్లో జరిగిన గ్రామసభల్లో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావు అధికారం చేపట్టిన తరువాత ప్రజల వద్దకు పాలన ఏర్పాటు చేసి అధికారులే ప్రజల వద్దకు వెళ్లేలా చేశారని, ఆ విధానంలో కొంతమార్పులు చేసి జన్మభూమి పేరిట చంద్రబాబునాయుడు నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రస్తుతం తాము అధికారంలో ఉన్నామంటే దానికి ముఖ్యకారణం మహిళలే అని అన్నారు. అందుకే సీఎం చంద్రబాబు సంక్షేమ పథకాలన్నీ మహిళలకే అందిస్తూ వారికి సముచిత స్థానం కల్పించారని అన్నారు. పేదప్రజలకు మెరుగైన జీవితాన్ని అందించాలనే ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. హస్తకళల కార్పొరేషన్ చైర్మన్ పాలి ప్రసాద్ మాట్లాడుతూ పనిచేసే ముఖ్యమంత్రికి ప్రతి ఒక్కరం సహకారం అందించాల్సి ఉందన్నారు.

ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు(అంజిబాబు) మాట్లాడుతూ పండుగ రోజుల్లో పేదలు ఆనందంగా ఉండాలనే ఉద్దేశ్యంతో సంక్రాంతి చంద్రన్న కానుకలు అందిస్తున్నట్లు తెలిపారు. మునిసిపల్ చైర్మన్ కొటికలపూడి గోవిందరావు(చినబాబు) మాట్లాడుతూ పట్టణంలో ఆరోగ్య వాతావరణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ప్లాస్టిక్‌ను నిషేధించాలని, చెత్తను పారిశుధ్య సిబ్బందికి మాత్రమే అందించాలన్నారు. మునిసిపల్ కమిషనర్ సీహెచ్ నాగ నరసింహరావు పలు పథకాలపై అవగాహన కల్పించారు. అనంతరం అర్హులకు రేషన్‌కార్డులు, పింఛన్లు, చంద్రన్న బీమా పత్రాలు, చంద్రన్న కానుకలు అందజేశారు. పలువార్డుల్లో గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. ముందుగా వార్డు కౌన్సిలర్లు వేలూరి సుబ్రహ్మణ్యశర్మ, ఉండి మారెమ్మ, ఎంఏ నౌషాద్, మెంటే కాశీవిశ్వేశ్వరరావు(గోపి)లు తమతమ వార్డుల్లోని సమస్యలను ప్రస్తావించి పరిష్కారానికి సహకరించాలని అధికారులు, ప్రజాప్రతినిధులను కోరారు. కార్యక్రమంలో జన్మభూమి స్పెషల్ ఆఫీసర్ టి.సుధారాణి, ఏఎంసీ చైర్మన్ కోళ్ల నాగేశ్వరరావు, మునిసిపల్ వైస్ చైర్మన్ ముదునూరి సూర్యనారాయణరాజు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు తోట భోగయ్య, కార్యదర్శి ఉపులూరి చంద్రశేఖర్, వబిలిశెట్టి కనకరాజు, గునుపూటి తిరుపాల్, సోమేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ వేగేశ్న రంగరాజు, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ యామిజాల నరసింహమూర్తి, కౌన్సిలర్లు పంతం వెంకటసతీష్, మైలాబత్తుల ఐజాక్‌బాబు, సతివాడ హరిబాబు, నసీమాబేగం పాల్గొన్నారు.

డాక్టర్ రమణరాజుకు సత్కారం

భీమవరం టౌన్, జనవరి 6 : అంధులకు చేసిన సేవలకు ప్రభుత్వం నుంచి అవార్డు అందుకున్న డాక్టర్ యూవీ రమణరాజును శనివారం మీ కోసం స్వచ్ఛంద సంస్థ, గ్రంధి శ్రీనివాస్ మిత్రమండలి సంయుక్తంగా సత్కరించారు. ఈ సందర్భంగా సంస్థ కోశాధికారి వేలూరి కిరణ్‌శర్మ మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా డాక్టర్ రమణరాజును సత్కరించడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. మాజీ కౌన్సిలర్ నల్లం రాంబాబు మాట్లాడుతూ డాక్టర్ రమణరాజు అంధులకు చేస్తున్న సేవలను ప్రభుత్వం గుర్తించి సత్కరించడం ఆనందం కలిగించిందన్నారు. అనంతరం డాక్టర్ రమణరాజును సత్కరించారు. కార్యక్రమంలో మీ కోసం సంస్థ అధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్, చెరుకుపల్లి సంతోష్, వేలూరి శ్రీధర్, కొండేపూడి మణికాంత్, పరిమి శివ, మదిర అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్ యూవీ రమణరాజును సత్కరిస్తున్న దృశ్యం

భీమవరం
నియోజకవర్గం

భీమవరం - రూరల్ - వీరవాసరం

బాపిరాజు స్మారకోన్నత పాఠశాలలో సంక్రాంతి..

భీమవరం ఎడ్యుకేషన్, జనవరి 6 : చింతలపాటి బాపిరాజు స్మారకోన్నత పాఠశాలలో శ్రీవిజ్ఞానవేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు.ముఖ్య అతిథిగా ఇన్నర్‌వీల్ క్లబ్ మాజీ అధ్యక్షురాలు సామంతపూడి మణి పాల్గొని ప్రసంగించారు.



సంక్షిప్తంగా



సింపోజియం -2018 పోస్టర్ ఆవిష్కరణ

భీమవరం ఎడ్యుకేషన్, జనవరి6: ఎస్ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 1,2 తేదీల్లో స్ఫూర్తి-2018 పేరిట జాతీయ స్థాయి విద్యార్థి సింపోజియం నిర్వహిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.పార్థసారథి వర్మ తెలిపారు. శనివారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో స్ఫూర్తి పోస్టర్‌ను కళాశాల డైరెక్టర్ సాగి విఠల్ రంగరాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్ఫూర్తి కన్వీనర్, సీఎస్ఈ హెడ్ జి.వి.పద్మరాజు మాట్లాడుతూ స్ఫూర్తితో పాటు ఈ నెల 30,21తేదీల్లో కూడా బ్లాక్ చైన్ అండ్ బిట్‌కాయిన్‌పై రెండ్రోజుల వర్క్‌షాపు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులకు కళాశాల స్థాయిలోనే నూతన టెక్నాలజీపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా ఇటువంటి వర్క్‌షాప్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కోఆర్డినేటర్స్‌గా వి.చంద్రశేఖర్, కె.రఘు సీతారామరాజు వ్యవహరిస్తున్నారు.



కోడి కత్తులు స్వాధీనం..

వీరవాసరం, జనవరి 6 : మండలంలో వివిధ గ్రామాలలో కోడిపందాలు నిర్వహిస్తున్న వారి నుంచి కోడిపుంజులకు కట్టే కత్తులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసులు నమోదుచేశారు. వివరాలను పాలకొల్లు సీఐ కె.రజనీకుమార్ శనివారం వీరవాసరంలో తెలిపారు. మండల గ్రామాలలో 18 మందిపై కేసు నమోదు చేయటమే కాక 84 కత్తులను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఆయనతో పాటు ఎస్ఐ నాళం శ్రీనివాసరావు, సిహెచ్.ఎస్. మూర్తి పాల్గొన్నారు.

కోర్టు ఆదేశాలను పాటించాలి..

భీమవరంక్రైం, జనవరి6 : హైకోర్టు తీర్పు మేరకు ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించి కోడిపందేలు, జూదాలు వంటి వాటి జోలికి వెళ్ళవద్దని భీమవరం వన్‌టౌన్ ఎస్ఐ పి.అప్పారావు శనివారం హెచ్చరించారు. భీమవరం పట్టణంలో ఉన్న బరులన్నింటిని ఆయన పరిశీలించి ఆ ప్రాంతాల్లో బ్యానర్లను ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ జూదాలు, కోడిపందేలు నిషేధంపై బ్యానర్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని, అలాగే పత్రికల్లో, మాధ్యమాల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ఆదేశాలను ధిక్కరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.



భారతీ విద్యా భవన్స్ స్కూల్లో భోగి మంటను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అంజిబాబు



కేజీఆర్ఎల్ కళాశాలలో విద్యార్థినుల సంక్రాంతి సంబరాలు

సాంప్రదాయాలను భావితరాలకు అందజేయాలి

» ఎమ్మెల్యే అంజిబాబు

భీమవరం ఎడ్యుకేషన్, జనవరి 6 : తెలుగువారి పెద్దపండుగ సంక్రాంతి ప్రాధాన్యతను భావితరాలకు తెలిసేలా సంక్రాంతి సంబరాలు నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భారతీయ విద్యా భవన్స్ స్కూల్‌లో శనివారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంస్కృతి, సాంప్రదాయాలు ఎంతో ఆనందాన్ని కలిగిస్తాయని అన్నారు. గ్రామీణ వాతావరణాన్ని కనిపించేలా భవన్స్‌లో సంక్రాంతి సంబరాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. మునిసిపల్ ఛైర్మన్ కొటికలపూడి గోవిందరావు మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు నేటి తరానికి తెలియజెప్పడం ఎంతో అవసరమని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షుడు చెరుకువాడ రంగనాథరాజు, వైస్ ఛైర్మన్ విశ్వనాథరాజు, డైరెక్టర్ శేషగిరి, ప్రిన్సిపాల్ రమాదేవి పాల్గొన్నారు.

కేజీఆర్ఎల్ కళాశాలలో..

భీమవరం అర్బన్, జనవరి 6 : కేజీఆర్ఎల్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు వైభవంగా నిర్వహించారు. శనివారం 6గంటల పాటు ప్రాచీన కళల ప్రదర్శనలతో పాటు రంగవల్లులు,విద్యార్థుల వేషధారణ అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం భోగిమంటలు వెలిగించి సంక్రాంతి వాతావరణం తీసుకొచ్చారు. కళాశాల ఆవరణలో ఆంధ్రా వంటలను వండుతున్నట్టు, పిండి వంటలను ప్రదర్శించారు.అనంతరం కళాశాలలో జరిగిన సభలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ మెంటే రామ మనోహర్ అధ్యక్షత వహించి గన్నాబత్తుల శ్రీనివాసరావు జ్యోతి వెలిగించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.సాయిదుర్గాప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఏటా సంక్రాంతి పండుగ నిర్వహిస్తామన్నారు. పోటీలకు న్యాయ



పొయ్యిపై వంట చేస్తున్న చిన్నారి

నిర్ణేతలుగా భీమవరం ఎమ్మెల్యే సతీమణి పులపర్తి సత్యవాణి,మెంటే రాణీరత్నకుమారి, గంధం శ్రీదేవి, న్యూస్ రీడర్ కె.జయానంద్, కంబాల విజయలక్ష్మి, జయశ్రీ, సలోనిలు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. కార్యక్రమంలో కేజీఆర్ఎల్ కళాశాల ఫార్మశీ ప్రిన్సిపాల్ కె.నాగేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ మెంటే త్రినాథ్ పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను అందజేస్తాం

» ఎమ్మెల్యే అంజిబాబు

భీమవరం రూరల్, జనవరి 6 : ప్రభుత్వం పేదల కోసం ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు అన్నారు. శనివారం లోసరి, దొంగపిండి, తోకతిప్పల్లో జన్మభూమి-మాఊరు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ పేదలకు సహకరించేలా వృద్ధాప్య పింఛన్లు, చంద్రన్న బీమా, సీఎం సహాయనిధి, ఎన్టీఆర్ వైద్య సేవా పథకాలను టీడీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. అనారోగ్యంతో ఉన్న వారిని ఆదుకునేందుకు సీఎం సహాయనిధి ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బండి సుజాత, జడ్పీటసీ బర్రె విజయ, ఏఎంసీ ఛైర్మన్ కోళ్ళ నాగేశ్వరరావు, ఎపీడీవో ఎన్.బాలాజీ, తహసీల్దార్ సి.హెచ్.ప్రసాద్ పాల్గొన్నారు.

అందరికీ సాగునీరు అందిస్తాం..

మత్స్యపురి(వీరవాసరం) జనవరి 6 : రైతులకు పూర్తి స్థాయిలో సాగునీరు అందేలా మత్స్యపురిలో ఒక అధికారిని నియమిస్తామని ఎమ్మెల్యే పులపర్తి అంజిబాబు అన్నారు. శనివారం మత్స్యపురిలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో మత్స్యపురి రైతులు దాళ్వా సాగుకు నీరు అందటంలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడూతూ రైతులకు పూర్తి స్థాయిలో సాగు నీరు అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిన అనంతరం జన్మభూమిని ప్రారంభించారు. ఈ జన్మభూమిలో పింఛన్ మంజూరు పత్రాలు, రేషన్ కార్డులు, ఇంటి స్థలాల పట్టాలు అందజేశారు. అనంతరం బొబ్బనపల్లి, మెంటేపూడి గ్రామసభల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. సభల్లో సర్పంచ్‌లు మోపిదేవి విశ్వేశ్వరరావు, కొల్లా సూర్యప్రభ, యరకరాజు వెంకట సుబ్రహ్మణ్యంరాజు, ఏఎంసీ ఛైర్మన్ కోళ్ళ నాగేశ్వరరావు, డైరెక్టర్లు గొలగాని సత్యనారాయణ, నూకల అప్పాజి, టీడీపీ మండల శాఖ, గ్రామ శాఖ అధ్యక్షుడు పోలిశెట్టి సత్యనారాయణ, చింతా కనకయ్య, రాయపల్లి వెంకట్ పాల్గొన్నారు.

పేకాట శిబిరంపై పోలీసుల దాడి

భీమవరంక్రైం, జనవరి6 : భీమవరం పట్టణంలోని శ్రీనివాససెంటర్ రైల్వేగేటు సమీపంలో పేకాడుతున్న వారిపై వన్‌టౌన్ ఎస్ఐ పి.అప్పారావు సిబ్బందితో కలిసి దాడి చేశారు. ఈ దాడిలో ఆరుగురితో పాటు రూ.2,920లను స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఐ తెలిపారు. అరెస్ట్ అయిన వారిని సోమవారం కోర్టులో హాజరుపరుస్తామన్నారు.

అదనపు కట్నం కేసు నమోదు

భీమవరంక్రైం, జనవరి6 : తన భర్త అదనపు కట్నం కోసం వేధిస్తున్నాడంటూ, అలాగే విడాకులు ఇవ్వమని, లేదంటే చంపుతానని బెదిరిస్తున్నారంటూ సంజీవనగర్‌కు చెందిన ఆకుమర్తి మేరి టూటౌన్ పోలీసులకు శనివారం ఫిర్యాదు చేసింది.. మేరీకి నాని అనే వ్యక్తితో 2011లో వివాహమైంది. వివాహ సమయంలో మేరి తల్లిదండ్రులు రూ.లక్ష కట్నం, హీరోహోండా మోటార్‌సైకిల్, రూ.10వేలు ఆడపడుచు కట్నం ఇచ్చి ఘనంగా వివాహం చేశారు. నాని చెడు వ్యసనాలకు బానిసై భార్యను వేధించడమే కాకుండా విడాకులివ్వమని వేధిస్తున్నాడంటూ ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ జె.వీరవెంకటేశ్వరరావు తెలిపారు.

వైజ్ఞానిక ప్రదర్శనలో వీరవాసరం విద్యార్థుల ప్రతిభ

వీరవాసరం జనవరి 6 : రాష్ట్రస్థాయిలో నెల్లూరులో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శన, క్విజ్ పోటీల్లో వీరవాసరం మద్దాల రామకృష్ణమ్మ జడ్పీ హైస్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపారు. ప్రథమ స్థానాన్ని సాధించారు.టెన్త్ చదువుతున్న కొప్పినీడి లక్ష్మణ్ సాయి కుమార్, ఎం.ప్రసన్నరాజ్‌పాల్ ప్రథమ స్థానంలో నిలిచారు. జనవరి 3 నుంచి 5 వరకు ఈ ప్రదర్శనలు జరిగాయని హెచ్ఎం బి.ప్రభామంజరి శనివారం తెలిపారు. విద్యార్థులను శనివారం హైస్కూల్లో సన్మానించారు. వీరిని ఉపాధ్యాయులు పంపన సాయిబాబు,వై.హేమలత, ఝాన్సీలక్ష్మి, లక్ష్మీపార్వతి, రామలక్ష్మి, సి.హెచ్.గుప్త, తదితరులు అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల అధ్యాపకులు

నివేదిక ఇవ్వడం లేదంటూ పోలీసులకు ఫిర్యాదు

భీమవరంక్రైం, జనవరి6 : భీమవరం పట్టణంలోని రామరాజు తోటలో ఉన్న చినమావుళ్ళమ్మ గుడి దేవాలయానికి సంబంధించి ఇటీవల జరిగిన విచారణలో అధికారి నివేదిక ఇవ్వడం లేదంటూ మావుళ్ళమ్మ దేవస్థానం ఛైర్మన్ రామాయణం రాజశేఖర్ టూటౌన్ పోలీసులకు శనివారం ఫిర్యాదు చేశారు. దీనికి సంబంధించి ఎస్ఐ జె.వీరవెంకటేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం పట్టణానికి చెందిన కె.రవికుమార్ అనే వ్యక్తి మావుళ్ళమ్మ గుడిని దేవాలయ శాఖకు అప్పగించకుండా దేవాలయాన్ని నడుపుతున్నారని దేవాలయ కమిటీని అప్పట్లో రూ.5 లక్షలు డిమాండ్ చేశారు. అయితే దేవాలయ కమిటీ పట్టించుకోకపోవడంతో ఆ వ్యక్తి దేవాలయ శాఖకు ఫిర్యాదు చేశారు. కొద్దికాలం క్రితం దేవాలయ శాఖ ఆధ్వర్యంలో అధికారులు వచ్చి విచారణ చేపట్టారు. అయితే విచారణ చేసి చాలా కాలం అయినప్పటికీ దానిలో ఎటువంటి లోపాలు లేకపోయినా ఇన్‌స్పెక్టర్ కె.శ్రీనివాసరావు నివేదిక ఇవ్వడం లేదంటూ అధ్యక్షుడు రామాయణం రాజశేఖర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అతనిచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ జె.వీరవెంకటేశ్వరరావు తెలిపారు.

వేధింపులపై మహిళ ఫిర్యాదు

భీమవరంక్రైం, జనవరి6 : తన భర్త, అత్త, మామ, ఆడపడుచులు కొద్దికాలంగా వేధింపులకు గురి చేస్తున్నారంటూ శ్రీరాంపురానికి చెందిన దండు వెంకట హైమ అరుణకుమారి టూటౌన్ పోలీసులకు శనివారం ఫిర్యాదు చేసింది. అరుణ కుమారికి శ్రీనివాసరాజుతో 2016లో వివాహమైంది. అయితే కొద్దికాలంగా భర్త శ్రీనివాస రాజుతో పాటు అత్త, మామ, ఆడపడుచులు చంపుతామని బెదిరిస్తున్నారంటూ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఏఎస్ఐ పి.టి.వి.రమణ తెలిపారు.

'జూదం నిర్వహిస్తే సహించం'

వీరవాసరం, జనవరి 6 : సంక్రాంతి పేరుతో గ్రామాల్లో కోడిపందాలు, జూదం నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని నరసాపురం డీఎస్పీ ప్రభాకర్‌బాబు హెచ్చరించారు. శనివారం వీరవాసరం మండలంలో ఆయా ప్రాంతాలను పరిశీలించారు. ఆ ప్రదేశాలలో హెచ్చరికలతో కూడిన ఫ్లక్సలను ఏర్పాటు చేశారు. కొణితివాడలో మూడు పద్రేశాలలో ఫ్లక్సలను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో డీఎస్పీ ప్రభాకరబాబుతో పాటు సీఐ రజనీకుమార్ తహాశీల్దార్ ఎం.ముక్కంటి ఎస్ఐ ఎన్.శ్రీనివాసరావు, సర్పంచ్ యరకరాజు వెంకటసుబ్రహ్మణ్యం రాజు(చినబాబు) ఉన్నారు.

నేడు ముగ్గుల పోటీలు

కామవరపుకోట, జనవరి 6 : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని తడికలపూడి మానవత సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహిస్తామని మానవత సభ్యులు కరుటూరి గంగాధరరావు తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం 10 గంటల నుంచి సంతూర్‌వారి సహకారంతో ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తున్నట్టు తెలిపారు.

పేదరిక నిర్మూలనే జన్మభూమి లక్ష్యం

» ఎమ్మెల్యే పీతల సుజాత

కామవరపుకోట, జనవరి 6 : పేదరికం లేని సమాజ నిర్మాణ లక్ష్యంగా జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని చింతలపూడి ఎమ్మెల్యే పీతల సుజాత అన్నారు. శనివారం మండలంలో ఉప్పలపాడు, తూర్పు యడవల్లి గ్రామాల్లో నిర్వహించిన జన్మభూమిలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా అందించేందుకు 35 కుటుంబాలకు ఒక సాధికారిత మిత్రను నియమించామన్నారు. గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రణాళికాబద్ధంగా సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. అనంతరం తూర్పుయడవల్లి జన్మభూమి సభలో గ్రామ అభివృద్ధికి కృషి చేసిన మాజీ మంత్రి కోటగిరి విద్యాధరరావు సేవలను పురస్కరించుకుని ఆయన కుమార్తె యడవల్లి సర్పంచ్ పొన్నాల అనితను ఎమ్మెల్యే సత్కరించారు. గిరిమ్మ చెరువు నుంచి ఎత్తిపోతల ద్వారా స్తానిక చెరువులకు నీరు సరఫరా చేసి వ్యవసాయాభివృద్ధికి సహకరించాలనిగ్రామస్థులు ఎమ్మెల్యేను కోరారు.


ఉప్పలపాడులో బాలబాలికలతో కలిసి కోలాటం ఆడుతున్న ఎమ్మెల్యే సుజాత

ఎస్సీ కాలనీలో నిరుపయోగంగా ఉంచిన మంచినీటి ట్యాంకును వినియోగంలోకి తెచ్చి స్థానికులకు మంచినీటి సరఫరా చేయా లని స్థానికులు దరఖాస్తు అందజేశారు. కార్యక్రమంలో సర్పం చులు పాలా జలాచంద్రరావు, పొన్నాల అనిత, జడ్పీటీసీ ఘంటా సుధీర్‌బాబు, ఎంపీపీ ఎం. సుబ్బలక్ష్మి, టీడీపీ మండల అధ్యక్షుడు ఎస్‌ఆర్ ఆర్ రామకృష్ణంరాజు, తహసీల్దార్ డీపే నరసిం హరాజు, ఎంపీడీవో జి.ఆర్. మనోజ్, పలు ప్రభు త్వశాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

శివపురంలో.....

చింతలపూడి, జనవరి 6 : శివపురం గ్రామానికి వచ్చే రహదారులు అధ్వానంగా ఉన్నాయని, ప్రయాణాలు చేయడానికి ప్రజలు నరకం చూస్తున్నారని, సమస్య వెంటనే పరిష్కరించాలని గ్రామంలో నిర్వహించిన జన్మభూమి సభలో ప్రజలు అధికారులకు మొర పెట్టుకున్నారు. రెండేళ్ల క్రితం 60 లక్షలతో రోడ్డు వేసినా మరమ్మతులకు వచ్చిందని, సమస్యను పరిష్కరించి బస్సులు తిరిగే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ శ్రీనివాసరావు గుత్తా వెంకటేశ్వరరావు, శివనాగేశ్వరరావు, మోరం ఈశ్వర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

భోగోలులో...

లింగపాలెం, జనవరి-6 : జన్మభూమి మాఊరు గ్రామసభలలో ప్రభుత్వ అమలు చేసే పథకాల కోసం అర్హులైన ప్రతీ ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని భోగోలు ఎంపీటీసీ వేంపాటి సత్యబాబు అన్నారు. మండలంలో శనివారం భోగోలు, కలరాయినగూడెంలో జన్మభూమి మా ఊరు గ్రామ సభలు నిర్వహించారు. సభలో ప్రజలు రేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు, ఇళ్ళు నిర్మించుకునేందుకు రుణాలు, పింఛన్ల కోసం అధికారులకు దరఖాస్తులు చేసుకున్నారు. అనంతరం చంద్రన్న బీమా స్కాలర్ షిప్ బాండ్లు, ఈపాస్ పుస్తకాలు, వడ్డీలేని రుణాలు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌లు రాప్రోలు రాధిక, గద్దల సాగర్, తహసీల్దార్ సోమశేఖర్, ఎంపీడీవో కృష్ణకుమారి, నాయకులు నందిగం బాబీ, రాప్రోలు వేణు,ఉల్లిపాలెపు సత్యన్నారాయణ పాల్గొన్నారు.


మాజీ ఎమ్మెల్యే రాజేష్‌కుమార్‌ను పరామర్శిస్తున్న నాయకులు

రాజేష్‌కు పరామర్శ

చింతలపూడి, జనవరి 6: మాజీ ఎమ్మెల్యే మద్దాల రాజేష్‌కుమార్‌ను పలువురు నాయకులు శనివారం పరామర్శించారు. రాజేష్ తండ్రి మద్దాల ఏలియ శనివారం మృతి చెందారు. వైసీపీ ఏలూరు పార్లమెంట్ కన్వీనర్ కోటగిరి శ్రీధర్‌బాబు, కామవరపుకోట మండల నాయకులు గంటా సత్యంబాబు, ఎర్రకాలువ ఎత్తిపోతల సంఘం అధ్యక్షుడు కంఠమనేని సత్యనారాయణ, పలువురు నాయకులు పరామర్శించారు.

నీలాంబరంను పరామర్శించిన శ్రీధర్

కామవరపుకోట, జనవరి 6 : వీరిశెట్టిగూడెం వైసీపీ నేత దాసి నీలాంబరం మాతృమూర్తి సుజన అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. వైసీపీ ఏలూరు పార్లమెంటరీ కన్వీనర్ కోటగిరి శ్రీధర్ శనివారం నీలంబరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట చింతలపూడి మాజీ ఏఎంసీ చైర్మన్ మేడవరపు అశోక్ ఉన్నారు.


స్టడీమెటీరియల్‌ను చూపుతున్న విద్యార్థులు

కష్టపడి చదివితేనే ఉత్తమ ఫలితాలు

చింతలపూడి, జనవరి 6 : పదో తరగతి విద్యార్థులు ఇష్టంతోపాటు కష్టపడి చదివితే మంచి మార్కులు సాధించవచ్చని ఎంపీటీసీ కొనకళ్ళ వీర్రాజు అన్నారు. చింతలపూడి మండలం ప్రగడవరం హైస్కూల్‌లో జిల్లా పరిషత్ చైర్మన్ సహకారంతో విద్యాశాఖ రూపొందించిన పదో తరగతి స్టడీ మెటీరియల్‌ను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వీర్రాజు మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు పేరు తీసుకురావాలని అన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం టి.పి.పద్మావతి, ఉపాధ్యాయులు సంజీవ్‌కుమార్ పాల్గొన్నారు.

9న జరిగే ధర్నాను జయప్రదం చేయాలి

చింతలపూడి, డిసెంబరు 6 : సీపీఎస్ విధానం రద్దు కోరుతూ ఈ నెల 9వ తేదీన తాలూకా కేంద్రాల్లో జరిగే ధర్నాలను జయప్రదం చేయాలని తాలూకా ఎన్‌జీవో అధ్యక్షుడు ఎస్‌కె అబ్రార్‌హుస్సేన్ పిలుపునిచ్చారు. ఎంపీడీవో కార్యాలయంలో ఉద్యోగులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పెన్షన్ సాధనసమితి ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నా తాలూకా కేంద్రాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జరుగుతుందన్నారు. చింతలపూడి తాలూకాలోని నాలుగు మండలాలకు చెందిన ఉద్యోగులు, ఉపాధ్యాయులు ధర్నాలో పాల్గొనాలని కోరారు. సమావేశంలో జె.సూరారెడ్డి, శ్రీనివాసరావు, ఎం. శామ్యూల్, ఉమామహేశ్వరరావు, కాంతారావు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు 5 కే రన్

చింతలపూడి, జనవరి 6 : ఐదో విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా పట్టణంలో ఆదివారం 5కే రన్‌ను నిర్వహిస్తున్నామని ఎంపీడీవో రాజగోపాల్ తెలిపారు. రన్‌లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని, మండల పరిషత్ కార్యాలయం నుంచి 5కేరన్ ప్రారంభమవుతుందని ఎంపీడీవో రాజగోపాల్ తెలిపారు.


పంచాయతీ కార్యదర్శులకు సూచలిస్తున్న తహసీల్దార్ బి.సోమశేఖర్

కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

లింగపాలెం,జనవరి,6 : సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామాల్లో కోడిపందాలు, పేకాట, గుండాట వంటివి నిర్వహించకుండా నిఘా పెట్టాలని తహసీల్దార్ పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఈ మేరకు ఆయన ఎంపీడీవో కార్యలయంలో పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ కోర్టు ఆదేశాల మేరకు ఎవరూ పందాలు నిర్వహించకూడదని, వాటిని అరికట్టేందుకు పంచాయతీ కార్యదర్శులను, గ్రామ సేవకులను టీంలుగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సంక్రాంతి పండుగ ఆహ్లాదకరమైన వాతావరణంలో సాంప్రదాయబద్ధంగా కుటుంబ సమేతంగా జరుపుకోవాలన్నారు. ఎక్కడైన కోడిపందాలు నిర్వహిస్తే వెంటనే రాత పూర్వకంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణకుమారి పాల్గొన్నారు.

కోడిపందాలు ఆడితే కేసులు

చింతలపూడి, జనవరి 6 : కోడిపందాలు, పేకాట, జూదం ఆడినా, బరులు నిర్వహించినా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని చింతలపూడి ఎస్‌ఐ సీహెచ్ వెంకటేశ్వరరావు హెచ్చరించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పోలీసు, పంచాయతీరాజ్, రెవెన్యూ శాఖాధికారులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. కోడిపందాలు మండలంలో ఏ గ్రామంలో ఆడినా సమాచారం ఇవ్వాలన్నారు. వీఆర్‌వో, వీఆర్‌ఏలతో గ్రామ పరిధిలో టీమ్‌లను కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. కోడిపందాలు నిర్వహించేవారిపై క్రిమినల్ కేసులు పెడతామన్నారు. తహసీల్దార్ టీఈ మైకేల్‌రాజు,ఎంపీడీవో రాజగోపాల్ పాల్గొన్నారు.

బీమా పథకాలు వినియోగించుకోవాలి

చింతలపూడి, జనవరి 6 : పోస్టల్ శాఖలో కొత్తగా వచ్చిన మార్పులు ప్రజలు గమనించి బీమా పథకాలు, డిపాజిట్ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని అసిస్టెంట్ డైరెక్టర్ కె.రమేష్ అన్నారు. తపాలాశాఖ ఏలూరు డివిజన్ ఆధ్వర్యంలో మార్కెట్‌యార్డులో మేళాను నిర్వహించారు. కార్యక్రమంలో ఏలూరు డివిజన్ సూపరింటెండెంట్ పసాద్ పాల్గొన్నారు.

దెందులూరు
నియోజకవర్గం

దెందులూరు - పెదపాడు - పెదవేగి

జాతీయ రహదారిపై విజిలెన్స్ తనిఖీలు

దెందులూరు, జనవరి 6 : 16వ నెంబరు జాతీయరహదారి శింగవరం వద్ద విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీఎస్పీ రజనీ ఆధ్వర్యంలో విజిలెన్స్ తనిఖీలు నిర్వహించారు. పోలీసుశాఖ, రవాణాశాఖ, వ్యవసాయశాఖ, మైనింగ్‌శాఖ, సివిల్‌సప్లయ్ పలుశాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన విజిలెన్స్ తనిఖీల్లో వాహనాలకు పత్రాలు సక్రమంగాలేని వాహనదారుల నుంచి రూ. 4.44 లక్షలు అపరాధ రుసుంగా వసూలు చేయడం జరిగిందని డీఎస్పీ తెలిపారు.

సంక్షిప్తంగా

సొసైటీ బలోపేతానికి కృషి

దెందులూరు, జనవరి 6 : సోమవరప్పాడు సహకార బ్యాంకు బలోపేతానికి, రైతుల అభివృద్ధికి పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటున్నామని బ్యాంకు అధ్యక్షుడు మాగంటి ప్రభాకర్ అన్నారు. శనివారం సహకార సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ సన్న, చిన్న రైతుల అభివృద్ధి, సంక్షేమానికి సహకార సంఘం బ్యాంకు ద్వారా చిన్న, సన్నకారు రైతులకు రుణాలు ఇవ్వడంతో పాటు రుణ మాఫీ చెందిన రైతులకు కూడా ఇప్పటికే పూర్తిస్థాయిలో నగదు చెల్లించామన్నారు. సహకార సంఘం బ్యాంకులో ఎవరైనా ఫిక్సెడ్ డిపాజిట్ రూపంలో నగదు దాచుకోవచ్చునని, దీని వల్ల బ్యాంకు అభివృద్ధి చెందడంతోపాటు డిపాజిట్‌దారుల సొమ్ము పదిలంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సహకార సంఘం సభ్యులు పాల్గొన్నారు.

కొవ్వలిలో చింతమనేని కానుకల పంపిణీ

దెందులూరు, జనవరి 6 : దెందులూరు మండలంలో చంద్రన్న కానుక మాదిరిగా చింతమనేని కానుకను అందించే కార్యక్రమాన్ని కొవ్వలి గ్రామంలో నిర్వహించారు. శనివారం గ్రామ టీడీపీ కార్యాలయంలో పార్టీ నేత కసుకుర్తి రామకృష్ణ, నీటిసంఘం అధ్యక్షుడు వెల మాటి అశోకచక్రధరరావు, వడ్లపట్ల పండుల ఆధ్వర్యంలో 110 మంది పేదలకు ఐదు కేజీల చొప్పున చింతమనేని కానుక పేరుతో బియ్యం కిట్లను అందించారు. ఎంపీపీ పప్పుల సుశీల, మండల టీడీపీ ఉపాధ్యక్షుడు అనిల్, సహకార సంఘం అధ్యక్షుడు గుత్తా రాజా లతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎంపీటీసీలు నిట్టా రజనీకుమారి, మాదాసు దుర్గా రావు, తదితరులు మాట్లాడుతూ ప్రతీనెలా 3వ తేదీన చింతమనేని పుట్టిన రోజు తేదీ సందర్భంగా 110 మంది పేదలకు బియ్యం అందిస్తున్నామని తెలిపారు.

విద్యార్థులకు క్రీడాపోటీలు

దెందులూరు, జనవరి 6 : ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు బాగా చదివి అభివృద్ధి చెందాలని, ప్రభుత్వం అన్ని సదుపాయాలను కల్పిస్తూ క్రీడలకు సైతం ప్రాధాన్యత ఇస్తోందని, దెందులూరు ఎంఈవో సింహాద్రి సత్యనారాయణ అన్నారు. శనివారం దెందులూరు జడ్పీ హైస్కూల్లో హెచ్‌ఎం గారపాటి కనకదుర్గాసునీత, రిటైర్డ్ పీఈటీ బాపినీడు ఆధ్వర్యంలో మండలంలోని అన్ని పాఠశాలలకు చెందిన విద్యార్థులతో మహిళా విభాగం, పురుషుల విభాగంగా కబడ్డీ మండలస్థాయి పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో బాలుర కబడ్డీ పోటీల్లో పోతునూరు మొదటిస్థానం సాధించగా, గోపన్నపాలెం రెండవస్థానంలో నిలిచింది. బాలికల విభాగంలో గోపన్నపాలెం మొదటిస్థానం సాధించగా, మేదినరావుపాలెం విద్యార్థులు రెండోస్థానం సాధించారు. ఈ సందర్భంగా పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులతోపాటు విజేతలకు బహుమతులను అందజేశారు.

80 శాతం ప్రజల సంతృప్తి లక్ష్యంగా పథకాల అమలు

» రాష్ట్ర మంత్రి నక్కా ఆనందబాబు


రాయన్నపాలెంలో గ్రామసభలో ప్రసంగిస్తున్న మంత్రి ఆనందబాబు, ఎమ్మెల్యే ప్రభాకర్

పెదవేగి, జనవరి 6 : రాష్ట్రంలోని ప్రతి పేదకుటుంబానికి లబ్ధి చేకూరేలా సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలుచేసి 80శాతం పైగా ప్రజల మెప్పు పొందడమే తెలుగుదేశం ప్రభుత్వం లక్ష్యమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి నక్కా ఆనందబాబు తెలిపారు. పెదవేగి మండలం రాయన్నపాలెం, కొండలరావుపాలెం గ్రామాల్లో శనివారం జరిగిన జన్మభూమి- మా ఊరు గ్రామసభల్లో మంత్రి ఆనందబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదల ఆర్థికాభివృద్ధికి అనేక పథకాలు చేపట్టామని కాని 62శాతం ప్రజలు మాత్రమే ప్రభుత్వం పట్ల సంతృప్తిగా ఉన్నారన్నారు. దీన్ని 2019నాటికి 80 శాతానికి చేర్చడానికి సీఎం చంద్రబాబు పక్కా ప్రణాళికను దిశానిర్దేశం చేశారన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారన్నారు. ఒ ప్రతి కుటుంబానికి నెలకు రూ.10వేలు తక్కువ కాకుండా ఆదాయం ఆర్జించాలనే ధృడసంకల్పంతో త్వరలోనే 136 వృత్తుల్లో శిక్షణ ఇచ్చి, ఆర్థికపు రోభివృద్ధికి తగిన ప్రణాళిక రూపకల్పన జరుగుతుందని ఆయన వివరించారు.

ఎమ్మెల్యే పనితీరుపై ప్రశంసలు

ప్రజలతో మమేకమై, నిత్యం వారి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేసే ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఉండగా ఈనియోజకవర్గంలో మరో పార్టీకి చోటు లేదని మంత్రి నక్కా ఆనందబాబు తెలిపారు. వచ్చే ఎన్ని కల్లో చింతమనేనికి ఎదురే ఉండదని ఆయన ప్రజల హర్షద్వానాల మధ్య చెప్పారు. నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలవారికి ఏలాంటి పథకాలు కావాలన్నా తక్షణమే మంజూరు చేయడానికి సిద్ధంగా ఉన్నామని మంత్రి హామీఇచ్చారు.

దెందులూరు నా జాగీరే..

- ప్రభుత్వవిప్ చింతమనేని

రాజకీయంగా తనను ఎదుర్కొనే ధైర్యంలేక కొంతమంది అసత్య ఆరోపణలు చేస్తున్నారని, దెందులూరు చింతమనేని జాగీరా అంటూ ప్రతిపక్షపార్టీ స్థానిక నేతలు మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ చింతమనేని ప్రభాకర్ పేర్కొన్నారు. ప్రజలతో ఉంటూ వారికోసం కష్టపడుతున్నంత కాలం దెందులూరు నా జాగీరే అవుతుందని ఆయన వ్యాఖ్యానించారు. గత 30ఏళ్ల కాంగ్రెస్ పాలనలో నియోజకవర్గం అభివృద్ధికి దూరమైందని, ఇప్పుడు తాను చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేని ప్రతిపక్షం నాపై విమర్శలు చేస్తున్నారన్నారు. ప్రతిపక్ష నేత తనపై పోటీ చేసి గెలవాలని ఆయన సవాల్ విసిరారు. ఈ సందర్భంగా రాయన్నపాలెంలో 81మంది లబ్ధిదారులకు ఇళ్లపట్టాలను మంత్రి చేతులమీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏలూరు ఆర్డీవో జి.చక్రధరరావు, పెదవేగి ఎంపీపీ దేవరపల్లి బక్కయ్య, శ్రీరాట్నాలమ్మ దేవస్థానం చైర్మన్ రాయల విజయవెంకట భాస్కరరావు, ఆయా ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

అందరూ బ్యాంక్ ఖాతా కలిగి ఉండాలి

పెదవేగి, జనవరి 6 : బ్యాంకులో ఖాతా అన్నివిధాల ఉపయోగకరమని, ప్రతిఒక్కరికీ బ్యాంకులో ఖాతా ఉండాల్సిందేనని విజయరాయిలోని చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు మేనేజర్ చింతమనేని శ్రీనివాసరావు తెలిపారు. ఆర్‌బీఐ ఆదేశాలను అనుసరించి, నాబార్డు సహకారంతో పెదవేగి మండలం విజయరాయిలోని చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు విజయరాయి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థులకు బ్యాంకు ఖాతా, నగదు లావాదేవీలు, బ్యాంకు అందించే సేవలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ పదేళ్ళు నిండిన ప్రతిఒక్కరూ బ్యాంకు ఖాతాను పొందడానికి అర్హులన్నారు. బ్యాంకుల ద్వారా లబ్ధిదారులు రుణాలు పొంది, వాటిని వినియోగించుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి బ్యాంకు ఖాతా ఉపయోగపడుతుందని ఆయన చెప్పారు. పొదుపు చేయడం, ఏటీఎం కార్డుద్వారా నగదు రహిత లావాదేవీలను నిర్వహించడం వంటి ఉపయోగాలు బ్యాంకుద్వారా అందుబాటులో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. హైస్కూల్ హెచ్‌ఎం ఎస్.మీనాకుమారి మాట్లాడుతూ బ్యాంకు సేవలతో ఆర్థిక అక్షరాస్యత సాధ్యపడుతుందన్నారు. ఆర్థికపరమైన అంశాలపై అవగాహన కలిగిఉండాలని సూచించారు. ఈ సందర్భంగా కళాజాత బృందం బ్యాంకు లావాదేవీలపై నిర్వహించిన కార్యక్రమం ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో బ్యాంకు కో ఆర్డినేటర్ కె.రాజు, బ్యాంకు సిబ్బంది. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



దెందులూరులో ఆత్మగౌరవ దీక్ష నిర్వహిస్తున్న నేతలు, విద్యార్థులు

మరుగుదొడ్ల వాడకంతో ఆరోగ్య పరిరక్షణ

దెందులూరు, జనవరి 6 : గ్రామా ల్లో అనారోగ్యాలకు కారణం మరుగుదొడ్లు వాడకపోవడం, ఎక్కడబడితే అక్కడ మల మూత్రవిసర్జనకు వెళ్ళడమేనని దెందులూరు ఎంపీపీ పప్పుల సుశీల, జడ్పీటీసీ ముమ్మడి సత్యకుమారి అన్నారు. శనివారం దెందులూరు మండలం దెందులూరులో ఆత్మ గౌరవదీక్ష కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. దెందులూరు పంచాయతీ నుంచి అంగన్‌వాడీ టీచర్లు, పంచాయతీ సిబ్బందితో కలిసి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. దెందులూరు లైబ్రరీ సెంటర్, ఎన్టీఆర్ సెంటర్, మార్కెట్ సెంటర్ల మీదుగా ర్యాలీని కొనసాగిస్తూ ప్రతీ ఒక్కరూ మరుగుదొడ్లను వాడాలి. చెంబు చచ్చింది ఆత్మగౌరవం బతికిందంటూ నినాదాలు చేశారు. ఆరుబయట మలమూత్ర విసర్జనకు వెళ్ళడం వల్ల పశువులకు, మనుషులకు తేడా ఉండదని, కావున ప్రతీ ఒక్కరూ విధిగా మరుగుదొడ్లు వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో పలు పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు. గోపన్నపాలెంలో మండల టీడీపీ అధ్యక్షుడు మాగంటి నారాయణ ప్రసాద్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.

వృద్ధులైన తల్లిదండ్రుల బాధ్యత పిల్లలదే

» సీనియర్ సివిల్ జడ్జి శైలజ



సమావేశంలో మాట్లాడుతున్న శైలజ

పెదపాడు, జనవరి 6 : వృద్దాప్యంలో తల్లిదండ్రుల బాధ్యత పిల్లలదేనని, తల్లిదండ్రులను సాకడం అనేది బరువుగా చూడకుడదని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.శైలజ అన్నారు. పెదపాడు మండలం కలపర్రులోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శైలజ వృద్ధుల సంక్షేమ చట్టం, వృద్ధ తల్లిదండ్రులను చూడడంలో పిల్లల బాధ్యత, సంక్రాంతి సమయంలో జరిగే కోడిపందాలు, పేకాట వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధం వంటి అంశాలపై ఆమె అవగాహన కల్పించారు. వృద్ధులైన తల్లిదండ్రులను చూడడంలో పిల్లలు బాధ్యతగా వ్యవహరించాలని చెప్పారు. సంక్రాంతి, సంప్రదాయాలు అంటూ పండుగ ముసుగులో కోడిపందాలు వేయడం నేరమని, అలా చేస్తే జంతు హింస నిరోధక చట్టప్రకారం చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు.

కలిసికట్టుగా బీజేపీని బలోపేతం చేయాలి

» ఎమ్మెల్సీ సోము వీర్రాజు


సమావేశంలో మాట్లాడుతున్న వీర్రాజు

దెందులూరు, జనవరి 6 : భారతీయ జనతాపార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేద్దామని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, ఎమ్మెల్సీ సోము వీర్రాజు అన్నారు. శనివారం నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ చవుటపల్లి విక్రమకిషోర్, మండ లాధ్యక్షుడు ఇనకుర్తి శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో పార్టీ నియోజకవర్గస్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా బీజేపీ అధ్యక్షుడు భూపతిరాజు శ్రీనివాసవర్మ, వీర్రాజు మాట్లాడుతూ నాలుగైదు బూత్‌కమిటీలకు ఒక శక్తి కేంద్ర ఇన్‌చార్జిలను పూర్తిస్థాయిలో నియమించేలా చర్యలు తీసుకున్నామని, ఏపీలో బీజేపీ పూర్తిస్థాయిలో బలోపేతం అవుతుందన్నారు. ప్రధానిమంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో పేద, బడుగు, బలహీనవర్గాలకు, అన్నివర్గాల ప్రజల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టిందని, రాష్ట్రప్రభుత్వంతో కలిసి కేంద్ర ప్రభుత్వ పథకాలపై విస్తృతంగా ప్రచారం నిర్వహించాలన్నారు.

బహిరంగ మలవిసర్జన అనాగరికం, అనారోగ్యకరం

పెదపాడు, జనవరి 6 : బహిరంగ మలవిసర్జనతో పరిసరాలు అపరిశుభ్రమవుతాయని, తద్వారా ప్రజలు రోగాల బారిన పడతారని పేర్కొంటూ వసంతవాడలో విద్యార్థులు నినాదాలు చేస్తూ గ్రామంలో ప్రదర్శన చేశారు. బహిరంగ మలవిసర్జన వదిలి, మరుగుదొడ్లు వాడాలని, అప్పుడే గ్రామం వికాసం సాధ్యమని అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డినే ఉపయోగించాలంటూ విద్యార్థులు ప్రదర్శన చేశారు.

గోపాలపురం
నియోజకవర్గం

గోపాలపురం - దేవరపల్లి - ద్వారకా తిరుమల - నల్లజర్ల

నేడు గోపాలపురంలో 5కే రన్

గోపాలపురం, జనవరి 6 : 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమంలో భాగంగా 5కే రన్ కార్యక్రమాన్ని ఆదివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద నిర్వహిస్తామని ఎంపీడీవో కేఆర్ఎస్ కృష్ణప్రసాద్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఉదయం 6:30 గంటల నుంచి 7:30 గంటల మధ్య స్థానిక ఎంపీడీవో కార్యాలయం నుంచి చిట్యాల వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

సంక్షిప్తంగా



పుస్తకాలు అందజేస్తున్న జడ్పీటీసీ సభ్యురాలు లక్ష్మీరమణి

'టెన్త్ విద్యార్థులు ప్రణాళికతో చదువుకోవాలి'

ద్వారకాతిరుమల, జనవరి 6 : టెన్త్ విద్యార్థులు ప్రణాళికతో ఉత్తీర్ణత సాధించాలని జడ్పీటీసీ సభ్యురాలు మొగతడకల లక్ష్మీరమణి అన్నారు. స్థానిక సంస్కృత ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో స్టడీ మెటీరియల్‌ను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్టడీ మెటీరియల్ ద్వారా పరిపూర్ణంగా చదివి పబ్లిక్ పరీక్షల్లో విజయం సాధించాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వేణునాథ్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

గుండుగొలనుగుంటలో కోడి పందాలపై దాడులు

ద్వారకాతిరుమల, జనవరి 6 : మండలంలో గుండుగొలనుకుంట గ్రామంలో కోడిపందాలపై దాడులు నిర్వహించినట్టు ఎస్ఐ ఐ.వీర్రాజు తెలిపారు. ఈ దాడిలో రెండు కోడిపుంజులు, రెండు కత్తులు, రూ. 250 స్వాధీనం చేసుకుని ఇద్దరి వ్యక్తులను అరెస్టు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

రేపటి నుంచి ఎస్‌బీఐ ప్రత్యేక మేళా

దేవరపల్లి, జనవరి 6 : మొండి బకాయిల పరిష్కారానికి ఈనెల 8, 9, 10 తేదీలలో దేవరపల్లి స్టేట్ బ్యాంక్ మెయిన్ బ్రాంచిలో ప్రత్యేక మేళా నిర్వహిస్తున్నట్టు బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ ఎస్.శివాజీ శనివారం తెలిపారు. మొండి బకాయిలకు ఒకేసారి లోన్ కట్టుకునే అవకాశం కల్పించామన్నారు. బ్రాంచ్ పరిధిలో 116 మొండి బకాయిలుఉన్నట్టు ఆయన తెలిపారు.

సమాచారం

నిమ్మకాయల ధరలు : ద్వారకాతిరుమల

నిన్నటి ధర	కనిష్ఠం	గరిష్ఠం
ఒక కేజీ	9.00	10.00
50 కేజీల బస్తా..		
	450	500

సినిమా గైడ్

దేవరపల్లి :	
త్రినాథ్	ఎంసీఏ
రామనాథ్	హలో
యర్నగూడెం :	
శ్రీరామ జేజేశ్వరి	ఆక్సిజన్
నల్లజర్ల :	
శ్రీనివాస	ఒక్కక్షణం
అనంతపల్లి :	
అన్నపూర్ణ	ఎంసీఏ

అర్హులందరికీ పథకాలు అందిస్తాం

» ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు

గోపాలపురం, దేవరపల్లి, ద్వారకాతిరుమల, నల్లజర్ల, జనవరి 6 : అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం కరిచర్లగూడెం, గుడ్డుగూడెం, దొండపూడి గ్రామాల్లో జన్మభూమి మాఊరు కార్యక్రమాలు గ్రామ సర్పంచ్‌లు బి.లక్ష్మి, ఆకుల రాము, ఎస్‌కే పీర్‌సాహెబ్ అధ్యక్షతన జరిగాయి. కరిచర్లగూడెం ఎంపీటీసీ సభ్యుడు వెలగా శ్రీరామ్మూర్తి, వైసీపీ నాయకుడు అన్సర్ బాషాలు వేదికపై అధికార పార్టీల సభ్యులను కూర్చో బెట్టడంపై ఎమ్మెల్యే ముప్పిడితో వాగ్వాదానికి దిగారు. దీంతో సభలో కొంతసేపు గంధరగోళం నెలకొంది. అనంతరం నూతన అంగన్‌వాడీ భవనాన్ని ఎమ్మెల్యే ముప్పిడి, జడ్పీటీసీ సభ్యురాలు ఈలి మోహిణి పద్మజారాణి, ఐసీడీఎస్ ఇన్‌చార్జి సీడీపీవో ఎ.విజయఫ్లొరెన్స్, ఆర్డీవో కె.మోహన్‌కుమార్, ఎస్‌డీసీ శ్రీనివాసరావు ప్రారంభించారు. మేణ్ని సుధాకర్, ముప్పిడి అశోక్, వేముల నాగరాజు, అనిశెట్టి త్రిమూర్తులు, కోలా శ్రీనివాస్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎం. అనిల్‌కుమార్, అధికారులు పాల్గొన్నారు.

దేవరపల్లి మండలంలో..

కురుకూరు, కృష్ణంపాలెం గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమాలను జడ్పీటీసీ కొయ్యలమూడి సుధారాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. సర్పంచ్ గడ్డ జయమ్మ, కొంపెల్ల దుర్గాశ్రీనివాసు సభలకు అధ్యక్షత వహించారు. కురుకూరులో 32, కృష్ణంపాలెంలో 65 దరఖాస్తులు వచ్చాయి. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ అధికారులు బాధ్యతగా వ్యవహరించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో కె.కోటేశ్వరరావు, తహసీల్దార్ కె.రవికుమార్, స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసు, మల్లెల వెంకటేశ్వరరావు, అధికారులు పాల్గొన్నారు.

ద్వారకాతిరుమల మండలంలో..

ప్రజాసమస్యలను పరిష్కరించే దిశగా జన్మభూమి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఎంపీపీ వడ్లపూడి ప్రసాద్ అన్నారు. శనివారం తిరుమలంపాలెం, రామన్నగూడెం, కోడిగూడెం గ్రామాలలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. రామన్న గూడెంలో జడ్పీటీసీ సభ్యురాలు మొగతడకల లక్ష్మీరమణి మాట్లాడారు. గ్రామాలలో గర్భిణులకు సీమంత కార్యక్రమాలు నిర్వహించారు. కొత్త రేషన్ కార్డులు, పింఛన్లను, స్కాలర్‌షిప్‌లను సంక్రాంతి చంద్రన్న కానుకలను అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు సుంకవల్లి బ్రహ్మాయ్య, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లిపెద్ది వెంకటేశ్వరరావు, డీవీఎస్ చౌదరి, మొగతడకల శ్రీనివాసరావు, పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ పాకలపాటి గాంధీ, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చెలికాని సోంబాబు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నల్లజర్ల మండలంలో..

జన్మభూమి కార్యక్రమంలో వచ్చిన అన్ని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తహసీల్దార్ పి. పద్మావతి అన్నారు. శనివారం ఘంటావారిగూడెంలో సర్పంచ్ తాతిన పుష్పాంజలి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. గ్రామంలో నూతనంగా 40 రేషన్‌కార్డులు అందించారు. టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు తాతిన సత్యనారాయణ, రాజులపాటి ఆదినారాయణ, నాదెళ్ళ శివ, దత్తు పాల్గొన్నారు.



కరిచర్లగూడెంలో ఇళ్ల పట్టాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీటీసీ సభ్యులు దుర్గారావు

'పేదల అభ్యున్నతికి ప్రాధాన్యం'

గోపాలపురం, జనవరి 6 : పేదల అభ్యున్నతికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని సంజీవపురం ఎంపీటీసీ సభ్యుడు గురజాల దుర్గారావు, టీడీపీ మండల బీసీ సెల్ అధ్యక్షుడు జామి సూర్యచంద్రం అన్నారు. శనివారం స్థానిక బీసీ కమ్యూనిటీ హాల్లో బీసీ ఐక్య వేదిక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోపాలపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా బీసీ సామాజిక వర్గానికి చెందిన ముమ్మడి వీర వెంకట సత్యనారాయణను నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేసి, అభినందనలు తెలిపారు. స్థానిక జామియా మసీదు కమిటీ అధ్యక్షుడు ఎస్‌కే సికిందర్‌కు ఏఎంసీ డైరెక్టర్‌గా నియమితులైన సందర్భంగా ముస్లిం సోదరులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో బీసీ నాయకులు అనుపోజు రాంబాబు, బీసీ సంఘ నాయకుడు పాలిన రాము, కాలపు వెంకటేశ్వరరావు, బంగారయ్య, పడమట శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే వర్ధంతి

దేవరపల్లి, జనవరి 6 : దుద్దుకూరు హైస్కూల్లో సావిత్రిబాయి పూలే వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సౌధామణి మాట్లాడుతూ మహోన్నత వ్యక్తి సావిత్రిబాయిపూలే అని, సమాజంలోని ప్రతీ మహిళ చదువుకోవాలన్నారు. రవికుమార్, హెచ్‌ఎం కె.పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రామకృష్ణ

'మహా పాదయాత్రను విజయవంతం చేయాలి'

దేవరపల్లి, జనవరి 5 : పోలవరం ప్రాజెక్ట్ త్వరితగతిన నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఈనెల 8, 9, 10వ తేదీలలో పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి చేపట్టిన మహాపాదయాత్రను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెలగా రామకృష్ణ కోరారు. శనివారం పార్టీ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో మహా పాదయాత్ర పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి ఆర్థిక భారం లేకుండా పోలవరం ప్రాజెక్ట్ నిర్మించాలన్నారు. ధవళేశ్వరం వద్ద ప్రారంభమైన పాదయాత్ర కాపవరం మీదుగా పోలవరం చేరుకుంటుందన్నారు. నిర్వాసితులకు న్యాయం చేకూర్చాలని కోరుతూ 10వ తేదీన సత్యాగ్రహం నిర్వహిస్తామన్నారు. నాయకులు గోపి, కాకర్ల హరిబాబు, చాపల వెంకటేశ్వరరావు, పాకా చిన్నబ్బులు, సూరిబాబు పాల్గొన్నారు.

'భవన నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు'

గోపాలపురం, జనవరి 6 : ఆసుపత్రి నూతన భవన నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.ఉమాశంకర్ కాంట్రాక్టర్‌కు సూచించారు. శనివారం స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్ర ఆవరణలో ఏపీ వైద్యా విధాన పరిషత్ నిధులు రూ.1.50 కోట్లతో నిర్మిస్తున్న నూతన భవన పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ జె. శ్రీనివాసరావు మాట్లాడుతూ రాజమండ్రి ఎంపీ మాగంటి మురళీమోహన్, ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, స్థానిక ఎంపీపీ, జడ్పీటీసీలు గద్దే అరుణకుమారి, ఈలి మోహిణి పద్మజారాణి సహకారంతో ఆసుపత్రి అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు.



ఆసుపత్రి నూతన భవన నమూనాను పరిశీలిస్తున్న ఈఈ ఉమాశంకర్

క్యాక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ బూరెడ్డి బంగారయ్య, తదితరులు ఉన్నారు.

'ముస్లిం మైనార్టీలను ప్రభుత్వం ఆదుకోవాలి'

నల్లజర్ల, జనవరి 6 : ముస్లిం మైనార్టీలను ప్రభుత్వం అర్థికంగా ఆదుకోవాలని ముస్లిం యూత్ కమిటీ అధ్యక్షుడు ఎండీ సిరాజ్ అన్నారు. శనివారం పోతవరం మసీదు వద్ద కమీటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోతవరంలో 360 ముస్లిం కుటుంబాలకు నివాసం ఉంటున్నారని, వీరిలో చాలా మందికి ఇళ్ల స్థలాల కొరత ఉందన్నారు. ప్రభుత్వం ఇళ్ల స్థలాలు కల్పించి ఎన్‌టీఆర్ గృహ పథకంలో పక్కా ఇళ్లు నిర్మించి అందించాలన్నారు. యువతకు వృత్తి విద్యలో శిక్షణ అందించాలన్నారు. ఉపాధ్యక్షుడు షేక్ సలీమ్, సెక్రటరీ షేక్ వలీ, కోశాధికారి ఎండీ షాజీర్, ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

చిన వెంకన్నకు పూజలు

ద్వారకా తిరుమల, జనవరి 6 : వేంకటేశ్వరస్వామి వారి దేవాలయంలో ధనుర్మాసం పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా ప్రతీ రోజూ స్వామి, అమ్మవార్లు తొళక్కం వాహనంపై గ్రామ పురవీధుల్లో తిరుగాడుతూ భక్తులకు దర్శనమిస్తున్నారు. ముందుగా స్వామి, అమ్మవార్లను ప్రత్యేక ఆభరణాలతో అలంకరింప చేసి తొళక్కం వాహనంపై ఆశీనులుగావింప పుర వీధుల్లో తిరుగాడారు. భక్తులు దర్శించుకుని తరించారు.

శ్రీచైతన్యలో సంక్రాంతి సంబరాలు

దేవరపల్లి, జనవరి 6 : దేవరపల్లి శ్రీచైతన్య పాఠశాలలో ముందస్తుగా సంక్రాంతి సంబరాలను శనివారం వేడుకగా జరుపుకున్నారు. గ్రామంలోని యువతులు, పాఠశాల విద్యార్థులు గొబ్బెమ్మలు పెట్టి పూజలు చేశారు. అనంతరం గొబ్బెమ్మల చుట్టూ ఆడుతూ పాడుతూ కోలాహలంగా సంబరాలను నిర్వహించారు. యువతులు, పాఠశాల విద్యార్థినులు ముగ్గులు వేశారు. కళాశాల ప్రిన్సిపాల్ సురేఖ, లైబ్రేరియన్ గద్దే శ్రీనివాసరావు, టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

కోటి దీపోత్సవం, చండీయాగానికి ఏర్పాట్లు పూర్తి

జంగారెడ్డిగూడెం, జనవరి 6 : పట్టణంలోని శ్రీ దత్త వెంకయ్యస్వామి ఆశ్రమంలో నిర్వహించే కోటి ఒత్తుల దీపోత్సవ, మహాచండీ యాగానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్టు ఆశ్రమ స్థల దాత టి.కేశవరావు తెలిపారు. ఈనెల 7 నుంచి 9వ తేదీ వరకు మూడు రోజుల పాటు విశేష పూజలు ఉంటాయన్నారు. 7వ తేదీ ఉదయం 6 గంటలకు గణపతి పూజతో మొదలై ప్రాతఃకాల పూజలు 700 శ్లోకాలతో మహాలక్ష్మి, మహాసరస్వతి, మహాకాళి అమ్మవార్ల ప్రీత్యర్థం వేదపండితులతో పారాయణం, 8వ తేదీ సాయంత్రం 5:30 గంటల లక్ష ఒత్తుల కోటి దీపార్చన, 9న చండీహోమం, మహాపూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

సంక్షిప్తంగా

వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

జంగారెడ్డిగూడెం, జనవరి 6 : గోకుల తిరుమలపారిజాతగిరి వేంకటేశ్వరస్వామికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆళ్వార్ ప్రాజెక్ట్ సౌజన్యంతో ఆలయ ప్రధాన అర్చకులు నల్లూరి రవికుమార్ ఆచార్యులు తిరుప్పావై ప్రవచనంలో పాశురంపై ఉపన్యసించారు. పట్టణానికి చెందిన ఎస్.రామచంద్రరరావు, గనికుమారి దంపతులు భక్తులకు అన్నప్రసాద పంపిణీ చేశారు. ఆలయ చైర్మన్ బిక్కిన సత్యనారాయణ, సభ్యులు, వికాస తరంగణి సభ్యులు పాల్గొనగా ఈవో ఎంఎస్ఎస్ సంగమేశ్వరశర్మ పర్యవేక్షించారు.

ఆత్మగౌరవ ర్యాలీ

జంగారెడ్డిగూడెం, జనవరి 6 : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని ప్రధానోపాధ్యాయులు పంగం శ్రీనివాసరావు కోరారు. శనివారం మండలంలోని శ్రీనివాసపురం ఎంపీపీ మెయిన్ పాఠశాల ఆధ్వర్యంలో జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో భాగంగా చదువుపై అవగాహన, ఆత్మగౌరవ దీక్ష ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ గ్రామీణ పాఠశాలలపై ప్రజాప్రతినిధులు, దాతలు దృష్టి సారించాలన్నారు. అనంతరం ఆత్మగౌరవ దీక్ష ర్యాలీలో భాగంగా పరిసరాల పరిశుభ్రత, పర్యావరణం, ఆరోగ్యం-మన అందరి బాధ్యత, సెల్‌ఫోన్‌కు ఎందుకు తొందర మరుగుదొడ్డు కట్టు ముందర, ఒక్కటే మాట పరిశుభ్రత బాట అంటూ విద్యార్థులు నినాదాలు చేశారు. మానవహారంగా ఏర్పడ్డారు. పంచాయతీ కార్యదర్శి వైవీ అప్పారావు, ఉపాధ్యాయులు, పీహెచ్‌సీ, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

అన్నదానం

జంగారెడ్డిగూడెం, జనవరి 6 : స్థానిక నారాయణ స్కూల్ డ్రైవర్లు, క్లీనర్ల ఆధ్వర్యంలో పట్టణంలోని అమ్మనాన్న దివ్యాంగుల ఆశ్రమంలో శనివారం అన్నదానం నిర్వహించారు. దాతలకు సంస్థ అధ్యక్షుడు డి.ఆంజనేయులు, కార్యదర్శి మండెల నాగరాజులు కృతజ్ఞతలు తెలిపారు. డ్రైవర్, క్లీనర్‌లు షేక్ సుభాని, గొడుగు బాలబాలాజీ, గుండె నాగేంద్ర వరప్రసాద్, వారా విజయభాస్కరరావు, రేపల్లె దుర్గారావు పాల్గొన్నారు.

ర్యాగింగ్ వద్దు

జంగారెడ్డిగూడెం, జనవరి 6 : విద్యార్థులు ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలని మండల లీగల్ సర్వీస్ అథారిటీ చైర్మన్ పి.పురుషోత్తమరావు సూచించారు. స్థానిక త్రివేణి డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ర్యాగింగ్ చట్టాలపై అవగాహన కల్పించారు. న్యాయవాదులు సింహాద్రి కిషోర్‌కుమార్, అచ్యుత శ్రీనివాసరావు, మాచిరాజు రమేష్, సొబ్బన ఆనంద్, కౌన్సిలింగ్ సభ్యులు చావా రమేష్‌బాబు, అయితా జ్యోత్స్నాదేవి, కళాశాల నిర్వాహకురాలు కిన్నెర తదితరులు పాల్గొన్నారు.

పందెంపై బెంగ..!

- కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలంటున్న అధికారులు
- ఇప్పటికే పలువురిపై బైండోవర్ కేసులు నమోదు
- పోలీసు, రెవెన్యూ శాఖల ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు
- షరా మామూలే అంటున్న పందెంరాయుళ్లు



జంగారెడ్డిగూడెంలో ఏర్పాటు చేసిన బరి (ఫైల్‌ఫొటో)



జంగారెడ్డిగూడెం, జనవరి 6 : సంక్రాంతి అనగానే గుర్తుకొచ్చేవి కోడిపందాలు. పండుగను పురస్కరించుకుని మూడు రోజుల పాటు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో చిన్నాపెద్ద అంతా పందెల్లో పాల్గొనడం ఇక్కడ ఆనవాయితీ. అయితే ఈ పందెల కారణంగా చాలా కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని కోర్టు ఆదేశానుసారం పోలీస్‌లు ఈ ఏడాది కోడిపందెల నిర్వహణపై ముందస్తు హెచ్చరికలు చేశారు. అలాగే గతంలో కోడి పందెలు నిర్వహించిన వారిపై బైండోవర్ కేసులు నమోదు చేశారు. కోడిపందెలు జరగనివ్వమని పోలీస్, రెవెన్యూ శాఖాధికారులు చెబుతున్నారు. మరోపక్క మాత్రం పలు గ్రామాల్లో పందెల నిర్వహణకు కసరత్తు ప్రారంభమైనట్టు సమాచారం. ప్రతి ఏడాది మాదిరిగానే జరిగేలా కార్యాచరణను రహస్యంగా జరుపుతున్నారు. గతేడాది కూడా ఇదే రీతిలో పందెలు జరగనివ్వమని పోలీస్ అధికారులు చెప్పుకుంటూ వచ్చినా చివరకు పండుగ మూడు రోజులు మాత్రం అనుమతించారు. ఈ ఏడాది కూడా అదే జరుగుతుందని అందరూ భావిస్తున్నారు. అందులో భాగంగానే నిర్వాహకులు ప్రజాప్రతినిధులతో సంప్రదింపులు జరుపుతున్నట్టు తెలిసింది. ఏది ఏమైనా పండుగకు పందెలు జరిగేలా ప్రభుత్వం నుంచి అనుమతులు తేవాలని లేకుంటే స్థానిక నాయకులుగా భంగపాటు పడాల్సి వస్తుందని తమ నేతలకు విన్నవించు కుంటున్నట్టు సమాచారం.

కోడి పుంజులు సిద్ధం

సంక్రాంతి పండుగ మూడు రోజులు బరిలో కుమ్ములాడుకునేందుకు కోడిపుంజులు సిద్ధంగా ఉన్నాయి. ఎట్టి పరిస్థితుల్లోనూ కోడి పందెలు నిర్వహించుకునేలా అనుమతులు తేవాలని లేకుంటే ఏడాదంతా కోడి పుంజుల పోషణకు అయిన ఖర్చు సంగతి పక్కన పడితే పండగ సందడే కన్పించదనే భావన చాలా మందిలో ఉంది. ఇక కోడిపుంజులను సంవత్సరం మొత్తం పోషకాహారా లతో పటిష్టంగా పెంచి వేలాది రూపాయలకు విక్రయించే వారు కూడా ఆందోళన చెందుతున్నారు. ఏటా తమ పొలాల్లో, ఇళ్ల వద్ద పందెం కోడులను పెంచుకుని పండుగ సమయంలో అమ్మేవారు కూడా చాలా మంది ఉన్నారు. దీనికి ముందు నుంచి కూడా పుంజుకు పెట్టుబడులు పెట్టుకుంటూ వస్తున్నారు. ఈ వ్యాపారం గత 6 నెలల నుంచే ప్రారంభం అయ్యింది.

షరా మామూలే..!

ప్రతి ఏడాదిలానే ఈ సంవత్సరం కూడా చివరి నిమిషంలో అయినా పందెలకు అనుమతులు వస్తాయని ఆశావహులు ఘంటాపదంగా చెబుతున్నారు. ఈ క్రమంలో ధైర్యంగా పందెల నిర్వహణకు ఏర్పాట్లు చేసుకోవచ్చని చెబుతున్నారు. కోర్టు ఆంక్షలపై ఓ పందెంరాయుడిని పలకరించగా తాను గత 30 సంవత్సరాలుగా సంక్రాంతి కోడి పందెల్లో పాల్గొంటున్నానని ప్రతిఏడు ఇదే తంతు.. కానీ చివరకు పందెలు నిర్వహించడం షరా మామూలే అంటూ ఎంతో ధైర్యంగా సమాధానం ఇచ్చాడు.

ఏజెన్సీపైనే ప్రత్యేక దృష్టి

ఒకవేళ ఈ ఏడాది కోడిపందెలకు అధికార యంత్రాంగం అడ్డుపడ్డా ఏజెన్సీ మండలాలైన బుట్టాయగూడెం, పోలవరం, జీలుగుమల్లి పరిధిలోని మారుమూల ప్రాంతాల్లోనైనా పందెలు జరుగుతాయని అక్కడకైనా వెళ్లొచ్చనే భావన పందెం రాయుళ్లు వ్యక్తం చేస్తున్నారు. బిరులు ఏర్పాటు చేయకపోయినప్పటికీ గుట్టుచప్పుడు కాకుండా ఇప్పటికే ఏజెన్సీ మారుమూల ప్రాంతాల్లో కోడిపందెలు జరుగుతున్నట్టు సమాచారం. ఏది ఏమైనా ఈ ఏడాది కోడి పందెలు జరుగుతాయో.. లేవో అనే దానిపై చివరి క్షణం వరకు వేచిచూడాల్సిందే.

జంగారెడ్డిగూడెంలో నిరుద్యోగులకు ఉపాధి శిక్షణ

జంగారెడ్డిగూడెం, జనవరి 6 : నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని జంగారెడ్డిగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ బంగారు శివలక్ష్మి అన్నారు. శనివారం మెప్మా, సొసైటీ ఫర్ వెల్ఫేర్ ఆఫ్ ఆర్టిజన్స్ రూరల్ డెవలప్ మెంట్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో బార్ బెండింగ్, ఫ్లంబింగ్ కోర్సుల ఉచిత శిక్షణ, ఉపాధి కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. యువత వినియోగించుకోవాలని కోరారు. శిక్షణా కేంద్రం ఇన్‌చార్జి సుబ్బారాయుడు మాట్లాడుతూ 3నెలల పాటు శిక్షణ ఉంటుందన్నారు. వివరాలకు సెల్ నెంబర్లు 8185889101, 08821 226219లో సంప్రదించాలన్నారు. టీడీపీ నాయకులు షేక్ ముస్తఫా, చెరుకూరి శ్రీధర్, కౌన్సిలర్‌లు పాల్గొన్నారు.

బైండోవర్ కేసులు

జంగారెడ్డిగూడెం టౌన్, జనవరి 6 : మండలంలో 9 మంది కోడిపందాల నిర్వాహకులపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్టు ఎస్సై విష్ణువర్ధన్ తెలిపారు. శ్రీనివాసపురంలోని పొల్నాటి వరప్రసాద్, మరో ముగ్గురు, పేరంపేటలో గోలి సత్తిరెడ్డి, మరో నలుగురిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

ముగ్గురిపై కేసు

ఫ్లెక్సీ చింపిన ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్టు ఎసై విష్ణు వర్ధన్ తెలిపారు. శ్రీనివాసపురం గ్రామానికి చెందిన తడికల మోహన్ నూతన సంవత్సర, సంక్రాంతి పండగల సందర్భంగా జంగారెడ్డిగూడెం బైపాస్ చివర శుభాకాంక్షలు తెలుపుతూ ఫ్లెక్స్ ఏర్పాటు చేశాడన్నారు. అయితే ఈనెల 5వ తేదీన చేను ప్రసాద్, మరో ఇద్దరు మద్యం సేవించి ఫ్లెక్సీ చింపేశారన్నారు. ప్రశ్నించిన మోహన్‌ను చంపేస్తానని భయభ్రాంతులకు గురిచేశారన్నారు. మోహన్ ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

- స్థానిక రాజీవ్‌నగర్‌లో కోడిపందాల స్థావరాలపై దాడులు చేసి ఆరుగురిని అదుపులోకి తీసుకున్నట్టు ఎస్సై తెలిపారు. వారి నుంచి రూ.3వేల నగదు, ఒక కోడిపుంజు స్వాధీనం చేసుకున్నామన్నారు.
- వరకట్న వేధింపుల నేపథ్యంలో భర్త, అత్తమామలపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు. కొనకళ్ళ స్వరూపారాణి, సూరిబాబులకు 15 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. అయితే పెళ్లి సమయంలో కొంత కట్నం ఇచ్చినప్పటికీ కొన్నినెలలుగా అదనపు కట్నం తీసుకురమ్మని భర్త, అత్తమామలు వేధిస్తున్నారని స్వరూపారాణి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

గ్రామసభల్లో సమస్యలపై ఏకరువు



గ్రామసభలో మాట్లాడుతున్న ఐటీడీఏ పీవో హరేంద్రప్రసాద్

కుక్కునూరు, జనవరి 6 : సమస్యలు పరిష్కరించాలంటూ గాచారం, మారేడుబాక గ్రామాల్లో జరిగిన జన్మభూమిసభల్లో స్థానికులు గళమెత్తారు. గాచారం సభలో బెస్తగూడెం పాఠశాల ఉపాధ్యాయులు సమయ పాలన పాటించడం లేదని గ్రామస్తులు ఆరోపించారు. ఉన్నతాధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఐటీడీఏ పీవో హరేంద్ర ప్రసాద్ దృష్టికి తెచ్చారు. అలాగే గాచారం నుంచి అరవైపల్లి వరకు బస్సు సౌకర్యం లేక విద్యార్థులంతా ఆటోల్లో ప్రయాణిస్తుండగా నెలకు రూ.800లకు పైగా ఒక్కో విద్యార్థికి ఖర్చు అవుతున్నట్టు తెలిపారు. ఆర్థిక భారం భరించలేక పలువురు విద్యార్థులు మధ్యలోనే చదువులు మానేసిస్తున్నట్లు వివరించారు. పీవో స్పందిస్తూ ఉదయం, సాయంత్రం వేళల్లో బస్సు వచ్చేలా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే కుక్కునూరు - గాచారం మధ్య రహదారి అధ్వానంగా ఉందని గ్రామస్తులు తెలిపారు. మరుగుదొడ్ల నిర్మాణం పూర్తయినప్పటికీ బిల్లులు చెల్లించలేదని పలువురు లబ్ధిదారులు ఆరోపించారు. పలువురు నిర్వాసితులు స్థానికంగానే ఉంటున్నప్పటికీ జాబితాలో పేర్లు గల్లంతు చేశారంటూ విచారణ చేసి తిరిగి జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. పోలవరం నిర్వాసిత గ్రామాలన్నింటినీ ముంపులో తీసుకుని పరిహారం అందించాలని తొలగించిన 16 గ్రామాలను జాబితాలో చేర్చాలంటూ సీపీఐ నాయకులు వెంకటాచారి డిమాండ్ చేశారు. పలువురు రేషన్‌కార్డులు, వృద్ధాప్య, వితంతు పింఛన్‌ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వరరావు, ఎంపీడీవో దుర్గాప్రసాద్, తహసీల్దార్ రామాంజనేయులు, అధికారులు పాల్గొన్నారు.

నేడు 5కె రన్

ఆదివారం కుక్కునూరు ఎంపీడీవో కార్యాలయం నుంచి 5కె రన్ కార్యక్రమం ప్రారంభమవుతుందని ఎంపీడీవో దుర్గాప్రసాద్ తెలిపారు. ఔత్సాహికులైన యువతీ యువకులు పాల్గొనాలని కోరారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గొబ్బెమ్మలు

కొవ్వూరు, జనవరి 6: జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా కొవ్వూరు బాలుర జూనియర్ కళాశాలలో విద్యార్థినులు గొబ్బెమ్మలను ఏర్పాటు చేశారు. రానున్న సంక్రాంతిని పురస్కరించుకుని వీటిని ఏర్పాటు చేసినట్టు వారు తెలిపారు. భారతీయ సంస్కృతి సంప్రదా యాలను నేటి తరం విద్యార్థులకందించేందుకు ఇవి ఎంతగానో దోహదపడతాయని అధ్యాపకులు తెలిపారు.

అభివృద్ధి, ప్రజా సంక్షేమం టీడీపీకి రెండు కళ్లు

» మంత్రి కేఎస్ జవహర్, ఎంపీ మాగంటి మురళీమోహన్

కొవ్వూరు, జనవరి 6: రాష్ట్రాభివృద్ధితోపాటు పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన కొనసాగిస్తున్నారని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి కేఎస్ జవహర్ అన్నారు. శనివారం మండలంలోని వేములూరు, తోగుమ్మి గ్రామాల్లో జన్మభూమి- మాఊరు 5వ విడత కార్యక్రమం నిర్వహించారు. వేములూరులో సర్పంచ్ మరపట్ల ఎమేలియమ్మ అధ్యక్షతన జరిగిన జన్మభూమి కార్యక్రమంలో మంత్రి కేఎస్ జవహర్ రాజమండ్రి ఎంపీ మాగంటి మురళీమోహన్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 11 సమాఖ్యలతోపాటు కార్పొరేషన్ల ఏర్పాటు చేసి వివిధ వర్గాలకు రాయితీ రుణాలు అందిస్తున్నామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రణాళికాబద్ధంగా దశల వారీగా అమలు చేస్తున్నట్టు తెలిపారు. పేదలు, మహిళల ఆర్థిక స్వావలంబన, ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ప్రతీ ఇంటికి పేదలకు గృహనిర్మాణానికి రూ. 1.5 లక్షలు రుణం అందించడంతోపాటు వారి ఇళ్లలో పెళ్లిళ్లకు చంద్రన్న పెళ్లికానుకలు అందించనున్నామన్నారు. గర్భిణులకు పౌష్టికాహారం, రక్తహీనత సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎంపీ మాగంటి మురళీమోహన్ మాట్లాడుతూ గతంలో ప్రజలు ఏ పని కావాలన్నా అధికారుల వద్దకు వెళ్లవలసి వచ్చేదన్నారు. నేడు జన్మభూమి కార్యక్రమం ద్వారా అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజల చెంతకు వచ్చి పరిపాలన సాగిస్తున్నారన్నారు. పోలవరం ప్రాజెక్టును 2019 సంవత్సరానికి పూర్తి చేసి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడానికి చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. అనంతరం సావిత్రిబాయి పూలే అవార్డు గ్రహీత సిరియన్ గ్రేస్ కుమారిని మంత్రి జవహర్, ఎంపీ మురళీ మోహన్‌లు శాలువా కప్పి సత్కరించారు.

వేములూరుకు ఎంపీ నిధులు

వేములూరు గ్రామంలో నిర్మిస్తున్న కల్యాణ మండపం నిర్మాణానికి మంత్రి జవహర్ ఆధ్వర్యంలో ఎంపీ నిధులు పది లక్షలు త్వరితగతిన అందజేస్తానని ఎంపీ మాగంటి మురళీమోహన్ సభా ముఖంగా హామీ ఇచ్చారు. అదేవిధంగా ఎస్సీ ఏరియాలో పేద ప్రజల సౌకర్యార్థం ఐదు లక్షల తో ఓపెన్ ఎయిర్ థియేటర్ నిర్మాణానికి అందజేస్తానన్నారు. అనంతరం టీడీపీ గ్రామ నాయకులు మరపట్ల కళాధర చక్రవర్తి ని మంత్రి జవహర్, ఎంపీ మురళీ మోహన్‌లు సత్కరించారు. ఈ కార్యక్రమంలో జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి, ఎంపీడీవో ఎ. రాము, ఎంపీపీ వాడపల్లి రాజ్యలక్ష్మి, ఏఎంసీ ఛైర్మన్ వేగి చిన్న, ఉపసర్పంచ్ గారపాటి లక్ష్మీ భవాని, ప్రత్యేకాధికారి డీటీ నాయక్, శీని ప్రసాద్, అక్కిన రాంబాబు పాల్గొన్నారు. తోగుమ్మి గ్రామంలో సర్పంచ్ పసలపూడి సూర్యచంద్ర కుమారి బోస్ ఆధ్వర్యంలో జన్మభూమి మా వూరు కార్యక్రమం నిర్వహించారు. కొత్తగా మంజూరు అయిన రేషన్‌కార్డులు, స్కాలర్‌షిప్‌లు, పింఛన్‌లు పంపిణీ చేశారు.


సభలో మాట్లాడుతున్న ఎంపీ మురళీమోహన్, మంత్రి కేఎస్ జవహర్

సంక్షిప్తంగా


త్యాగరాజు గీతాలాపన చిత్రం

సంగీతోత్సవాలు ప్రారంభం

కొవ్వూరు, జనవరి 6: కొవ్వూరు గోష్పాద క్షేత్రంలో వైభవోపేతంగా త్యాగరాజ ఆరాధన, సంగీత ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. శనివారం గోష్పాద క్షేత్రంలోని గాయత్రి ధ్యానమందిరంలో శ్రీ కళాహర్ష విజ్ఞాన ట్రస్టు మరియు సద్గురు శ్రీ త్యాగరాజ పరిషత్ ఆధ్వర్యంలో ఐదు రోజుల పాటు నిర్వహించే త్యాగరాజ ఆరాధన ఉత్సవాలను ప్రారంభించారు. ముందుగా శ్రీ త్యాగరాజవారి పంచలోహ విగ్రహాన్ని చిత్రపటాలను వేద పండితులు సన్నాయిమేళాలతో గోష్పాద క్షేత్రంలోని వివిధ దేవతామూర్తుల ఆలయాలు చుట్టు ప్రదక్షిణ నిర్వహించారు.

నేడు ముగ్గుల పోటీలు

కొవ్వూరు, జనవరి 6: నటరాజ్ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం సంక్రాంతి సంబరాల్లో భాగంగా మహిళలకు ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు శ్రీనివాస్ తెలిపారు. స్థానిక సత్యవతి నగర్ సద్గురు ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఆదివారం మధ్యాహ్నం ముగ్గుల పోటీలు నిర్వహించనున్నామన్నారు. ఈ పోటీల్లో విజేతలకు చందన బ్రదర్స్ షాపింగ్ మాల్ యాజమాన్యం 60 మందికి చీరలు అందిస్తుందన్నారు. పోటీల్లో పాల్గొనే మహిళలు ఎవరిముగ్గురు, రంగులు వారే తెచ్చుకోవాలని శ్రీనివాస్ తెలిపారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతాల్లో నిత్యం మీరు చూస్తున్న సమస్యలను సామాజిక బాధ్యతతో మా దృష్టికి తీసుకురండి. వాటిని ప్రచురించి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. ఫోన్ నెంబర్లు

కొవ్వూరు : 94900 86600
తాళ్లపూడి : 94410 87274
చాగల్లు : 94404 15499

పత్రిక కోసం..

ఆంధ్రజ్యోతి చందాదారులుగా చేరాలన్నా.. పత్రిక సరఫరాలో ఇబ్బందులున్నా మాకు కాల్ చేయండి : 99854 22296

ప్రకటనల కోసం..

స్వదేశాగమనం, విదేశీయానం, శ్రద్ధాంజలి, నోటీసులు, వార్షికోత్సవ ప్రకటనల కోసం కాల్ చేయండి : 99854 11543


టెన్త్ విద్యార్థులకు మెటీరియల్‌ను పంపిణీ చేస్తున్న జడ్పీటీసీ గారపాటి శ్రీదేవి

విద్యకు ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యం

కొవ్వూరు, జనవరి 6: రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధికప్రాధాన్యత ఇస్తోందని జడ్పీటీసీ గారపాటి శ్రీదేవి అన్నారు. మండలంలోని దొమ్మేరు గ్రామంలో శ్రీ పెండ్యాల వెంకట కృష్ణరాయ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన పదవ తరగతి స్టడీ మెటీరియల్‌ను శనివారం విద్యార్థులకు పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి. ఆంజనేయ శాస్త్రి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జెడ్‌పీటీసీ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు, వైద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని దానిలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తయారు చేయడంతోపాటు కనీస మౌలికసదుపాయాలను ఏర్పాటు చేస్తోందన్నారు. దాతల సహకారంతో డ్యూయల్ డెస్కులు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. పాఠశాలల్లో తాగునీరు, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంతోపాటు మధ్యాహ్న భోజన పథకం, రెండు జతల యూనిఫాం, పాఠ్యపుస్తకాలను అందజేస్తుందన్నారు. అనుభవం కలిగిన అధ్యాపకులతో ఉత్తమ విద్యాబోధన లభిస్తుందన్నారు. తల్లిదండ్రులు, ప్రభుత్వ పాఠశాలల పై ఉన్న అపోహలను విడనాడి తమ పిల్లల విద్యాభివృద్ధికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

10న పోలవరం వద్ద కాంగ్రెస్ సత్యాగ్రహ దీక్ష

కొవ్వూరు టౌన్, జనవరి 6: 10వ ఈ నెల 10న పోలవరంలో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో సామూహిక సత్యాగ్రహ దీక్షను చేపడతామని పార్టీ కార్యదర్శి గిడుగు రుద్రరాజు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రఘువీరారెడ్డి ఆధ్వర్యంలో పోలవరం ప్రాజెక్టు సత్వరమే పూర్తిచేయాలని కోరుతూ జరిగే ఈ కార్యక్రమంలో కార్యకర్తలు వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. శనివారం ఆయన కొవ్వూరులో మాట్లాడుతూ 2004 నుంచి 14 వరకు కాంగ్రెస్ ముఖ్యమంత్రులు వైఎస్ రాజశేఖరరెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, రోశయ్య ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం 5,130 కోట్ల రూపాయలు ఖర్చు చేసి ప్రాజెక్టు నిర్మాణ పనులు ప్రారంభించిదన్నారు. యూపీఏ ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ, పర్యావరణ, ఇతర అనుమతులను తీసుకోవడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ గతంలో ఈ ప్రాజెక్టు నిర్మాణంపై దృష్టి పెట్టలేదని ఆయన విమర్శించారు. బీజేపీ, టీడీపీలు ఎన్నికల మేనిఫెస్టోలో 2018కి పోలవరం పూర్తిచేస్తామని చెబుతున్నా నిధులు విడుదల చేయడంలేదన్నారు.

కోడి పందేలు వద్దు... క్రీడల నిర్వహణ మేలు

వేములూరు(కొవ్వూరు), జనవరి 6: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఎవరూ జూదాలు, కోడిపందాలు వైపు వెళ్లకుండా క్రీడలు వైపు దృష్టి సారించాలని కొవ్వూరు అర్బన్ సీఐ ఎస్‌బీవీ శుభాకర్ అన్నారు. మండలంలోని వేములూరు గ్రామంలో శనివారం ప్రజలకు కోడిపందాలు, జూదాలు నిర్వహించకుండా పోలీసు, రెవిన్యూ శాఖల ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శుభాకర్ మాట్లాడుతూ హైకోర్టు ఆదేశాలు ధిక్కరించి కోడిపందాలు నిర్వహిస్తే అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కొవ్వూరు అర్బన్ పోలీసు స్టేషన్ పరిధిలో గతంలో కోడిపందాలు నిర్వహించే స్థావరాలను రెవెన్యూ, పోలీసు శాఖ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కోర్టు ఆదేశాలు మేరకు ఎటువంటి జూదాలు, కోడిపందాలు, పేకాట, గుండాటలు నిర్వహించకూడదని నిబంధనలు అమలులో ఉన్నాయన్నారు. ప్రభుత్వ నిబంధనలు ఎవరు ఉల్లంఘించినా చర్యలు తప్పవన్నారు. గతంలో కోళ్లకు కత్తులు కట్టే వారికి నోటీసులు అందిచామన్నారు. ఇప్పటికే పోలీసు స్టేషన్ పరిధిలో కోళ్లకు ప్రత్యేక కత్తులు కట్టే వారిపై బౌండోవర్ కేసులు పెట్టడం జరుగుతుందన్నారు. పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో 144 సెక్షన్, 38 పోలీసుయాక్ట్ అమలులో ఉన్నాయన్నారు.


సామూహిక సీమంతం చేస్తున్న చైర్‌పర్సన్ రాధారాణి

ఘనంగా సామూహిక సీమంతం

కొవ్వూరు, జనవరి 6: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రతీ పేద వాడికి అందించి అండగా ఉంటామని మునిసిపల్ చైర్‌పర్సన్ జొన్నలగడ్డ రాధారాణి అన్నారు. జన్మభూమి మావూరు కార్యక్రమాన్ని 13,14,17 వార్డులలో శనివారం నిర్వహించారు. 13వ వార్డులో కౌన్సిలర్ రాజాన శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ జన్మభూమి మావూరు 5వ విడత కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోందన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడంతోపాటు సమస్యలు గుర్తించి పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. 14వ వార్డులో మాజీ చైర్మన్ సూరపనేని చిన్ని అధ్యక్షతన జన్మభూమి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణు లకు సీమంతాలు నిర్వహించారు.

కొవ్వూరు నియోజకవర్గం

కొవ్వూరు రూరల్ - తాళ్లపూడి - చాగల్లు

ఆటో నడిపిన మంత్రి కేఎస్ జవహర్

కొవ్వూరు, జనవరి 6: మొన్న మాస్టారు... నిన్న శాసన సభ్యులు.. మంత్రి అయి న జవహర్ నేడు ఆటో అవతారమెత్తారు. కొవ్వూరు మండలం వేములూరు గ్రామంలో జన్మభూమి మాఊరు కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి జవహర్ నూతనంగా కొనుగోలు చేసిన ఆటోను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఆటోను డ్రైవింగ్ చేయగా డ్రైవర్ పక్కనే ఎంపీ మాగంటి మురళీమోహన్, జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి ప్రయాణం చేశారు. ఎంపీ మాగంటి మురళీమోహన్ డ్రైవర్‌కు మొదటి పయాణి కుడుగా రవాణా ఛార్జీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ వేగి చిన్న, బూరుగుపల్లి వీర రాఘవులు, మరపట్ల కళాధర చక్రవర్తి పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

తహసీల్దార్‌పై దుర్భాషలాడిన వ్యక్తిపై పోలీసులకు ఫిర్యాదు

చాగల్లు, జనవరి 6: మార్కొండపాడులో జరిగిన జన్మ భూమి కార్యక్రమం సందర్భంగా శనివా రం రేషన్ కార్డులో భార్య పేరు నమోదు కాలేదని ఆగ్రహం వ్యక్తం చేసి పలువురి సమక్షంలో దుర్భాషలాడినట్లు ఆలపాటి రాయుడు చౌదరిపై పోలీసులకు తహసీ ల్దార్ ఎం. మెరికమ్మ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లా డుతూ మధ్యాహ్నం భోజన విరామ స మయంలో పంచాయతీ కార్యాలయంలో ఉన్న సమయంలో విచక్షణ కోల్పోయి చెప్పడానికి వీలులేని పదజాలంతో తీవ్రంగా దూషించి అవమానించిన వ్యక్తి పై తగిన చర్యలు తీసుకోవాలని ఎస్సై ఎస్. రామకృష్ణకు ఇచ్చిన ఫిర్యాదు లో కోరారు.



కొవ్వూరు ఆర్టీసీ సమాచారం

- హైదరాబాద్ (బిహెచ్ఈఎల్) (సూపర్ లగ్జరీ) రాత్రి 9.50
- ఇచ్ఛాపురం (అల్ట్రా డీలక్స్) ఉదయం 8.00
- విజయవాడ (ఎక్స్‌ప్రెస్) (వయా పోలవరం, జంగారెడ్డిగూడెం) మధ్యాహ్నం 2.30
- భద్రాచలం (ఎక్స్‌ప్రెస్) ఉ.6.20

ఆర్టీసీ ఎంక్వయిరీ : 08813-231514

ఉచిత వైద్య సేవ

కొవ్వూరులోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు అందించడానికి ప్రతీ రోజూ వైద్యులు అందుబాటులో ఉంటారు. ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అన్ని విభాగాల వైద్య సేవలు అందుబాటులో ఉంటాయి. అనంతరం 4గంటల నుంచి మరుసటి రోజు ఉదయం 9గంటల వరకు డ్యూటీ డాక్టర్ వైద్య సేవలంది స్తారు. ప్రతీ రోజూ కనీసం 250 మంది రోగులు వైద్య సేవలు పొందుతారు. ఆసుపత్రిలో సేవల సమాచారం కోసం 08813-231450 నెంబర్‌లో సంప్రదించాలి.

ఆరోగ్య కేంద్రం వద్ద డంపింగ్ యార్డ్ వద్దు

చాగల్లు, జనవరి 6: మండలంలోని మార్కొండపాడు ప్రాథ మిక ఆరోగ్యకేంద్రం వెనుక వైపున చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం నిర్మాణం చేయడం పట్ల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తీవ్ర అనారోగ్యంతో బాధప డుతూ ఆసుపత్రికి వచ్చిన వారికి మరింత అనారోగ్యకరమైన వాతావరణంలో వైద్య సేవలు అందించడం సమంజసం కాదని వారు అంటున్నారు. పరిశుభ్రమైన వాతావ రణం, ఆహ్లాదకరంగా ఉండాల్సిన ప్రాంతంలో వ్యర్థ పదార్థాలు నిల్వ చేసే కేంద్రం ఏర్పాటు సమంజసం కాదని పలువురు వాపోతున్నారు. ఆసుపత్రి పరిసరాలను పరిశు భ్రంగా ఉంచేలా తగిన చర్యలు తీసు కోవాలని కోరుతున్నారు. గ్రామానికి చెందిన ఉప్పులూరి బాబూరావు ఆధ్వర్యంలో గ్రామ స్తులు శనివారం జరిగిన జన్మభూమి గ్రామస భలో అధికారులకు వినతి పత్రం అందజేశా రు. ఆయన మాట్లాడుతూ ప్రజలు వ్యతిరేకి స్తున్నప్పటికీ.. ఇదే ప్రాంతంలో డంపింగ్ యార్డు నిర్మాణం చేయడం తగదని అన్నారు. నిర్మాణం తక్షణం నిలిపివేసి మరో ప్రాంతానికి మార్చాలని కోరారు. ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో వైద్య సిబ్బందిని నియమించి, అన్ని రకాల పరికరాలను అందుబాటులో ఉంచి ప్రజలకు మెరుగైన సేవలు అందించే లా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

» నిరసన వ్యక్తం చేస్తున్న మార్కొండపాడు గ్రామస్థులు



ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వెనుక నిర్మాణంలో ఉన్న చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం

సీఎం పర్యటనతో
ముందే పండుగ వాతావరణం

» ఎంపీ మాగంటి మురళీమోహన్

తాళ్ళపూడి, జనవరి 6 : ముఖ్యమంత్రి నారా చంద్రబాబునా యుడు రాకతో తాళ్ళపూడిలో ముందుగానే పండుగవాతావరణం సంతరించుకోనుందని రాజమహేంద్రవరం ఎంపీ మాగంటి మురళీ మోహన్ అన్నారు. తాళ్ళపూడిలో జరగనున్న ముఖ్యమంత్రి జన్మభూమి మా ఊరు కార్యక్ర మానికి చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించడానికి ఆయనతో పాటు మంత్రి కేఎస్ జవహర్, రాష్ట్ర రైతు నిర్వాహక కార్యదర్శి జొన్నలగడ్డ వెంకట సుబ్బరాయ చౌదరి విచ్చేసారు. సభా ప్రాంగణంలో జరుగుతున్న ఏర్పాట్లను. బహి రంగ సమావేశానికి ఏర్పాటుచేస్తున్న వేది కను, అలాగే హెలీప్యాడ్‌ను పరిశీలించారు. వేలాదిమంది ప్రజలు తరలివచ్చినా సరి పడేంత ప్రాంతంలో ఏర్పా ట్లను యుద్ధప్రాతి పదికన సిద్ధం చేస్తున్నందుకు ఎంపీ మంత్రి జవహర్‌ను స్థానిక నేతలను అభినందిం చారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ హెలీప్యాడ్‌నుంచి ముఖ్యమంత్రికి ఘనస్వా గతం పలకడానికి అన్ని ఏర్పాట్లు పరిశీలిం చామన్నారు. ఇక్కడంతా పచ్చనిపల్లె వాతావ రణాన్ని సృష్టిస్తున్నామన్నారు. సీఎంను స్టాల్స్ వరకు తీసుకురావడానికి ఎడ్లబండిని ముస్తాబు చేశామన్నారు. వ్యవసాయరంగా నికి సీఎం అత్యంతప్రాధాన్యమి స్తున్నార న్నారు. పశ్చిమగోదావరి జిల్లా ముఖ్యమంత్రికి దత్తపుత్రికలాంటిదని ఆయన అభి వర్ణించా రు. రానున్న ఎన్నికలలో కూడా పశ్చిమ పసుపు జెండాలతో రెపరెపలాడుతుందని ఆయన అన్నారు.



తాళ్ళపూడిలో సీఎం వేదిక వద్ద అధికారులతో జేసీతో మాట్లాడుతున్న ఎంపీ,

పర్యటనను విజయవంతం చేస్తాం: మంత్రి కేఎస్ జవహర్

ముఖ్యమంత్రి పాల్గొనే జన్మభూమి మా ఊరు కార్యక్రమానికి ఎక్కడా రాజీ పడ కుండా ఏర్పాట్లు ముమ్మరంగా చేస్తున్నా మని మంత్రి కేఎస్ జవహర్ అన్నారు. ఎంపీ మురళీమోహన్‌తో పాటు సభాప్రాం గణంలో జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. అధికారులంతా సమావేశం పూర్తయ్యేంతవరకు అప్రమత్తంగా ఉండాల న్నారు. ఈ మూడున్నరేళ్ళలో ఎన్నడూ లేనంతగా నియోజకవర్గం అభివృద్ధి చెంది ందన్నారు. దీర్ఘకాలిక సమస్యలను ముఖ్య మంత్రి దృష్టికి తీసుకెళ్ళి నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేస్తామన్నారు.



జన్మభూమి మాఊరు గ్రామసభలో రేషన్ కార్డుల కోసం అధికారులను నిలదీస్తున్న కార్డులు రానివారు



మల్లవరంలో ఎస్సీ రుణాలను అందజేస్తున్న ఎంపీడీవో కే పురుషోత్తమరావు తదితరులు

రేషన్ కార్డులు అందలేదని నిరసన

చాగల్లు, జనవరి 6: మండలంలోని మార్కొండపాడులో శని వారం జన్మభూమి మాఊరు జరిగింది. గ్రా మసభలో రేషన్ కార్డులు పంపిణీ సంద ర్భంగా అర్హులైన వారికి రేషన్ కార్డులు మం జూరు కాలేదని గ్రామసభ అధికారుల ఎదుట కొందరు గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు.

ప్రతి జన్మభూమిలోను దరఖాస్తు చేసు కుంటున్నప్పటికీ రేషన్ కార్డు మాత్రం మంజూరు కాలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. తహసీల్దార్ ఎం. మెరికమ్మ మాట్లా డుతూ కొత్తగా పెళ్లయిన వారు వారి తల్లిదం డ్రుల రేషన్ కార్డుల్లో పేరు తొలగించకుండా కొత్తగా కార్డు కోసం దరఖాస్తు చేసుకుంటే అవి తిరస్కరణకు గురవుతున్నట్లు చెప్పారు. రేషన్ కార్డులు మంజూరు కాని వారు కొత్త గా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నియోజకవర్గం ప్రత్యేక అధికారి జి రేఖారాణి మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసమే అధికారులు ప్రజల వద్దకు వచ్చి వారి సమ స్యల పరిష్కారం కోసం పనిచేస్తున్నట్లు చెప్పారు. సర్పంచ్ ఉర్ల పద్మావతి, సొసైటీ అధ్యక్షుడు సుంకవల్లి బాస్కరరావు, టీడీపీ నాయకులు సుంకవల్లి రమణయ్య తదితరు లు పాల్గొన్నారు.

ఎస్సీ రుణాలు పంపిణీ

మల్లవరంలో జరిగిన జన్మభూమి సభలో ఎస్సీ కార్పోరేషన్ ద్వారా మంజూరైన రుణా లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో సర్పంచ్ లకంసాని సూర్య ప్రకాశరావు, ఎంపీటీసీ సభ్యులు కోడూరి లక్ష్మీ సుభాషిణి, ఉపసర్పంచ్ కోడూరి వెంక ట్రాయుడు, జన్మభూమి కమిటీ సభ్యులు కోడూరి ప్రసాద్, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు బొడ్డు రాజు, కోడూరి రంగారావు, ఎంపీడీవో కే పురుషోత్తమరావు, ఎంఈవో వీ ఖాదర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



రేషన్ కార్డులు అందజేస్తున్న అధికా రులు, ప్రజాప్రతినిధులు

రేషన్ కార్డుల అందజేత

తిరుగుడుమెట్ట(తాళ్ళపూడి)జనవరి 6 : ఐదో వ విడత జన్మభూమి మా ఊరు కా ర్యక్రమాలలో భాగంగా ఐదోరోజు గ్రామస భలు ఆయా పంచాయతీ కార్యాలయాల్లో, పాఠశాలల్లో అధికారులు, ఉపాధ్యాయు లు నిర్వహించారు. తిరుగుడుమెట్టలో స ర్పంచ్ కొఠారు సూర్యశ్యామల అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రత్యేకాధికా రిణి గౌసియాబేగమ్, ఎంపీ పీ కాసాని అనంతలక్ష్మి పాల్గొన్నారు. ఈవోపీఆర్డీ వెంకన్న ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మ భూమి కార్యక్రమంలో పలుశాఖల అధికా రులు పాల్గొని మాట్లాడారు. అక్కడ మహి ళలు వేసిన రంగవల్లులను. అంగన్‌వాడీలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను తిలకించారు. పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామ స్థులు వినతులు అందజేశారు.

వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి

పెరవలి, జనవరి 6: వ్యాధి నిరోధక టీకాలు పిల్లలకు సకాలంలో వేయించాలని పెరవలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఆర్ఎస్ఎస్వీ ప్రసాద్ అన్నారు. పీహెచ్సీలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలల్లో నిర్వహించే శిబిరాల్లో టీకాలు వేయించాలని పిల్లల తల్లిదండ్రులకు సూచించారు. జనవరి 8,11,12, ఫిబ్రవరి 15,16,19, మార్చి 26,27,29 తేదీలలో సకాలంలో టీకాలు వేయించని పిల్లలను గుర్తించి వారికి వేస్తామన్నారు.

సంక్షిప్తంగా



యోగా చేస్తున్న విద్యార్థులు

యోగాతో ఆరోగ్యం

తిమ్మరాజుపాలెం (నిడదవోలు రూరల్) జనవరి 6 : నిత్యం యోగా చేయడం వలన అనారోగ్యం దరిచేరదని యోగా గురువు సానెపు వెంకట సుబ్బారావు అన్నారు. తిమ్మరాజుపాలెంలో నిడదవోలు ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎన్ఎస్ఎస్ శిబిరంలో శనివారం విద్యార్థులకు యోగాపై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ ఆధ్యాత్మికతతో యోగాను జోడించి నిత్యం ఆచరించాలన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎ.మురళీకృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులు శ్రమదానం చేశారు. అధ్యాపకులు కె.వేణు, కె.త్రిమూర్తులు, కె.కుమారస్వామి, ఎం.మురళి తదితరులు పాల్గొన్నారు.



నూతనంగా ఎన్నికైన సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యవర్గం

నూతన సభ్యులకు సత్కారం

నిడదవోలు, జనవరి 6 : పట్టణంలోని మున్సిపల్ బీసీ కమ్యునిటీ హాల్లో శనివారం సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కార్గవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులను ఘనంగా సత్కరించారు. రాష్ట్ర గౌరవాధ్యక్షుడు సి.హెచ్. ఎరమేశ్వరరెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు వెంపరాల సత్యనారాయణమూర్తి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీకే వీరారావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.రామచంద్రరావు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కొండా విమల, రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షుడు ఎ.ఎన్.ఎస్.సత్యనారాయణ, రాష్ట్ర ముఖ్య కార్యదర్శి అందే రంగారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొబ్బిలి బంగారాయ్య, మెంటే సోమేశ్వరరావులను నిడదవోలు శాఖ ఘనంగా సత్కరించింది. కార్యక్రమంలో నిడదవోలు సీనియర్ సిటిజన్స్ సభ్యులు పాల్గొన్నారు.

నోటీసులు జారీ

ఉండాౖజవరం, జనవరి 6 : గ్రామంలో కోడిపందాలు నిర్వహించేవారికి శనివారం నోటీసులు జారీ చేశారు. ఉండ్రాజవరంలోని చిలకపాడువెళ్లే రోడ్డులో కోళ్లఫారం యజమాని బి.మోహనరామారావు తన ఫారమ్ పక్కనే కోడిపందాలు ఆడేందుకు గ్రామానికి చెందిన కొంత మంది బరులు సిద్ధం చేస్తున్నారని, చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్పందించిన ఎస్సై కె.గంగాధరరావు బరులు సిద్ధం చేస్తున్నవారికి నోటీసులు అందజేశారు.

సమాజ శ్రేయస్సుకే జన్మభూమి సభలు

» ఎమ్మెల్యే పీతల సుజాత

నిడదవోలు, జనవరి 6 : అభివృద్ధే టీడీపీ ధ్యేయమని, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి సీఎం చంద్రబాబు పెద్దపీట వేస్తున్నారని మున్సిపల్ చైర్మన్ బొబ్బా కృష్ణమూర్తి అన్నారు. శనివారం పట్టణంలోని 13వ వార్డు వడ్డీల వీధి రామాలయం వద్ద, 15వ వార్డు పాత జనతా సుపర్ బజారు వద్ద, 21వ వార్డు ఇందిరానగర్ ఎల్.ఎల్.ఆర్ మున్సిపల్ హైస్కూల్ వద్ద జన్మభూమి మా ఊరు సభలు నిర్వహించారు. సభలకు ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ బొబ్బా కృష్ణమూర్తి మాట్లాడుతూ జన్మభూమి సభల ద్వారా సమాజం, కుటుంబ వికాసాలకు ప్రాధాన్యతనిస్తూ పేదల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నామన్నారు. అనంతరం సంక్రాంతి చంద్రన్న కానుకలను పంపిణీ చేశారు. గర్భిణులకు సీమంతం చేసి పసుపు, కుంకుమ, గాజులు చీర పంపిణీ అందజేశారు. కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎమ్.బాలకృష్ణ, నోడల్ ఆఫీసర్ మోహన్రావు, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు గూడపాటి వెంకట్రావు, కార్యదర్శి తిరుపతి సత్యనారాయణ,



సభలో ప్రసంగిస్తున్న మున్సిపల్ చైర్మన్ బొబ్బా కృష్ణమూర్తి

వైస్ చైర్మన్ పి. సాయిబాబా, కమిషనర్ కృష్ణ మోహన్, కౌన్సిలర్స్ పాల్గొన్నారు.

పెండ్యాలలో

నిడదవోలు రూరల్, జనవరి 6 : ప్రజా సమస్యలను పరిష్కరించి అర్హులైన వారందరికీ సంక్షేమ ఫలాలు అందించేందుకే జన్మభూమి మాఊరు గ్రామ సభలు నిర్వహిస్తున్నామని ప్రత్యేక అధికారి ఎం. సూర్య భగవాన్ అన్నారు. మండలంలోని పెండ్యాలలో ఎంపీడీవో ఎ. ఆంజనేయులు, పురుషోత్తపల్లిలో తహసీల్దార్ శ్రీనివాసరావు, కోరుపల్లిలో ఈవోపీఆర్డీ లక్ష్మీకాంతం అధ్యక్షతన జన్మభూమి మాఊరు కార్యక్రమంలో సర్పంచ్లు ముళ్ళపూడి పెదసుబ్బారావు, యాలంగి విశ్వేశ్వరరావు, కాసాని పాపారావు, ఎంపీటీసీ జె.సుబ్బలక్ష్మి, సీడీపీవో సత్యవతి, సూపర్వైజర్లు లక్ష్మి, గంగాచలం, వివిధ శాఖల అధికారలు పాల్గొన్నారు.

ఉండ్రాజవరంలో...,

ఉండ్రాజవరం, జనవరి 6: దేశాభివృద్ధికి గ్రామాలే పట్టుకొమ్మలని, మౌలిక సదుపాయాలను కల్పించడం ద్వారా గ్రామాల అభివృద్ధిని ద్విగుణీకృతం చేయగలమని ఎస్సీఐఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జి.చంద్రశేఖర్ అన్నారు. జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా కళాశాల విద్యార్థులు ఉండ్రాజవరం మండలంలోని చివటం, కె.సావరం గ్రామాల్లో సమావేశాలు నిర్వహించారు.

ముక్కాలమల్లో....

పెరవలి, జనవరి 6: ప్రతీ ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలని ముక్కామల సర్పంచ్ అరిగెల అరుణకుమారి సూచించారు. శనివారం ముక్కామల గ్రామంలో నిర్వహించిన జన్మభూమి మాఊరు కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలని, చిన్నారులకు పౌష్టికాహారం అందేలా తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను అర్హులందరూ పొందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.



యువజనోత్సవాలను ప్రారంభిస్తున్న వ్యాపారవేత్త సత్తి వేణుమాధవరెడ్డి

'విద్యార్థుల్లో నైపుణ్యాన్ని వెలికితీసేవే క్రీడలు'

నిడదవోలు, జనవరి 6 : విద్యార్థుల్లో నైపుణ్యాన్ని వెలికితీసేందుకు రోటరీ యువజనోత్సవాలు ఎంతగానో దోహదపడతాయని ప్రముఖ వ్యాపారవేత్త సత్తి వేణుమాధవరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో రోటరీ యువజనోత్సవాలను పురస్కరించుకుని క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వేణుమాధవరెడ్డి మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లోనూ విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించాలన్నారు. రోటరీ సెంట్రల్ అధ్యక్షుడు కూచిపూడి వీర వెంకట రామారావు మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో విద్య, వైద్య, సేవా రంగాల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా బాల బాలికలకు 1500, 800, 400, 200 మీటర్ల పరుగు పందాలు, లాంగ్ జంప్, షాట్పుట్, స్లోసైక్లింగ్ పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో కార్యదర్శి విడి గంగాధరరావు, అసిస్టెంట్ గవర్నర్ ముళ్ళపూడి వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

'దస్తావేజుల సమస్య ఉంటే పరిష్కరించుకోవచ్చు'

ఉండ్రాజవరం, జనవరి 6 : స్థిరాస్తులకు దస్తావేజుల సమస్య ఉంటే పరిష్కరించుకోవచ్చని ఉండ్రాజవరం న్యాయసలహా కేంద్రం న్యాయవాది కామన మునిస్వామి అన్నారు. శనివారం ఉండ్రాజవరంలో నిర్వహించిన ఉచిత న్యాయసలహా కేంద్రంలో ప్రజలకు ఆయన న్యాయ సలహాలను ఇచ్చారు. ఈ సందర్భంగా ఉండ్రాజవరం గ్రామానికి చెందిన పి.మోహన్ అనే వ్యక్తి తన పూర్వార్జితపు ఆస్తిలో ప్రభుత్వ సహకారంలో భవనాన్ని ఇల్లు నిర్మించుకుందామని పాత ఇల్లు తీసివేయగా, సరిహద్దు యజమాని ఇల్లు నా స్థలంలో కడుతున్నారని కోర్టు ద్వారా నిలుపుదల చేస్తామని ఇబ్బందులు పెడుతున్నాడని న్యాయవాదికి వివరించారు. న్యాయవాది మునిస్వామి మాట్లాడుతూ ప్రస్తుతం దస్తావేజు లేకపోయినా సబ్రిజిస్ట్రార్ కార్యాలయంలో నకళ్లు పొంది హద్దులు కొలిపించుకోవాలని సలహా ఇచ్చారు.

ఈ నెల9న ఎన్జీవోస్ ధర్నా

నిడదవోలు, జనవరి 6 : ఈ నెల 9వ తేదీ మంగళవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాయలం వద్ద కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు చేయాలని కోరుతూ ధర్నా నిర్వహిస్తున్నామని ఎన్జీవోస్ ప్రెసిడెంట్ జేఏసీ కన్వీనర్ ఇ.సత్యనారాయణ తెలిపారు. శనివారం పట్టణంలోని సబ్ ట్రెజరీ కార్యాలయం వద్ద సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో వీడీ గంగాధరరావు, ఆర్బివివి.తాతారావు, ఎమ్.వి.సి. హెచ్.కరుణకుమార్ తదితరులు పాల్గొన్నారు.



నల్లాకులవారిపాలెంలో అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్ఐ నాగరాజు

'కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు'

నిడదవోలు, జనవరి 6 : సంక్రాంతి సందర్భంగా కోడిపందాలు నిర్వహించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎమ్.బాలకృష్ణ హెచ్చరించారు. శనివారం పట్టణంలోని పోలీస్ సర్కిల్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ ఎమ్.బాలకృష్ణ మాట్లాడుతూ సంక్రాంతి మూడు రోజులు నిడదవోలు, సమిశ్రగూడెం, చాగల్లు పోలీస్ స్టేషన్ల పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. కోడిపందాలు నిర్వహించే వారిపై పోలీస్యాక్టు 30, జీవహింస కేసులు నమోదు చేస్తామన్నారు. ఇప్పటికే నిడదవోలు, సమిశ్రగూడెం, చాగల్లు పోలీస్ స్టేషన్ల పరిధిలో కోడి పందాలు నిర్వహించే వారిని గుర్తించి 62 మందిని బైండోవర్ చేసి 56 కేసులు నమోదు చేశామన్నారు. ప్రతీ గ్రామంలో సంక్రాంతిని పురస్కరించుకుని కబడ్డీ, వాలీబాల్, కోకో, ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నామన్నారు.

నల్లాకులవారిపాలెంలో

పెరవలి, జనవరి 6: కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్.ఐ పేరూరి నాగరాజు అన్నారు. శనివారం మండలంలో నల్లాకులవారిపాలెంలో కోడి పందాల నివారణపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ మాట్లాడుతూ మండలంలో ఏ గ్రామంలోనయినా కోడి పందాలు నిర్వహిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. కోడిపందాలు వంటి జూదాలకు ఏ ఒక్కరూ బానిస కాకూడదన్నారు. ఆన్లైన్ ద్వారా జరుగుతున్న మోసాలను కూడా ప్రజలు గ్రహించి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ వజ్రపు జితేంద్ర, ఎంపీడీవో ఎస్టీవీ రాజేశ్వరరావు, స్థానికులు పాల్గొన్నారు.

కోడి పందాలు చట్టరీత్యా నేరం

సింగవరం(నిడదవోలు రూరల్) జనవరి 6 : కోడిపందాలు నిర్వహించినా, అందుకు సహకరించినా చట్టరీత్యా నేరమని వారిపై కేసులు నమోదుచేసి జైలుకు పంపుతామని ఎస్సై జి.సతీష్ అన్నారు. సింగవరంలో నిడదవోలు పోలీస్ కార్యాలయం ఆధ్వర్యంలో కోడిపందాల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం కోడిపందాలు నిర్వహించినా, పందెం పుంజులను అమ్మినా చట్టరీత్యా నేరమన్నారు. పందాలకు అవసరమైన బరులకు స్థలాలు ఇచ్చినా స్థల యజమానులపై కూడా కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యదర్శి కెఎల్. నారాయణ, వీఆర్వో పాల్గొన్నారు.

నరసాపురం నియోజకవర్గం

నరసాపురం - రూరల్ - మొగల్తూరు

నేడు మొగల్తూరులో 5కే రన్

మొగల్తూరు,జనవరి 6: జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం 7 గంటలకు మొగల్తూరులో 5కె రన్ నిర్వహించనున్నట్టు మొగల్తూరు ఉన్నత పాఠశాల పీడీ జి.రాజేశ్వరరావు తెలిపారు. గాంధీ బొమ్మల సెంటర్ నుంచి పాతకాలువ సెంటర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రి వరకు 5కె రన్ నిర్వహిస్తున్నామని, ఆసక్తిగలవారు పాల్గొనాల్సిందిగా ఆయన కోరారు.

నీటి ఎద్దడకి శాశ్వత పరిష్కారం

▸▸ ఎమ్మెల్యే బండారు మాధవనాయుడు ▸▸ వసలదీవి జన్మభూమిలో ప్రజలకు హామీ

నరసాపురం రూరల్; జనవరి 6: తీర ప్రాంతాల్లో నెలకొన్న తాగునీటి ఎద్దడికి త్వరలో శాశ్వత పరిష్కారం చూపుతామని ఎమ్మెల్యే మాధవనాయుడు అన్నారు. శనివారం పసల దీవి గ్రామంలో నిర్వహించిన జన్మభూమి సభకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. గర్భిణులకు శ్రీమంతాలు నిర్వహించి, లబ్ధిదారులకు రేషన్, పింఛన్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మొగల్తూరు ప్రాజెక్టు అందుబాటులోకి రావడం వలన చాలా గ్రామాల్లో నీటి ఎద్దడికి చెక్ పెట్టడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఉన్న ఐదు భారీ ప్రాజెక్టుల్లో రూ.30 కోట్లతో ఆదునిక ఫిల్టర్ విధానాన్ని అమలు చేస్తున్నామన్నారు. దీని వలన నీటి శుద్ధి త్వరితగతిన జరగడంతో పాటు శివారు ప్రాంతాలకు కూడా శుభ్రమైన నీటిని అందించే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వాతాడి కనకరాజు, సర్పంచ్ కొట్టు వెంకట్రారావు, సోసైటీ అధ్యక్షుడు పులపర్తి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమికి 827 వినతులు

మండలంలో నిర్వహించిన జన్మభూమి సభల్లో ఇప్పటి వరకు 827 వినతులు అందాయని ఎంపీడీవో కన్నమనాయుడు తెలిపారు. వాటిలో శాఖల వారీగా రేషన్‌కార్డుల కోసం 44, ఫించన్లకు 99, గృహాలకు 153, రెవెన్యూకు 435, ఆర్‌డబ్ల్యూఎస్‌కు 28, విద్యుత్‌కు 28, పంచాయతీరాజ్‌కు 29, విద్యకు 2, వ్యవసాయం శాఖకు 3, ఇతర అవసరాలకు 23 చొప్పున అందాయన్నారు. వీటిని అన్‌లైన్ చేసి త్వరలో ఆయాశాఖలకు పంపిస్తామని ఎంపీడీవో తెలిపారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

మొగల్తూరు, జనవరి 6: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని జడ్పీటీసీ గుబ్బల నాగరాజు అన్నారు. శనివారం కాళీపట్నం తూర్పు, పడమర గ్రామాల్లో ఐదో విడత జన్మభూమి గ్రామ సభలను నిర్వహించారు. సభకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసిన నాగరాజు మట్లాడుతూ టీడీపీ అర్హులందరికీ పింఛన్‌లు, ఇళ్ళ స్థలాలు, గృహాలు, రేషన్ కార్డులు అందజేస్తోందని అన్నారు. గ్రామంలో ఇప్పటికే 80 శాతం అంతర్గత రహదారులు నిర్మాణం పూర్తి చేశామని, ప్రతీ ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం పూర్తిచేశామన్నారు. వచ్చే ఏడాది గ్రామంలో అంతర్గత రహదారులు, శ్మశాన వాటిక అభివృద్ధి పనులు చేపట్టేందుకు కృషి చేస్తున్నట్టు ఆయన వివరించారు. ఈ సందర్భంగా రెండు పంచాయతీల్లోనూ నిర్వహించిన సభలో ఆత్మగౌరవ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కాళీపట్నం పడమర సర్పంచ్ కవురు ముత్యాలరావు, మండల ప్రత్యేకాధికారి సంకు మురళీ కృష్ణ, ఎంపీడివో రాజేంద్ర ప్రసాద్, తహసీల్దార్ శ్రీపాధ హరినాధ్ పాల్గొన్నారు.



గర్భిణులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే రామానాయుడు



నరసాపురం నుంచి రైళ్ల వివరాలు

నెంబర్	రైలు పేరు	సమయం
77265	నిడదవోలు	ఉ. 4.20
57382	గుంటూరు (ఫాస్ట్ ప్యాసింజర్)	ఉ. 6.05
77203	గుడివాడ	ఉ. 7.45
17241	విశాఖ (సింహాద్రి ఎక్స్‌ప్రెస్)	ఉ. 10.00
17213	నాగర్‌సోల్ (ఎక్స్‌ప్రెస్)	ఉ. 10.25
57316	గుంటూరు ప్యాసింజర్	మ. 12.40
77025	భీమవరం	మ. 3.55
17404	తిరుపతి ఎక్స్‌ప్రెస్	సా. 5.15
17255	హైద్రాబాద్ ఎక్స్‌ప్రెస్	రా. 6.55
77241	రాజమండ్రి	రా. 7.45
57264	విశాఖ పాస్ట్‌ప్యాసింజర్	రా. 11.05

ఆర్టీసీ సమాచారం

నరసాపురం నుంచి ఇతర ప్రాంతాలకు

సర్వీసు పేరు	సమయం
హైద్రాబాద్	రాత్రి 7.15. 7.45, 8.00
విశాఖ	మధ్యాహ్నం 12.00, రాత్రి 8.00, 10.00
తిరుపతి	ఉదయం 10.30
భద్రాచలం	ఉదయం 6.15
పామర్రు	సాయంత్రం 2.45
కాకినాడ	ఉదయం 5.00, మధ్యాహ్నం 1.00
ద్వారకాతిరుమల	ఉదయం 5.30
అశ్వారావుపేట	ఉదయం 7.30
మచిలీపట్నం	ఉదయం 6.30, మధ్యాహ్నం 1.30
జంగారెడ్డిగూడెం	ఉదయం 5.00
కమలాపురం	ఉదయం 4.00, మధ్యాహ్నం 2.15
సత్తుపల్లి	ఉదయం 4.00, 5.15
నాగాయలంక	మధ్యాహ్నం 1.45

రాజమండ్రి(ఉదయం 5 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ప్రతి అరగంటకు ఒక సర్వీస్)

ఏలూరు (ఉదయం 5 గంటల నుంచి రాత్రి 8 గంటలకు ప్రతి అరగంటకు ఒక సర్వీస్)



విద్యార్థులకు మార్గదర్శక పుస్తకాలు అందజేస్తున్న జడ్పీటీసీ నాగరాజు

విద్యా వికాసానికి అధిక ప్రాధాన్యత

మొగల్తూరు, జనవరి 6: విద్య వికాసానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని జడ్పీటీసీ గుబ్బల నాగరాజు తెలిపారు. శనివారం ముత్యాలపల్లి బండి ముత్యాలమ్మ ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన వంట షెడ్డును ఆయన ప్రారంభించారు. అనంతరం పదో తరగతి విద్యార్థులకు మార్గదర్శక గైడ్‌లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజనతో ఆర్థిక పరిస్థితి లోటులో ఉన్నప్పటికీ అంగన్‌వాడీ స్థాయి నుంచి పోస్ట్ గ్రాడ్యుషన్ వరకు విద్యార్థులకు అవసరమయ్యే అధునాతన వసతులను సీఎం చంద్రబాబు కల్పిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం విధ్య, వికాసంకు అందిస్తున్న ప్రోత్సాహకాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత ఫలితాలు సాధించాలన్నారు. పదో తరగతి విద్యార్థులు ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా చదివితే మండలంలో నూరుశాతం ఫలితాలు సాధించవచ్చని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు బాలా నాగమణి, ఉపాధ్యాయులు చింతపల్లి కృష్ణమోహన్, దొంగ చింతయ్య, ఆరోగ్యకమిటీ ఛైర్మన్ రాయుడు లక్ష్మణరావు, టీడీపీ నాయకులు పాలా రాంబాబు, కొల్లాటి బాలకృష్ణ, దొంగ శ్రీను, నాగిడి భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ

నరసాపురం రూరల్, జనవరి 6 : పట్టణానికి చెందిన సూర్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో నరసాపురం, మొగల్తూరు మండలాల్లో ప్రభుత్వ స్కూళ్లలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షల మెటీరియల్‌ను పంపిణీ చేస్తున్నామని కరస్పాండెంట్ ఘంటశాల బ్రహ్మజీ తెలిపారు. నరసాపురం మండలంలోని తూర్పుతాళ్ళు, ఎల్‌బీచర్ల, సీతారాంపురం, మొగల్తూరు, కేపీపాలెం, కొప్పర్రు, శేరేపాలెం స్కూళ్లలో చదువుతున్న విద్యార్థులకు ఆంగ్ల, గణితం, సైన్సు సబ్జెక్టులకు సంబంధించిన స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తామన్నారు. పరీక్షలకు ఏవిధంగా చదవాలి అన్న దానిపై కూడా అవగాహన కల్పిస్తామని అన్నారు.ఇప్పటికే స్కూళ్లలో పరీక్షల నిర్వహణపై అవగాహన సదస్సులు నిర్వహించామన్నారు.

నేడు పీఎంలంకలో దంత వైద్య శిబిరం

నరసాపురం రూరల్, జనవరి 6 : పెద్దమైనివానిలంకలోని పంచాయతీ కార్యాలయం వద్ద రవిరాజా దంతవైద్య శాల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని డాక్టర్ ఉదయిని తెలిపారు. దంత పరీక్షలతో పాటు పళ్ళు తీయడం, దంత సంరక్షణపై అవగాహన కల్పిస్తామన్నారు ఉచితంగా మందులు, పిల్లలకు పేస్ట్‌లు పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమానికి సీనియర్ దంత వైద్యుడు రవిరాజా విచ్చేస్తారన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వైసీపీ మత్స్యకార సంఘ నాయకులు

మత్స్యకారులను దూషించడం తగదు

మొగల్తూరు, జనవరి 6 :ఎన్నికల్లో ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మత్స్యకారులను దూషించడం తగదని మొగల్తూరు మండల వైసీపీ మత్స్యకార సంఘ నాయకులు కర్రి ఏసుబాబు అన్నారు. శనివారం మొగల్తూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మత్స్యకారులను ఎస్సీ, ఎస్టీ జాబితాలో చేర్చాలని పది రోజులుగా వారంతా నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్నారన్నారు. శుక్రవారం జన్మభూమి కార్యక్రమంలో పాల్గొనేందుకు విశాఖ వెళ్లిన చంద్రబాబును కలుసుకుని వినతిపత్రం ఇచ్చేందుకు ప్రయత్నించగా సీఎం చంద్రబాబు దూషించారన్నారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో మత్స్యకారులను ఎస్సీ, ఎస్టీ జాబితాల్లో చేర్చారని ఆంధ్ర రాష్ట్రంలోనూ చేర్చాలని డిమాండ్ చేశారు. సమస్యను పరిష్కరించాల్సిన ముఖ్యమంత్రి మత్యకారులను దూషించడం తగదన్నారు. సమావేశంలో రేవు రాంబాబు, కొపనాతి శ్రీను, మోకా శ్రీను, తిరుమాని పెద్దిరాజు, యాకోబు ఆండ్రాజు బాలరాజు, తిరుమాని ఏడుకొండలు, కాప్పాడ నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేయాలి

నరసాపురం రూరల్, జనవరి 6: పంచాయతీలకు బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేయడం వలన తాము ఇబ్బందులు పడుతున్నామని, ఈ విధానాన్ని రద్దు చేయాలని వైఎస్ పాలెం సర్పంచ్ రంగారావు మంత్రి లోకేష్‌కు వినతిపత్రం అందజేశారు. శుక్రవారం రాత్రి జన్మభూమి కార్యక్రమానికి విచ్చేసిన లోకేష్‌కు సమస్యను వివరించారు. బయోమెట్రిక్‌తో సమావేశాలు నిర్వహించాలన్నా, అభివృద్ధి పనులు చేయాలన్నా కష్టమవుతోందన్నారు.

అటూ....ఇటూ...

హెటెరో డ్రగ్స్‌లో నియామకాలు

ఏలూరు ఎడ్యుకేషన్, జనవరి 6 : హెటెరో డ్రగ్స్ ప్రైవేటు లిమిటెడ్ (హైదరాబాద్)లో ఉద్యోగ నియామకాలకు నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో సీఆర్‌ఆర్ అటామనస్ కళాశాలకు చెందిన 35 మంది విద్యార్థులు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ వీవీఎస్ ప్రసాద్ తెలిపారు. ప్రాంగణ ఎంపికల రాత పరీక్షలకు 120 మంది హాజరుకాగా వీరిలో 35 మంది డ్రగ్స్ ఉత్పాదక, క్వాలిటీ కంట్రోల్ విభాగాల్లో ఉద్యోగాలు పొందారు.

విచారణ జరపాలని డీఎస్పీకి వినతి

నరసాపురం, జనవరి 6 : మెగా ఆక్వా ఫ్యాక్టరీని జన నివాసాల మధ్య నుంచి తరలించాలంటూ రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌కు వినతిపత్రం అందించేందుకు ప్రయత్నించిన ఆరేటి సత్యవతిని పోలీసులు అరెస్టు చేయడాన్ని ఐద్వా సంఘం తీవ్రంగా ఖండించింది. ఆమెను శుక్రవారం రాత్రి వరకు పోలీస్‌స్టేషన్‌లో ఉంచడం దారుణమన్నారు. దీనిపై విచారణ నిర్వహించాలంటూ శనివారం ఐద్వా ఆధ్వర్యంలో డీఎస్పీ ప్రభాకర్‌బాబుకు వినతిపత్రం అందించారు కార్యక్రమంలో పి. పూర్ణ, పి.విమల, కె.లక్ష్మి, భవాని, సత్యవతి ఉన్నారు.

సంక్షిప్తంగా

సంక్రాంతికి 22 స్పెషల్ బస్సులు

నరసాపురం, జనవరి 6 : సంక్రాంతి రద్దీని పురస్కరించుకుని నరసాపురం డిపో నుంచి 22 స్పెషల్ సర్వీసులు నడుపుతున్నట్లు డీఎం మూర్తి చెప్పారు. హైదరాబాద్ నుంచి పండుగకు వచ్చే ప్రయాణికుల కోసం ఈనెల 10వ తేదీ నుంచి 13 వరకు ఈ సర్వీసులు నడుస్తాయన్నారు. ప్రతి రోజు రెగ్యులర్ సర్వీసులు ఐదు కాకుండా అదనంగా డిమాండ్‌ను బట్టి రోజుకు మూడు నుంచి నాలుగు సర్వీసులు చొప్పున నడుపుతామన్నారు. ఈ సర్వీసులను బీహెచ్ఈఎల్ నుంచి బయలుదేరతాయన్నారు. అందులో 10న మూడు, 11న నాలుగు, 12న ఆరు, 13న మూడు సర్వీసులు ఉన్నాయన్నారు. ఇక 15 నుంచి నరసాపురం డిపో నుంచి స్పెషల్ సర్వీసులు వేశామన్నారు. రెగ్యులర్ సర్వీసులు ఐదు కాకుండా 15న నాలుగు స్పెషల్ సర్వీసులు, 16, 17, 18 తేదీల్లో ప్రతి రోజు హైదరాబాద్‌కు నాలుగు నుంచి ఆరు చొప్పున స్పెషల్ సర్వీసులు వేశామని, వీటికి అడ్వాన్స్ రిజర్వేషన్ సదుపాయం కల్పించామన్నారు.

కోవెల గుడికి పోటెత్తిన భక్తులు

నరసాపురం టౌన్, జనవరి 6 : పట్టణంలోని ఆదికేశవ ఎంబర్‌మన్నార్ (కోవెల గుడి) ఆలయం శనివారం భక్తులతో పోటెత్తింది. సంక్రాంతిని పురస్కరించుకుని గతనెల 15వ తేదీ నుంచి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు జరుగుతున్నాయి. శనివారం ఉత్సవాలను తిలకించేందుకు దూర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చారు. ఇటు దేవాదాయశాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న దివ్య దర్శనం భక్తులు స్వామివారిని దర్శించుకునే వారిలో ఉన్నారు. స్వర్ణాంధ్ర విద్యార్థులు కూడా ఆలయాన్ని సందర్శించారు. ఆలయ ఛైర్మన్ పుప్పాల కృష్ణారావు, ఈవో రామకృష్ణంరాజు, వేదపండితులు రామ్మోహన్‌చార్యులు ఉన్నారు.

రైతు బజారులో ధరలు

కిలోల్లో	రూ.
టమాట	14-00
వంకాయలు	20-00
బెండ	39-00
పచ్చిమిర్చి	32-00
కాకరకాయ	36-00
బీరకాయలు	39-00
క్యారెట్	50-00
బంగాళదుంప	15-00
ఉల్లి	28 నుంచి 40
చిక్కుడు	30-00
బీట్‌రూట్	30-00

సినిమా గైడ్ :

నరసాపురం :

అన్నపూర్ణ	ఒక్కక్షణం
రాజరాజేశ్వరి	హలో
కనకదుర్గ	ఎంసీఏ

మొగల్తూరు :

శ్రీదేవి జానకి	ఎంసీఏ
శ్రీదేవి జానకి మినీ	ఒక్కక్షణం

సంక్రాంతి ఆఫర్లు

» మార్కెట్‌లో కస్టమర్లను ఆకర్షించేందుకు భారీ మేళాలు

» ఆదివారం వస్తే చాలు.. మార్కెట్‌లో సందడే.. సందడి

నరసాపురం, జనవరి 6 : మార్కెట్‌లో సంక్రాంతి ఆఫర్ల సందడి నెలకొంది. పండుగకు దుస్తులు కొనే ప్రజలను ఆకర్షించేందుకు వ్యాపారులు మేళాలు నిర్వహిస్తున్నారు. ఆదివారం వస్తే చాలు.. మార్కెట్‌లో సందడే... సందడి. చిన్నస్థాయి నుంచి పెద్ద దుకాణాల వరకు టెంట్‌లు వేసి ఆఫర్లను ప్రకటిస్తున్నారు. రెడీమేడ్ నుంచి చీరల వరకు ఈ మేళాలో విక్రయిస్తున్నారు. దీనికి భారీ ప్రచారాన్ని చేపడుతున్నారు. ముందు రోజు నుంచి పట్టణంలో మైక్ ప్రచారం చేస్తున్నారు. దీంతో ఏ దుకాణం వద్ద చూసినా.. కస్టమర్ల సందడే కనిపిస్తుంది. కొందరు వ్యాపారులు చిన్న పిల్లల రెడీమేడ్ దుస్తులు ఏదైనా సరే రూ. 100 అంటూ అమ్ముతున్నారు. ఇందులో ఐదేళ్ల నుంచి 10 ఏళ్ల లోపు పిల్లల వస్త్రాలు, టీ-షర్ట్‌లు, ప్యాంట్‌లు ఉంటున్నాయి. ఈ తరహా వ్యాపారంలో ఎక్కువగా పాత సరుకే ఉంటుంది. పండుగకు కొత్త స్టాక్ తీసుకొచ్చే ముందు ఈ తరహా మేళాలను కొందరు వ్యాపారులు నిర్వహిస్తున్నారు. దీని వల్ల పాపునకు ప్రచారంతో పాటు పాత సరుకు కూడా పూర్తిస్థాయిలో అయిపోతోంది. ఇక పేరుగాంచిన దుకాణాదారులు కూడా కొంత పాత సరుకును కలిపి వారం వారం డిస్కౌంట్ ఆఫర్లతో అమ్మకాలు జోరుగా సాగిస్తున్నారు. దీన్ని తట్టుకునేందుకు స్థానిక వ్యాపారులు కూడా కస్టమర్లను అటువైపు వెళ్లనివ్వకుండా ఈ తరహా మేళాలను ఆదివారం సమయాల్లో నిర్వహిస్తుండడం గమనార్హం. ఇటు చెప్పుల వ్యాపారులు కూడా క్లియరింగ్ సేల్స్ పేరిట పాత సరుకును అమ్మేందుకు ఈ తరహా వ్యాపారాలు నిర్వహిస్తున్నారు.



డిస్కౌంట్ మేళాలో రెడీమేడ్ దుస్తులను కొనుగోలు చేస్తున్న ప్రజలు

కస్టమర్లను ఆకర్షించేందుకే మేళాలు

కస్టమర్లను ఆకర్షించేందుకే పండుగ సమయాల్లో ఈ తరహా మేళాలను నిర్వహిస్తున్నాం. తక్కువ లాభాలను ఆశించి నాణ్యమైన సరుకును తక్కువ ధరకు విక్రయిస్తున్నాం. అన్ని రకాల వైరటీ వస్త్రాలు ఉండడంతో ఆదివారం అమ్మకాలు బాగుంటున్నాయి.

- సాయినాథ్ ప్రసాద్, వస్త్ర వ్యాపారి





మహిళలకు చెక్కును అందిస్తున్న కాపు కార్పొరేషన్ చైర్మన్ రామాంజనేయులు, ఎమ్మెల్యే బండారు

రాష్ట్రాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

» కాపు కార్పొరేషన్ చైర్మన్ రామాంజనేయులు

నరసాపురం టౌన్, జనవరి 6 : రాష్ట్రాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం అని, రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే దిశగా సీఎం చంద్రబాబు నాయుడు నిరంతరం కష్టపడుతున్నారని కాపు కార్పొరేషన్ చైర్మన్ రామాంజనేయులు అన్నారు. శనివారం పట్టణంలోని లెనిన్ హైస్కూల్లో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. మూడేళ్ళకాలంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమాలను ప్రజలకు వివరించారు. అన్ని శాఖల అధికారులు ఉన్నందున తమ సమస్యలను వివరించి వాటిని పరిష్కరించుకోవాలన్నారు. ఎమ్మెల్యే మాధవనాయుడు మాట్లాడుతూ పేదరికాన్ని నిర్మూలించాలనే లక్ష్యంతో ప్రభుత్వ పాలన జరుగుతుందన్నారు. సమస్యలు లేని నియోజకవర్గంగా తీర్చిదిదుతామన్నారు. అనంతరం డ్వాక్రా మహిళలకు రుణాలు, లబ్ధిదారులకు చంద్రన్న కానుకలను అందించారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఛైర్‌పర్సన్ రత్నమాల, కౌన్సిలర్లు జక్కం సుధారాణి, కామన బుజ్జి, అబిదా సుల్తాన, శశిదేవి, భరత లక్ష్మణరావు, టీడీపీ నాయకులు కొప్పాడ రవి, గుగ్గిలపు దర్శ, జక్కం శ్రీమన్నారాయణ, కొల్లు పెద్దిరాజు, అంబటి ప్రకాష్, రాయుడు శ్రీరాములు, పతివాడ మార్కండేయులు, కోరాడ పాపారావు, జక్కం కాశి, సీపీఐ నాయకులు ఆరేటి మృత్యుంజయరావు పాల్గొన్నారు.




బాధితులకు బియ్యం పంపిణీ చేస్తున్న డీఎస్పీ ప్రభాకర్‌బాబు

అగ్ని బాధితులకు నిత్యావసరాలు పంపిణీ

నరసాపురం, జనవరి 6 : ఇటీవల పట్టణంలోని కొత్త కాలనీలో జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితులకు చిన్నమామిడిపల్లి ప్రాంతానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి బళ్ల వాసు బాసటగా నిలిచారు. శనివారం 13 మంది బాధితులకు ఆయన 25 కేజీల బియ్యం, నిత్యావసర వస్తువులు, వస్త్రాలు కొనుగోలు చేశారు. వీటిని డీఎస్పీ ప్రభాకర్‌బాబు, సీఐ సుబ్బారావు, ఎస్ఐ చంద్రశేఖర్ చేతుల మీదుగా బాధితులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ నిత్యావసర సరుకులు అందించిన వాసుని అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పోలీసు సిబ్బందితో పాటు సీఐటీయూ నాయకులు పొన్నాడ రాము తదితరులు ఉన్నారు.

‘మత్స్యకారులపై సీఎం వ్యాఖ్యలు దారుణం’

నరసాపురం టౌన్, జనవరి 6 : విశాఖలో ఆందోళన చేస్తున్న మత్స్యకారుల్ని ఉద్దేశించి సీఎం చంద్రబాబు చేసిన వ్యాఖ్యలకు తక్షణం క్షమాపణ చెప్పాలని వైసీపీలోని మత్స్యకార సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శనివారం మాజీ ఎమ్మెల్యే ముదునూరి నివాసంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి బర్రెశంకర్, మల్లాడి బుజ్జి, తిరుమాని నాగరాజు మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రభుత్వం మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చే విషయాన్ని పరిశీలిస్తానని హామీ ఇచ్చిందన్నారు. దీన్ని అమలు చేయాలని విశాఖకు చెందిన మత్స్యకారులు గత 11 రోజులుగా ఆందోళన చేస్తున్నారన్నారు. వీరి సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం వీరిని ఉద్దేశించి ఖబడ్దార్ అంటూ ప్రస్తావించడాన్ని తీవ్రంగా ఖండించారు. దీనికి క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో రానున్న రోజుల్లో సత్తా చూపిస్తామన్నారు. సంఘం నాయకులు వాతాడి రమేష్, వల్లభుని చంద్రశేఖర్, అద్దంకి ఏసు, చింతా శ్రీనువాసవిష్ణు, షైలా రామకృష్ణ, దుర్గా మహేశ్వరరావు పాల్గొన్నారు.



కమిషనర్ వాణీమోహన్‌కు బొకే అందిస్తున్న నాయకులు

కమిషనర్ వాణీమోహన్‌కు కలిసిన టీడీపీ నాయకులు

నరసాపురం, జనవరి 6 : రాష్ట్ర పురావస్తు, మ్యూజియంల శాఖ కమిషనర్ వాణీమోహన్‌ను శనివారం టీడీపీ నాయకులు మార్యదపూర్వకంగా కలిశారు. వీరిలో జిల్లా మత్స్యకార సహకార సంఘం అధ్యక్షుడు అండ్రాజు చల్లారావు, మత్స్యకార సంఘం నాయకులు మాల్లాడి పెద్దిరాజు, టీడీపీ నాయకులు సుభాష్ ఉన్నారు. గతంలో జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన సమయంలో మత్స్యకారుల సంక్షేమానికి ప్రతిపాదించి పెండింగ్ పెట్టిన పనులను అమలు జరిగేలా చూడాలని అండ్రాజు చల్లారావు కమిషనర్‌ను కోరారు.



విద్యార్థులను అభినందిస్తున్న స్కూల్ యాజమాన్యం

అబాకస్‌లో ‘భాష్యం’ ప్రతిభ

నరసాపురం టౌన్, జనవరి 6 : ఇటీవల భీమవరంలో నిర్వహించిన అబాకస్ జోనల్ స్థాయి పోటీ పరీక్షల్లో పట్టణంలోని భాష్యం స్కూల్‌కు చెందిన ఐదుగురు విద్యార్థులు బహుమతులు సాధించినట్లు ఆ స్కూల్ ప్రిన్సిపాల్ ఆంజనేయులు తెలిపారు. వీరిలో లోకేశ్వరావు, సాయిగణేష్, రామసతీష్, హర్షిత, నందన్ ఉన్నారన్నారు. ముగ్గురు మూడు స్థాయిలో జరిగిన పోటీల్లో ప్రథమ, ద్వితీయస్థాయిలో నిలిచారన్నారు. వీరిని శనివారం స్కూల్ ఇన్‌చార్జి బి.స్వాతి, ఈ. ఎస్తేర్ అభినందించారు.

ఉత్సాహంగా ఫుడ్ ఫెస్టివల్

పాలకొల్లు అర్బన్, జనవరి 6: స్థానిక డీఎన్ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం కామర్స్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థినులు ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. వారు స్వయంగా తయారు చేసిన తినుభండారాలను, ఫ్యాన్సీ, అల్లికలు ప్రదర్శించారు. ప్రదర్శనను ప్రిన్సిపాల్ డాక్టర్ సి. నాగమణి ప్రారంభించారు. కామర్స్ విభాగం హెడ్ ఎస్. లక్ష్మి పర్యవేక్షించారు. విద్యార్థినులు రంగురంగుల ముగ్గులు వేయడంతో పాటు భోగి మంటలను వేసి సంక్రాంతి శోభను తీసుకువచ్చారు. న్యాయవాది డాక్టర్ దశిక శేషగిరి రావు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధే తెలుగుదేశం పార్టీ ధ్యేయం

- ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు
- డ్వాక్రా మహిళలకు రుణాల పంపిణీ

పాలకొల్లు రూరల్, జనవరి 6: డ్వాక్రా మహిళలను అన్ని రంగాల్లో ఉన్నతులుగా తీర్చిదిద్ది వారిని ఆర్థికంగా అభివృద్ధి చేయడమే తెలుగుదేశం ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. శనివారం మండలంలోని భగ్గేశ్వరం గ్రామంలో మాఊరు-జన్మభూమి సభ జరిగింది. ఈ సభకు సర్పంచ్ కొయ్యే చిన మాణిక్యం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సీమంతాలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే రామానాయుడు మాట్లాడుతూ మహిళలకు డ్వాక్రా రుణాలు మంజూరు చేసి అనేక వృత్తి నైపుణ్యతలో శిక్షణ ఇచ్చి అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. అలాగే మహిళలకు రాజకీయాల్లో రిజర్వేషన్లు కల్పించి వారిని ప్రజా ప్రతినిదులుగా చేసిన ఘనత సీఎం చంద్రబాబుదేనని అన్నారు. జన్మభూమి సభలు ద్వారా గ్రామస్థాయిలో సమస్యలు తెలుసుకుని ప్రణాళిక బద్దంగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని



పాలకొల్లులో డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాలు అందిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ నిమ్మల

తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ పెన్మెత్స శ్రీదేవి, ఎంఈవో రంగరాజు, కార్యదర్శి ఆకుల భాస్కరరావు, టిడిపి నాయకులు దొంగ బాబాయ్, కొయ్యే లక్ష్మణరావు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధే ధ్యేయం

పాలకొల్లు టౌన్, జనవరి 6: మహిళల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే రామానాయుడు అన్నారు. శనివారం పాలకొల్లు పట్టణం లో 25, 26 వార్డుల్లో కౌన్సిలర్ పెచ్చెట్టి బాబు, సిహెచ్ అశోక్ కుమార్ అధ్యక్షతన జరిగిన గ్రామ సభల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హతకలిగిన వారు పింఛన్లు, రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా వడ్డీలేని రుణ పత్రాలు డ్వాక్రా గ్రూపులకు అందజేశారు. కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ వల్లభు, వైస్ చైర్మన్ రోజారమణి, పలువురు కౌన్సిలర్లు, కమిషనర్ రామ్మోహన్‌రావు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

బడుగుల సంక్షేమమే ధ్యేయం

యలమంచిలి, జనవరి 6: బడుగు వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే రామానాయుడు అన్నారు. ఇలపకుర్రు, కొంతేరు గ్రామాల్లో శనివారం జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమాల్లో ఆయన మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందాలన్నదే సీఎం ధ్యేయమన్నారు. రాష్ట్ర విభజన జరిగి రాష్ట్రం లోటుబడ్జెట్‌లో ఉండడంతో సీఎం చంద్రబాబు నాయుడు ఏం అభివృద్ధి చేస్తారని ప్రతిపక్షాలు విమర్శలు చేశాయని నేడు జరుగుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలుచూసి చూసి ఓర్వలేక పోతున్నారన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సీమంతాలు నిర్వహించారు. ఎంపీపీ బొప్పన సుజాత, జడ్పీటీసీ బోణం నాని, సర్పంచ్‌లు చిలుకూరి కుమార దత్తాత్రేయ వర్మ, హిమబిందు, ఏఎంసీ వైస్ చైర్మన్ చిట్టూరి ఆంజనేయులు, పార్టీ గ్రామ నాయకులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా



బోడపాటి నాగమణి

పింఛను రాకున్నా ఇస్తున్నట్టు నమోదు!
కంప్యూటర్ లీలలతో వెతలు

యలమంచిలి, జనవరి 6: ప్రభుత్వం పింఛన్ మంజూరు చేసి ఇవ్వకపోయినా ఇస్తున్నట్టు కంప్యూటర్‌లో చూపించడంతో పింఛన్‌కు అర్హుడైన తన భర్త దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం లేకుండా పోయిందని దొడ్డిపట్లకు చెందిన బోడపాటి నాగమణి ఆవేదన వ్యక్తం చేసింది. తాను దొడ్డిపట్ల గ్రామంలోని దుర్గా శ్రీనివాసా గ్రూపులో డ్వాక్రా మహిళగా కొనసాగుతున్నానని, తన భర్త సూర్యనారాయణకు 68 సంవత్సరాలు వచ్చి, వృద్ధాప్యంతో పింఛను కోసం దరఖాస్తు చేసుకోగా తనకు పింఛను ఇస్తున్నట్లు కంప్యూటర్ చూపిస్తోందని, దీంతో తన భర్త పింఛన్ కోల్పోతున్నాడని నిజానికి తాను ఏ పింఛన్ పొందడం లేదని, సంబంధిత అధికారులు తన రేషన్ కార్డు కంప్యూటర్‌లో తప్పులను సరిచేసి తనకు న్యాయం చేయాలని నాగమణి కోరుతోంది.

'బస్ బే' ఏర్పాటుతో ప్రజలు హర్షం

పాలకొల్లు టౌన్, జనవరి 6: పట్టణంలో ఆర్ అండ్ బి శాఖ బస్‌బేలు ఏర్పాటు చేయడంతో ప్రయాణీకులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ఫైర్ స్టేషన్ సెంటర్‌లోను, పూలపల్లి మిషన్ ఆసుపత్రి మలుపువద్ద బస్‌బేలు ఏర్పాటు చేశారు. నగర స్థాయిలోను, జాతీయ రహదారుల తరహాలోను బస్‌బేలు ఏర్పాటుచేయడంతో బస్సులు కోసం ఎదురుచూసే ప్రయాణికులు నిర్భయంగా నిలుచునేందుకు వీలుగా ఉంది. ఇరుకు రోడ్లు కావడంతో మలుపులు వద్ద భారీ వాహనాలు మీద నుంచి వెళ్తాయనే భయంతో బిక్కుబిక్కుమంటూ తాము బస్సు కోసం వేచియుండే పరిస్థితులు నుంచి బస్‌బే ఏర్పాటుతో దూరమయ్యాయని ప్రయాణికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

సినిమాలు

పాలకొల్లు :

శ్రీ అన్నపూర్ణ	హలో
శ్రీనివాస	ఆక్సిజన్
శ్రీనివాస మినీ	టూ కంట్రీస్
శ్రీనివాసా డిజిటల్	10 (టెన్)
రంజని	సప్తగిరి ఎల్ఎల్‌బీ
అడబాల 1	ఎంసీఏ
అడబాల 2	మళ్లీ రావా..
మారుతి	ఒక్క క్షణం



మహిళలతో కలిసి ర్యాలీ చేస్తున్న దృశ్యం

పోలవరానికి కేంద్ర నిధులివ్వాలి

- కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి అర్జునరావు
- రఘువీరా పాదయాత్రకు మద్దతుగా పాలకొల్లులో పాదయాత్ర

పాలకొల్లు అర్బన్, జనవరి 6: రాష్ట్రానికి ఆర్థిక భారం లేకుండా కేంద్రమే పోలవరం ప్రాజెక్టుకు పూర్తిస్థాయిలో నిధులు అందించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కొలుకులూరి అర్జునరావు అన్నారు. ఈ నెల 7 నుంచి పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి ధవళేశ్వరం నుంచి పోలవరం వరకూ చేపట్టిన మహా పాదయాత్రకు మద్దతుగా అర్జునరావు ఆధ్వర్యంలో శనివారం లాకుల వద్ద ఉన్న సర్ ఆర్థర్ కాటన్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, పార్టీ కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించారు. డిప్యూటీ తహసీల్దార్ సోమేశ్వరరావుకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా అర్జునరావు మాట్లాడుతూ 2019 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలని, పోలవరం నిర్వాసితులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని, ప్రాజెక్టు పనుల్లో పూర్తి నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కోరారు. 7న ధవళేశ్వరంలో రఘువీరా రెడ్డి మహా పాదయాత్ర ప్రారంభ కార్యక్రమంలో పాండిచ్చేరి సీఎం వై. నారాయణ స్వామి పాల్గొంటారని 10న పోలవరంలో జరిగే ముగింపు కార్యక్రమంలో పార్లమెంట్‌లో ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున ఖర్గే పాల్గొంటారని తెలిపారు.

నేడు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

పాలకొల్లు టౌన్, జనవరి 6: ఆదివారం స్థానిక లయన్స్ కమ్యూనిటీ హాల్‌లో మాణిక్య మహోత్సవం పేరిట 1977 బీకాం బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరగనున్నట్టు పూర్వ విద్యార్థులు భూపతిరాజు విశ్వనాథరాజు, చక్కా సుభాష్‌చంద్ర ఆర్యలు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమ్మేళనానికి పూర్వ విద్యార్థులు కుటుంబ సభ్యులతో పాల్గొంటారని ఆదివారం ఉదయం 8:30గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న వైసీపీ నియోజకవర్గ కన్వీనర్ నాగబాబు

అసంపూర్తి నిర్మాణాలకే ప్రారంభాలా?

- వైసీపీ కన్వీనర్ గుణ్ణం నాగబాబు

పాలకొల్లు రూరల్, జనవరి 6: జన్మభూమి- మాఊరు ప్రచారానికే తప్ప ప్రజలకు ఒరిగేది ఏమీ లేదని పాలకొల్లు నియోజకవర్గ వైసీపీ కన్వీనర్ గుణ్ణం నాగబాబు అన్నారు. శనివారం పార్టీ నాయకులతో కలసి విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ జన్మభూమి కమిటీలతో సామాన్యులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని నాగబాబు ఆరోపించారు. నియోజకవర్గంలో 18 పంచాయతీ భవనాలు నిర్మించినట్టుగా మంత్రి లోకేష్‌తో శుక్రవారం ప్రారంభోత్సవాలు చేయించారని అయితే నిజానికి పంచాయితీ భవనాల నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్నాయని విమర్శించారు. అలాగే ఇప్పటి వరకు నియోజకవ్గంలో చాలా గ్రామాల్లో ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకంలో అర్హులు ఇల్లులు నిర్మించుకున్నప్పటికీ బిల్లులు చెల్లించలేదని ఆరోపించారు. కార్యక్రమంలో విప్పర్తి ప్రభాకర్, పొత్తూరి బుచ్చిరాజు, ఖండవల్లి వాసు కర్ణి జోగయ్య, కోరాడ శ్రీను, కమ్మిలి ప్రసాదరాజు, పంబ బాలాజీ ఆరేపల్లి సింహాద్రి, మన్నె కోటేశ్వరరావు, రుద్రరాజు రామచంద్రరాజు, కలిదిండి సత్యనారాయణరాజు, దండు తిరుపతిరాజు, మన్నె కోటేశ్వరరావు, ఉచ్చుల స్టాలిన్, అంబటి శేషగిరి పాల్గొన్నారు.

ఆధ్యాత్మికత పెంపొందించాలి

పాలకొల్లు టౌన్, జనవరి 6: ప్రజల్లో ఆధ్యాత్మికతను పెంపొందించడానికి అంతా కృషి చేయాలని వైసీపీ నియోజకవర్గ నాగబాబు అన్నారు. స్థానిక రామాలయం వద్ద ముక్కోటి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన శనివారం భారీ అన్న సమారాధనను ఆయన ప్రారంభించారు.

విద్యార్థుల జీవితాలతో ఆటలా: తాతాజీ

విద్యార్థుల జీవితాలతో ఆడుకోవడం తగదని మున్సిపల్ ఫ్లోర్ లీడర్ యడ్ల తాతాజీ అన్నారు. శనివారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ మంత్రి లోకేష్ పర్యటన సందర్భంగా మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యార్థులను పూలు చల్లేందుకు రోడ్లపై నిలుచోపెట్టడం తగదన్నారు.

సర్వేతో సరిహద్దు తగాదాలకు చెక్

పాలకొల్లు టౌన్, జనవరి 6: సరిహద్దు తగాదాలు సర్వేతోనే తీరతాయని మున్సిపల్ కమిషనర్ ఎ.రామ్మోహనరావు అన్నారు. స్థానిక 17వ వార్డులోని అచ్చుగొట్లపాలెంలో రెండు కుటుంబాలు డ్రయినేజీ ఉన్న స్థలం తమదంటే తమదని వాదులాడుకుంటూ మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్ళారు. దీంతో శనివారం వివాదాస్పద స్థలాన్ని కమిషనర్ రామ్మోహన్‌రావు పరిశీలించి స్థలం పురపాలక సంఘానిది కావచ్చునని, సర్వే చేసి సరిహద్దులు తెలుస్తామని దీంతో తగాదాకు తెరపడుతుందన్నారు.

పనుల్లో జాప్యం.. నాణ్యతకు తిలోదకాలు

- అప్పుడే దిగబడిపోతున్న టైల్స్
- పట్టించుకోని అధికారులు
- సుందరీకరణ పూర్తయ్యేదెన్నడో?

పాలకొల్లు టౌన్, డిసెంబర్ 25: పట్టణంలో రోడ్లపై పార్కింగ్ ప్రాంతాన్ని టైల్స్ అమర్చి కొత్త అందాలు తెచ్చేందుకు ప్రజా ప్రతినిధులు ప్రయత్నించారు. అయితే టెండరు దక్కించుకున్న కాంట్రాక్టరు మాత్రం ఆరు నెలలు కావస్తున్నా పనిని అసంపూర్తిగానే మిగిల్చారు. అంతేకాక కొన్ని ప్రాంతాల్లో అతికించిన టైల్స్ కుంగిపోయాయి. దీంతో నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జాప్యం జరుగుతున్నా అధికారులు ఉదాసీన వైఖరిని ప్రదర్శిస్తున్నారు.

ఆరు నెలలైనా అసంపూర్తిగా ...

ఈ ఏడాది జూలై నెలలో ఎమ్మెల్యే రామానాయుడు ఎంతో అట్టహాసంగా పార్కింగ్ టైల్స్ వేసేందుకు శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. రూ.50 లక్షల ఆర్ అండ్ బి నిధులతో ఆర్ అండ్ బి రోడ్డు నుంచి ఫుట్‌పాత్ వరకు పార్కింగ్ టైల్స్ వేసి పట్టణాన్ని సుందరంగా తీర్చి దిద్దాలనే లక్ష్యంతో టైల్స్ పనులకు టెండర్లు పిలిచారు. అయితే టెండరు దక్కించుకున్న కాంట్రాక్టరు మాత్రం ఆరు నెలలు కావస్తున్నా పనులు పూర్తి చేయలేదు.



పార్కింగ్ టైల్స్ క్రిందకు దిగిపోతున్న దృశ్యం

దిగబడిపోతున్న టైల్స్...

ఆరునెలలుగా పార్కింగ్ టైల్స్ పనులు నత్తనడకన సాగుతున్నాయి. అయితే పనులు ఒక పక్క నుంచి కాకుండా ఎక్కడ వీలు దొరికితే అక్కడ పూర్తి చేశారు. దీంతో పనులు పూర్తయిన కొన్ని ప్రాంతాల్లో టైల్స్ కిందకు దిగబడి పోవడం, అక్కడక్కడా టైల్స్ లేచిపోవడం జరిగింది. సంబంధిత అధికారులు మామూళ్ళ మత్తులో నాణ్యతకు తిలోదకాలు ఇచ్చారంటూ ప్రజలు విమర్శిస్తున్నారు.

ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు..

పట్టణాన్ని సుందరీకరించి పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలనే ప్రజా ప్రతినిధుల లక్ష్యాన్ని కొందరు అధికారులు నీరుగారుస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పార్కింగ్ టైల్స్ పనులు పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

సంక్షిప్తంగా

నేడు 5కె రన్..

పాలకొల్లు టౌన్, జనవరి 6: జన్మభూమి-మాఊరు కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం ఉదయం 9 గంటలకు స్థానిక గాంధీ బొమ్మల సెంటర్ నుండి 5కె రన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఎ. రామ్మోహన్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే రామానాయుడు, మున్సిపల్ చైర్మన్ వల్లభు నారాయణమూర్తి తదితరులు పాల్గొంటారని, అధికారులు, ప్రజలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కమిషనర్ ఆ ప్రకటనలో కోరారు.

సెలవుల్లో స్కూళ్లు తెరిస్తే చర్యలు చేపట్టాలి

పాలకొల్లు అర్బన్, జనవరి 6: సెలవు దినాల్లో స్కూళ్ళ నడిపే యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు దుర్గాప్రసాద్ డిమాండ్ చేశారు. స్థానిక సంఘ కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు పి దుర్గాప్రసాద్ హాజరై మాట్లాడారు. మండల ఎస్ఎఫ్ఐ నాయకుడు జి యుగంధర్ అధ్యక్షత వహించారు. దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ శెలవు దినాల్లో ప్రైవేట్ విద్యాసంస్థలు యదావిధిగా పాఠశాలలను నిర్వహిస్తున్నాయని, దీనిపై విద్యాశాఖాధికారులు పట్టనట్లు వ్యవహరించడం సరికాదని అన్నారు.

ఉచిత వైద్య సేవలను వినియోగించుకోవాలి

పాలకొల్లు టౌన్, జనవరి 6: వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని ఛాంబర్ అధ్యక్షుడు కొప్పు సత్యనారాయణ అన్నారు. శనివారం స్థానిక ఛాంబర్స్ డిగ్రీ కళాశాలలో సద్గురు నాన్నగారి సంస్మణార్థం ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ వైద్య శిబిరాలు ఆర్థిక స్థోమత లేనివారికి ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఏలూరు ఆశ్రం ఆసుపత్రి వైద్యులు సుమారు వెయ్యిమంది మంది రోగులకు పరీక్షలు నిర్వహించారు. వీరిలో 21 మందికి ఏలూరు ఆశ్రం ఆసుపత్రిలో శస్త్ర చికిత్సలు, మెరుగైన వైద్యం అందజేయనున్నారని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్షత్రియ సంక్షేమ పరిషత్ అధ్యక్షులు కనుమూరి రామకృష్ణంరాజు, కాస్మోకల్చరల్ క్లబ్ ట్రెజరర్ సూర్యనారాయణరాజు, కళాశాల కార్యదర్శి నారాయణమూర్తి, ప్రిన్సిపాల్ కెవి కృష్ణవర్మ, తదితరులు పాల్గొనగా ఈ శిభిరంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు బీవీ సత్యనారాయణ, వీ రామకోటేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.



సూర్యవరప్రసాద్‌కు కేక్ తినిపిస్తున్న మాలమహానాడు నాయకులు

మాలల నిజమైన నేత పీవీ రావు

పాలకొల్లు రూరల్, జనవరి 6: మాలల నిజమైన నేత పీవీ రావు అని ఆయన ఆశయ సాధన కోసం అంకితభావంతో కృషి చేస్తున్నామని పీవీ రావు మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు గుమ్మాపు సూర్యవరప్రసాద్ అన్నారు. శనివారం మండలంలోని వెలివెల గ్రామంలో గుమ్మాపు స్వగృహంలో మాల మహానాడు, అంబేద్కర్ యూత్ కమిటీల ఆధ్వర్యంలో గుమ్మాపు జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గుమ్మాపు కేక్ కట్‌చేసి మహిళలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు గుమ్మాపు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు మహిళా జిల్లా అధ్యక్షురాలు నక్కా మేరీ కేథరిన్, నాయకులు బద్దే శ్రీను, తోకల నాగేశ్వరరావు, తోకల రవికుమార్, చంద్రయ్య, గుమ్మాపు శ్రీరామూర్తి, ఉన్నమట్ల చిట్టిబాబు, పోతుమూడి రాజు, పి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య పరీక్షలు

పాలకొల్లు అర్బన్, జనవరి 6: స్థానిక ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ కళాశాల ఎన్ఎస్ఎస్ 1,2 యూనిట్ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా శిబిరాల్లో భాగంగా 5వ రోజు శనివారం పిల్లలకు ఉచిత వైద్య పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విటమిన్ లోపం, జలుబు, దగ్గు, జ్వరం, తదితర వ్యాధులకు గురైన చిన్నారులకు రూ. 30వేలు విలువగల మందులు, సిరప్‌లు అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఉచిత వైద్యసేవలు అందించి మందులు అందించిన సీపీడీసీ కార్యదర్శి డాక్టర్ బివి రాఘవయ్య (చిన్నపిల్లల వైద్యులు)ను ప్రత్యేకంగా అభినందించారు.

రుణాలు అందకున్నా కంగారు పడవద్దు

కాపు కార్పొరేషన్ చైర్మన్ రామానుజయ

పాలకొల్లు టౌన్, జనవరి 6: వెనుకబడిన కాపు యువకులందరికీ రుణాలు అందుతాయని కాపు కార్పొరేషన్ చైర్మన్ చలమలశెట్టి రామానుజయ అన్నారు. శనివారం స్థానిక 17వ వార్డులోని జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో రామానుజయ మాట్లాడుతూ కాపులకు కార్పొరేషన్ ద్వారా రుణాలు చంద్రబాబు వల్లనే సాధ్యమని అన్నారు. ఈ సందర్భంగా కాపు వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. ఆన్‌లైన్ జరిగినప్పటికీ రుణాలు అందని కాపు యువకులు కంగారు పడవద్దని, త్వరలోనే అందరికీ రుణాలు అందేలా చర్యలు తీసుకుంటామని రామానుజయ్య తెలిపారు.

కోడి పందాలు నిర్వహిస్తే చర్యలు

పాలకొల్లు టౌన్, జనవరి 6: కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని పట్టణ సీఐ బి కృష్ణకుమార్ తెలిపారు. హైకోర్టు ఆదేశాల ప్రకారం, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తహసీల్దార్ దాసి రాజు, పట్టణ సీఐ బి. కృష్ణకుమార్, ఎస్సై హెచ్ రెహ్మాన్‌లు జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ)గా ఏర్పడి శనివారం పట్టణ పరిసరాల్లో గత ఏడాది కోడి పందాలు నిర్వహించిన స్థలాలను పరిశీలించారు. అనంతరం పూలపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ నున్నబోయిన కళాజ్యోతి అధ్యక్షతన గతంలో కోడి పందాలు నిర్వహించిన వారితో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీఐ కృష్ణకుమార్ మాట్లాడుతూ కోడి పందాలు, గుండాట, పేకాట వంటి జూదాలు నిర్వహించిన వారిపై కేసులు నమోదు చేస్తామని, వారికి స్థలాలను ఇచ్చిన వారిపై కూడా కేసులు నమోదు చేస్తామన్నారు. ఇటువంటి అంసాఘీక కార్యకలాపాలకు పాల్పడితే ఏవిదమైన కేసులు, చర్యలు ఉంటాయో అవగాహన కల్పించామన్నారు. అదేవిధంగా సంక్రాంతి పండుగ రోజుల్లో కోడి పందాలు నిర్వహించే ప్రాంతాల్లో 144 సెక్షన్‌తోపాటు పోలీసు యాక్టు 30 అమలులో ఉంటుందని దీనిని గమనించి జూదాల జోలికి పోకూడదని హెచ్చరించారు.



మాట్లాడుతున్న పట్టణ సిఐ కృష్ణకుమార్

కోడికి కత్తులు కడితే కేసులు నమోదు

పాలకొల్లు రూరల్, జనవరి 6: సంక్రాంతి సందర్భంగా కోడి పందాల్లో ఎవరైనా కత్తులు కడితే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేస్తామని రూరల్ సీఐ కె రజనీకుమార్ హెచ్చరించారు. శనివారం స్థానిక రూరల్ పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ మండలంలోని కోడి పందాల్లో కత్తులు కట్టేవారిని అదుపులోకి తీసుకుని 20 కత్తులు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఉల్లంపర్రు సత్యసాయి కాలనీకి చెందిన పంతకాని చరణ్ రాజు వద్ద 10 కత్తులు, అలాగే గొల్లవాని చెరువుకు చెందిన నల్లి ఏసేబు వద్ద మరో 10 కత్తులు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగ సందర్భంగా కోడి పందాలు, పేకాట, గుండాట వంటి జూద క్రీడలకు ఎవరైనా పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులు ఆదేశాలు జారీచేసినట్లు రజనీకుమార్ తెలిపారు. దానిలో భాగంగానే ముందుగా కోడి పందాలు నిర్వహించే బరుల వద్ద ఎవరైతే కత్తులు కడుతారో వారిని గుర్తించి అదుపులోకి తీసుకుంటున్నామని సీఐ రజనీకుమార్ అన్నారు. సమావేశంలో రూరల్ ఎస్సై బీ ఆదిప్రసాద్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీఐ రజనీకుమార్

పోలవరం నియోజకవర్గం

సంప్రదాయ క్రీడలకు మొగ్గు చూపాలి

టి.నరసాపురం, జనవరి 6 : యువత సంప్రదాయ క్రీడల వైపు మొగ్గు చూపాలని టి.నరసాపురం ఎస్సై వి.రాంబాబు అన్నారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో పాఠశాల విద్యార్థులతో పాటు అప్పలరాజుగూడెం గురుకుల పాఠశాల, టి.నరసాపురం హైస్కూల్ విదార్థులకు కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత జూద క్రీడలకు స్వస్తి చెప్పి సంప్రదాయ క్రీడలను జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు బొర్రంపాలెంలో గ్రామస్తులతో అవగాహన సదస్సు నిర్వహించారు కార్యక్రమంలో హెచ్‌సీ పి.మహేశ్వరరావు, రైటర్ మహేష్ పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

విజిలెన్స్ తనిఖీల్లో రూ.4.16 లక్షలు వసూలు

జీలుగుమిల్లి, జనవరి 6 : జీలుగుమిల్లి సరిహద్దు రోడ్డు రవాణా చెక్‌పోస్టు వద్ద పలు శాఖల ఆధ్వర్యంలో శనివారం జరిగిన విజిలెన్స్ తనిఖీల్లో రూ.4.16 లక్షలు వసూలైనట్లు విజిలెన్స్ సీఐ ఎన్‌వీ భాస్కరరావు తెలిపారు. రహదారిపై వెళ్లే వాహనాల దస్త్రాల్ని అధికారులు పరిశీలించారు. కొన్నింటికి పన్ను అపరాధ రుసుం విధించారు. ఏఎంసీ ద్వారా రూ.1,96965, మోటారు వాహనాల ద్వారా రూ.2,16,660, అటవీశాఖ ద్వారా రూ.1000 వసూలైనట్లు వెల్లడించారు. తనిఖీల్లో ఏఎంవీఐ టి.రాంబాబు, ఏఎంసీ జూనియర్ మార్కెట్ సూపర్‌వైజర్ ఆర్‌వీ కళాధర్, ఎఫ్ఎస్‌వో వి.ధర్మారావు, సిబ్బంది రాఘవులు, శ్రీను, నాగేంద్ర పాల్గొన్నారు.

మాలమహానాడు అధ్యక్షుడిగా వరహాలరావు

కొయ్యలగూడెం, జనవరి 6 : మాలమహానాడు కొయ్యలగూడెం మండల అధ్యక్షుడిగా సరంగుల వరహాలరావు నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ కారెం శివాజీ నుంచి నియామక ఉత్తర్వులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాలల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. తనను ఈ పదవికి ఎంపిక చేసిన మాలమహానాడు జాతీయ ఉపాధ్యక్షుడు కర్రి భీమేశ్వరరావు, జాతీయ అధ్యక్షుడు శ్యామ్‌సుందర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యక్షుడిగా పల్లి సుబ్బారావు, గౌరవాధ్యక్షుడిగా కె.చంటియ్య, సెక్రటరీగా ఎం.సుదర్శనరావు, ట్రెజరర్‌గా ప్రవీణ్‌కుమార్ తదితరులను ఎంపిక చేసినట్టు ఆయన తెలిపారు. నూతన కమిటీని పలువురు అభినందించారు.

పోలవరం పూర్తి చేయాలి

కొయ్యలగూడెం, జనవరి 6 : పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం త్వరితగతిన పూర్తిచేసి నిర్వాసితులను ఆదుకోవాలని రాష్ట్ర పీసీసీ కిసాన్ సెల్ అధ్యక్షుడు జెట్టి గురున్నాధరావు కోరారు. శనివారం కొయ్యలగూడెంలో ముత్యాల తాతారావు అధ్యక్షతన మండల కాంగ్రెస్ సమావేశం జరిగింది. ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఈనెల 7 నుంచి 10వ తేదీ వరకు పోలవరం ప్రాజెక్ట్ వరకు పాదయాత్ర చేపడుతున్నట్లు చెప్పారు. పోలవరం, చింతలపూడి, గోపాలపురం నియోజకవర్గాల నుంచి కాంగ్రెస్ శ్రేణులు తరలిరావాలని పిలుపునిచ్చారు. పీసీసీ సభ్యుడు పైడిముక్కల మురళీకృష్ణ పాల్గొన్నారు.

9న పెన్షనర్ల ధర్నా

పోలవరం, జనవరి 6 : పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 9న ధర్నా చేపడుతున్నట్లు ఎన్జీవోల అధ్యక్షుడు ఎం,వెంకటేశ్వరరావు తెలిపారు. శనివారం పోలవరం ఎన్జీవో కార్యాలయంలో ధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించారు. పెన్షనర్ల సాధన సమితి కన్వీనర్‌గా ఎం.వెంకటేశ్వరరావును ఎన్నుకున్నారు. యు.లక్ష్మయ్య, కె.ప్రసన్నకుమార్, చిన బాబు, పోశమ్మ పాల్గొన్నారు.

● సంక్రాంతి వచ్చేసింది..!

సంక్రాంతి సందడి ఆరంభమైంది... సెలవులు కావడంతో విద్యాసంస్థల్లో వారం ముందుగానే సంబరాలు జరుపుకుంటున్నారు... శనివారం కొయ్యలగూడెం మండలం గవరవరం గ్రామంలోని సాయిరాకేష్ స్కూల్ విద్యార్థులు సంబరాలు చేసుకోగా.. హిందీ పండిట్ కాలేజీ విద్యార్థులు పిండి వంటలు తయారు చేసి ప్రదర్శించారు. - **కొయ్యలగూడెం**



పేదలకు పథకాలు.. 'జన్మభూమి' సభల లక్ష్యం

బుట్టాయగూడెం, జనవరి 6 : జన్మభూమి-మాఊరు గ్రామసభల్లో వచ్చిన ప్రతి వినతిపత్రాన్ని పరిశీలించి అర్హులకు పథకాలు మంజూరు చేస్తామని వైస్ ఎంపీపీ సున్నం నాగేశ్వరరావు తెలిపారు. శనివారం రాజానగరం, కోర్సవారిగూడెం పంచాయతీ కార్యాలయాలు వద్ద స్థానిక సర్పంచ్‌లు కుంజా ఎల్లమ్మ, కోర్స కన్నపరాజు అధ్యక్షతన గ్రామసభలు జరిగాయి. సభల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు ప్రభుత్వం పేదలకు అందిస్తున్న పథకాలను వివరించారు. సమస్యల పరిష్కారానికే జన్మభూమి గ్రామసభలను ప్రభుత్వం ఏర్పాటుచేసి అధికారులను ప్రజల వద్దకు పంపుతున్నట్లు చెప్పారు. అనంతరం రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. గర్భిణులకు సీమంతాలు చేశారు. వెలుగు పథకంలో స్త్రీనిధి రుణాలు అందజేశారు. ఎంపీడీవో ఎస్‌వీఎస్ ప్రసాద్, తహసీల్దార్ జి.ఉదయ్‌భాస్కర్, ఇవోపీఆర్‌డీ కె.జ్యోతి, వైద్యాధికారులు ఎం.పావని, కె.అభిషేక్, హౌసింగ్ డీఈ రత్నరాజు, ఏపీవో నాగరాజు, ఏపీఎం రామారావు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



అంకన్నగూడెం జన్మభూమి సభలో హౌసింగ్ ఏఈని నిలదీస్తున్న గ్రామస్తులు

అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పింఛన్

కొయ్యలగూడెం, జనవరి 6 : అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పింఛన్ అందుతుందని జడ్పీవైస్ ఛైర్మన్ చింతల వెంకటరమణ, ఎంపీపీ అయినపర్తి చందన అన్నారు. శనివారం మండలంలోని గవరవరం, యర్రంపేట పంచాయతీల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ ఆల్‌నైల్ చేయించుకుంటే వారికి తప్పక ప్రభుత్వ పథకాలు అందుతాయన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని దానికి నిదర్శనమే జన్మభూమి కార్యక్రమాలన్నారు. ఏఎంసీ ఛైర్మన్ పారేపల్లి రామారావు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పారేపల్లి శ్రీను, యర్రంపేట సర్పంచ్ గన్నమని కిరణ్మయి, గవరవరం సర్పంచ్ మద్దిపాటి రాజ్‌కుమార్, ఎంపీటీసీ నల్లూరి ఏసుమణి, యాగంటి హరిబాబు, సాయి, మార్ని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

'అధికారుల నిర్లక్ష్యం వల్లే ఇళ్లు మంజూరు కావట్లేదు'

జీలుగుమిల్లి, జనవరి 6 : అధికారుల నిర్లక్ష్యం వల్లే తమకు ఇళ్లు మంజూరు కావటం లేదని అంకన్నగూడెం గిరిజనులు ఆరోపించారు. గ్రామంలో శనివారం నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమం ఎంపీపీ బి.మణికుమారి అధ్యక్షతన జరిగింది. సర్పంచ్ మల్లం నాగమణి మాట్లాడుతూ అర్హులైన గిరిజనులకు ఎన్టీఆర్ గృహాలు మంజూరు చేయాలన్నారు. గతంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరారు. అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహార ప్రదర్శన నిర్వహించారు. 9మందికి పింఛన్లు, 25 మందికి రేషన్ కార్డులు పంపిణీ చేశారు. గర్భిణులకు సామూహిక సీమంతాలు చేశారు. ఎంపీడీవో వి.అన్నపాలిన, ఏవో కె.పార్వతి, ఎంఈవో కె.శ్రీనివాస్, వైద్యాధికారులు కె.ప్రియదర్శిని, సీహెచ్‌వో సత్యంనాయుడు, వీఆర్వో నాగేశ్వరరావు, కార్యదర్శి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థిక వృద్ధి సాధించాలి : ఎమ్మెల్యే



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మొడియం శ్రీనివాస్

కొయ్యలగూడెం, జనవరి 6 : మహిళలు ఆర్థిక వృద్ధి సాధించాలనే దృక్పథంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందని ఎమ్మెల్యే మొడియం శ్రీనివాస్ అన్నారు. మండలంలోని బైనగూడెం గ్రామంలో రూ.13లక్షలతో నిర్మిస్తున్న స్త్రీ శక్తి భవనానికి శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాస్ మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం వచ్చాక ప్రతి మహిళ ఆర్థిక అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. త్వరితగతిన డ్వాక్రా గ్రూపులకు రుణాలు అధిక మొత్తంలో మంజూరు చేసిన ఘతన రాష్ట్ర ప్రభుత్వానిదే అన్నారు. ప్రభుత్వ పథకాలన్నింటినీ మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ పారేపల్లి రామారావు, జడ్పీవైస్ ఛైర్మన్ చింతల వెంకరమణ, వైస్ ఎంపీపీ పారేపల్లి శ్రీను, సర్పంచ్ గొన్నూరు చెంచియ్య, ఎంపీటీసీ వేమా కృష్ణగౌరి, పారేపల్లి వీరాస్వామి పాల్గొన్నారు.

'అభివృద్ధిలో సీఎం చంద్రబాబుకు అండగా నిలుద్దాం'

పోలవరం, జనవరి 6 : రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు తోడుగా ఈ ఏడాది సంక్రాంతి పండుగకు కోడిపందాలు నిర్వహించకూడదని హెచ్‌సీ సత్యనారాయణ కోరారు. శనివారం పోలవరం మండలం ఎల్ఎన్‌డీపేట, తూటికుంట పంచాయతీల్లో జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. తహసీల్దార్ రవికుమార్, ఎంపీపీ పైలా అరుణకుమారి ప్రభుత్వ పథకాలను వివరించారు. ఎల్ఎన్‌డీపేటలో పలువురికి పింఛన్‌లు, రేషన్‌కార్డులు పంపిణీ చేసి 450 దరఖాస్తులు స్వీకరించారు. తూటికుంటలో బోయ, వాల్మీకులను ఎస్టీల్లో చేర్చవద్దని గ్రామస్తులు జన్మభూమి సభకు దూరంగా ఉన్నారు. ఎంపీడీవో నిర్మలాజ్యోతి గ్రామస్తులకు నచ్చజెప్పి కార్యక్రమాన్ని నిర్వహించారు. తూటికుంట సర్పంచ్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వైద్య, ఆరోగ్య సిబ్బంది పనితీరు మెరుగుపడాలి

›› ఐటీడీఏ పీవో హరేంద్రప్రసాద్

బుట్టాయగూడెం, జనవరి 6 : ఏజెన్సీలో వైద్య, ఆరోగ్య సిబ్బంది పనితీరు మెరుగుపడాల్సిన అవసరం ఎంతైన ఉందని ఐటీడీఏ పీవో హరేంద్రప్రసాద్ అన్నారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇటీవల తాను పలు పీహెచ్‌సీలను సందర్శించగా వైద్య సేవలపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేశారన్నారు. ఏజెన్సీలోని అన్ని ఆసుపత్రులు 24 గంటలూ పనిచేయాలని, లేకుంటే చర్యలు తప్పవన్నారు. ఆస్పత్రుల్లో చాలా వరకు పోస్టులను భర్తీచేసినట్లు తెలిపారు. మూడు మండలాలకు సంతల్లో వైద్యసేవలు అందించడానికి అంబులెన్స్ మంజూరుకాగా ముంపు మండలాల్లోని గిరిజనుల కోసం దాతలు, ఐటీడీఏ సహాయంతో మరో అంబులెన్స్‌ను కొనుగోలు చేసి ఇస్తామన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు పైనా ఫిర్యాదులు వస్తున్నందున పర్యవేక్షిస్తున్నామన్నారు. ఎన్ఆర్ఈజీఎస్, సీఎం స్పెషల్ ఫండ్స్ రూ.11.96 కోట్లు ఖర్చుకాగల 34 డబ్ల్యూబీఎం రోడ్లు ఏజెన్సీకి మంజూరైనట్లు తెలిపారు. వీటిలో 32 పనులు ప్రారంభం కాగా ఐదు పూర్తయ్యాయని, మిగిలినవి ప్రొగ్రాస్‌లో ఉన్నాయన్నారు. ఐటీడీఏ ఇంజినీరింగ్‌శాఖ ద్వారా పనులు చేస్తున్నామని, 14వ ఆర్థిక సంఘం నిధులు రూ.2.8 కోట్లతో ఏజెన్సీలో 92 సీసీ రోడ్లు మంజూరు కాగా 47 పూర్తయ్యాయని రూ.1.4 కోట్లు చెల్లించినట్లు పీవో చెప్పారు. ఐటీడీఏ ద్వారా కొండరెడ్లకు విద్యుత్ మీటర్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఏపీవో సీహెచ్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పోలవరంలో వైసీపీ రచ్చబండ

పోలవరం, జనవరి 6 : ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం మరిచి టీడీపీ కార్యకర్తల అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతుందని పోలవరం మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు ఆరోపించారు. శనివారం సాయంత్రం పోలవరంలో నిర్వహించిన వైసీపీ రచ్చబండలో ఆయన మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి పార్టీలకు అతీతంగా పింఛన్‌లు, రేషన్‌కార్డులు, గృహాలు మంజూరు చేశారని అన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా నాయకులు సుంకర వెంకటరెడ్డి, మండల అధ్యక్షుడు బుగ్గా మురళి, వులవుల సత్తిబాబు, చిట్టిరాజు, షేక్ ఫాతిమున్నీసాబేగం ఉన్నారు.



మాట్లాడుతున్న తెల్లం బాలరాజు

200 మంది విద్యార్థినుల అవగాహన ర్యాలీ

తణుకు, జనవరి 6 : జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో భాగంగా 200 మంది ఎస్‌కెఎస్‌డీ మహిళా కళాశాల (జూనియర్) విద్యార్థులు 5,6 వార్డుల్లో జరిగిన సభల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జి.నిహారిక విద్యార్థి ప్రతినిధిగా జన్మభూమి - మా ఊరు కార్యక్రమాలపై తమ అభిప్రాయాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మల్లిన రాజేంద్రప్రసాద్, పోగ్రాం కో ఆర్డినేటర్ డి.కుమారస్వామి, అధ్యాపకులు నరేంద్రబాబు, సునీల, ప్రియదర్శిని, పద్మ, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతాల్లో నిత్యం మీరు చూస్తున్న సమస్యలను సామాజిక బాధ్యతతో మా దృష్టికి తీసుకురండి. వాటిని ప్రచురించి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. ఫోన్ నెంబర్లు

తణుకు : 98495 92075,
తణుకు అర్బన్ : 99662 28917,
అత్తిలి : 98489 64821
ఇరగవరం : 96528 89592

పత్రిక కోసం..

ఆంధ్రజ్యోతి చందాదారులుగా చేరాలన్నా.. పత్రిక సరఫరాలో ఇబ్బందులున్నా మాకు కాల్ చేయండి : 99854 11558

ప్రకటనల కోసం..

స్వదేశాగమనం, విదేశీయానం, శ్రద్ధాంజలి, నోటీసులు, వార్షికోత్సవ ప్రకటనల కోసం కాల్ చేయండి : 99854 11145



గ్యాస్ సమాచారం

- సుబ్బారావు అండ్ కో హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 5 తేదీన గ్యాస్ నమోదు చేసుకున్న వారికి ఈ నెల 7న డెలివరీ ఇస్తారు. ఫోన్: 222144, 222534
- దుర్గా ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో గతనెల 5,6 తేదీల్లో గ్యాస్ నమోదు చేసుకున్న వారికి ఈ నెల 7న డెలివరీ ఇస్తారు. ఫోన్: 224330
- సందీప్ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో గత నెల 5,6 తేదీల్లో గ్యాస్ నమోదు చేసుకున్న వారికి ఈ నెల 7న డెలివరీ ఇస్తారు. ఫోన్: 229776.
- శ్రీ లలితాదేవీ హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీలో ఈనెల 6న గ్యాస్ నమోదు చేసుకున్న వారికి ఈ నెల 7న డెలివరి ఇస్తారు. ఫోన్ నెంబర్: 223469,8333019066

- తణుకు

సినిమా గైడ్

తణుకు :

లక్ష్మి	2 కంట్రీస్
మినీ లక్ష్మి	ఒక్క క్షణం
నరేంద్ర	గరుడ వేగ
మినీ నరేంద్ర	మాతంగిణి
శ్రీచిత్ర	ఇఈ
వెంకటేశ్వర	హలో
ప్రత్యూష	ఎంసీఏ
ప్రత్యూష మినీ	జవాన్

అత్తిలి :

వెంకట్రామ	రాజా ది గ్రేట్
కనకదుర్గ	మళ్లీ రావా

అర్హులకే సంక్షేమ ఫలాలు

'జన్మభూమి మా ఊరు' సభలో ఎక్సయిజ్ శాఖ మంత్రి జవహర్



ప్రతిజ్ఞ చేస్తున్న ఎక్సయిజ్ శాఖ మంత్రి జవహర్, ఎమ్మెల్యే ఆరిమిల్లి తదితరులు

తణుకు, జనవరి 6 : సంక్షేమ, అభివృద్ధి పథకాల ఫలాలు అర్హులందరికీ చేరువయ్యేలా ప్రభుత్వం అవిరళ కృషిచేస్తుందని రాష్ట్ర ఎక్సయిజ్ శాఖ మంత్రి కెఎస్ జవహర్ అన్నారు. తణుకు 5,6,7,8 వార్డుల్లో శనివారం నిర్వహించిన జన్మభూమి - మాఊరు సభలో ఆయన మాట్లాడారు. కుల, మత, రాజకీయాలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలను పూర్తి పారదర్శకతతో ప్రభుత్వం అందజేస్తుందన్నారు.ఎన్‌టీఆర్ వైద్య సేవా ట్రస్టు ద్వారా 2 వేలకు పైగా వ్యాధులకు ఉచిత వైద్యం అందిస్తుందన్నారు. ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ పట్టణంలో 6500 గృహాలు మంజూరయ్యాయని మొదటి విడతగా 3 వేలు గృహాలు లబ్ధిదారులకు అందిస్తామన్నారు. సీఎస్ఏ ఫండ్స్ ద్వారా పారిశ్రామికవేత్త మల్లిన రామచంద్రరావు రూ.3 లక్షలతో మునిసిపల్ పాఠశాలకు విరాళం ఇవ్వడం అభినందనీయమన్నారు. సజ్జాపురం 4వవార్డు దత్తత తీసుకుని అభివృద్ధి చేయడం శుభపరిణామమన్నారు. అనంతరం మల్లిన రామచంద్రరావును మంత్రి, ఎమ్మెల్యే చేతులు మీదుగా సత్కరించారు. విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు, చంద్రన్న కిషోర్ కిట్స్, చంద్రన్న బాండ్‌లు, రేషన్‌కార్డులు అందజేశారు. వైద్య పరీక్షలు నిర్వహించారు. మంత్రి వైద్య పరీక్షలు చేయించుకున్నారు.స్టాల్స్‌ను పరిశీలించారు.పలువురు సమస్యలు విన్నవించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ పరిమి వెంకన్నబాబు,వైస్ చైర్మన్ మంత్రిరావు వెంకటరత్నం,ఏఎంసీ చైర్మన్ తోట సూర్యనారాయణ,పట్టణ టీడీపీ అధ్యక్షుడు కలగర వెంకట కృష్ణ, ఏఎంసీ మాజీ చైర్మన్ బసవా రామకృష్ణ,మునిసిపల్ మాజీ చైర్మన్ దొమ్మేటి వెంకట సుధాకర్, కౌన్సిలర్లు తణుకు రేవతి, ఉండ్రాజవరపు హేమలత, దూలం చిట్టిపాప, సప్పా రాజు,ఇందుగపల్లి బలరాం, మేడికొండ నాగయ్య, జగదీశ్వర్, మల్లిపూడి శేషగిరి, కమిషనర్ జి.సాంబశివరావు, ఆర్‌వో చంద్రశేఖర్, టీపీవో యూస్నీరాణి, ప్రత్యేకాధికారి పార్థసారధి, వంటెద్దు రాజా తదితరులు పాల్గొన్నారు.

నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలి

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేతలో ఎమ్మెల్యే ఆరిమిల్లి



స్టడీ మెటీరియల్ అందజేస్తున్న ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ

తణుకు, జనవరి 6 : రాష్ట్రస్థాయిలో ఇతర జిల్లాలకు ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు జిల్లా విద్యాశాఖ చేస్తున్న ప్రయత్నం అభినందనీయమని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు.జన్మభూమి - మా ఊరు పర్యటనలో భాగంగా శనివారం జడ్పీ హైస్కూలును సందర్శించి పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అందించి మాట్లాడారు. వంద శాతం ఉత్తీర్ణత ఫలితాల దిశగా ప్రతి పాఠశాల ముందడుగు వేయాలన్నారు. విద్యార్థులు కూడా పది జీపీఏ సాధించాలన్నారు. పదవ తరగతిలో నూరుశాతం ఉత్తీర్ణతే ధ్యేయంగా స్టడీ మెటీరియల్ రూపొందించి అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఉచితంగా అందిస్తున్నారన్నారు. హెచ్ఎం బండెల శ్రీకాళహస్తీశ్వరుడు మాట్లాడుతూ రానున్న పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు ధ్యేయంగా 45 మంది మెరిట్ విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ పరిమి వెంకన్న బాబు,మాజీ చైర్మన్ దొమ్మేటి వెంకట సుధాకర్,జెడ్‌పీటీసీ ఆత్మకూరి బుల్లిదొరరాజు, కలగర వెంకటకృష్ణ, వంటెద్దు రాజా, ఉపాధ్యాయులు ఎన్.రమేష్, ఉమ,వీరభద్రరావు, సూర్యనారాయణ,బీఎం గోపాల రెడ్డి పాల్గొన్నారు.



సుధాకర్‌ను అభినందిస్తున్న నాయకులు

సుధాకర్‌కు అభినందన

తణుకు, జనవరి 6: కాలుష్య నియంత్రణ మండలి బోర్డు సభ్యుడిగా నియమితులైన మునిసిపల్ మాజీ చైర్మన్ డాక్టర్ దొమ్మేటి వెంకట సుధాకర్‌ను శనివారం ఆయన నివాసంలో కలిసి అభినందనలు తెలిపారు. పార్టీలో క్రమశిక్షణ గల పార్టీలో పనిచేసిన నాయకుడికి సరైన సమయంలో పదవి కట్టబెట్టారన్నారు. పార్టీ కోసం పని చేసే కార్యకర్తలకు ఎపుడూ గుర్తింపు ఉంటు ఒడడానికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చింతలపూడి సన్యాసిరావు,మేడికొండ నాగయ్య, మునిసిపల్ కోఆప్షన్ సభ్యులు పంపన నాగ పద్మారావు తదితరులు పాల్గొన్నారు.



పతకం అందజేస్తున్న మంత్రి నారాయణ

రూట్స్ విద్యార్థుల ప్రతిభ

తణుకు, జనవరి 6 : నెల్లూరులో ఈ నెల 3 నుంచి 5వ తేదీ వరకు జరిగిన రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్‌లో రూట్స్‌విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో విజయం సాధించారని సంస్థ ప్రిన్సిపాల్ ఎల్‌కె.త్రిపాఠి తెలిపారు.ఈ మేరకు శనివారం పాఠశాలలో విద్యార్థులను అభినందించి మాట్లాడారు. మూడు రోజులు పాటు జరిగిన ప్రదర్శనలో రూట్స్ విద్యార్థులు కె.రాజేష్, ఎంవీఎస్ ఆర్‌కె పంచముఖి రాష్ట్రస్థాయిలో గెలుపొందారన్నారు. విజేతలకు మంత్రి పి.నారాయణ సర్టిఫికెట్, మెమెంటోలు అందజేశారు.హైదరాబాద్‌లో ఈ నెల 7 నుంచి 12వ తేదీ వరకు జరిగే సద రన్ ఇండియా సైన్స్ ఫెయిర్‌కు ఎంపికయ్యారన్నారు.విద్యార్థులను డైరెక్టర్లు త్రిపాఠి, బి. విద్యాకాంత్,ఎన్.సుధాకర్‌వర్మ అభినందించారు.

9న ధర్నా విజయవంతం చేయండి

ఉద్యోగులకు ఏపీఎన్‌జీవోస్ తణుకు శాఖ పిలుపు

తణుకు, జనవరి 6 : సీపీఎస్‌ను రద్దు చేసే వరకు ప్రభుత్వ ఉద్యోగస్థులందరూ ఉద్యమించాలని ఏపీఎన్‌జీవోస్ తణుకు తాలూకా అధ్యక్షుడు కేఎన్‌వీ నరసరాజు అన్నారు.స్థానిక ఏపీ ఎన్‌జీవోస్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగస్తులందరూ 9వ తేదీన తణుకు తాలూకా కార్యాలయం వద్దకు అధిక సంఖ్యలో హాజరై పెన్షన్ సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న ధర్నా విజయవంతం చేయాలన్నారు.కార్యదర్శి కేవీ సత్యనారాయణ, జిల్లా అధ్యక్షుడు పి.శ్రీనివాసులు మాట్లాడుతూ ఫిబ్రవరి 10న ఏలూరు కలెక్టరేట్‌లో జరిగే ధర్నాను విజయవంతం చేయాలన్నారు. యూటీఎఫ్ నాయకుడు పి. విష్ణుమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ టీచర్లు అందరూ ధర్నాలో పాల్గొనాలన్నారు. సమావేశంలో నాయకులు టిజె.జయకుమార్, వి.రామ్మోహన్, కె. సతీష్ కుమార్, వైఎస్‌బీ రాముడు, కె.ఉమామహేశ్వరరావు, జె. వెంకటలక్ష్మి, పీవీ రమణ, డి. భాస్కరరెడ్డి, పి.రాజేష్ పాల్గొన్నారు.



ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగస్తులను కలిసి ధర్నాపై కరపత్రం ఇస్తున్న నాయకులు

ఆత్మజ్ఞాన శిక్షణ శిబిరం వాయిదా

తణుకు అర్బన్, జనవరి 6 : తణుకు పిరమిడ్ స్పిర్చువల్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగే ఉచిత ఆత్మజ్ఞాన శిక్షణ శిబిరం సంక్రాంతి కారణంగా ఆదివారం నాటికి మార్చడం జరిగిందని నిర్వాహకులు కోడే భాస్కరరావు శనివారం తెలిపారు.ఆర్యవైశ్యకల్యాణ మండపంలో జరిగే కార్యక్రమానికి సీనియర్ పిరమిడ్ మాస్టర్ విశాఖ జిల్లాకు చెందిన కేవీ రావు విచ్చేసి అవగాహన కల్పిస్తారన్నారు.ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలంతా సద్వినియోగించుకోవాలని కోరారు. ప్రతీ ఒక్కరూ యోగాపై అవగాహన కలిగి ఉండాలన్నారు. మనసు ప్రశాంతంగా ఉండాలంటే ఆత్మజ్ఞాన శిక్షణ అవసరమన్నారు.

తణుకు
నియోజకవర్గం

దానేశ్వరి అమ్మవారి హుండీ ఆదాయం రూ.5,72,178

తణుకు, జనవరి 6 : దువ్వ దానేశ్వరి అమ్మవారి ఆయన హుండీ ఆదాయం 52 రోజులకు రూ.5,72,178 సమకూరినట్టు ఈవో సురేష్ నాయుడు తెలిపారు. శనివారం దేవాదాయశాఖ తనిఖీదారు ఆర్.బాలాజీ రామప్రసాద్ లెక్కింపును పర్యవేక్షించారు. కార్యక్రమంలో చైర్మన్ శిరిగిశెట్టి కల్కిమూర్తి, గూడుపు సూరయ్య, కేదారిరామ, తదితరులు పాల్గొన్నారు.



సంక్షిప్తంగా



మహంకాళమ్మకు ఎంపీపీ పూజలు

మహంకాళమ్మకు ఎంపీపీ పూజలు

అత్తిలి, జనవరి 6 : అత్తిలి మండలం పాలి గ్రామంలో మహంకాళమ్మ జాతర సందర్భంగా శనివారం భారీ అన్నసమారాధన నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం అన్న సమారాధనలో పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకున్న వారిలో ఎంపీపీ కేతా సత్యనారాయణ, మాజీ ఏఎంసీ చైర్మన్ దాసం బాబ్జి, పోలిశెట్టి చంటి, బుంద్దాల వెంకటేశ్వరరావు, కె.కలికిమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

రైతుల సౌకర్యార్థం గొడౌన్ నిర్మాణం

తణుకు, జనవరి 6 : రైతులకు మెరుగైన రుణాలు కల్పించడం కోసం తెలుగుదేశం పార్టీ ఎన్నో పథకాలు అమలు చేస్తుందని తేతలి సొసైటీ అధ్యక్షుడు కర్రి గణపతిరావు అన్నారు. శనివారం తేతలిలోని సొసైటీ ప్రాంగణంలో సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1700 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గొడౌన్ నిర్మించామని, మరో 800మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గొడౌన్ నిర్మాణంలో ఉందన్నారు. పావలా వడ్డీ రుణాలు అధిక మొత్తంలో అందించామన్నారు. సమావేశంలో సర్పంచ్ కోట నాగేశ్వరరావు, కోట స్వామీజీ, తదితరులు పాల్గొన్నారు.

నేడు కొమ్మర, పాలూరులో జన్మభూమి గ్రామ సభలు

అత్తిలి, జనవరి 6 : జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా ఆదివారం కొమ్మర, పాలూరు గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహిస్తామని టీడీపీ మండల కార్యదర్శి ఆల్తి సత్యనారాయణ తెలిపారు. ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణతోపాటు టీడీపీ జిల్లా పార్టీ అధ్యక్షురాలు తోట సీతా రామలక్ష్మి పాల్గొంటారని తెలిపారు.

ఎస్సీ వర్గీకరణకు కృషి చేస్తాం

ఏలూరు టూటౌన్, జనవరి 6 : ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేందుకు కృషి చేస్తామని అఖిలపక్ష నాయకులు హామీ ఇచ్చారు. ఏలూరు ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో శనివారం అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకుడు పలివెల చంటిమాదిగ మాట్లాడుతూ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో వెంటనే ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు.

సమస్యల పరిష్కారానికే 'జన్మభూమి'

- జడ్పీటీసీ చుక్కా సాయిబాబు
- చంద్రన్న కానుకలు అందజేత

ఇరగవరం, జనవరి 6 : ప్రజా సమస్యల పరిష్కారానికే 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమం నిర్వహిస్తున్నామని జడ్పీటీసీ చుక్కా సాయిబాబు, ఎంపీపీ గొర్తి లక్ష్మి అన్నారు. శనివారం ఇరగవరం మండలంలోని గోటేరు, అయినపర్రు, కాకిలేరు, ఓగిడి గ్రామాల్లో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమాల్లో వారు పాల్గొన్నారు. గ్రామాల్లో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ముఖ్యంగా మహిళల సాధికారిత టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాతే సాధ్యమైందన్నారు. అలాగే ప్రతీ ఒక్క కుటుంబం కూడా పేదరికం జయించడం కోసం ప్రత్యేక ప్రణాళికలు రచించి ప్రతీ కుటుంబానికి పది వేల రూపాయల ఆదాయం పొందేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. డ్వాక్రా మహిళలకు రుణమాఫీతోపాటు మూల నిధి కూడా వారికి ఇవ్వడం ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. అలాగే రేషన్ కార్డులు, పింఛన్‌లు, గృహ నిర్మాణం అర్హులైన లబ్ధిదారులందరికీ అందజేస్తున్నామన్నారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాల్లో ముగ్గుల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సామూహిక సీమంతాలు నిర్వహించి చంద్రన్న కానుకలను అందించారు. లబ్ధిదారులకు రుణ మాఫీ బాండ్‌లను అందజేశారు. కార్యక్రమాల్లో సర్పంచ్‌లు పట్టెం కనకరత్నం, గరగ వెంకట్రావు, కానూరి సుధ, బొంతా పల్లమ్మ,ఎంపీటీసీలు గోపిశెట్టి రత్నకుమారి, శ్రీనివాసరావు, టీడీపీ మండల అధ్యక్షుడు వేండ్ర నాగ రాజేశ్వరరావు, పార్టీ సెక్రటరీ చిట్టాల సత్యనారాయణ, నాయకులు పట్టెం రాంబాబు, గోపిశెట్టి రామకృష్ణ, గొర్తి కొండలరావునాయుడు, ద్వారంపూడి సుబ్బిరెడ్డి, కానూరి గంగాచలం, రాజారావు, తహసీల్దార్ జి.మమ్మి, ఎంపీడీవో వానపల్లి విజయలక్ష్మి, ఎంఈవో ఎస్.శ్రీనివాసరావు, తదితర అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



చంద్రన్న కానుకలు అందజేస్తున్న ప్రజా ప్రతినిధులు



అత్తిలి మండలంలో.. పాలి, వరిఘేడు, గ్రామాల్లో శనివారం జన్మభూమి మాఊరు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేకాధికారి కల్లోల బిశ్వాస్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ అర్హత గల ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాలన్నదే ప్రభుత్వ ఆశయమన్నారు. ఎంపీపీ కేతా సత్యనారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో జరగని అభివృద్ధి టీడీపీ ప్రభుత్వ హయాంలో జరుగుతుందన్నారు. అనంతరం నూతనంగా మంజూరైన రేషన్‌కార్డులు, పింఛన్‌లను అందజేశారు. గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు కేతా గౌరీ పార్వతి, అడ్డాల వెంకటరెడ్డి నాయుడు, వైస్ ఎంపీపీ తాళ్లూరి సరస్వతి, ఎంపీడీవో ఆర్.విజయరాజు, తహసీల్దార్ జి.కనకరాజు, ఎంఈవో సబ్బితి నర్శింహమూర్తి, ఈవోపీఆర్డీ ముత్యం వీరాస్వామి నాయుడు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌లు ఎస్.రూతుకుమారి, శ్రీదేవి, పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

జాతీయ సమైక్యత శిబిరానికి కె.ఇల్లిందలపర్రు విద్యార్థులు

ఇరగవరం, జనవరి 6 : గుంటూరు జిల్లా బాపట్లలో సోమవారం నుంచి 19వ తేదీ వరకు జరగబోయే ఎన్‌సీసీ జాతీయ సమైక్యత శిబిరానికి ఇరగవరం మండలం కె.ఇల్లిందలపర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్‌సీసీ క్యాడెట్‌లు ఎంపికయ్యారని హెచ్‌ఎం పెండ్యాల భరణీకుమార్ తెలిపారు. శనివారం విద్యార్థులకు పాఠశాల ఆవరణలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బొబ్బిలి రూపాంజలి వెంకట కిషోర్, బొర్రా శ్యాంబాబు, కారెం దొరబాబు సమైక్యతా శిబిరానికి ఎంపికయ్యారన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల క్యాడెట్లతో తమ విద్యార్థులు శిబిరంలో పాల్గొని జాతీయ సమైక్యతా భావాన్ని జాతికి చాటాలన్నారు. ఎంపికైన క్యాడెట్‌లను ఎన్‌సీసీ ఏఎన్ వో కేవీఆర్.సుబ్బారావు, సర్పంచ్ రెడ్డి వరలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు డీవీఎస్.లక్ష్మి, సొసైటీ అధ్యక్షుడు రెడ్డి రామ్‌ప్రసాద్, గ్రామ పెద్దలు రెడ్డి వెంకట కృష్ణారావు, వంక సోమచంద్రరావు, నున్న బాబూరావు అభినందించారు.



బాపట్లలో జరగబోయే సమైక్యత శిబిరానికి ఎంపికైన క్యాడెట్‌లతో హెచ్‌ఎం

అత్తిలి, కె.ఎస్.గట్టు గ్రామాల్లో 144 సెక్షన్

అత్తిలి, జనవరి 6 : గతంలో కోడి పందాలు నిర్వహించిన అత్తిలి, కె.సముద్రపు గట్టు గ్రామాల్లో 144 సెక్షన్ అమలు చేస్తున్నట్టు ఎస్ఐ వీఎస్‌వీరభద్రరావు తెలిపారు. అత్తిలి గంటావారిపుంత, కె.సముద్రపు గట్టు గ్రామాల్లో గతంలో కోడి పందాలు నిర్వహించడంతో ప్రస్తుతం 144 సెక్షన్ ప్రకటించామన్నారు. కోడిపందాల నిర్వహణకు ఎటువంటి అనుమతులు లేవని తెలిపే విధంగా ప్లెక్సీలను ఏర్పాటు చేశామని తహసీల్దార్ కనకరాజు తెలిపారు. హైకోర్టు ఉత్తర్వులను అధిగమించి ఎవరైనా కోడిపందాలు నిర్వహిస్తే వారిపై చర్యలు తప్పవన్నారు. జేఏసీ గ్రామాల్లో పర్యటించి ప్లెక్సీలు ఏర్పాటు చేసి కోడి పందాలు నిర్వహణ జరగకుండా ప్రజల్లో చైతన్యం కలిగించడంతో పాటు సంస్కృతి, సంప్రదాయ క్రీడలను ప్రోత్సహిస్తోందన్నారు. ఈ కమిటీలో తహసీల్దార్ కనకరాజుతోపాటు ఎస్ఐ వీరభద్రరావు, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు యడ్లపల్లి వెంకటేశ్వరరావు, హెచ్‌సీ వెంకటేశ్వరరావు, కానిస్టేబుల్ బాపిరాజు పాల్గొంటున్నారు. వీరు ప్రజలకు అవగాహన కల్పించి, క్రీడలను ప్రోత్సహించడానికి శ్రీకారం చుట్టారు.





స్టడీ మెటీరియల్ అందజేత

తణుకు, జనవరి 6 : విద్యార్థులు శ్రద్ధగా చదువుకుని మంచి ఉత్తీర్ణత సాధించే విధంగా కృషి చేయాలని జడ్పీటీసీ ఆత్మకూరి బుల్లిదొరరాజు అన్నారు. శనివారం దువ్వ, తేతలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ జిల్లాలో లేని విధంగా విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను విద్యార్థులకు ఉచితంగా అందజేస్తున్నామన్నారు. ఎంపీపీ కట్టా అనంతలక్ష్మి మాట్లాడుతూ క్రమ శిక్షణతో చదివి విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు పీటీవీ.లక్ష్మణాచార్యులు, ఎం.ఏడుకొండలు, సర్పంచ్ ధనాల లక్ష్మి, కట్టా సూర్యారావు, తదితరులు పాల్గొన్నారు.

మాంటిస్సోరిలో ఫ్రెషర్స్‌డే



తాడేపల్లిగూడెం అర్బన్, జనవరి 6 : స్థానిక హౌసింగ్‌బోర్డులోని మాంటిస్సోరి డీఈడీ కాలేజీలో ఫ్రెషర్స్‌డే వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కాలేజీ డైరెక్టర్ ఎంఎల్ఎస్ఎన్ రెడ్డి అధ్యాపకులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

భవిత కేంద్రంలో విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

తాడేపల్లిగూడెం అర్బన్, జనవరి 6 : తాడేపల్లిగూడెం సుబ్బారాయుడు పేటలోని భవిత కేంద్రంలో శనివారం రవీంద్రఫ్యాన్సీ అధినేత ఏడీవీ శ్రీనివాస్ కుమార్తె పుట్టిన రోజును పురస్కరించుకుని విద్యార్థులకు నోట్‌బుక్స్, బాక్స్, పెన్సిళ్లు, స్వీట్లు పంచారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.జ్యోతి, భవిత కేంద్రం ఉపాధ్యాయులు ఎస్‌కే బాల ఈశ్వరయ్య, ఎస్‌కే మస్తాన్‌బీ పాల్గొన్నారు.

మూడు ప్రైవేట్ స్కూళ్లకు పదవతరగతికి గుర్తింపు

తాడేపల్లిగూడెం అర్బన్, జనవరి 6 : స్థానిక రామారావుపేటలోని పూర్ణోదయ స్కూల్, రామచంద్రరావుపేటలోని షిర్డీ సాయి స్కూల్, పెంటపాడులోని రవితేజ పాఠశాలలకు పదవ తరగతి వరకు ఈ విద్యాసంవత్సరం నుంచి ప్రభుత్వ గుర్తింపు పొందాయి. ఈ సందర్భంగా శనివారం మంత్రి మాణిక్యాలరావు చేతుల మీదుగా ఈ విద్యాసంస్థల అధినేతలకు గుర్తింపు పత్రాలు అందించారు.

బీమా చెక్కు అందజేత

తాడేపల్లిగూడెం అర్బన్, జనవరి 6 : పేద బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేస్తున్నాయని మంత్రి మాణిక్యాలరావు చెప్పారు. మండలంలోని కడియద్దకు చెందిన జాలపర్తి శ్రీనివాస్ మృతి చెందగా సురక్ష యోజన బీమాలో భాగంగా అతని భార్య జాలపర్తి పద్మకు రూ.2లక్షల బీమా చెక్కును మంత్రి క్యాంపు కార్యాలయం వద్ద శనివారం ఆయన చేతుల మీదుగా అందించారు. బ్యాంక్ మేనేజర్ ఏపీ నాగేశ్వరరావు, బలరాం, బీజేపీ నాయకులు నరిసే సోమేశ్వరరావు పాల్గొన్నారు.

సంక్రాంతి వారోత్సవాలు

తాడేపల్లిగూడెం అర్బన్, జనవరి 6 : జడ్పీ హైస్కూల్ ఆవరణలో సంక్రాంతి సంబరాలను శనివారం నిర్వహించారు. ఎన్‌సీసీ అధికారి గణపతిరావు పర్యవేక్షణలో వివిధ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు ఏవీరామరాజు ప్రారంభించారు. ఆదివారం గాలి పటాల పోటీలు, సోమవారం గొబ్బెమ్మల పోటీలు, ఆటల పోటీలు, మంగళవారం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. 10న క్రీడా పోటీలు నిర్వహించనున్నారు.

సినిమాలు

తాడేపల్లిగూడెం :

రంగమహల్	2కంట్రీస్
లక్ష్మీనారాయణ-1	హలో
లక్ష్మీనారాయణ-2	జుమాన్‌జీ
శేషమహల్	ఒక్కక్షణం
చలపతి	మాతంగి
వెంకట్రామా	ఎంసీఏ
శ్రీపద్మజ	హలో

సమస్యలు పరిష్కారం కాకుంటే.. 1100కి ఫోన్ చేయండి

» మంత్రి మాణిక్యాలరావు

తాడేపల్లిగూడెం అర్బన్, జనవరి 6 : ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు అధికారులు త్వరితగతిన స్పందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా వ్యవహరిస్తోందని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు స్పష్టం చేసారు. అధికారులు ప్రజా సమస్యలపై స్పందించకపోతే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 1100 టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేయాలని ప్రజలకు సూచించారు. పట్టణంలోని 21,24 వార్డుల్లో శనివారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈసందర్భంగా జరిగిన సభకు వార్డు కౌన్సిలర్లు నాగబాబు, లింగంపల్లి స్వాతి అధ్యక్షత వహించారు. గర్భిణులకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన, రేషన్‌కార్డులు, చంద్రన్న కానుక మంత్రి చేతుల మీదుగా అందించారు. సమావేశాల్లో ఇన్‌చార్జ్ కమిషనర్ బ్రహ్మాజీ, నోడల్ ఆఫీసర్ జగ్గారావు, సీఐ మూర్తి, బీజేపీ పట్టణాధ్యక్షుడు కర్రి ప్రభాకర బాలాజీ, బీజేపీ, తెలుగుదేశం నాయకులు అధికారులు పాల్గొన్నారు.



21వ వార్డులో జన్మభూమి సభలో మాట్లాడుతున్న మంత్రి మాణిక్యాలరావు

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

» మునిసిపల్ చైర్మన్ శ్రీనివాస్



23వ వార్డులో గర్భిణలకు సీమంతాలు నిర్వహిస్తున్న చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాస్

తాడేపల్లిగూడెం అర్బన్, జనవరి 6 : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని మునిసిపల్ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని జన్మభూమిలో భాగంగా 21,22,23,24,25 వార్డుల్లో ఆయా కౌన్సిలర్లు యెగ్గిన నాగబాబు, మాదాసు నిర్మల, ఇందనపు సత్యవతి, లింగంపల్లిస్వాతి, గోపి లక్ష్మీకుమారిల అధ్యక్షతన శనివారం సమావేశాలు జరిగాయి. ముఖ్యఅతిథిగా పాల్గొన్న చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం పేదల పక్షాన నిలబడిందన్నారు. గర్భిణులకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన, రేషన్‌కార్డులు, చంద్రన్న కానుకలు మునిసిపల్ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాస్ చేతులమీదుగా అందించారు. మాజీ వైస్‌చైర్మన్ గొర్రెల శ్రీధర్, టీడీపీ పట్టణాధ్యక్షుడు తాతికాయల వీరన్న, మునిసిపల్ ఇన్‌చార్జి కమిషనర్ బ్రహ్మాజీ, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

నేడు పట్టణంలో 5కే రన్

తాడేపల్లిగూడెంఅర్బన్, జనవరి 6 : పట్టణంలో ఆదివారం ఉదయం 6.30గంటల నుంచి 7.30గంటల వరకు 5కే రన్‌ను నిర్వహించనున్నట్టు మునిసిపల్ ఇన్‌చార్జ్ కమిషనర్ బ్రహ్మాజీ శనివారం తెలిపారు. హౌసింగ్ బోర్డుకాలనీ నుంచి ప్రారంభమై పెంటపాడు ఎస్‌టీవీఎన్ హైస్కూల్ వరకు సాగుతుందన్నారు. పట్టణంలోని అన్నిపాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.



విజేతలుగా నిలిచిన విద్యార్థులతో భాష్యం ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు

ఇంటర్ జోనల్ అబాకస్ పోటీల్లో ప్రథమ స్థానం

తాడేపల్లిగూడెం స్పోర్ట్స్, జనవరి 6 : 2017 డిసెంబర్‌లో విశ్వం ఎడ్యూటెక్ సొల్యూషన్స్ (భీమవరం) ఆధ్వర్యంలో నిర్వహించిన భాష్యం ఇంటర్ జోనల్ అబాకస్ పోటీల్లో తాడేపల్లిగూడెం భాష్యం లిటిల్ చాంప్స్ విద్యార్థులు ప్రతిభ చూపారు. జిల్లాలోని భాష్యం విద్యాసంస్థల పరిధిలోని 8 శాఖలకు చెందిన 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో 15 మందిని బహుమతులకు ఎంపిక చేయగా తాడేపల్లిగూడెం చిన్నారులు 12 బహుమతులను కైవసం చేసుకున్నారు. పాఠశాల ఆవరణలో శనివారం విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేశారు. విజేతలను పాఠశాల ప్రిన్సిపాల్స్ ఆర్.రాజ్యలక్ష్మి, రమేష్ బాబు, ఉపాధ్యాయులు అభినందించారు. భాష్యం విద్యా సంస్థల పశ్చిమ విభాగం పర్యవేక్షణాధికారి శ్రీమన్నారాయణరెడ్డి, భాష్యం అధినేత రామకృష్ణ అభినందనలు తెలిపారు.

బరి తెగిస్తే రెండేళ్ల జైలు : సీఐ



తాడేపల్లిగూడెం క్రైం, జనవరి 6 : కోడి పందాలు నిర్వహించే గ్రామాల్లో 144 సెక్షన్ విధించనున్నామని ఆయా గ్రామాల్లో పందాలు నిర్వహిస్తే రెండేళ్ల జైలు శిక్ష తప్పదని రూరల్ సీఐ ఎన్.రాజశేఖర్ హెచ్చరించారు. రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఆయన శనివారం మాట్లాడారు. తాడేపల్లిగూడెం రూరల్ సర్కిల్ పరిధిలోని (తాడేపల్లిగూడెం మండలం, పెంటపాడు, నల్లజర్ల) ప్రాంతాల్లో ఇప్పటి వరకు 87 బైండోవర్ కేసులు నమోదు చేశామన్నారు. సర్కిల్ పరిధిలో పెంటపాడు మండలంలో 7, నల్లజర్ల 6, తాడేపల్లిగూడెం మండలంలో 9 చొప్పున మొత్తం 22 బరులను ఏర్పాటు చేస్తున్నట్టు గుర్తించామని ఆయా గ్రామాల్లో సంక్రాంతి రోజుల్లో 144 సెక్షన్‌తో పాటు 30 పోలీస్ యాక్టు అమలులో ఉంటుందన్నారు. వాటిని అతిక్రమించి కోడిపందాలు నిర్వహిస్తే 188 యాక్టు పరిధిలోకి వస్తుందని అలా చేసిన వారికి రెండేళ్ల జైలు తగ్గకుండా శిక్ష పడుతుందన్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు బరులు ఏర్పాటు చేసుకునేందుకు ఎలాంటి అనుమతి లేదని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

మునిసిపల్ వైస్ చైర్మన్‌కు మాతృ వియోగం



కిల్లాడి నాగరత్నం (ఫైల్)

తాడేపల్లిగూడెం అర్బన్, జనవరి 6 : మునిసిపల్ వైస్‌చైర్మన్ కిల్లాడి ప్రసాద్ తల్లి నాగరత్నం (85) శనివారం మృతి చెందారు. ఆమె కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్నారు. ఆమెకు 9 మంది కుమారులు, 8 మంది కుమార్తెలు. ఆమె అంత్యక్రియలు పట్టణంలో నిర్వహించారు. ఈ వార్త తెలుసు కున్న వెంటనే రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు, మునిసిపల్ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాస్, కౌన్సిలర్లు రామిశెట్టి సురేష్, కొల్లి రమావతి, బడుగు వెంకటేశ్వరరావు, మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ గొర్రెల శ్రీధర్, జట్లపాలెం ఎంపీటీసీ మాజీ సభ్యుడు కట్టుబోయిన కృష్ణప్రసాద్ నాగరత్నం పార్థీవదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

ఉడిపి ఎండీ జలజాక్షి మృతి



జలజాక్షి (ఫైల్)

తాడేపల్లిగూడెం అర్బన్, జనవరి 6 : పట్టణంలోని ఉడిపి హోటల్ (అచ్చన్న) ఎండీ పాదేబెట్టు జలజాక్షి (78) కర్ణాటకలోని మంగళూరులో శనివారం ఉదయం మృతిచెందారు. ఆమె కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్నారు. అంత్యక్రియలు మంగుళూరులోనే నిర్వహించనున్నట్టు కుమారులు సత్యనారాయణ(పెద్దబాబు), సురేష్ తెలిపారు. జలజాక్షి భర్త అచ్చన్న సంవత్సరం కిందట మృతి చెందారు. ఆమెకు ఐదుగురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు. 50 సంవత్సరాలుగా తాడేపల్లిగూడెంలో ఉడిపి హోటల్ నిర్వహిస్తూ ఇక్కడే స్థిరపడ్డారు. ఆమె మృతి పట్ల పట్టణానికి చెందిన కుమార్‌రాజా, పొట్లపల్లి రాంబాబు, పొట్లపల్లి శ్రీనివాసరావు, పెనుమత్స బుచ్చిరాజు, మొక్కరాల శ్రీనివాసరావు (ఎంఎస్ఆర్), మద్ది ఆంజనేయస్వామి దేవస్థాన చైర్మన్ ఇందుకూరి రంగరాజు (చంటి), మునగపాటి పరశురామ్, కౌన్సిలర్ మారిశెట్టిసుబ్బారావు, చాపల బాబు, పిల్లా సుబ్బారావు సంతాపం వ్యక్తం చేశారు.

వివాదాస్పద స్థలం పరిశీలన

తాడేపల్లిగూడెం రూరల్, జనవరి 6: పడాలలో వివాదాస్పందంగా ఉన్న సంపద తయారీ పార్క్ స్థలాన్ని ఇన్‌చార్జ్ డీపీవో సీహెచ్ చిన్నారావు శనివారం పరిశీలించారు. పార్క్‌ల ఏర్పాటుకు ఎవరు అడ్డువచ్చినా సహించేది లేదన్నారు. ఏపీవో ప్రసాద్, ఎంఎస్ఐ రవి కిరణ్, కార్యదర్శి ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు.



సంక్షిప్తంగా



భానుచందర్‌ను అభినందిస్తున్న సుబ్బారావు

సౌత్ జోన్ ఇంటర్ హాకీ పోటీలకు వాసవి విద్యార్థి

తాడేపల్లిగూడెం రూరల్, జనవరి6: పెదతాడేపల్లి వాసవి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి ఎం.భానుచంద్ర సౌత్ జోన్ ఇంటర్ హాకీ పోటీలకు ఎంపికైనట్టు ప్రిన్సిపాల్ డాక్టర్ బి.బ్రహ్మాయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జేఎన్‌టీయూకే (కాకినాడ తరపున) హాకీ జట్టులో చోటు సంపాదించిన భానుచందర్‌ను ప్రిన్సిపాల్‌తో పాటు కళాశాల అధ్యక్ష కార్యదర్శులు గ్రంధి సత్యనారాయణ, చలంచర్ల సుబ్బారావు, ఉపాధ్యక్షుడు చెక్కా శ్రీమన్నారాయణ మూర్తి తదితరులు అభినందించారు.

నేడు అన్ని గ్రామాల్లో 5కే రన్

తాడేపల్లిగూడెం రూరల్, జనవరి 6: తాడేపల్లిగూడెం మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం 5కే రన్ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఎంపీడీవో వీవీ రామాంజనేయశర్మ పేర్కొన్నారు. ఉదయం 6.30 గంటలకు ఈ రన్ ప్రారంభించాలని సూచించారు. మండల స్థాయిలో వెంకట్రామన్నగూడెంలో జడ్పీ చైర్మన్ బాపిరాజు ఆధ్వర్యంలో ఈ రన్ జరుగుతుందని తెలిపారు.

కోడిపందాలు వేస్తే చర్యలు

తాడేపల్లిగూడెం క్రై, జనవరి 6: కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని రూరల్ సీఐ ఎన్. రాజశేఖర్ పేర్కొన్నారు. కడియద్ద, దండగర్రలో కోడిపందాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని శనివారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ సంక్రాంతి సంప్రదాయం పేరుతో కోడిపందాలు నిర్వహిస్తూ ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని దీన్ని ప్రతీ ఒక్కరూ గుర్తించి పందాలు మానుకోవాలని సూచించారు. తహసీల్దార్ పాశం నాగమణి మాట్లాడుతూ ఎక్కడ బరులు ఏర్పాటు చేసినా నిర్వాహకులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఐ బాదం శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ బాధితులకు అండగా మాలమహానాడు

తాడేపల్లిగూడెం రూరల్, జనవరి 6: అగ్రిగోల్డ్ బాధితుల పక్షాన పోరాడడానికి రాష్ట్రంలో మాలమహానాడు సిద్ధంగా ఉందని మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు నల్లి రాజేష్ అన్నారు. తాడేపల్లిగూడెం తాలుకా కార్యాలయ ఆవరణలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఈనెల 21న తాడేపల్లిగూడెంలో అగ్రిగోల్డ్ బాధితులు, ఏజెంట్లతో సమావేశం ఏర్పాటు చేస్తున్నామన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం

జడ్పీ చైర్మన్ బాపిరాజు



సంక్రాంతి చందన్న కానుకలు అందిస్తున్న బాపిరాజు

తాడేపల్లిగూడెం రూరల్, జనవరి 6: ప్రజల సంక్షేమం కోసమే చంద్రబాబు సారథ్యంలో ప్రభుత్వం పాటు పడుతోందని జిల్లా పరిషత్ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజు పేర్కొన్నారు. పడాలలో నిర్వహించిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని సంక్రాంతి చంద్రన్న కానుకలను, కొత్త రేషన్ కార్డులను అందించారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. ఉప సర్పంచ్ కామిశెట్టి ఉమాశంకర్, ఎంపీటీసీ కామిశెట్టి జయలక్ష్మి, డీఎల్‌పీవో సీహెచ్ చిన్నారావు, ఏఎంసీ మాజీ చైర్మన్ పాతూరి రాంప్రసాద్ చౌదరి, తహసీల్దార్ నాగమణి, మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన చిన్నారులు శ్యామల, దివ్యశ్రీ చేసిన కూచిపూడి, జానపద నృత్యాలు ఆకట్టుకున్నాయి.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు..

అర్హులైన అందరికీ ప్రభుత్వ పథకాలు

అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు చేరవేసే విధంగా ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు పేర్కొన్నారు. పడాలలో నిర్వహించిన జన్మభూమి మా ఊరు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామంలో ఇళ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్న పేదలు ఉన్నారని వారిని ఇళ్ల స్థలాలు ఇప్పించాలని గ్రామ నాయకుడు పులి గోపాలకృష్ణ కోరగా వారికి సిద్ధంగా ఉన్న ఎకరం 30 సెంట్ల స్థలంలో అవసరమైతే జీప్లస్ 2 కింద ఇళ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ డైరెక్టర్ యర్రా నవీన్, బీజేపీ నాయకులు ఈత కోట తాతాజీ, నరిసే సోమేష్, ఉపసర్పంచ్ కామిశెట్టి ఉమాశంకర్, ఎంపీటీసీ జయలక్ష్మి పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు

అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని ఎంపీపీ గన్నమని దొరబాబు పేర్కొన్నారు. పట్టింపాలెం, బంగారుగూడెం, వెంకట్రావుపాలెంలో శనివారం నిర్వ హించిన జన్మభూమిలో ఆయన పాల్గొన్నారు. సర్పంచ్‌లు బుర్ల దుర్గ, గంగయ్య, మాదాసు అశోక్ రాజు, ఎంపీడీవో రామాంజనేయశర్మ, వి.హనుమ, కె.వెంకట్రావు, నీటి సంఘం ఉపాధ్యక్షుడు శేషారావు, తదితరులు హాజరయ్యారు.

రాష్ట్రాభివృద్ధికి చంద్రబాబు కృషి

పెంటపాడు, జనవరి 6 : గత ప్రభుత్వం అడ్డగోలుగా రాష్ట్ర విభజన చేస్తే, రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయడు నిరంతరం శ్రమిస్తున్నారని జడ్పీ చైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు అన్నారు. కె.పెంటపాడు, పరిమెళ్ళ, యానాలపల్లిలో శనివారం జన్మభూమి-మా ఊరు గ్రామ సభలను సర్పంచ్‌లు చోడగిరి సత్యనారాయణ(చినబాబు), యాతం ధనలక్ష్మి, కుర్తింటి నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ప్రత్యేకాధికారి టీవీ సుబ్బారావు పర్యవేక్షణలో ఎంపీడీవో మల్లికార్జునరావు, తహసీల్దార్ అల్లాడి వెంకటరమణ, ఎంఈవో శ్రీనివాస్ టీం లీడర్లుగా వ్యవహరించారు. లబ్ధిదారులకు పింఛన్లు, రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలను జడ్పీ చైర్మన్ అందజేసి గర్భిణులకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసనలు చేశారు. ఎంపీపీ పెదపోలు వెంకటేశ్వర్లు, ఏఎంసీ మాజీ చైర్మన్ రాంప్రసాద్‌చౌదరి, ఎంపీటీసీ ఛాంబర్ అధ్యక్షుడు సతీష్‌కుమార్, ఎంపీటీసీ కోటేశ్వరరావు, మండల టీడీపీ అధ్యక్షుడు సత్యనారాయణ, మండల తెలుగురైతు అధ్యక్షుడు నల్లమిల్లి చినగోపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరిమెళ్ళలో ఉచిత వైద్య శిబిరం

పెంటపాడు, జనవరి 6 : మండలంలోని పరిమెళ్ళలో శనివారం తాడేపల్లిగూడెం మదర్‌వన్నీని ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. వైద్యులు సత్యనారాయణ, సుమారు 155 మందికి ఉచితంగా వైద్య పరిక్షలు నిర్వహించి మందులు అందజేసినట్లు పీఆర్‌వో అశోక్ తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది సునీత తదితరులు పాల్గొన్నారు.

నేడు స్వచ్ఛభారత్

పెంటపాడు, జనవరి 6 : మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఆదివారం ఉదయం 6 గంటలకు జరిగే స్వచ్ఛాభారత్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో మల్లికార్జునరావు తెలిపారు. అనంతరం పెంటపాడు ఎస్‌టీవీఎన్ స్కూల్ ప్రాంగణం నుంచి వల్లూరుపల్లి వరకు 5కే రన్ జరుగుతుందని, కార్యక్రమానికి దేవాదాయ, ధర్మాదాయశాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు ముఖ్యఅతిథిగా హాజరవుతారన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొవాలని కోరారు.

మూణ్ణాళ్లకే ముక్కలైంది...

ఏడాది కాకుండానే కొండ్రుప్రోలులో ముక్కలవుతున్న సీసీ రోడ్డు

కొండ్రుప్రోలు(తాడేపల్లిగూడెం రూరల్), జనవరి 6 : ఏదైనా నిర్మాణం చేపట్టారంటే అది కనీసం కొద్ది సంవత్సరాలైనా ప్రజలకు సేవలందిస్తుందనే ఉద్దేశంతో నిర్మిస్తారు. అది భవనం అయినా, రోడ్డయినా.. అయితే కొండ్రుప్రోలులో ప్రభుత్వం కేటాయించిన రూ.20లక్షల నిధులతో నిర్మించిన సీసీ రోడ్డు కనీసం ఏడాదైనా గడవక ముందే 10 నెలలకే ముక్కలైంది. నాణ్యత పాటించకుండా మొక్కుబడిగా రోడ్డు వేశారంటూ స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై సర్పంచ్ మరకుర్తి వెంకటలక్ష్మిని వివరణ కోరగా ఆరోడ్డు నిర్మించిన వెంటనే పెద్ద వాహనాలు దాని పైనుంచి వెళ్లిపోవడం, నీరు పేరుకుపోవడం తదితర కారణాల వల్ల ఈ రోడ్డు అధ్వానంగా మారిందన్నారు. రూ.20 లక్షలతో నాలుగు రోడ్లు వేస్తే అందులో ఒక భాగమైన ఈ రోడ్డు మాత్రమే పోయిందని, దీన్ని కాంట్రాక్టర్ దృష్టికి తీసుకెళితే దాన్ని పునర్ నిర్మిస్తానన్నారని తెలిపారు.



రాళ్లు పైకి లేచిన సీసీ రోడ్డు



ముక్కలైన రోడ్డు

'నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు'

పెంటపాడు, జనవరి 6 : పండుగ పేరుతో నిబంధనలను ఉల్లంఘిస్తూ గ్రామాలలో కోడిపందాలు, జూదం లాంటివి నిర్వహిస్తే చట్ట ప్రకారం కఠినంగా చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ అల్లాడి వెంకటరమణ హెచ్చరించారు. శనివారం మండల పరిషత్త్ కార్యాలయంలో వీఆర్‌వోలు, వీఆర్ఏలు , కార్యదర్శులు, సర్పంచ్ లు, ఎంపీటీసీలకు కోడిపందాలు, జూదం జరగకుండా తీసుకునే చర్యలపై అవగాహనా సమావేశాన్ని నిర్వహించారు. అధ్యక్షత వహించిన తహసీల్దార్ వెంకటరమణ మాట్లాడుతూ ఎక్కడైన కోడిపందాలు నిర్వహిస్తే గ్రామస్తులు పోలీస్, రెవెన్యూ లేదా గ్రామ స్థాయి అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. వీటిని నిలువరించేందుకు మండల లెవిల్ మోనటరింగ్ కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. ఎస్ఐ వి.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఎవరైనా చట్టాలను ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎక్సైజ్ ఎస్ఐ శ్రీనివాసబాబు మాట్లాడుతూ పండుగ పేరుతో అనధికారప్రదేశాలలో మద్యం విక్రయాలు సాగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో మల్లికార్జునరావు, ఎంఈవో శ్రీనివాస్, ఈ వోపీఆర్‌డీ ఎస్‌వీ రమణరావు, పంచాయతీరాజ్ ఏఈ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



అవగాహనా సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ అల్లాడి వెంకటరమణ

విద్యార్థులు చదువులో రాణించాలి

జడ్పీ చైర్మన్ బాపిరాజు

పెంటపాడు, జనవరి 6 : ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు చదువులో రాణించాలని జడ్పీ చైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు అన్నారు. మండలంలోని కె.పెంటపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం 10 వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అందజేసారు. కార్యక్రమంలో సర్పంచ్ చోడగిరి సత్యనారాయణ, ఎంఈవో శ్రీనివాస్, హెచ్ఎం జి.బాలయ్య, ఎల్ఐసీ డీవో చోడగిరి వీరరాఘవలు (పెదబాబు) తదితరులు పాల్గొన్నారు.

ఉండి
నియోజకవర్గం

ఉండి - కాళ్ల - పాలకోడేరు

కోడి పందాలు నిర్వహిస్తే చర్యలు తప్పవ్

ఉండి, జనవరి 6 : కోడి పందాలు, జూదాలు ఆడితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ మంతెన రవివర్మ హెచ్చరించారు. శనివారం ఉండిలో ఆయన మాట్లాడుతూ యువతీ యువకులు ఉల్లాసవంతమైన ఆటలతో ముందుకు వెళ్ళాలన్నారు. తహశీల్దార్ దర్గాకిశోర్ మాట్లాడుతూ హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం కోడి పందాలు నిర్వహించరాదన్నారు. నిర్వహిస్తే చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బంగార్రాజు, మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు జుత్తుగ శ్రీను, జడ్పీటీసీ కరిమెరక తులసి, ఎంపీడీవో రెడ్డియ్య పాల్గొన్నారు.

సంక్షిప్తంగా


ఎన్ఎస్ఎస్ శిబిరంలో మాట్లాడుతున్న ఆదిత్య కళాశాల డైరెక్టర్ శ్రీనివాస్

కోపల్లె, వేంపాడులో ఎన్ఎస్ఎస్ సేవా కార్యక్రమాలు

కాళ్ళ, జనవరి 6 : కోపల్లె, వేంపాడు గ్రామాల్లో ఆదిత్య డిగ్రీ కళాశాల, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కోపల్లె మాజీ సర్పంచ్ వేగేశ్న కృష్ణంరాజు అన్నారు. శనివారం నుంచి 12వ తేదీ వరకు వివిధ సేవా కార్యక్రమాలు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎం శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మెగా వైద్య శిబిరం, 8వ తేదీన స్టూడెంట్ కెరీర్ గైడ్స్, 9న ఇంటింటికీ స్వచ్ఛభారత్ ప్రచారం, 10న ఉమెన్స్ పెర్ఫార్మెన్స్, 11న వైట్‌వాష్ ప్రోగ్రామ్, 12వ తేదీన ముగింపు కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ సత్యనారాయణ, ఆదిత్య కళాశాల ప్రిన్సిపాల్ అనురాధ ఎప్పటికప్పుడు ఈ క్యాంపును పర్యవేక్షించనున్నారు. ఈ కార్యక్రమంలో వేగేశ్న రంగరాజు, వేగేశ్న కృష్ణంరాజు, కోపల్లె సర్పంచ్ నాజాన ధనాజీరావు, వేంపాడు సర్పంచ్ దాసరి ప్రభావతి, ఎంపీటీసీ పద్మావతి పాల్గొన్నారు.

గొల్లలకోడేరులో ఫ్లెక్సీల రగడ

పాలకోడేరు, జనవరి 6 : గొల్లలకోడేరులో వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు కాస్త వివాదంగా మారింది. గొల్లలకోడేరులోని పాలకోడేరుకు వెళ్ళే మలుపులో వైసీపీ నాయకులు భారీ ఫ్లెక్సీలను జగన్ పుట్టిన రోజున ఏర్పాటు చేశారు. దాని పక్కనే మరో చిన్న ఫ్లెక్సీని కూడా ఏర్పాటు చేశారు. అయితే తెలుగుదేశం నాయకులు జన్మభూమి-మాఊరు కార్యక్రమాలను పురస్కరించుకుని శనివారం అదే ప్రాంతంలో వైసీపీ ఫ్లెక్సీలకు ముందు టీడీపీ ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. దీంతో ఇరువర్గాల కార్యకర్తల మధ్య వివాదం తలెత్తింది. గ్రామ కార్యదర్శి శంబు మాధవుడు, వీఆర్వో శ్రీనివాస్ ఫ్లెక్సీల ప్రదేశానికి వెళ్ళి పరిశీలించి, ఎవరూ గొడవలు పడొద్దని చెప్పి వెళ్ళిపోయారు. వైసీపీ నాయకులు మాత్రం ఆ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ పీవీఎల్.నరసింహరాజుకు ఫిర్యాదు చేశారు. దీంతో ఆయన ఆ ప్రాంతాన్ని పరిశీలించి ఎస్ఐ వెంకటేశ్వరరావుకు ఫిర్యాదు చేశారు. ఈయన వెంట శ్రీనివాసవర్మ, సుబ్రహ్మణ్యం, గాంధీ, వర్మ తదితరులు పాల్గొన్నారు.

సినిమాలు

ఆకివీడు :

విజయ ఏసీ	ఎంసీఏ
విజయ మినీ ఏసీ	హలో
వెంకటలక్ష్మి	ఒక్క క్షణం
సంగీత	జూలియట్ ఇడియట్
శ్రీవెంకట గంగారత్నం	---


ఉప్పులూరులో నాట్లు వేస్తున్న కూలీలు

చురుగ్గా వరి నాట్లు..

ఉండి, జనవరి, 6 : దాళ్వా వరి నాట్లు చురుగ్గా సాగుతున్నాయి. సాగు నీటి కొరత నేపథ్యంలో నాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని వ్యవసాయాధికారులు రైతులకు సూచించారు. అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అయితే సార్వా పనులు అనుకున్న సమయానికి పూర్తి కాకపోవడం, సాగునీరు ఆయా ప్రాంతాల్లో పూర్తిగా అందకపోవడంతో రైతులు ఒకింత పనులు చేపట్టడంలో ఆలస్యమైంది. ప్రస్తుతం రైతులు దాళ్వా నాట్లుపై దృష్టి పెట్టారు. ఉండి మండలంలోని ఉండి, ఉప్పులూరు, యండగండి, పాందువ్వ, ఆరేడు, కోలమూరు, పెదపుల్లేరు తదితర గ్రామాల్లో వరి నాట్లు చురుగ్గా సాగుతున్నాయి. చెరుకువాడలోని శివారు ప్రాంతాలతోపాటు మండలంలోని పలు శివారు ప్రాంతాలకు సాగునీరు అందడంలేదని, తక్షణమే అందించాలని రైతులు కోరుతున్నారు. ఒక పక్క వరి చేల్లో దమ్ములు, మరో పక్క నాట్లుతో రైతులంతా బిజీ బిజీగా ఉన్నారు.

అర్హులందరి సంక్షేమమే ధ్యేయం

ఉండి, పాలకోడేరు, కాళ్ళ, జనవరి 6 : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే జన్మభూమి లక్ష్యమని ఎమ్మెల్యే శివరామరాజు అన్నారు. శనివారం వెలివర్రు, చిలుకూరు గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు జరిగాయి. సర్పంచ్‌లు సాగనబోయిన దుర్గారావు, రుద్రరాజు బంగార్రాజు అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించడానికి తాను కృషి చేస్తున్నట్టు తెలిపారు.వెలివర్రు, చిలుకూరు గ్రామాల్లో మంచి నీటి సమస్యలు పరిష్కరించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. చంద్రన్న సంకాంత్రి కానుకలు, రేషన్‌కార్డులను అందించారు. కార్యక్రమంలో వెలివర్రు అమ్మవారి ఆలయ కమిటీ చైర్మన్ కళ్ళేపల్లి సతీష్‌రాజు, టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు పొత్తూరి వెంకటేశ్వరరావు, గ్రామపార్టీ అధ్యక్షుడు సోమరాజు, టీడీపీ మండల అధ్యక్ష, కార్యదర్శులు జుత్తుగ శ్రీను, మోపిదేవి శ్రీను,జడ్పీటీసీ తులసి, ఎంపీపీ లక్ష్మీ, చిలుకూరు బోసురాజు, తహసీల్దార్ దుర్గాకిశోర్, ఎంపీడీవో రెడ్డియ్య తదితరులు పాల్గొన్నారు.


వంట సామగ్రి అందజేస్తున్న ఎమ్మెల్యే

పాలకోడేరు మండలంలో.. గొల్లలకోడేరులో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఎమ్మెల్యే శివరామరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకే జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రవేశపెట్టారన్నారు. గ్రామాలను అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని, రానున్న రోజుల్లో అర్హులైన ప్రతీ ఒక్కరికి పింఛన్‌లు, ఇళ్ళస్థలాల్లు, రేషన్ కార్డులు అందిస్తామన్నారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలను, రేషన్ కార్డులను, పాస్ పుస్తకాలను ఎమ్మెల్యే అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ గాదిరాజు సూర్యనారాయణరాజు, టీడీపీ గ్రామ అధ్యక్షుడు కాజా వీరాస్వామి, ఎంపీపీ కునాథరాజు కృష్ణకుమారి, జడ్పీటీసీ నేతల బేబి, బత్తెన నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.


ఉండి మండలం చిలుకూరులో జరిగిన జన్మభూమిలో ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే శివ

కాళ్ళ మండలంలో.. మాలవానితిప్ప, బోసుకాలనీ గ్రామాల్లో శనివారం జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు.మాలవానితిప్ప జన్మభూమి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్ని ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించడంతో పాటు అభివృద్ధి ఫలాలు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. బోసుకాలనీలో అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభించారు. దాత ఎంఎస్ఎన్ రాజు ఆధ్వర్యంలో అంగన్‌వాడీ పాఠశాలకు వంట సామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ఆరేటి వెంకటరత్నప్రసాద్, జడ్పీటీసీ బర్రె శ్రీవెంకటరమణ, నీటి సంఘం అధ్యక్షుడు ముదుండి శ్రీనివాసరాజు, టీడీపీ మండలాధ్యక్షుడు గుండా బత్తుల వెంకటనాగేశ్వరరావు, సర్పంచ్ మేడిది ప్రభుదాసు, తదితరులు పాల్గొన్నారు.


కోడి పందాల బరులు నిర్వహించే వ్యక్తులతో మాట్లాడుతున్న డీఎస్పీ ప్రభాకర్‌బాబు

హైకోర్టు ఆదేశాలు పాటించాల్సిందే

▸▸ నరసాపురం డీఎస్పీ ప్రభాకరబాబు

కాళ్ళ, ఆకివీడు, జనవరి 6 : హైకోర్టు ఆదేశాల మేరకు గ్రామాల్లో కోడి పందాలు, పేకాట, జూదాలు నిషేధించామని, అతిక్రమించిన వారు శిక్షార్హులవుతారని నరసాపురం డీఎస్పీ డీటీ.ప్రభాకరబాబు అన్నారు. కాళ్ళ, ఆకివీడు పోలీస్‌స్టేషన్‌ల వద్ద ప్రజలతో అవగాహన సదస్సు నిర్వహించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందాలు, ఇతర జూదాలు ఆడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామంలో అటువంటి జరిగితే గనుక పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు. గ్రామాల వారీగా కోడిపందాలు నిర్వహించవద్దంటూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశామన్నారు. కోడిపందాలకు బరులు సిద్ధం చేస్తే వారిపై చర్య లు తీసుకుంటామన్నారు. ఎప్పటికప్పుడు కోడిపందేలు, జూదాలు నిర్వహించిన వారిపై నిఘా నిర్వహిస్తామన్నారు. మహిళలతో ఎక్కడైనా అసభ్యకర నృత్యాలు, కోడి పందాలు, జూద క్రీడలు నిర్వహించినా శిక్షలు కఠినంగా ఉంటాయన్నారు. మహిళలను గౌరవించడం మన సంప్రదాయమని, అటువంటి సంప్రదాయాలను అం దరూ పాటించాలన్నారు. కాళ్ళ, ఆకివీడు ఎస్ఐ లు రాజ్‌కుమార్, ఎస్ఐ సుధాకర్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలను ఆదుకునే వైసీపీ : పీవీఎల్

ఉండి, జనవరి 6 : ప్రజల సమస్యలను పరిష్కరించి వారిని ఆదుకునేది వైసీపీ అని నియోజకవర్గ కన్వీనర్ పీవీఎల్.నరసింహరాజు అన్నారు. శనివారం వాండ్రం గ్రామంలో ఇంటింటికీ వైసీపీ, రచ్చబండ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు నవరత్నాలు పథకాలను పీవీఎల్ వివరించారు. ప్రజలంతా తమకు అండగా నిలవాలన్నారు. ప్రజా సమస్యలను తెలిసికుని వారి సమస్యలను పరిష్కరించడానికి పార్టీ అధినేత జగన్ పాదయాత్రను చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గుళిపల్లి అచ్చారావు, జిల్లా కమిటీ నాయకుడు అల్లూరి వెంకట్రాజు, బుద్ధరాజు రంగరాజు, కనపాల యేసు, తదితరులు పాల్గొన్నారు.


వాండ్రంలో ఇంటింటికీ వైసీపీ

పేదలకు దుప్పట్లు, పండ్లు అందజేత

కాళ్ళ, జనవరి 6 : జక్కరం గ్రామంలోని శ్రీవెంకటేశ్వర రైస్‌మిల్లు ఆవరణలో వేగేశ్న రామ్మూర్తిరాజు ఆధ్వర్యంలో శనివారం పేద వృద్ధులకు దుప్పట్లు, పండ్లు అందించారు. వేగేశ్న రామ్మూర్తి తండ్రి కొనలపల్లి మాజీ సర్పంచ్ వేగేశ్న వెంకటరామరాజు జ్ఞాపకార్థం 50మంది పేదలకు ఈ సహాయం అందించినటుజ్జి సంఘ సేవకుడు అల్లు శ్రీనివాస్ తెలిపారు. తండ్రి పేరున ప్రతీ నెలా పేదవారికి సాయం ఆయన అందిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు.


వృద్ధులకు దుప్పట్లు అందచేస్తున్న దృశ్యం

ఉంగుటూరు
నియోజకవర్గం

ఉంగుటూరు - గణపవరం - నిడమర్రు - భీమడోలు

వైభవంగా ఆరాధనోత్సవాలు

భీమడోలు, డిసెంబరు 6: గుండుగొలనులోని సీతారామస్వామి ఆలయంలో శనివారం త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవాలు వైభవంగా జరిగాయి. మూడు రోజులపాటు ఆరాధనోత్సవాలు నిర్వహించను న్నట్టు కొండా గంగరాజు కుమార్ తెలిపారు. 8న సీతారామస్వామికి లక్ష తులసి దళార్చన, సామూహిక లక్ష కుంకుమార్చన జరుగుతాయన్నారు.



సంక్షిప్తంగా



ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

ఉంగుటూరు, జనవరి 6: ఉచిత వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని ఉంగుటూరు జడ్పీటీసీ సభ్యుడు చింతల శ్రీనివాస్ అన్నారు. శనివారం కైకరం వనచర్ల ఫంక్షన్‌ప్లాజాలో పీఎంపీ అసోసియేషన్, కైకరం స్టేట్ బ్యాంక్ ఆధ్వర్యంలో విజయవాడ కామినేని ఆసుపత్రి వైద్యులు ఉచిత గుండె వైద్య శిబిరం, మోకాళ్ళ నొప్పుల శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ యాళ్ళ సుజీవరావు, కైకరం ఎస్‌బిఐ మేనేజర్ చక్రధరరావు, కామినేని హాస్పిటల్ గుండెవ్యాధి నిపుణులు డాక్టర్ ఎన్.సత్యనారాయణ, మోకాళ్ళ వ్యాధి నిర్ధారణ నిపుణులు కెవి గురువర్ధన్‌కుమార్, పీఎంపీ అసోసియేషన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి బిటి రాజు, జిల్లాఅధ్యక్షులు మూర్తి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సేవా భావాన్ని అలవర్చుకోవాలి

ఉంగుటూరు, జనవరి 6: ప్రతి ఒక్కరూ విద్యార్థి దశ నుంచే సేవా భావాన్ని అలవర్చుకోవాలని తాడేపల్లిగూడెం ఆదిత్య డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ ఇంద్రనీల్ అన్నారు. శనివారం ఉంగుటూరు మండలం బాదంపూడిలో ఆదిత్య డిగ్రీ కాలేజీ ఆధ్వర్యంలో వారంరోజుల పాటు జరిగే ఎన్‌ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ప్రారంభమైంది. కార్యక్రమంలో సర్పంచ్ భగవాన్, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ రవి కుమార్ పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో స్వాస్థ్య విద్యావాహిని

భీమడోలు, డిసెంబరు 6: మండలంలోని ఆగడాలలంక, లక్ష్మీపురం గ్రామాల్లో స్వాస్థ్య విద్యా వాహిని కార్యక్రమం నిర్వహించారు. ఆశ్రం వైద్య విద్యార్థులు, పూళ్ళ పీహెచ్‌సీ సిబ్బంది గ్రామాల్లో పర్యటించి చేతుల పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్ర మంలో వైద్య విద్యార్థులు మౌనిక, ఆనంద్, గీతాంజలి, సిబ్బంది, సునీల్, కనకదుర్గ, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సినిమాలు

గణపవరం :	
మహాలక్ష్మి	సప్తగిరి ఎల్ఎల్‌బీ
కుమారి	ఒక్క క్షణం
భీమడోలు :	
శ్రీనివాస	ఎంసీఏ

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు
- 4 మండలాల్లో జన్మభూమి
- సమస్యలు తెలపాలని సూచన

భీమడోలు, డిసెంబరు 6: రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు అన్నారు. మండలంలోని కోడూరుపాడు, కోరుకల్లు గ్రామాల్లో జరిగిన జన్మభూమి- మాఊరు 5వ విడత కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు సంక్షేమానికి ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హులకు సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గ్రామాల్లో మంజూరైన రేషన్ కార్డులు, పింఛను మంజూరు పత్రాలు, గృహ రుణాల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాలకు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా పలువురు గర్భిణులకు సామూహిక సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. విద్యార్థులకు క్రీడాపోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ప్రత్యేకాధికారి శ్రీనివాస్, తహసీల్దార్ గంగరాజు, ఎంపీడీవో విజయలక్ష్మి, ఎంపీపీ రామ తులసమ్మ, జడ్పీటీసీ పెద్దిరాజు, సర్పంచులు విజయ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



కోరుకొల్లులో రైతులకు పశుదాణాను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు

జన్మభూమితో ఉత్తేజం...

గణపవరం, జనవరి 6: జన్మభూమి- మాఊరు ప్రజలను ఉత్తేజపరుస్తోందని ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు అన్నారు. శనివారం జల్లికాకినాడ, కేశవరం, ఎస్.కొండేపాడు గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌లు శిరీషాచంద్రకుమారి, కరుణకాంతం, తోట సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశాల్లో ఎమెల్యే ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ సమస్యలు ఏమైనా ఉంటే సభలో అధికారుల వద్దకు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో రేషన్ కార్డులు, చంద్రన్న బీమా, చంద్రన్నకానుక పంపిణీ చేసి గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. తహసీల్దార్ ఎ.మధుసూదనరావు, ఎంపీడీవో పద్మ, ఏవో పార్థసారథి, టీడీపీ రాష్ట్ర నాయకులు నాయుడు రామచంద్ర రావు, జిల్లా నీటిసంఘం సభ్యుడు దండు వెంకట్రామరాజు, పార్టీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాళ్ళ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

కొల్లేరు ప్రాంత అభివృద్ధికి కృషి..

నిడమర్రు, జనవరి 6: కొల్లేరు ప్రాంత అభివృద్ధి కోసం తెలుగుదేశం ప్రభుత్వం ఎంతోగానే కృషి చేస్తోందని ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు అన్నారు. తోకలపల్లి, బైనేపల్లి గ్రామాల్లో జన్మభూమి సమావేశాలు సర్పంచ్‌లు గణతల మహాలక్ష్మి, మీసాల పైడియ్యాల అధ్యక్షతన నిర్వహించారు. తోకలపల్లిలో జరిగిన జన్మభూమిలో రేషన్‌కార్డులు, స్కాలర్‌షిప్‌లు 42 మందికి అందించారు. నాలుగు డ్వాక్రా గ్రూపులకు రూ.3.70లక్షలు రుణాలు అందించారు. తోకలపల్లిలో ప్రజల వద్ద నుంచి 45 ఫిర్యాదులు అందాయి. బైనేపల్లి సభలో ఎమ్మెల్యే ప్రజలతో ముచ్చటించారు. తోకలపల్లిలో ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్టడీమెటీరియల్‌ను అందించారు. ఎస్సీ కమ్యూనిటీ హాలును ప్రారంభించారు. జడ్పీటీసీ దివాకరరావు, ఎంపీపీ మాణిక్యాలరావు, ఎంఈవో నరసింహమూర్తి, తహసీల్దార్ ఎన్.సుందరరాజు పాల్గొన్నారు.

పుంతరోడ్ల నిర్మాణానికి నిధులు..

ఉంగుటూరు, జనవరి 6: నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఎమ్మెల్యే గన్ని అన్నారు. శనివారం మండలంలోని తల్లాపురం, నారాయణపురం, ఉంగుటూరు, కాగుపాడు గ్రామాల్లో జన్మభూమి జరిగింది. ఉంగుటూరు గ్రామసభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మార్కెట్ కమిటీ తరపున రూ.10 కోట్లు పుంతరోడ్ల నిర్మాణానికి నిధులు త్వరలో వస్తాయని వాటిని పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. కాగుపాడు గ్రామసభలో కడియాల రామయ్య, షిరిడీ సాయి సేవా సమితి ఆధ్వర్యంలో 400 మంది విద్యార్థులకు యూనిఫారం, టై, బెల్టు, గుర్తింపు కార్డులు ఇచ్చారు. 300 మంది వృద్ధులు, వితంతువులకు దుస్తులు పంపిణీ చేశారు.

నేడు 5కే రన్ : ఏర్పాట్లు పూర్తి

ఉంగుటూరు, జనవరి 6: రాష్ట్ర ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమంలో భాగంగా 5కె రన్‌ను ఆదివారం నిర్వహించనుంది. ఇందులో భాగంగా జిల్లాస్థాయి 5కె రన్‌ను ఉంగుటూరు మండలం నారాయణపురం చింతలపాటి బాపిరాజు స్టేడియంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా శనివారం డీఎస్‌డీవో ఎస్‌ఎ అజీజ్, శ్యాప్ డిప్యూటీ డైరక్టర్ కొండలరావు, జిల్లా ఒలంపిక్ సంఘ ప్రధాన కార్యదర్శి ఆదిరెడ్డి సత్యనారాయణలు రూట్‌మ్యాప్‌ను ఖరారు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాపిరాజు స్టేడియం నుంచి ప్రారంభమై జిల్లా పరిషత్ హైస్కూల్, రైల్వే స్టేషన్ రోడ్డు మీదుగా చేబ్రోలు శివారులోని పాత టౌన్‌హాలు వరకు అక్కడ నుంచి వెనుతిరిగి అదే మార్గంలో బాపిరాజు స్టేడియంకు చేరుకునేలా ఏర్పాట్లు చేశారు.

కోడి పందాలు నిర్వహిస్తే చర్యలు

గణపవరం, జనవరి 6: కోడిపందాలు నిర్వహించేందుకు బరులు ఏర్పాటు జరగకుండా ముందస్తుగానే నిలువరింపచేయడం వల్ల కోడిపందాలు అడ్డుకోవచ్చుని తహసీల్దార్ మధుసూదనరావు స్పష్టం చేశారు. శనివారం మండలపరిషత్ కార్యాలయంలో వీఆర్వోలు, కార్యదర్శులకు కోడిపందాల నిషేధంపై సమావేశం నిర్వహించి మాట్లాడుతూ కోడిపందాలు, గుండాట, జూదం వంటి క్రీడలు జరగనివ్వకుండా రెవిన్యూ అధికారులు, కార్యదర్శులు,పోలీసులు సమిష్టిగా నివారణకు కృషిచేయాలన్నారు. ఎంపీడీవో పద్మ మాట్లాడుతూ ప్రజల్లో చైతన్యం కోసం ప్రతిరోజూ గ్రామసభలు ఏర్పాటుచేసి సంబంధిత ఫోటోలు, పత్రికా క్లిప్పింగ్స్ తమ కార్యాలయంలో అందించాలన్నారు. ఎస్ఐ డి.హరికృష్ణ మాట్లాడుతూ ముందస్తుగా బరులు ఏర్పాటుచేసే ప్రదేశాలను గుర్తించి నిర్వాహకులకు నోటీసులు జారీ చేశామన్నారు.

విలేజ్ కమిటీల ఏర్పాటు

నిడమర్రు, జనవరి 6: కోడిపందాలు, జూదం, గుండాట నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ సుందరరాజు అన్నారు. శనివారం ఎనికేపల్లి, భువనపల్లి గ్రామాల్లో విలేజ్ కమిటీలను ఏర్పాటుచేశారు. ఈ కమిటీల్లో తహసీల్దార్, సబ్‌ఇన్‌స్పెక్టర్, స్థానిక వీఆర్వో, పంచాయతీ కార్యదర్శి, ఫోటోగ్రాఫర్ సభ్యులుగా ఉంటారు. నిడమర్రు యస్సై యం.వీరబాబు కోడిపందాలు నిర్వహించే స్థల యజమానులపై చర్యలు తీసుకుంటామన్నారు.

కోడిపందాలు నిర్వహిస్తే చర్యలు

భీమడోలు, డిసెంబరు 6: కోడి పందాల నిర్వహణ, జూదం ఆడితే శిక్షార్హులని భీమడోలు ఎస్ఐ గంగాధర్ హెచ్చరించారు. పూళ్ళలో కోడి పందాలు, పేకాట కట్టడిపై భీమడోలు పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్ఐ మాట్లాడుతూ కోడిపందాల నిర్వహణపై సమాచారం అందించిన వారి వివరాలను రహస్యంగా ఉంచు తామని, పోలీసులకు గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి బి. బలరాం

సాగు నీరందించడంలో విఫలం

- సీపీఎం జిల్లా కార్యదర్శి బలరాం

గణపవరం, జనవరి 6: రాష్ట్ర ప్రభుత్వం దాళ్వా సాగుకి సాగునీటిని అందించడంలో ఘోర వైఫల్యం చెందిందని సీపీఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం ఆరోపించారు. శనివారం గణపవరం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టిసీమ పేరుతో నవంబర్ నెలాఖరు వరకు గోదావరి జలాలను తోడటం వల్లే ప్రస్తుతం నీటి ఎద్దడి ఏర్పడిందని, వేరే ప్రాంతాల నుంచి నీటిని తీసుకువస్తున్నామని ప్రకటనలు గుప్పిస్తున్నా క్షేత్రస్థాయిలో చర్యలు శూన్యమని ఆరోపించారు. ఆక్వా, వరి రంగాలపై ఫిబ్రవరిలో మూడురోజుల పాటు భీమవరంలో జరిగే సీపీఎం రాష్ట్ర మహాసభల్లో చర్చిస్తామని బలరాం వెల్లడించారు. గణపవరం, నిడమర్రు మండలాల్లోని రైతు సమస్యలపై సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. సమావేశంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు నరసింహారావు, ఆంజనేయులు, ఎల్.రమణారావు, జి.సత్యనారాయణ పాల్గొన్నారు.

రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలి

భీమడోలు, డిసెంబరు 6: రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని సీపీఎం భీమడోలు ఏరియా కన్వీనర్ ఆర్.లింగరాజు డిమాండ్ చేశారు. సీపీఎం రాష్ట్ర మహాసభలు ఫిబ్రవరి 10, 11, 12 తేదీల్లో భీమవరంలో జరుగుతున్న సందర్భంగా భీమడోలు పార్టీ కార్యాలయంలో పోస్టర్‌ను పార్టీ నాయకులు శనివారం ఆవిష్కరించారు. సీపీఎం నాయకులు, కార్యకర్తలు సమావేశానికి తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆచంట నియోజకవర్గం

ఆచంట - పెనుగొండ - పెనుమంట్ర - పోడూరు

కోడిపందాలు నిర్వహిస్తే చర్యలు తప్పవు..

పెనుగొండ, జనవరి 6 : సంక్రాంతి పండుగల పేరుతో ఎక్కడైనా కోడిపందాలు నిర్వహిస్తే చర్యలు తప్పవని పెనుగొండ తహసీల్దార్ బొడ్డు శ్రీనివాసరావు కోరారు. పెనుగొండ మండలం దేవ గ్రామంలో, పెళ్లికూతురమ్మ చెరువులో శనివారం కోడిపందాలు నిర్వహించవద్దంటూ అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఐ బి.వై.కిరణ్‌కుమార్, సర్పంచ్ వెలిచేటి బాబూరాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

సంక్షిప్తంగా



కొడమంచిలి వెంకన్నకు పూజలు

ఆచంట, జనవరి 6 : కొడమంచిలిలో ప్రసిద్ధిగాంచిన వేంకటేశ్వరస్వామి, అభయాంజనేయస్వామి ఆలయాలు శనివారం భక్తులతో కిటకిటలాడాయి. సుదూర ప్రాంతాల భక్తులు పెద్దఎత్తున ఆలయానికి వచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఆధ్యాత్మిక గురువు మానేపల్లి ఉమామామలింగేశ్వర శర్మ ఆధ్వర్యంలో ఈ పూజలు నిర్వహించారు.

విద్యా వ్యవస్థపై చిన్నచూపు

ఆచంట, జనవరి 6 : విద్యా వ్యవస్థపై ప్రభుత్వానికి చిన్నచూపు సరికాదని వైసీపీ విద్యార్థి విభాగం నాయకుడు అరిగెల సురేష్ బాబు ఆవేదన వ్యక్తంచేశారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో విద్యార్థి విభాగం ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. నియోజకవర్గ కేంద్రమైన ఆచంటలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి అద్దంపడుతోందన్నారు. మండల కేంద్రంలోని పన్నెండు గ్రామాల్లో విద్యార్థులు ఉన్నత విద్యకోసం దూర ప్రాంతాలకు వెళ్ళాల్సి వస్తుందన్నారు. డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయకపోతే పెద్దఎత్తున ఉద్యమిస్తామన్నారు. ఈ సమావేశంలో వైసీపీ విద్యార్థి విభాగం కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వీయ రక్షణతో ఆత్మ విశ్వాసం పెరుగుతుంది

పెనుగొండ, జనవరి 6 : విద్యార్థినులు స్వీయ రక్షణలో శిక్షణ పొందడంతో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని ప్రిన్సిపల్ ఎన్వీ రమణమూర్తి అన్నారు. పెనుగొండ ఎస్వీకేపీ అండ్ పితాని వెంకన్న జూనియర్ కళాశాలలో గ్లోబల్ సపోర్ట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మూడు రోజుల స్వీయరక్షణ కార్యక్రమం శనివారం ప్రారంభమైంది. గ్లోబల్ సపోర్ట్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకురాలు కుమారి త్రిశల మాట్లాడుతూ సుమారు 6 వేలమంది విద్యార్థినులకు శిక్షణ ఇచ్చినట్టు వివరించారు. విద్యలో ఆరో తరగతి నుంచి డిగ్రీ వరకు స్వీయ శిక్షణను పాఠ్యాంశంగా చేర్చాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

హోలీ ఏంజల్స్‌లో సంక్రాంతి

పెనుగొండ, జనవరి 6 : సిద్ధాంతం హోలీఏంజల్స్ స్కూల్లో శనివారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. సంక్రాంతి ముగ్గులు, భోగిమంటలు వేశారు. స్కూలు సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆటపాటలతో పండుగను జరుపుకోవాలి : సీఐ

ఆచంట, జనవరి6 : యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని పాలకొల్లు రూరల్ సీఐ కె.రజనీ కుమార్ అన్నారు. సంక్రాంతి సందర్భంగా యువత చెడు మార్గం పట్టకుండా ఉండేందుకు శనివారం స్థానిక ఎంవీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఐ ఏజీఎస్ మూర్తి ఆధ్వర్యంలో విద్యార్థులకు వాలీబాల్, కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఐ రజనీ కుమార్ పోటీలను తిలకించారు. ఈసందర్భంగా విజేతలకు సీఐ షీల్డు, బహుమతులు అందజేసి మాట్లాడుతూ కోడిపందాలు, జూదాలు వంటి వాటిని పండగలకు సాంప్రదాయలు కాకూడదని, సంక్రాంతి పండుగను అనేక రకాల సాంప్రదాయ పద్ధతుల్లో ఆనందంగా జరుపుకోవచ్చన్నారు. సంక్రాంతి పండుగను ఆట, పాటలతో ఉల్లాసంగా జరుపుకోవాలన్నారు. కోడి పందాలు, జూదాల వల్ల కలిగే నష్టాన్ని ప్రతి ఒక్కరికీ విద్యార్థులు అవగాహన కల్పించాలన్నారని.కార్యక్రమంలో ఎస్సై ఏజీఎస్ మూర్తి, కళాశాల ప్రిన్సిపాల్ వి శ్రీనివాసరావు, హెచ్ఎం ఎం.రాంబాబు, లెక్చరర్లు, స్థానిక పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఆచంటలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న సీఐ రజనీ కుమార్



వేమవరంలో జరిగిన గ్రామ సభలో మాట్లాడుతున్న సర్పంచ్ స్వర్ణకుమారి



గరువులో సంక్రాంతి సరుకులు అందజేస్తున్న మంత్రి పితాని

నియోజకవర్గ అభివృద్ధిని అడ్డుకోవద్దు

» జన్మభూమి - మా ఊరు సభల్లో మంత్రి పితాని సత్యనారాయణ

ఆచంట, జనవరి 6 : నియోజకవర్గాన్ని అన్నివిధాల అభివృద్ధి చేయాలని కృషి చేస్తుంటే కొందరు కోర్టులకు వెళ్లి అడ్డుకుంటున్నారని మంత్రి పితాని సత్యనారాయణ పేర్కొన్నారు. శనివారం ఆచంట, శేషమ్మచెరువు గ్రామాల్లో జరిగిన జన్మభూమి - మా ఊరు సభల్లో పాల్గొని ఆయన మాట్లాడారు.కావాలనే కొంత మంది అభివృద్ధికి అడ్డుకుంటున్నారని, ఇది సరికాదని మంత్రి పితాని హితవు పలికారు. అనంతరం జన్మభూమి సభలో అర్హులకు సంక్షేమ పథకాలు అందజేశారు. వేమవరంలో సర్పంచ్ కనపాల స్వర్ణకుమారి అధ్యక్షతన జన్మభూమి నిర్వహించారు. జడ్పీ చైర్మన్ ముళ్లపూడి బాపి రాజు అందజేసిన స్టడీ మెటీరియల్‌ను సర్పంచ్ స్వర్ణకుమారి టెన్త్ విద్యార్థులకు అందజేశారు. అలాగే గ్రామానికి చెందిన దాత చల్లా కోటేశ్వర రావు ప్రతీ నెలా వృద్ధులకు ఇస్తున్న పింఛన్‌ను కూడా అందజేశారు. కార్యక్రమాల్లో టీడీపీ గ్రామాధ్యక్షుడు బేసే కోట సత్యనారాయణ,చేనేత సొసైటీ అధ్యక్షుడు అందే గంగాధరుడు, కన పాల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

క్షేత్ర స్థాయిలో సమస్యలు గుర్తిస్తాం..

పోడూరు, జనవరి6 : క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యలు పరిష్కరించడం, పాలనలో జరిగే లోటు పాట్లను వెలికితీయ డానికే జన్మభూమి - మాఊరు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి పితాని సత్యనారాయణ అన్నారు. మండలంలోని పి.పోలవరం, కవిటం, జగన్నాధపురం, పోడూరు గ్రామాల్లో శనివారం జన్మభూమి- మా ఊరు కార్యక్ర మాలు నిర్వహించి సభల్లో లబ్దిదారులకు రేషన్‌కార్డులు, పింఛన్లు అందజేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బొక్కా నాగేశ్వరరావు, మండలాధ్యక్షుడు గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, ఏఎంసీ వైస్ చైర్మన్ రుద్రరాజు రవి, గుబ్బల రాంబాబు పాల్గొన్నారు.

ఎంపీటీసీ వెంకటరెడ్డికి సన్మానం..

వరి సాగులో సాంకేతిక పద్ధతులపై టీడీపీ మండల అధికార ప్రతినిధి ఎం.పి.టి.వెంకటరెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమని మంత్రి పితాని సత్యనారాయణ అన్నారు. కవిటంలో శనివారం జరిగిన జన్మభూమి సభలో వెంకటరెడ్డిని మంత్రి సన్మానించారు. వెంకటరెడ్డి అమెరికాలో ప్రపంచ పర్యావరణ పురస్కారం అందు కోవడం అభినందనీయమన్నారు.

1100కి వచ్చిన సమస్యలపై దృష్టి..

పెనుమంట్ర, జనవరి 6 : ప్రభుత్వ సంక్షేమ పథకాలు అ ర్హులందరికీ అందేలా కృషి చేస్తున్నట్టు మంత్రి పితాని సత్యనారాయణ తెలిపారు. శనివారం పొలమూరు, గరువు గ్రామాలలో జరిగిన జన్మభూమి సభల్లో మంత్రి పితాని పాల్గొని కొత్తగా మంజూరైన రేషన్ కార్డులు, పింఛన్లు ఉపకార వేతనాలు అందజేశారు.1100 నెంబర్‌కు వచ్చిన సమస్యలను జన్మభూమి సభలో పరిష్కరిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో పెనుగొండ ఏఎంసీ చైర్మన్ సానబోయిన గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

దాళ్వా సాగు ఎలా చేపట్టమంటారు?

» ఎమ్మెల్యే నిమ్మలను నిలదీసిన పెనుమదం రైతులు
» చర్యలు తీసుకోవాలంటూ ఇరిగేషన్ అధికారులకు సూచన

పోడూరు, జనవరి 6 : దాళ్వా సాగు పనులు చేసుకునేందుకు బోదెల్లో చుక్కనీరు లేదని దాళ్వా ఊడ్చమంటారా? మేనేయమంటారా? అంటూ పెనుమదం రైతులు ముక్తకంఠంతో ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడును నిలదీశారు. చుట్టు పక్కల గ్రామాల్లో వరి నాట్లు పూర్తియ్యాయని ఇక్కడ చుక్కనీరు రాక ఇంత వరకు దాళ్వా పనులు ప్రారంభించలేదని రోజూ కాల్వలు, బోదెలు చుట్టూ తిరగడం సరిపోతోందని అప్పిచెర్వు, చిట్టితగుంట, అల్లంగుంట రైతులు ఎమ్మెల్యే నిమ్మల దగ్గర తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు సాగునీటి ఎద్దడి నివారణలో భాగంగా పెనుమదం విచ్చేశారు. ఎమ్మెల్యే వస్తున్నారన్న సమాచారంతో ఏరియాల్లోని రైతులు ఆయనరె చుట్టుముట్టి సాగునీటి కోసం ఏకరువు పెట్టారు. దీంతో ఎమ్మెల్యే బీడువారిన చేలల్లోకి వెళ్లి కాల్వలను పంట బోదెలను పరిశీలించి సాగునీటి సరఫరాపై ఇరిగేషన్ అధికారులను ఆరా తీశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే నిమ్మల ఆయా ఏరియాల్లోని రైతులతో మాట్లాడుతూ సాగునీటి ఎద్దడి నివారణకు అన్ని రకాల చర్యలు తీసుకుని దాళ్వాకు సరిపడ సాగునీరు అందిస్తామని బరోసా ఇచ్చారు. రైతులు పంట బోదెలను శుభ్రం చేసుకుని నీటి సరఫరాకు ఆటంకం లేకుండా చూసుకోవాలని సూచించారు. తక్షణమే ఏరియా పొలాలకు సాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు ఎమ్మెల్యే నిమ్మల సూచించారు. జడ్పీటీసీ బొక్కా నాగేశ్వరరావు, పెనుమదం సొసైటీ అధ్యక్షుడు దొంగ సూర్యప్రసాదు, పాలకొల్లు వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ వైస్ చైర్మన్ పెన్మెత్స రామభద్రరాజు, పెనుమదం నీటి సంఘం అధ్యక్షుడు కడలి ఆంజనేయులు, టీడీపీ గ్రామాధ్యక్షుడు రావకొండ విశ్వనాథం పలువురు నాయకులు ఎమ్మెల్యే నిమ్మల వెంట ఉన్నారు.



వరి పొలాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

సాంకేతిక విద్యపై అవగాహన ర్యాలీ

పోడూరు, జనవరి 6 : జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో భాగంగా సాంకేతిక విద్య అవశ్యకతను వివరిస్తూ పోడూరు కల్వల్ డి.ఎస్.రాజు పాలిటెక్నిక్ విద్యార్థులు శనివారం ర్యాలీ చేపట్టారు. రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి పితాని సత్యనారాయణ పాల్గొన్ని పోడూరు,జగన్నాధపురం, పి.పోలవరం, కవిటం గ్రామాల్లో పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డి.వి.ప్రకాష్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ పెన్మెత్స వెంకటేశ్వరరాజు ఆధ్వర్యంలో సాంకేతిక విద్య అవశ్యకతపై ర్యాలీల్లో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ పెన్మెత్స వెంకటేశ్వరరాజు, అధ్యాపకులు నడింపల్లి బాపిరాజు, ఇ.వి. ప్రసాదు పాల్గొన్నారు.